## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 1

***సాయంసంధ్యవేళ..... చల్లటి గాలులు అలవోకగా వీస్తూ హాయినీ హుషారునీ కలిగిస్తున్నాయి. ఊరికి చివరగా ఉన్నా ఆ ప్రాంతం అంతా ప్రశాంతంగా ఉండి, మనశ్శాంతిని అందిస్తూ మైమరపించేలా ఉంది! విశాలమైన ఏరియా.... చుట్టూతా కొండలు.... చెట్లు విసిరే ఆహ్లాదకరమైన పిల్లగాలులు, కమ్మటిది ఆ వాతావరణం.***

దూరంకాని దూరంగా, అంటే కనిపించే పరిధిలో ఫ్లెడ్‌లైట్ల వెలుతురుతో అందంగా మెట్లు, గుడి, గోపురం, ఆకారాలు, స్పష్టంగా కనిపిస్తున్న సాంఘీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం! అంతటి సుందర సుదబుర ప్రాంతంలో ఓ అందమైన ఇల్లు. అన్ని ఇళ్ళనీ డామినేట్ చేస్తూ మరీ కనిపిస్తోంది. విశాలంగా కనిపించే ఆ ఇంటి ప్రహరీగోడలలోపలి వైపు చుట్టూ రకరకాల క్రోటన్స్, పూల మొక్కలు, గేటుకి ఆర్చిలా అందమైనటువంటి పూలను, వాసన విరజిల్లే సువాసనలను అంతంత దూరం వరకు వెదజల్లుతున్న విరజాజి పాద, తెల్లటి మేడకి అందంగా కనిపించే కలర్ కాంబినేషన్‌తో పోటీపడుతున్న నల్లటి గేటు, చూస్తుంటేనే తెలుస్తోంది. ఆ యింట్లో వాళ్ళ టేస్టు ఎంతటిదో? ఎటువంటిదో?

గేటు తీసుకుని లోపలికి వెళ్ళి కాలింగ్ బెల్లు నొక్కారు! కాస్సేపటికి తలుపు తెరుచుకుంది.

“ఎవరండీ మీరు? ఎవరు కావాలి?” అంటూ అడిగాడు ఆ యింటి యజమాని వినోద్! ఆశ్చర్యంగా, ఆ వచ్చిన వాళ్ళెవరో తనకు తెలీక, చూస్తూ....

నర్తకి ‘తార’ గారుండే యిల్లు యిదేనాండి?

“అవును” ఇదే.... చెప్పాడు వినోద్

”మీరు?” అంటూ వాళ్ళు సందేహంగా అడిగారు.

“నేను ఆమె భర్తని...”

అలాగా! గ్లాడ్ టు మీట్ యూ... లోపలికి, రావచ్చా? అడిగారు వాళ్ళు. వినోద్‌కి షేక్‌హ్యాండ్ ఇస్తూ.

“ఓ.కే.... దానికేముంది లోపలికి రండి... కూర్చుని మాట్లాడుకోవచ్చు” అంటూ లోపలికి నడిచాడు.

వాళ్ళు వెనకే వెళ్ళారు. అందరికీ కూర్చోవటానికి కుర్చీలు చూపించి, తను వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.

"కొంచెం మంచినీళ్ళు తెప్పిస్తారా ఏమనుకోకుండా, బాగా దాహంగా ఉంది" మొహమాటపడుతూనే అడిగారు.

"అయ్యో తప్పకుండా, నేనే అడుగుదామనుకున్నాను. ఇంతలో మీరే అడిగారుఅంతే...." అంటూ.

"రాణీ కాస్త మంచినీళ్ళు పట్టుకురా" అంటూ పనిపిల్లని కేకేసాడు. ఆమె తెచ్చి ఇచ్చింది ముగ్గురికీ మూడు గ్లాసుల్లో తర్వాత వాళ్ళు తాగంగానే అవి పట్టుకుని వెళ్ళిపోతూంటే "అమ్మగారేం చేస్తున్నారు?" అడిగాడు.

"స్నానం చేస్తున్నారండీ...." అంది.

"సరేలే, వెళ్ళు" అంటూ వీళ్ళకేసి తిరిగి-

"ఆ: ఇప్పుడు చెప్పండి. మీరెవరు? ఏం పనిమీద వచ్చారు?" అన్నాడు.

మేము రవీంద్రభారతిలో ఓ కల్చరల్ ప్రోగ్రామ్ కండక్ట్ చేస్తున్నాము. దానికి పెద్ద పెద్ద వాళ్ళందర్నీ కూడా ఇన్వైట్ చేస్తున్నాము. హోమంత్రి కూడా వస్తున్నారు.

"అలాగా?"

"అవును ... అందుకని ... అందుకనీ..."

"చెప్పండీ, చల్లకొచ్చి ముంతదాచినట్టు, చెప్పడానికొచ్చి విషయం దాస్తే ఏం లాభం? చందాలు కావాలా?"

"కాదండీ..."

"మరి?"

"మీరేమి అనుకోనంటే అడుగుతాము"

"చెప్పండి. మీరడిగింది నేనివ్వగలిగితే, చెయ్యగలిగితే తప్పక మీకు నా సహాయం అందిస్తాను. చెప్పాలనుకున్నది, అడగాలనుక్నుది, వ్యవహారాలలోను, వ్యాపారాలలోను నాన్చుడు, అభిమానం మఖమాటాలు పనికిరాదు.... అన్నాడు నవ్వుతూ.

మనసులో "అమ్మయ్య, సీరియస్ ఫేస్ చూసి భయపడ్డాం. పర్వాలేదు నవ్వుకూడా వచ్చు ఈయనకి" అనుకుని నవ్వుతూ ఒకరిమొఖాలు ఒకరు చూసుకున్నారు.

అందులో ఒకరు - "ఇదివరకంటే వేరు, ఇప్పుడు పెళ్ళయింది - అందులోను కొత్తగా కదండీ..." అంటూంటే మాట మధ్యలో వినోద్ అందుకుని - ఆశ్చర్యంగా "ఎవరికి, మీకా?" అడిగాడు ఇంతటి ముసలాడికి ఇప్పుడు కొత్తగా పెళ్ళవటమేమిటి" అని మనసులో అనుకుంటూ...

అబ్బే.... నాకు కాదండీ. "తార" గారికి! ఇది వరకు మేం కల్చరల్ ప్రోగ్రామ్స్ చేసే వాళ్ళమంతా కూడా ఎవరేం ప్రోగ్రామ్స్ చేస్తున్నా ఆవిడ తల్లిదండ్రుల దగ్గరకెళ్ళి ఎడ్వాన్స్ డేట్ ఇచ్చేసి ప్రోగ్రామ్‌కి టైముచెప్పి వచ్చేసే వాళ్ళం. అక్కడ ఇంక నో అన్న క్వశ్చన్ ఉండేది కాదండి! కానీ, ఇప్పుడు కొత్తగా పెళ్ళిచేసుకుని కాపురం పెట్టాక మేం రావటం ఇదే మొదలుకదండీ, మరి, వారి హజ్బెండుగా మీకిష్టముంటుందో లేదో మాకు తెలవదు కదండీ.... ఒక వేళ ఆమె స్టేజ్ లెక్కి నాట్యం చేయటం మీకు యిష్టంలేదనుకోండి. వచ్చినందుకు, అడిగినందుకు తిట్టో కొట్టో పంపిస్తే కష్టం కదండీ, అందుకని - నాన్చి, నాన్చి అడుగుతున్నాం. అదీ సంగతి ------------ ఉంది. మీరు ఒకే అంటే..." అంటూ నాన్చాడు అతడు.

మరో ఇద్దరు - ప్లీజ్ కాదనకండి, ఎంతో ఆశగా ఆమె ఉంటే మా ఫంక్షన్ సూపర్ సక్సెస్ అని, సెంటిమెంట్‌తో వచ్చాం, ప్లీజ్ .... సర్... పీజ్. కళను గౌరవించాలి. కళామ్మతల్లికి చేతులెత్తి నమస్కరించాలి ఆ కళని వరంగా దేవుడు ఏ కొందరికో యిస్తాడు గిఫ్ట్‌గా! దీన్ని ఎవరూ కాలరాయాలని ప్రయత్నించకూడదు. ముఖ్యంగా ఆడకూతురిలో ఉండే ఏ కళలనయినా హజ్బెండ్‌గానో, తల్లిదండ్రిగానూ అథారిటీతో అణచాలని, అణగతొక్కాలని చూడకూడదు. ప్లీజ్ మీరు కాదనకండి సార్.... బోల్డంత ఖర్చుచేసి చేస్తున్నాం ఈ ప్రోగ్రామ్‌ని.

అంటూ బ్రతిమిలాడారు. ఆ మొదటి అతను అడ్వాన్స్ కూడా తీసి బల్లమీద ఉంచాడు. అదంతా చూస్తూ, వారి అభిమానం అవసరం తెలుసుకొని వినోద్ నవ్వుతూ "చూడండి .... మీరు నా గురించి ఊహించుకున్నది, అనుకున్నది కళ పట్ల అయిష్టత అథారిటీతో అణగ తొక్కాలనుకొన్నది ఇవన్నీ నాలో లేవు. నాలోనూ కళారాధకుడు ఉన్నాడు. నేను ఏ కళనయినా యిష్టపడతాను. ముఖ్యంగా నాట్యం, నటన అంటే నాకూ చాలా యిష్టం. అవి చూసే నేను అభిమానించి, ఆనందించి కావాలని కోరుకొని మరీ ఆమెని పెళ్ళిచేసుకున్నాను. సో, నా నుంచి మీకు అభ్యంతరం లేనట్లే! కానీ, కానీ, నానుస్తూ అంటూంటే. ఆ మిగతా మాటలకి ఆనందించిన వాళ్ళు ఉక్కిరిబిక్కిరి అయి తమ పంట పండిరదనుకున్న వాళ్ళు ఆ చివరి పదాలకు నాన్చుడికి కంగారుపడిపోయారు.

“ఏంటి సార్, కానీ, కానీ, అంటున్నారు! డబ్బు గురించా? మీరెంత అడిగినా ఇస్తాము.

“డబ్బు గురించి కాదయ్యా... తార ఇప్పుడు మళ్ళీ నాట్యం చెయ్యమంటే ఒప్పుకుంటుందా, అన్నదే సందేహం” ఆలోచనగా అన్నాడు అనుమానిస్తూ. “పోనీ మీరడిగి చూడండి. ఒప్పించి చూడండి, మీకిష్టమే అని చెప్పండి” ఫోర్స్‌చేస్తూ అన్నారు ముగ్గురు ఒకే కంఠంతో.

వినోద్ ఏమీ మాట్లాడలేదు. ఆలోచిస్తున్నట్లుగా కూర్చున్నాడు.

ఆలోచిస్తున్నట్లుగాను ప్లీజ్ సర్ .... అడిగి చేడండి.... లేదంటే, పిలవండి. మేము అడుగుతాము పాత పరిచయాలే కాబట్టి, మమ్మల్ని కాదనకపోవచ్చు...” అన్నారు వాళ్ళు.

“మీరు కూర్చోండి... నేను వెళ్ళి ఆమెని తీసుకువస్తాను...” అంటూ వినోద్ లోపలికెళ్ళాడు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 2

***జరిగిన కథ : తాతగారిల్లిదేనాండీ? ... అంటూ ముగ్గురు వ్యక్తులు వచ్చారు. తలుపుతీసిన వినోద్‌తో "మేము రవీంద్రభారతిలో ఓ కల్చరల్ ప్రోగ్రామ్ కండక్ట్ చేస్తున్నాము. రేపు ఆరవ తారీఖున ప్రోగ్రాం ఉంది. మీరు ఓకే అంటే ...." అంటూ చెప్పారు. "కాదనకండి సార్..." అంటూ బ్రతిమిలాడారు. "తార ఇప్పుడు మళ్ళీ నాట్యం చెయ్యమంటే ఒప్పుకుంటుందా, అన్నదే సందేహం" ఆలోచనగా అన్నాడు అనుమానిస్తూ . "పోనీ మీరడిగి చూడండి, ఒప్పించి చూడండి, మీకిష్టమే అని చెప్పండి" ఫోర్స్ చేస్తూ అన్నారు ముగ్గురు ఒకే కంఠంతో, "మీరు కూర్చోండి.... నేను వెళ్ళి ఆమెని తీసుకు వస్తాను...." అంటూ వినోద్ లోపలికెళ్ళాడు.***

అప్పుడే స్నానం చేసివచ్చిన 'తార' చీర కట్టుకుంటూ కుచ్చిళ్ళు సర్దుకుంటుంది. వినోద్ గదిలోకి వచ్చాడు. ఆమె అద్దంకేసి తిరిగి చీర సవరించుకుంటోందేమో ఆ అద్దంలోంచి వెనకగా వచ్చిన వినోద్ ఆమె అందం చూడసాగాడు. "అప్సరసలా అందంగా నాజూగ్గా వడ్డూ పొడుగుతో పచ్చటి ఛాయతో స్లిమ్‌గా ఉంది నా భార్య! దానికి తోడు అద్భుతమైన డ్యాన్సర్! మంచి వాక్ చాతుర్యం! నిజంగా, భువికి దిగిన దేవకన్యలా అప్సరసలా ఉంటుంది. నాట్యం చేస్తున్నప్పుడు మరీ! అందుకేనేమో ఆమె డ్యాన్సంటే అందరూ అభిమానిస్తారు. అనవసరంగా ఆమెను నేను ప్రేమలో పడేసి పెళ్ళి అనే బందంవేసి నాట్యానికి, జనావళికీ - కళకీ దూరం చేసానేమో...." అని ఆలోచిస్తుండగా ఆమెకు అద్దంలో తన భర్త కనిపించడం చూసి వెనక్కి తిరిగి "మీరా, ఎంతసేపయింది వచ్చి? ఏం చూస్తున్నారు వెనక నుంచి, పలకకుండా... అని నవ్వుతూ తన ధోరణిలో తాను మాట్లాడేస్తుంటే-

"ఎంత ఆస్వాదించినా మధురం మధురమే కదా... అలాగే, ఎంతసేపు చూసినా నీ అందం కళ్ళు తిప్పనీయదు. అంటూ దగ్గరకొచ్చి "త్వరగా తయారయి హాల్లోకి రా..." అన్నాడు.

"ఎందుకు?" అడిగింది.

"ఎందుకా? నీవు వచ్చి చూసాక తెలుస్తుంది - అందాకా సస్పెన్స్!" "అలా అయితే నేనస్సలు రాను... విషయం ఏమిటో, ఎవరొచ్చారో, చెబుతేనే వస్తా...

"సస్పెన్స్ అన్నాను కదా! పైగా, అది నాకు బాగా ఆనందం ఉత్సాహం గల విషయం! నీకు తెలుసున్న వ్యక్తులే చాలా?

“ఊహూ చాలదు... చెప్పాల్సిందే, చెప్తేనే వస్తాను. లేదంటే ఇక్కడే తయారయినా నవల చదువుకుంటూ కూర్చుంటానే తప్ప చచ్చినా బయటికే రాను....” అంటూ బుంగమూతి పెట్టింది తార.

“అంతేనా?”

“అంతే!”

“అయితే చెప్పేస్తున్నా...”

“చెప్పండీ... ప్లీజ్, అంత ఊరించే ఆ విషయం ఏమిటి? అడిగింది గోముగా.

“అదేనోయ్... నీ ‘డాన్స్’ ప్రోగ్రామ్ కావాలంటూ వచ్చారు. రవీంద్రభారతిలో ఆరవతేదీన ఉందిట. నీకు పరిచయమున్న పాత కల్చరల్ ఆర్గనైజేషన్ వాళ్ళేనట...”

“అలాగా! అయితే పదండి వస్తాను. ఓ పదినిమిషాల్లో రెడీ అయి వచ్చేస్తాను. మీరెళ్ళి కూర్చోండి” అంది.

“హమ్మయ్యా.... తారా వప్పేసుకున్నట్లే,” అనుకుంటూ సంబరంగా వచ్చి వినోద్ సోఫాలో కూర్చుకున్నాడు. వాళ్ళు ఆదుర్దా పడుతున్నారు అతనేం చెప్తాడు అని. “మేడన్ వస్తోంది, కూర్చోండి....” అన్నాడు. వాళ్ళు ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నా, “ఇది వరకు మేము వచ్చాం అని తెలవంగానే చెంగున గంతేసుకుంటూ వచ్చేది. అలాంటిది కబురెట్టింది గర్వంగా కూర్చోండి అంటూ అని మనసులో ఎవరికి వారే గొణుకున్నారు.

అంతలో అందంగా తయారయి రానే వచ్చింది ‘తార’! వస్తూనే వాళ్ళను చూసి “మీరా”! అని నమస్కరించి, “ఇల్లెలా తెలిసింది? ఈ యింటి అడ్రసు ఎవరిచ్చారు?” అంటూ వచ్చి కూర్చుంది. “మనసుంటే మార్గాలవే తెలుస్తాయి మేడమ్! మేము చాలా కాలం తర్వాత మళ్ళీ ప్రోగ్రాం స్టార్ట్ చేసాము. ఈసారి భారీ ఎత్తున పెద్ద పెద్ద వాల్ళని ఆహ్వానించి మరీ, హెూంమంత్రిని కూడా పిలిచి చాలా పెద్ద ఎత్తున ఏర్పాటుచేసాము. మీరే మాకు నాట్యతార, సితార, కల్పతార - సెంటిమెంట్! అందుమూలంగా, కొత్త ఇల్లు అడ్రసు వెతుక్కోవటం చాలా కష్టమే అయినా వచ్చాము. మీ వారికి అభ్యంతరం లేదు. మరి మీకూ ఓసారి సరే అంటే అడ్వాన్స్ యిచ్చి వెడతాం బయటికి...” ఆమెను నవ్వించి ఒప్పించాలన్నది ఆలోచన.

ఆమె భర్తనొకసారి చూసింది. అతడు “సరే అంటూ ఒప్పేసుకో - నాకు అభ్యంతరం లేదు” అంటున్నట్లుగా సైగచేసాడు! ఆమె నవ్వింది. చిన్నగా బుగ్గలు సొట్టపడేలా. ఆ నవ్వు అతనికి ఎంతూ యిష్టం. వాళ్ళు ఆమెని చూస్తున్నారు.

ఆమె వాళ్ళని చూసింది.

"నాకు ప్రోగ్రామ్, డాన్స్‌లు, ఇష్టంలేవని యింక పెళ్ళయ్యాక ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నాను అనీ, ఇదే ఆఖరి ప్రోగ్రామ్ అనీ, మీకు నేను ఆనాడే చెప్పాను. అమ్మ నాన్నల బలవంతం మీద స్టేజెక్కాను అంతే నాకు నేనుగా ఈ కళ అంటే ఇష్టపడికాదు. నో, ఐ డోంట్ వాంట్ దిస్ ప్రోగ్రామ్ అండ్ కమిట్‌మెంట్ ప్లీజ్... గో ఔట్....'! అంది.

"తారా!" వినోద్ అరచినట్లుగా పిలిచాడు...

"ఎస్... నాకిష్టంలేని కళ ఇది... అందుకే పెళ్ళి చేసుకుని అందులోంచి బయటికొచ్చాను" అంటూ లోపలికి వెళ్ళిపోయింది తార. ఆమె నిర్ణయానికి వినోద్ నిర్ఘాంతపోయాడు. పాపం వాళ్ళు బిత్తరపోయారు. అమాంతం వచ్చి "మా సెంటిమెంట్ మీద దెబ్బపడనీయకండి... అందరికీ అడ్వాన్స్‌లు కూడా యిచ్చి హాలు కూడా బుక్ చేసేసాం." కాళ్ళ మీద పడ్డారు.

"లేవండి.. ఆమె మహా మొండి మనిషి! అయినా, చెప్పి చూస్తాను! మీరు మళ్ళీ వచ్చి కలవండి... నా ప్రయత్నం నేను చేస్తాను..." అన్నాడు. వాళ్ళు "మళ్ళీ వస్తాం సార్, ఆమెని ఒప్పించండి. మా కోసం కాదు అభిమానుల కోసం, కళకోసం" అంటూ పదేపదే చెప్పి మరీ వెళ్ళారు వినోద్ లోపలికి నడిచాడు.

వినోద్ సరాసరి మేడమీది గదిలోకొచ్చాడు. అక్కడ వున్న సోఫాలో రిలాక్సింగ్‌గా కూర్చున్నాడు. తార ప్రవర్తన అతనికి బాధ కలిగించింది. వాళ్ళముందు ఆమె తనని అవమానించినట్టుగా ఫీలయ్యాడు. ఆమె ఉద్దేశ్యం అడగకపోవడం, తెలుసుకోకపోవటం తన తప్పేనేమో అని అనుకున్నాడు. మళ్ళీ మనసులో తనకు తానే నచ్చచెప్పుకుంటూ, సర్దిచెప్పుకుంటూ.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 14, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 3

***జరిగిన కథ : వినోద్ తారగదిలోకి వచ్చి కల్చరల్ ట్రస్టు వాళ్ళు వచ్చిన సంగతి చెప్పాడు. కాసేపటికి ఆమె వారితో మాట్లాడేందుకు వెళ్ళింది. వచ్చినవారు ముగ్గురూ తాము వచ్చిన పని చెప్పారు. దానికి వినోద్ అంగీకారం ఉన్నట్టుగా కూడా చెప్పారు. కానీ తార మాత్రం ఆమెకి నాట్యం అంటే ఇష్టంలేదనీ, పెళ్ళయ్యాక ఇక చెయ్యననీ ముందే చెప్పాననీ, అందుకే ఈ ప్రోగ్రామ్ ఒప్పుకోనని ఖచ్చితంగా చెప్పింది. వారిని వెళ్ళమని కాస్త గట్టిగానే చెప్పింది. వినోద్, నేను చెప్పిచూస్తాను మీరు మళ్ళీ***

***కలవండని వారికి నచ్చచెప్పి పంపి, మేడమీది గదిలోకొచ్చి ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఆ తర్వాత...***

వినోద్ పైకి గంభీరంగా కనిపిస్తాడే కానీ, సున్నిత నమస్తత్వం కల స్వభావి. ప్రతిచిన్న దానికి ఇంతకు ఇంత చేసి మరీ ఆలోచిస్తాడు.

ఆరడుగుల పొడుగు, పొడుగుకు తగ్గ వెడల్పుతో హుందాగా, ఉంగరాలజుట్టుతో, కొద్దిగా రంగు తక్కువే అయినా అందంగానే కనిపిస్తాడు చూసేవాళ్ళకు. ఎప్పుడూ నీట్‌గా కనిపిస్తాడు. బిజినెస్ చిన్నదే అయినా సంపాదనకీ లాబాలకీ లోటేంలేదు. తల్లీదండ్రికి ఒక్కడే కొడుకు. ప్రేమించి మరీ తారని చేసుకున్నాడు పెద్దలందరి సమక్షంలో.

తన కోరికలకు, మనస్తత్వానికీ అనుగుణంగా పెళ్ళికి ముందే ప్లాన్‌చేసి కట్టించుకున్నాడు ఆ ఇల్లు. అదే విధంగా, నచ్చిన ఇల్లు. మెచ్చిన ఇల్లాలు. చదువు ఇంజనీరింగ్, అయినా, బిజినెస్ ఇష్టం కాబట్టి అలా సెటిల్ అయ్యాడు. అంతా ప్లాన్డ్ ఫెలో.

అతను ఆలోనచలో పడ్డాడు. మనసు చికాకుగా ఉన్నప్పుడు సహజంగా ఎవరినీ పలకరించక పైన మేడమీది గదిలోకొచ్చి ప్రశాంతంగా కూర్చోటం, ప్రశ్నలు జవాబులూ తనవిగానే తీసుకుంటూ తృప్తిపడటం అతనికలవాడు.

“తారని అడగకుండా నేను సరే అంటూ ఒప్పుకొని తప్పు చేసానా? అందుకని ఆమె కోపం తెచ్చుకొని తిరస్కరించిందా, లేక తనని ఫూల్‌చేసిందా, చేయాలనుకుందా? ఏమిటి, ఏమిటి ఆమె ఉద్దేశ్యం? నాట్యం, అభినయం, అందం చూసేకదా నేను ఆమెని ప్రేమించి పెళ్ళిచేసుకుంది. మరి, ఏనాడూ అవి తనకిష్టంలేనివని తల్లిదండ్రుల ఫోర్సుతోనే ఆ నాట్యం చేసానని ఏనాడూ ఎందుకు, ఎందుకు అనలేదు తనతో...., ఈ విషయంలో ఆమెతో సంప్రదించాలి. ఆమె వాళ్ళకిచ్చిన జవాబుతో తను షాక్ తిన్నాడు, పాపం వాళ్ళేమనుకున్నారో, ఎలా ఫీలయ్యారో, తార మనసేమిటో కదిపిచూస్తాను” అనుకుంటూ లేచాడు వినోద్.

* * *

బెడ్‌రూంలో మంచంమీద వాలిపోయింది తార. “వాళ్ళసంగతి ఎలా ఉన్నా వినోద్ బాధపడ్డాడా తన నిర్ణయం, జవాబు, విని”! అనుకుంది మనసులో.

వాళ్ళువెళ్ళారా లేదా? వెళ్తే వినోద్ అక్కడేం చేస్తున్నాడు ఒక్కడే అక్కడ? బహుశా కోపం వచ్చి ఉంటుంది. వస్తే రానీ, మళ్ళీ ఆ రొంపిలోకి దిగకూడదు. కళకీ కీర్తికీ అంతం హద్దు ఉండదు. అవి ఆర్జించినకొద్దీ ఇంకా ఆశ రగుల్తూనే ఉంటుంది. ఆ స్టేజీలు, నాట్యాలు, చప్పట్లు, శాలువాలు, అభినందనలు, పొగడ్తలు, బహుమతులు, తనకు మామూలే.

ఇష్టంలేకున్నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఫోర్సు వల్ల అవి అందుకోక తప్పలేదు. ఇప్పుడా, ఇప్పుడు అవన్నీ లేకున్నా హాయిగా చక్కటి యింట్లో, ఆజానుబాహుడి కౌగిట్లో ఆనందంగా ఇల్లాలిగా కరిగిపోతోంది తను. మరికొన్ని రోజులు గడుస్తే ఇల్లాలి నుంచి తల్లిపోస్టు కూడా రాకపోతుందా? ఈలోగా ఈ న్యూసెన్స్ ఏమిటి? ఇదే విషయం ఈ రోజే వినోద్‌కి చెప్పేసి, మరోసారి మరెవరూ ఇంటికి రాకుండా ఇలాంటి సంఘటన జరగకుండా చూస్తాను'' అనుకుంటూ లేచింది తార.

ఈ లోగా వినోద్ అక్కడికే వచ్చాడు. వస్తూనే, ''తారా... నువ్వుచేసిన పనేం బాగుండలేదు'' అన్నాడు.

''ఏం చేశాను? కళ పట్ల నా అయిష్టతను చెప్పాను, దట్సాల్...'' అంటూ సమాధానం ఇచ్చింది.

''అలా ముఖంమీద చెప్పేయటంతో వాళ్ళెంత బాధపడిఉంటారో, నేనెంత ఇన్సల్ట్ ఫీలయ్యానో తెలుసా నీకు?

''వాళ్ళు బాధపడటం సంగతి అలా ఉంచు వినోద్, మధ్య నీ ఇన్సల్ట్, ఫీలింగ్, ఏమిటి? ఎందుకు?

''ఆమాత్రం భార్యకి నచ్చచెప్పలేని మగాడు, మొగుడు అని వారు నన్నునుకోరా? లేదా, నీచేతే కావాలని నేనలా అనిపించానని నన్ను తిట్టుకోరా? అది ఇన్సల్ట్ కాదా?''

''ఎవరేం అనుకున్నా నాకిష్టంలేని పని నేను చెయ్యను. అందులో నీవు ఫీలవ్వవలసింది ఏమీలేదు. అయినా వాళ్ళ సంగతి నీకు తెలీదు. మహా జిడ్డుబ్రైపు. ఇలాగే వచ్చి ఫోర్స్‌బుల్‌గా నాకు ఇష్టం లేకున్నా అమ్మానాన్నలకు బాగా డబ్బు ముట్టచెప్పి నన్ను తిట్టించిమరీ ఒప్పించేవారు. అందుకే మళ్ళీ నాకు అదేగతి ఇక్కడా పట్టకూడదనే మొదట్లోనే కాస్త కరాకండీగా ప్రవర్తించి కట్‌చేసాను. అంటూ రిలాక్సింగా పడుకుంది.

వినోద్ వచ్చి, మెల్లగా పక్కన కూర్చున్నాడు. ఆమెని రెచ్చికొట్టేకన్నా మంచితనంగా మరల్చటం నయం అనుకున్నాడు మనసులో.

''తారా...'' అంటూ ఆమె చెయ్యందుకుని లాక్కుని తన ఒళ్ళో పడుకోబెట్టుకొని, ''చూడు, కళ అన్నది అందరికీ రాదు. ఒక్కొక్కరికి ఒక్కో రకం కళని దేవుడు వరంగా యిస్తాడు. అవీ ఏ కొందరికో అంతే! కళలు ఎన్నో రకాలు. అన్నీ అందరూ నేర్చుకోలేరుకదా. ఒక్కొక్కరి అభిరుచి ఒక్కోరకంగా ఉంటుంది. దాన్ని బట్టే కళ వంటపడుతుంది. అదీకాక పూర్వజన్మ సుకృతం, కూడా ఉండాలి....'' అన్నాడు.

‘‘అయితే ఏమంటావిప్పుడు వినోద్....’’ విసుగ్గా అడిగింది. అతని ఒళ్ళోంనుంచి లేస్తూ.

అతను ఆమెనలా తనవళ్ళో నొక్కిపెడ్తూ లేవనీయకుండా ఆపి...

‘‘నాలో మంచి నాట్యతార ఉంది. కళ ఉంది. అది నీవు పంచిస్తూ నీ మనసును చంపేసుకుంటున్నావు. అలా ఎందుకు చేస్తున్నావో నాకర్థంకావటంలేదు.

‘‘నేను నా మనసుని ఏం వంచించటం లేదు.’’

‘‘కాకమరేమిటి చెప్పు... ఉన్నకళని అభిరుచిని ఎందుకు, ఎవరికోసం, చంపుకోవాలనుకుంటున్నావు?’’ అడిగాడు కాస్త సీరియస్‌గానే.

‘‘నిజంగా చెప్తున్నాను. మొదటినుంచి నాకు నాట్యం నేర్చుకోవాలన్న అభిలాష లేదు. కాకపోతే, అమ్మానాన్నలు ఒక్కర్తే కూతురవ్వటం మూలంగా అందరి సలహామేర నన్ను ఈ కళలోకి దింపారు. నేర్చుకోటం పూర్తవగానే గురువుగారి ఫోర్సువలన ప్రోగ్రామ్స్ ఇవ్వక తప్పలేదు. అప్పటికీ ఎన్నోసార్లు అమ్మనాన్నల దగ్గర గొడవచేస్తే, ఇలా స్టేజిలెక్కి తైతక్కలాడటం నాకిష్టంలేదంటూ, పోనీ, పెళ్ళవంగానే మానెయ్యి అంటూ సలహాయిచ్చారు. తీరా మీరు నన్ను ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. ఈ తతంగం ఇక్కడితో ముగుస్తుందనుకుంటే మళ్ళీ మీరు నన్ను ప్రేరేపిస్తున్నారు’’ అంది కోపంగా చటుక్కున అతని ఒళ్ళో నుంచి లేస్తూ.

‘‘నేను నిన్ను ప్రేమించింది నీ కళని చూసి. ఓ అభిమానిగా! నీ నాట్యం, నీ అందం, నీ అభినయం పట్ల ఆకర్షితుడినైకదా నేను నీ వెంటపడి మరీ పెళ్ళి చేసుకుంట.... మర్చిపోయావా? మన లవ్ మొదలయ్యింది ఎక్కడ? మన కళ్ళు, కళ్ళు కలిసింది ఎక్కడ? నేను ఎన్ని పనులున్నా పన్నీ మానుకుని నీ కోసం నీ ప్రోగ్రాంకోసం, చెవికోసుకునేవాడిని. అలాంటిది నీవు మానేస్తానంటే నాకెంత బాధగా ఉంటుంది?’’ అంటూ అతను ఇంకా ఏవేవో చెప్తున్నా అవేమీ ఆమె చెవులకి సోకలేదు. గతంలోకి వెళ్ళిపోయింది ఆమె ఆలోచన

**(ఇంకావుంది)**

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 4

***జరిగిన కథ: తారకు ఎట్టి పరిస్థితిలోనూ మళ్ళీ ఆ రొంపిలోకి దిగడం ఇష్టంలేదు. వినోద్ పలాగయినా ఆమెకు మంచి మాటలతోనే నచ్చచెప్పాలని చూశాడు. కాని తార మాత్రం తనకు ముందునుంచే కళ అంటే ఇష్టం లేదని, పెళ్ళి తర్వాత, ఈ తతంగం ముగుస్తుందనుకుంటే తిరిగి మీరు నన్ను ప్రేరేపిస్తున్నారని కాస్త కోపంగానే చెప్పింది. వినోద్, నేను నిన్న ప్రేమించింది కళను, నీ అభినయాన్ని చూసి, అసలు మన ప్రేమ మొదలయ్యింది ఎక్కడ? అంటూ అతనేవో చెప్తూన్నా అవేవీ వినిపించుకోకుండా ఆమె గతంలోకి వెళ్ళిపోయింది ఆలోచన... ఆ తర్వాత ...***

హాలంతా ప్రేక్షకులతో నిండి ఉంది. ప్రోగ్రామ్ జరుగుతోంది. తార అద్భుతంగా అభినయిస్తోంది. ఆమె డాన్స్ చేస్తున్నా ఆమె కళ్ళు ఆ వ్యక్తిని వెతుకుతూనే ఉన్నాయి. అతను తప్పనిసరిగా ప్రతీ ప్రోగ్రాంలో ముందువరుసలోనే ప్రత్యక్షమవటం, చిరునవ్వుతో ఆమెనీ, ఆమె డాన్స్‌నీ కన్నార్పకుండా చూస్తుండటమే ఆమె నిజంగా ఓ రకమైన ఇన్స్పిరేషన్‌ని ఫీలయి మరీ అద్భుతంగా డాన్స్ చేస్తుండేది డాన్స్‌ని.

ఆరోజు ప్రోగ్రామ్‌పూర్తయి గ్రీన్ రూమ్‌కెళ్ళంగానే అతను వచ్చాడు.

వస్తూనే బొకే అందిస్తూ, బోకేతోపాటు ఓ స్లిప్‌కూడా అందించి -

"నేను మీ అభిమానిని! తప్పనిసరిగా మీ ప్రోగ్రామ్ ఎక్కడ, ఎప్పుడు జరిగినా మిస్ అవకుండా ముందే టికెట్స్ బుక్ చేసుకొని మరీ చూస్తుంటాను. ఈ స్లిప్ నేను వెళ్ళాక చదువుకోండి. మీ అభిప్రాయం ఫోన్ నెంబర్ రాసాను. రింగ్ చేసి చెప్పండి."

అంటూ అవి అందించి వచ్చినంత వేగంగానే వెళ్ళిపోతే, ఆమె ఆశ్చర్యపోయింది. ఒకవిధంగా మనసులో ఆనందం కలిగింది. "తన కళ్ళు వెతికేది అతన్నేకదా, మనసు కోరేది అతనికోసమేకదా, ప్చ్.... అయితేనేం నన్ను మాట్లానివ్వకుండా చెప్పవలసింది చెప్పి మాయమయ్యాడు. అని మనసులో గొణుక్కుంటున్నట్లుగా పైకే అనేసింది. మత్తులో మగతలో కైపెక్కిన కల్లతో బరువైన మనసుతో, ఊహించని అవకాశంతో ఆమె ఎదలు పొంగి, లోన దడ దడ గుండెలు లబ్ డబ్ అనే బదులు లవ్ లవ్ అంటూ కొట్టుకుంటూంటే ఊహల్లో తేలిపోతూ కాళ్ళూ చేతులు ముచ్చెమటలతో పడిసిపోతూంటే తను పైకి ఏమంటోందో కూడా తెలియకుండా అనేసింది మనసులోని మాటలు.

అప్పటికే అక్కడికి వచ్చిన గీత. అతను రావటం, వెళ్ళటం, మాట్లాడటం, స్లిప్, బొకే అందించటం, తార గొణుగుడు వినటం జరిగింది. తన స్నేహితురాలిని ఆటపట్టిస్తూ నవ్వుతూ వచ్చి -

"హాయ్ పిల్లా పడ్డావా? అంది గీత.

కంగారుగా తనను తాను సర్దుకుంటూ గీతని చూసి -

"ఎక్కడా?" అంది తార -

"ఇంకెక్కడా? ప్రేమలో!" చిలిపిగా బుగ్గమీద ఒక్కటేస్తూ అది.

"ఛీ ఊరుకోవే ... సరిగ్గా ఈ సీన్ పడక పడక నీకంటే పడాలా? బ్యాడ్ లక్...."

అంటే. అంటే .... గట్టిగా నవ్వుతూంటే, తార చిరాగ్గా-

"ఏవిమానవ్వు వికారంగా? నీవు అనుకున్నంతగా ఎక్కడ అలాంటి సీనేం లేదులే" అంటూంటే,

"మరి ఇదేంటి?" అంటూ స్లిప్ లాక్కుని చదివింది.

"తారగారూ, నేను మీ అభిమానిని కాదు, ఓ ప్రేమికుడిని, ఆరాధకుడినీ, శ్రేయోభిలాషినీ కూడా. నేను మిమ్మల్ని మీ కళనీ మనసారా అభినందిస్తూ మిమ్మల్ని ప్రేమిస్తూ, మీరు నా జీవిత భాగస్వామి కావాలని ఆశపడుతున్నాను. మీ కళ్ళు నాకోసం వెదుకుతూండటం, కళ్ళతోనే అందించే సంకేతాలను గ్రహించే, ధైర్యంచేసి ఈ నా మనసుని లేఖద్వారా అక్షరాలు కుదించి అందిస్తున్నాను. మీ అభిప్రాయం ఈ ఫోన్ నెంబర్‌కి నాకు చేసి చెప్పండి. ఐ లవ్ యూ" వినోద్.

గీత చదివినది విన్న తార బుగ్గలు మరింత ఎరుపెక్కాయి సిగ్గుతో. గబుక్కున లేకను లాక్కుని దాచేసుకుంది.

గీత చిలిపిగా నవ్వింది.

ఇంతలో ఎవరో వస్తున్న అలికిడి వినిపించగానే ఆ టాపిక్ అక్కడితో ఆగిపోయింది.

* * *

ఇంటికి వెళ్ళాక ఒకటికి నాల్గుసార్లు ఆ లేఖ చదువుకుంది తార. బొకేలోని పూలు పదే పదే ముద్దాడిరది. లెటర్‌లోని అక్షరాలని పెదాలతో తాకుతూ సుతిమెత్తగా ముద్దులిచ్చింది.

ఇంక ఆలోచించాలనిపించలేదు. గోప్యంగా ఉంచటం జాప్యం చేయటం ఆమెకు నచ్చలేదు ఆ క్షణాన.

“వినోద్ ఐ టూ లవ్ యూ.........” అనుకుంది మనసులో.

వెంటనే నెంబర్‌నొక్కి డయల్ చేసింది.

అవతలి నుంచి “హలో...” వినిపించింది.

ఆ గొంతు అతనిదే, వీణమీటిన రాగం ఆమె చెవులకు తాకింది.

“హలో...” అంది -

“హాయ్, మీరా?”

“కాదు, మీరానికాదు తారని....” అంది గడుసుగా.

“మీరా అంటే, పేరుకాదు! తమరా అని అర్థం! చెప్పండి, ఏం నిర్ణయించుకున్నారు?”

“................” నిశ్శబ్దం చోటుచేసుకుంది ఆమెలో. అది సిగ్గో భయమో తెలీదుకానీ నోరు పెగల్లేదు ఆమెకి”

“చెప్పండీ .... సిగ్గుపడుతున్నారా? చెప్పటానికి భయపడుతున్నారా? అంతటి నాట్యకత్తెలు, మీలో అవేం చోటుచేసుకోకూడదు. బీ ఫ్రాంక్, ప్లీజ్ టెల్ మీ ...” ఆదుర్దాగా అడిగాడు.

“రేపు ఇందిరా పార్కులో ఐదుగంటలకు వచ్చి కలవండి.... అక్కడ చెప్తాను .... అందాకా సస్పెన్స్ ...” అంటూ రిసీవర్ పెట్టేసింది.

* * *

మర్నాడు పార్కులో ఇద్దరూ కలుసుకున్నారు. ఒకరి గురించి ఒకరు, ఒకరి అభిప్రాయలు ఒకరు చెప్పుకుంటూ ఓ రెండుగంటల గడిపారు. చీకటి పడిరదని లేస్తూ “అయితే మీకు నేనంటే ఇష్టమే కదా, మీ యింటికి మా పెద్దవాళ్ళను పంపించి మాట్లాడిరచి సెటిల్ చేస్తాను సరేనా?” అడిగాడు వినోద్ నవ్వుతూ-

“ఫార్మాల్టీ ప్రకారం మా వాళ్ళే ముందు మీ యింటికి రావాలికదా” అంది నవ్వుతూ.

“నో ఫార్మాలిటీస్, నేను ప్రేమించి, కావాలని చేసుకుంటున్నానని మీ పెద్దల దృష్టిలో ఉండటం మీకు గౌరవం, మర్యాద, సేఫ్టీగా ఉంటాయి. అందుకే మా అబ్బాయి వలచాడు మీ అమ్మాయిని పెళ్ళిచెయ్యండి. అంటూ మా వాళ్ళే అడగటం వల్ల కట్నం లాంచనం భారాలు

మీ తల్లిదండ్రులమీద టాక్సుల్లా పడకుండా సేవ్ అయిపోతారు. కాస్త వాటిమీద మా వాళ్ళకి మోజెక్కువలే, అంత ఆస్తి, ఇండస్ట్రీ, నేను ఇంజనీర్‌నీ, ఒకడినే సంతానాన్ని అయినా మా.... అర్థమయిందిగా. నీ - నా నుంచి ఒకే కదా. ఇక గ్రంథం నేను నడుపుతా....''

అంటే అతన్నీ అతని తెలివినీ, హుందాతనాన్నీ, మేధస్సునీ, ముందుచూపునీ, తనకిచ్చే సేఫ్టీనీ మెచ్చుకోక ఉండలేకపోయింది.

*(ఇంకావుంది)*

**వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## ఆశల వలయం - 5

***జరిగిన కథ : తారప్రోగ్రాము పూర్తయిన తర్వాత గ్రీన్‌రూమ్‌లోకి ఒక వ్యక్తి వచ్చి పూల బోకేతోపాటు ఒక లేఖను ఇచ్చి, దానిపై ఉన్న ఫోన్ నెంబరుకు సమాధానమివ్వమని చెప్పి వెడతాడు. తాను వెతుకుతున్నది అతనికోసమే కదా! ఆశ్చర్యంలో మునిగిపోతుంది తార. లేఖకు సమాధానం ఇచ్చేందుకు ఫోన్‌చేస్తుంది మర్నాడు ఇద్దరూ ఇందిరా పార్క్‌లో కలుసుకుని మాట్లాడుకుంటారు. పెళ్ళిచేసుకోవాలనే నిర్ణయానికి వచ్చి, ఇంట్లోని పెద్దలతో చెప్పేందుకు అతను సిద్ధం అవుతాడు. అతని తెలివితేటలకు ముందుచూపుకు తార మెచ్చుకోలేకుండా ఉండలేకపోతుంది. ఆ తర్వాత....***

ఇద్దరూ బయలుదేరారు. కారులో వినోద్ తారని ఆమె ఇంటికి కాస్త ఎడంగా ఆపి, దింపి బై చెప్పి, ఆమె గేటుతీసుకుని లోపలికి వెళ్ళేవరకు చూసి, ఆమె తిరిగి వెనక్కి చూడగానే టాటా చెప్పి కారుస్టార్ట్ చేసి వెళ్ళలేకే వెళ్ళాడు. దానినే అంటారు కాబోలు ప్రేమ అని! అది ఎందుకు, ఎక్కడ, ఎలా ఎవరెవరిలో, ఎవరెవరికీ ఏ సందర్భాల్లో పుడుతుందో తెలీదు. అదేవిధంగా ఎలా పుడుతుందో అలాగే నశిస్తుంటుంది. ప్రేమ చిరకాలం ఉంటుందా? అనేది ప్రశ్నార్థకమే! పుట్టినట్లే పుట్టి, గిట్టుతుంది ప్రాణుల్లాగే. దాని నిర్వచనం ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చెప్పినా వారి భావన ప్రకారం ఉంటుంది ఆ నిర్వచనం. కాబట్టి ప్రేమకు అర్థం.

* * *

ఇరుపక్షాల పెద్దల ఒప్పందంతో ఆనందంగానే పెళ్ళితంతు ముగిసింది.

వినోద్ తారని తల్లిదండ్రులదగ్గర కాక, తను కట్టించుకున్న ఇంటికే తీసుకువచ్చాడు.

నాట్యకళపట్ల తారని మాత్రం తల్లిదండ్రులు హెచ్చరించారు.

"అతని మనసెరిగి ప్రవర్తించు. అతనికిష్టమైతేనే, నాట్యం ప్రదర్శనలు ఇయ్యి. లేదంటే ఇంతటితో సరిపెట్టుకో" అంది తల్లి కామాక్షి.

"అంతేనమ్మా.... మా ఆనందం కోసం, మా సరదాకోసం, ఆర్థికంగానూ బాగానే ఆదుకుంది. అన్నమేర నీచేత గజ్జెకట్టించాం. కాబట్టి ఇకపై అవన్నీ నీ భర్త ఇష్టంమీదే ఆధారపడి ఉంటాయి. అంటూ తండ్రి కామేశ్వరరావు హెచ్చరించాడు మరోసారి. భార్య చెప్పినా కూడా "అబ్బాయి ఆయిల్లు ఇష్టపడే కట్టించుకున్నాడు. వారిద్దరూ అక్కడ ఉండటం మాకు ఇష్టమే! అవగాహనలు ఒకరిపై ఒకరికి విడిగా ఉండి, కాపురం చేస్తేనే

కొత్తదంపతులకి అర్ధమవుతాయి.''అంది వినోద్ తల్లి సుశీల. మాటవరసలో వాళ్ళు కాపురం పెట్టేముందు తార తల్లిదండ్రులతో.

ఆమె అభిప్రాయాన్ని గోపీనాథ్‌గారు కూడా సమర్ధించారు.

''పిల్లలు ఎక్కడున్నారన్నది సమస్యకాకూడదు. వాళ్ళు ఎక్కడున్నా, ఎలా ఉన్నారు, సుఖంగా ఉన్నారా, లేదా, అన్నదే పాయింట్!'' అన్నారు. ఆయన మహా సరదా అయిన మనిషి. పైగా వినోద్ ఏ పనిచేసినా, ఏ నిర్ణయం తీసుకున్నా, తనకు కావాలని ఏది కోరుకున్నా ఏరుకున్నా అది అపూర్వ, వజ్రంలా ఉంటుందనే ఆయన నమ్మకం. అందుకే వినోద్ చెప్పగానే, తారని చూపగానే ఏమీ మాట్లాడలేకపోయారు. పైగా భార్యతో, '' నా కొడుకు బంగారం. అందుకే వజ్రం లాంటి అమ్మాయిని సెలెక్టు చేసుకున్నాడు. స్వర్గంలాంటి ఇంటిని నిర్మించుకున్నాడు. అంతా ప్లాన్డ్‌పెళ్లో నాలాగ! నా హయాంలో మన ఇండస్ట్రీ చాలా చిన్నగా ఉండేది అదే వాడిచేతికందాక ఎన్నిరెట్లు పెంచాడు. నాకొడుకు నిజంగా బంగారానికే మెరుగులాంటివాడు.'' అంటూ నవ్వారు.

ఎలాగయితేనేం కళామతల్లి కలపగా లవర్స్ అయి, పెద్దల అంగీకారంతో దంపతులయి, చిలకా గోరింకల్లా కాపురం ఆరంభించారు. కాపురం మొదలెట్టిన తర్వాత ఎవరూ రాలేదు ప్రోగ్రాం ఇమ్మని. ''హమ్మయ్య'' అనుకుంది ఇన్నాళ్ళూ తను! ఇన్నాళ్ళకు మళ్ళీ ఇల్లు వెతుక్కుంటూ వచ్చి ఇద్దరి మధ్యా కలకలం లేపిన వారయ్యారు. ఇదో సమస్యగా తోచింది తారకి. తన మనసుకి, ఆలోచనలకు అంతరాయం కలిగిస్తున్నట్లుగా, వినోద్, ''ఏయ్ తారా? ఎక్కడికెళ్ళిపోయావ్ ఆలోచనల్తో? ఏమిటోయ్ ఆ పరధ్యానం, ఆలోచనా'' అంటూ భుజం తట్టాడు.

ఒక్కసారిగా గతస్మృతులలోంచి ఇవతలకు వచ్చిన తార చిన్నగా నవ్వి-

''ఏం లేదు'' అంది.

''చెప్పు, మళ్ళీ ప్రోగ్రాం ఇస్తావా లేదా?''

''.....''

''నాకు కళలంటే చాలా ఇష్టం! నీ కళ ఇలా ఇంటిపట్టునే ఉండిపోవటం నాకిష్టంలేదు. నీవు మళ్ళీ ప్రోగ్రామ్స్ ఇవ్వు''.

''నాకిష్టం లేదు''

''బట్ ఐ లైక్ ఇట్ ...''

“ఐ డోంట్‌లైక్ బ్లడీ ....” అంటూ ఇంకా ఏదో అనబోతోంటే.

“ప్లీజ్ తారా యింకేం అనకు, మనని కలిపింది ఈ కళే! కాబట్టి నాకోసం, నాకోసమయినా ఈ సారికి అంగీకరించు... నీ పెరుగుదల, నీ అభివృద్ధి, నీకొచ్చే ప్రశంశలు, నీ ఉన్నతి, నాకు చాలా యిష్టం. నా భార్య అంతెత్తున ఉండీ గౌరవం అందుకుంటూంటే చూడాలన్నది నా కోరిక. అభిలాష. మళ్ళీ వాళ్ళు వస్తారు ఉదయం, నామీద గౌరవం ఉంచీ కాదనకు” రిక్వెస్ట్ చేస్తున్నట్లుగా, అన్నాడు. బ్రతిమాలుకుంటూ అడిగాడు.

ఆమెకు భర్త మనసు, కోరిక, ఉత్సాహం అర్థం అయినా, ఒకసారి సరే అంటే మళ్ళీ మళ్ళీ ప్రోగ్రామ్స్ ఇప్పిస్తూ ఊపిరాడనీయకుండా చేస్తాడేమో, మళ్ళీ తను వద్దనుకున్న, తనకిష్టంలేని రొంపిలోకి దిగాలా, ఇంచక్కా పిల్లల్ని కని తల్లిగా ఆనందించలా మనసులో మదనపడసాగింది. రకరకాలుగా ఆలోచిస్తూ, భర్తని చూసి జాలిపడ్తూ, నిజానికి నాట్యకళపట్ల అభిమానంతోనే కదా అతను తనకి దగ్గరయ్యింది! ఏం చేయాలి? ఆలోచించింది.

“ఈ ఒక్కసారికీ మీ కోరిక తీరుస్తాను అయ్యకారూ, ఇకముంధు ఇలాంటి ఒత్తిడిలేం చేయకూడదు.” అంది వ్యంగ్యంగా ఎక్కిరిస్తున్నట్లుగా.

“సరే ... ప్రస్తుతం ఈ ప్రోగ్రాం మర్యాద దక్కించు, వాళ్ళకీ నా మీద గౌరవం పెరుగుతుంది. భర్తమాటని భార్య గౌరవించిందని, లేదంటే కళాపోషకుడు కాదనుకుని, నీ దారికి నేనే అడ్డం వచ్చాననుకుని తిట్టుకునే ప్రమాదం ఉంది కూడా!” అంటూ ఆమెని కౌగిట్లో బంధిస్తూ, లైట్లాఫ్ చేసాడు. అమె కూడా అతని కౌగిట్లో ఒదిగిపోయింది.

* * *

చాలాకాలానికి మళ్ళీ తార నాట్యప్రదర్శన అనగానే హాలు నిండిపోయింది. నాట్యప్రదర్శన ముగియగానే హాలంతా చప్పట్ల వర్షం కురిసింది. వినోద్ ఆనందానికి అంతులేదు. భార్యకొచ్చిన ప్రశంశలకు, చప్పట్లకు, జనాలకు అభిమానాలకు పొంగిపోయాడు.అప్పటి గ్రేట్‌నెస్ ఆమె తల్లిదండ్రులకి దక్కింది. ఇప్పటి గ్రేట్‌నెస్ తనకి దక్కింది. అతనిం ఆనందాశ్రువులు జలజలా రాలుతున్నాయి. తార పట్ల ఆమె నాట్యాభినయం పట్ల మరింత ఆపేక్ష కలిగింది ఆ క్షణాల అంచి అతనిలో.

అందరూ ఆమె భర్తగా అతనిని గుర్తించి వచ్చి షేక్‌హ్యాండ్‌లిస్తూ, విషెస్ చెప్తూ, పొగుడుతూంటే, కించిత్ గర్వంకూడా వచ్చి,ది. అంతటి ఆనందం, ఆస్తి, అంతస్తు, అందగత్తెన భార్య ఫ్యాక్టరీ యాజమానత్వం.’ ఇలా ఏవి తన జీవితంలో సంభవించినా పొందలేదు. ఆనందంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు.

ఇంతలో ఎవరో వెనకగా వచ్చి, భుజంమీద చెయ్యివేసి, “మిమ్మల్ని ఆయన రమ్మంటున్నారు” అన్నారు.

ఎవరా అని వినోద్ వెనక్కి చూశాడు.

అక్కడో వ్యక్తి అందంగా హుందాగా కళ్ళజోడు సవరించుకుంటూ చాలా టీప్‌టాప్‌గా కనిపిస్తూ వినోద్‌ని చూస్తూ నమస్కరించాడు దూరంనుండే. వినోద్ ప్రతి నమస్కారం చేస్తూ “ఎవరు ఈయన?” అని మనసులో అనుకుంటూ దగ్గరగా వెళ్ళాడు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 6

***జరిగిన కథ:** ఇరువైపులవారి అనుమతితో పెళ్ళితతంగం ముగుస్తుంది. మళ్ళీ ప్రోగ్రామ్ ఇచ్చేందుకు ఒప్పిస్తాడు వినోద్. ఇదే ఆఖరిసారి. మరొకసారి స్టేజ్ ఎక్కను అనే కండిషన్‌పైనే ఒప్పుకుంటుంది తార. నాట్యప్రదర్శన ముగియగానే హాలంతా చప్పట్ల వర్షం కురిసింది. వినోద్ ఆనందానికి అంతులేదు. ఆమె భర్తగా అతనికి షేక్‌హ్యాండ్‌లు ఇచ్చారు. వినోద్ ఆనందంలో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. ఇంతలో ఎవరో రమ్మంటున్నట్లుగా చెప్పారు. ఎవరా అని మనసులో అనుకుంటూ ఆయన దగ్గరకు వెళ్ళాడు వినోద్. ఆ తర్వాత....*

" హలో... మిష్టర్..." అంటూ ఆగితే

"వినోద్" అంటూ చెప్పాడు తనపేరు.

"హలో మిష్టర్ వినోద్‌గారు.. గ్లాడ్ టు మీట్ యూ. మీరు తారగారి భర్తకదా?" అంటూ షేక్‌హ్యాండ్ ఇచ్చాడు.

"అవునండీ. మీరు?" అడిగాడు ఎవర్నట్లుగా.

"ఐ యామ్ మిష్టర్ రవితేజ... సినీ డైరెక్టర్‌ని..." చెప్పాడు అతను కించిత్ గర్వంగా ఫోజుపెడ్తూ.

"అలాగా... మీరు తీసిన సినిమాలు కొన్ని చూసాను. కానీ మీరని తెలుసుకోలేక, ఐ మీన్ వ్యక్తిగతంగా చూడక ఎవరని అడిగాను. ఎనీ హౌవ్ గ్లాడ్ టు మీట్‌యూ..." అంటూ చెప్పాడు.

"నేను తార పేరు, నాట్యం, అభినయం, అందం, అన్నీ విన్నాను. ఇప్పుడు కళ్ళారా చూసాను. స్లిమ్ పర్సనాలిటీ! ఆమెను ఎదగనిస్తే ఓ మంచి 'తార' అవుతుంది..." అంటూ ఆగాడు సందిగ్ధంగా చూస్తూ.

"అంటే, ఆమె అనందానికీ, కళకీ నేనడ్డంగా నిలుస్తానేమోననా మీ ఉద్దేశ్యం? చటుక్కుమని అన్నాడు వినోద్.

"అదికాదు వినోద్‌గారూ నా ఉద్దేశ్యం! ఆమెలో నర్తకి మాత్రమే కాదు, మంచి 'తార' కూడా దాగివుందని అది మీరు చేయూత, సహకరణ ఇస్తే వెలికి వస్తుందని, ఆమె మంచి నటిగా రాణిస్తుందని అంటున్నాను అంతే" అన్నాడు.

“సారీ, మేరేమంటున్నారో నాకర్థంకావలటంలేదు.”

అర్థంకాకుండా మాట్లాడటమూ, ద్వంద్వార్థాలతో చెప్పటమూ మీ సినిమా వాళ్ళకి అలవాటేమో, కాస్త వివరంగా చెప్పండి. అర్థంచేసుకుంటా.” అన్నాడు నవ్వుతూనే తనే. అతని మాటలకు ముందు తన మనసు నొచ్చుకోగా.

“అయితే చెప్తాను వినండి, మనం ముందు తారని కలిసి ఆమె ఎదుటే మాట్లాడుకుందామా?” అడిగాడు.

“ఆమె గ్రీన్‌రూమ్‌లో ఉంది! డ్రెస్, మేకప్ చేంజ్ చేసుకుని ఫ్రెష్ అయి వస్తుంది. నేనున్నానుగా, ఆమె మంచీ చెడులు వినేందుకు, చూసేందుకూ, చెప్పండి, ఏం ఫర్వాలేదు...” అంటూ హామీ ఇచ్చాడు వినోద్.

అప్పుడు అతను ఊపిరి పీల్చుకుని-

“హమ్మయ్య” అని మనసులో అనుకుని “ఆమె భర్త మంచివాడే, పైగా అమాయకుడిలా, భార్య ఉన్నతినే కోరుకునే కళాపోషకుడిలా ఉన్నాడు ఫర్వాలేదు, వచ్చిన పని చెప్పేస్తే ఒక పనైపోతుంది” అనుకుని నవ్వాడు.

“నేను ప్రస్తుతం తీయబోయే ఆమెకి ఇద్దరా?” అన్న సినిమాకి హీరోయిన్ కోసం, అదీ కొత్త పరిచయం కోసం వెదుకుతున్నాను. ఎవరో తార పేరు సూచించగా ఇక్కడికి వచ్చాను. హండ్రెడ్ పర్సెంట్ సాటిస్‌పై అయ్యాను. ఆమె తరపువారెవరా అని చూస్తుండగా మీ భుజంతట్టి పిలిచిన వ్యక్తే మీ గురించి చెప్పిమరీ మిమ్మల్ని నా దగ్గరకు పంపాడు. అందుకని మీరు ఒప్పుకుంటే...” అంటూ ఆగాడు.

వినోద్‌కు అదివినీ షాక్ తిన్నంత పనయ్యింది.

యాభై సినిమాలకు పైగా డెరెక్ట్‌చేసిన ఓ ప్రఖ్యాత సినిమా డైరెక్టర్ సరాసరి తన వద్దకే వచ్చి, తారని ఎకాయెకి హీరోయిన్‌నే చేస్తాననటం ఆశ్చర్యం, ఆనందం అనిపించింది. నోటమాట పెగల్లేదు. కలా నిజమా అని అనుకున్నాడు. గిల్లుకుని చూసుకున్నాడు. అప్పుడు కానీ తను చూసేది, విన్నదీ, నిజమనిపించేలదు తనకి!

“ఏం మాట్లాడరు? మీకిష్టం లేదా మీ భార్య ఉన్నతి? పారితోషికం పది లక్షలు ఇస్తాను.... ప్లీజ్... ప్లీజ్ కాదనకండి...” వినోద్ చేతిని అతని చేతుల్లోకి తీసుకుని అంటూంటే. వినోద్‌కి నోటమాటరాకా, “హీరోయిన్ పోస్టా? పది లక్షలా? అదీ ఓ పెద్ద డైరెక్టర్ డైరెక్షన్‌లోనా, ఓ మై గాడ్! తన భార్య నిజంగా ఎంత అదృష్టవంతురాలు! ఛీ, ఆమెకాదు అదృష్టవంతురాలు, నేను, నేను అదృష్టవంతుడ్ని ఆమెను కట్టుకున్నందుకు.

అందాలరాశి నాభార్య అయినందుకు! అసలే హాల్లోని జనం రెస్పాన్స్ చూసి ఉక్కిరిబిక్కిరి అవుతున్న నాకు ఇంతలో ఈ న్యూస్ మరీ సర్ప్రైజ్‌గా, థ్రిల్‌గా ఆనందంగా అనిపిస్తూ నోరుపడిపోయేలా చేస్తోంది. ఇంకానయం గుండె ఆగిపోయేలా చేసిందికాదు ఈ అవకాశం'' ఇలా ఆలోచనలు ఆనందం ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

కానీ క్షణంలోనే తేరుకుని, తార తనకిచ్చిన వార్నింగ్, ఆమె ఉద్దేశ్యం, ఆమె ఆలోచన, గుర్తుకు రాగా నీరుకారిపోయాడు. ఏం చెప్తాడు, ఇప్పుడు తనకు తను ఏం నిర్ణయించి చెప్పగలడు. ఆమె తనకు భార్యే అయినా, ఆమెపై పెత్తనం తనకులేదే! ఆమె నిర్ణయమే ఆమెది! ఒకవేళ ఏం చెప్పినా, ''మీకు నా  నుంచి వచ్చే డబ్బుపై ఆశపుట్టిందా?'' అంటూ అడిగితే తన తల ఎక్కడ పెట్టుకోవాలి అప్పుడు? ఈ ప్రోగ్రామ్‌కే నానా తంటాలు పడాల్సివచ్చిందితను. ఇంక సినీతారగా అంటే ఒప్పుకుంటుందా? అమ్మో, చంపెయ్యదూ? - అబ్బ, అలా అనీ వచ్చిన ఛాన్స్ పోగొట్టుకోవాలా? ఇదో మంచి సదవకాశం! గోల్డెన్ ఆపర్చునిటీ! ఏం చెయ్యాలి ఇప్పుడు? తార ప్రోగ్రామ్ అయినాక తనమీద చిరాకుతో కోపంతో ఎంత కోపం తెచ్చుకుందో ఏమిటోః తర్వాత ఆమె ప్రభావం తన మీద ఎలా ఉంటుందో ఏమిటో? తనని రక్షించేవారెవరు? తనని కాపాడే వారెవరు? తన సంసారం నిలిపేవారెవరు?'' అని ఆలోచించుకుంటూ, ''ఛీ, తనేంటి ఇలా ఆడదానిలా సంసారాలు, కాపురాలు, భయాలు, అంటూ ఆలోచిస్తున్నాడు. అంతేకదా మరి/ ఆమంటే తనకు ప్రాణం, విపరీతమైన ఆపెక్షన్, లవ్వు, మోజు, అంతకన్నా ఆమె టాలెంట్ పట్ల మరీను. అందుకే ఇంత ఆలోచన...'' ఇలా ప్రశ్నలు, జవాబలు తనకుతానే వేసుకుంటూ ఆలోచనలో ఉండగా, రవితేజ అతన్ని తడుతూ.

''ఏంటండీ, అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు? డబ్బు సరిపోలేదా? పదిహేను లక్షలు ఇస్తాను. ఆమెను ఒప్పించండి! ఎందుకంటే నా కథకి సరిపోయే హీరోయిన్ ఆమె... ఆమె అయితేనే నా సినిమా పండుతుంది'' అన్నాడు. ఇక లాభంలేదనుకుని వినోద్ అప్పుడు - ''మీరు ఏమీ అనుకోకుండా ఉంటే ఒకమాట...'' అన్నాడు.

''చెప్పండి'' సందేహంగా ముఖం పెడుతూ అన్నాడు రవితేజ.

''మీరు రేపు సాయంత్రం ఈ ఎడ్రసుకి వచ్చి కలవండి.''  అంటూ విజిటింగ్ కార్డు ఇచ్చాడు. అది తీసుకుని -

''ఎందుకు? ఈలోగా ఆమెని ఒప్పించి ఉంచుతారా? నవ్వుతూ అడిగాడు రవితేజ.

''కాదు నేను అప్పటికప్పుడే మిమ్మల్ని చూసినట్లు మీ మాటలు విననట్లో నటించి ఆ తర్వాత ఆమెని ఒప్పించటానికి ట్రైచేస్తాను.

''అదేమిటి?''

"అది అంతేలెండి, మీ కర్థమవదు. నే చెప్పినట్లు చెయ్యండి. మన తొలి పరిచయం మా ఇంట్లోనే జరిగినట్లు ఉండాలి. సరేనా?"

"సరే మరి ఆ తర్వాత అయినా ఆమెని ఒప్పించాలి."

"చూస్తాను అన్నానుగా" అంటూ అతన్ని పంపించేసాడు. అతను అటువెళ్ళగానే యిటు తార రానే వచ్చింది. ఇద్దరూ చెప్పవలసినవాళ్ళకు చెప్పిమరీ బయల్దేరారు. వినోద్‌ని అడుగుతుంది తార. "కుమార్ మీకు తోడుగా లేడా?" అంటూ. "ఇప్పటిదాకా ఉన్నాడు. ఓ అరగంట ముందే తనకు అర్జెంటుపని ఉందంటూ వెళ్లిపోయాడు." చెప్పాడు. "మీ గీత నీతో ఉండా గ్రీన్‌రూంలో సాయంగా?" "ఆ... అదీ ఇప్పుడే వెళ్ళింది అటుగా" అంది తార. కానీ, గీతా వెళ్ళిపోయి చాలాసేపే అయ్యింది. భర్తకు చెప్పటం ఇష్టంలేక ఊరుకుంది.

ఇద్దరూ బయటకొచ్చి కారెక్కబోయారు. అనుకోకుండా అక్కడికి దూరంగా దృష్టిపడిరది ఇద్దరికీ. చెట్టుకింద బెంచీమీద గీతా, కుమార్‌లు దగ్గరదగ్గరగా కూర్చుని భుజాలు తగిలాలా అనుకుని నవ్వుకుంటూ మాట్లాడటం చూసి ఆశ్చర్యపోయారిద్దరూ"

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 7

***జరిగిన కథ: ప్రదర్శన భాగా జరిగినందుకు ఉబ్బితబ్బిబ్బవుతున్న వినోద్‌కు సినీ డైరెక్టర్ రవి తేజ రావడం, తారను తన సినిపాలో హీరోయిన్‌గా కావాలని అడగటం ఎంతో ఆశ్చర్యం వేసింది. నోటమాట పెగల్లేదు. కానీ ఇంతలోనే తార పెట్టిన కండిషను గుర్తుకు వచ్చింది. దాంతో రవితేజను మర్నాడు ఇంటికి రమ్మని ఎడ్రసు ఇచ్చి, వారిద్దరికీ అక్కడే పరిచయం అన్నట్టుగా వ్యవహరించమని, ఆ తర్వాత ఆమెను ఒప్పిస్తానంటూ చెప్పి పంపించాడు. తార, వినోద్‌లు బయటకి వెళ్ళి, కారెక్కబోతుంటే కనిపించిన గీతా, కుమార్‌ల దృశ్య చూసి ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత....***

ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. నవ్వుకున్నారు.

"అక్కడికి వెళ్దామా?" అని అడిగింది తార.

"వద్దు... మొదట్లో మనం పడిన అవస్తే వాళ్ళూ పడుతున్నారు. వంటరితనం, ఏకాంతం, ప్రశాంత వాతావరణం కావాలి ప్రేమికులకి, అది మనకీ ఎక్స్‌పీరియన్సే కదా! వాళ్ళనెందుకు డిస్టర్బ్ చేయడం.." అన్నాడు.

‘‘సరే మీ ఇష్టం....’’ అంటూ కారెక్కింది

వినోద్ కూడా కారెక్కి డోర్‌వేసి, కారు స్టార్ట్ చేసాడు. రోడ్డెక్కగానే కారు స్పీడు అందుకుంది.

‘‘ప్రోగ్రాం బాగా జరిగింది కదూ!’’ ఆమె మూడ్ ఎలా ఉందో తెలుసుకోవాలని అడిగాడు.

‘‘ఊఁ...’’ అది.

‘‘నీకు ఆనందంగా లేదా?’’

‘‘ఎందుకు? దేనికోసం’’

‘‘ఇన్నాళ్ళకు నీ ప్రోగ్రాం ఏర్పాటు చేసినా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చినందుకు!’’

‘‘కళమీదే ఇష్టంలేని దానిని, ఇంక అభిమానులున్నరనో, ఆడియన్స్ వచ్చారనో అవి చూసి మాత్రం ఏం ఆనందిస్తాను?’’

‘‘నీకు ఆనందంగా ఉందా?’’ మళ్ళీ తనే అడిగింది. రివర్స్‌గా.

‘‘ఎందుకు?’’

‘‘నాచేత బలవంతంగా అయినా నాట్యప్రదర్శన ఇప్పించినందుకు’’

అంటే, ఈమెకింకా నామీద కోపంగానే ఉందన్నమాట. అని మనసులో అనుకుని, పైకి మాత్రం నవ్వుతూ -

‘‘అదేమిటి తారా, అలా అంటావు! నేను నీచేత బలవంతంగా ఒప్పించానని ఎందుకనుకుంటావు? కళలపట్ల నీ అభివృద్ధిపట్ల నాకున్న మక్కువ అటువంటిది. అని ఎందుకనుకోవు. ఎన్నో సార్లు చెప్పాను. నీవంటే నాకు ఎంత ప్రేమో అంతకంటే ఎక్కువ నిన్నో మంచి కళాకారణిగా ఎదిగించి చూసి ఆనందించాలని. అందుకేగా నిన్ను చేసుకుంది. అమ్మానాన్నల బర్డెన్, గోల, కూడా నీకు

ఉండకుండా వేరుగా తీసుకువచ్చింది’’ అన్నాడు.

అతను నొచ్చుకున్నాడని ఆమె గ్రహించింది.

అందుకే ఇంకేం మాట్లాడలేదు.

ఆమె మూడ్ మంచిగా ఉంటే, రవితేజ సంగతి చెప్పాలని చూసాడు, కానీ మొదటికే ఎసరు పెట్టింది ఆమె. అందుకే వినోద్‌కూడా మౌనంగా ఉండిపోయాడు.

మరి కాసేపటికి కారు ఇల్లుచేరింది. కారు ఆపంగానే ఆమె ముందుగా దిగి గేటుతీసి లోపలికి నడిచింది. వినోద్ కారు పార్క్‌చేసి వచ్చాడు.

రాణి ఇద్దరికీ మంచినీళ్లు, కాఫీలు పట్టుకొచ్చి ఇచ్చింది. మౌనంగా ఇద్దరూ అవి తీసుకుని తాగారు. తర్వాత డ్రెస్ మార్చుకుని ఫ్రెష్ అయి, భోజనం అయిందనిపించుకుని, పడకగదిచేరారు.

స్విచ్ ఆఫ్ చేసి వచ్చి ఆమె పక్కనే అతను పడుకుంటూ, అడిగాడు మెల్లగా.

''తారా...''

''ఊఁ...''

''నా మీద కోపం వచ్చిందా?''

''ఏం లేదు!''

''లేదు, ఏదో ఉంది చెప్పవూ?''

''మీకు నేనంటే చాలా ఇష్టం. ప్రేమ, ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమిస్తారు. అవునుకదా?''

''అవును. అందుకేకదా, ఆలస్యం లేకుండా చేయకుండా ఈ అప్సరసని అర్జంటుగా పెళ్ళికూడా చేసేసుకున్నాను.''

''అవునుకదా, అదేవిధంగా మీకు నా అభివృద్ధి, నన్నో పెద్ద టాప్‌లెవల్ కళాకారణిగా కూడా చూసుకోవాలన్నది తాపత్రయం అవునా?''

''అబ్బ నన్ను ఎంత బాగా అర్థంచేసుకున్నావు. నీ ఉన్నతి, నీ పేరుకోసం, నిన్ను బాగా స్టాండ్ చేయటం కోసం నేనెంతయినా కృషిచేస్తాను. అందుకే బిజినెస్‌లో అక్కడ ఎక్కువ నాన్ననే కూర్చోమంటున్నాను. అవరముంటే నీవు ప్రోగ్రామ్స్‌తో ఉక్కిరి బిక్కిరిగా ఉంటే నాన్ననే ఇండస్ట్రీ చూసుకోమని చెప్పి, నేను అహర్నిశలో నీ మంచి చెడులు, నీ కాల్‌షీట్లు చూసుకోవాలన్న ఆశ, కోరికతోనే ఉన్నాను. నీకన్నా నాకు ఏదీకూడా ఎక్కువగాదు.'' అంటూ అతను ఆనందంగా చెప్పుకుపోతుంటే ఆమె మధ్యలో అందుకుని...

“ఆ ఊహలన్నింటితో మీరు నన్ను కట్టుకున్నారు. కానీ నాకు సంసారపక్షంగా భర్తని చూసుకోవటం, పిల్లల్ని కని ఆనందించటం ఇష్టం. ఇక్కడే మనిద్దరి మధ్యా తేడాలొచ్చేది ఆలోచనల్లో...’ అంది.

“పోనీలే ఇప్పుడవన్నీ ఎందుకు ఈపూట ఏదైనా ఉందా లేదా?” దగ్గరకు లాక్కున్నాడు. ఆ టాపిక్‌ని అంతటితో తుంచెయ్యకపోతే, మర్నాడు రవితేజ వచ్చేసరికి పూర్తిగా తార మారిపోయి కూర్చుంటుందనే భయంతో.

ఆమెలోనే అప్పటికే కోరిక రగిలింది. అందుకే కాదనలేదు. కౌగిలిలోకి సులభంగానే వచ్చి చేరింది. మరి కాస్సేపట్లో ఒకరిలో ఒకరు చేరి ఆనందాల అంచులు చేరారు. మత్తుగా నిద్రలోకి జారుకున్నారు.

* * *

ఉదయం పది గంటలు కావస్తున్నా వినోద్ బద్ధకంగా అలా పడుకునే ఉన్నాడు. తార వచ్చి లేపింది.

“ఏం మహాశయా, ఫ్యాక్టరీకి వెళ్ళరా ఈరోజు? అందులో మీ వర్కర్స్‌కీ జీతాలిచ్చే రోజు కూడా ఈ వేళ” అంటూ దుప్పటిలాగింది. అదే అదునుగా గబుక్కున ఆమె చెయ్యిపుచ్చుకుని లాగి ఒక్క ఉదుటున తన కౌగిలిలో బిగించాడు.

“అబ్బ వదులు, ఏం పని ఇది? ఇంకా తనివి తీరలేదా? తాపం ఆగలేదా?” చిరుకోపం ప్రదర్శిస్తూ తను లేచే ప్రయత్నం అయినా చేయకుండానే అంది.

“ఆలో మగల తాపాలు, ఒక్క వేళలో, ఒక్క పూటలో తీరేవా? అందులో నీలాంటి అందమైన అప్సరసతో...” అంటూ మరింత గట్టిగా బంధిస్తూంటే....

“అమ్మగారూ కాఫీ...” అంటూ రెండు కప్పుల కాఫీలతో రాణి వచ్చి పిలవటం చూడటం కూడా జరిగిపోయింది.

తార ఒక్క ఉదుటున లేస్తూ, వినోద్‌ని కోపంగా చూడటమేకాక, రాణిని...

“ఎన్నిసార్లు చెప్పాలే, గదిలోకి వచ్చే ముందు, పిలవటమో, తలుపు తట్టడమో చేసి రావాలని” అంది. విసుగ్గా కసురుగా.

రాణి “సరేనమ్మా.. క్షమించండమ్మా” అంటూ కాఫీలు ఇద్దరికీ అందించి వెళ్ళిపోయింది.

రాణి పదిహేను పదహారేళ్ళ పిల్ల. మంచి ఎత్తరిగా ఉంటుంది. అమ్మానాన్నల దగ్గర పనిచేస్తూ, తనకోసం తన పెళ్ళి కాగానే కాపురానికి రాగానే తోడుగా అన్ని పనులు చూసుకుంటుందనే, రత్తాలు అమ్మానాన్నలు చెప్పగా పంపించింది ఈమెని. కానీ వయసొస్తున్న పిల్లకదా, ఇలాంం సీనులు చూస్తే బాగుండదని ఆమె భయం. అందుకే అలా కసిరింది.

*(ఇంకావుంది)*

**వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## ఆశల వలయం - 8

***జరిగిన కథ: తార, వినోద్ ఇద్దరూ ఇంటికి చేరారు. దారిలో తా మూడ్ బాగుంటే రవితేజ సంగతి చెప్పాలని చూశాడు వినోద్. కానీ ఆమెకు ఇంకా కోపం తగ్గలేదని తెలిసి మౌనంగా ఉండిపోయాడు. భోజనాలయిన తర్వాత పడుకునే ముందు వినోద్ తారను పలకరించి చూశాడు. కానీ అప్పుడుకూడా తనకు కళలంటే ఇష్టంలేదన్న విషయంలోకి టాపిక్ మారుతుంటే మర్నాడు రవితేజ వచ్చేప్పటికి తార మూడ్ పూర్తిగా మారిపోతుందేమోనని భయంతో టాపిక్‌ను కట్‌చేశాడు. ఆ రాత్రి ఆనందంగా గడిచింది. ఆ తర్వాత....***

వినోద్ నాలుగ్గంటలకల్లా ఇంటికి వచ్చేశాడు. తార యింకా తయారవకపోవడం చూసి....

అదేంటోయ్ నీకేం చెప్పాను?" అన్నాడు ఆశ్చర్యంగా.

"తమరు ఐదుగంటల వరకు రారనుకున్నానండీ సార్, అప్పుడే వచ్చేసారా? సరే, ఓ అరగంటలో తయారయిపోనూ" అంటూ, రాణికి కాఫీ పట్టుకొచ్చి ఇమ్మని పురమాయించి బాత్రూమ్ వైపుకు నడిచింది.

వినోద్ కాఫీ తాగి టైం చూసుకుంటున్నాడు. ఎందుకుంటే తను ముందే రవితేజకి ఫోన్‌చేసి, ఐదుగంటలకల్లా వచ్చేయమని చెప్పాడు. తను బయటకెళ్ళినప్పుడే ఫోన్ చేసేసాడు. ఇంట్లో అయితే తార వింటుంది. ప్రీప్లాన్ అని అంటుందని.

తార అందంగా తయారయి వచ్చింది. వినోద్ తనివితీరా చూసుకున్నాడు. తన ముద్దులభార్యని. మనసులోనే దేవుడ్ని ప్రార్థించాడు.

"సాయినాథా నా ప్రయత్నం ఫలించేలా చెయ్యి నాయనా?" ఆమె ఓ గొప్ప నటి కావాలన్నది నా ఆకాంక్ష. ఆమెలోని నటన కళ అభినయం వెల్లడికావాలి. గుప్తంగా కుచించిపోకూడదు. నాలుగు గోడలమధ్యనే, నా భార్య ఓ పెద్దనటి అని అనిపించుకున్నప్పుడే నాకు ఆనదం, నా కోరిక తీరేది. ఇలా ఆలోచిస్తూ అలా చూస్తున్న భర్తతో...

"ఏయ్, ఏమిటలా చూస్తున్నావ్? దిష్టితగులుతుంది" అంది నవ్వుతూ వచ్చి పక్కనే కూర్చుంటూ.

వినోద్ కూడా నవ్వి -

"నా దిష్టి ఏమీ తగలదులే! భయపడకు!" అన్నాడు. ఇద్దరూ నవ్వుకుంటున్నారు. అలాగే ఏవో ఏవేవో జోక్స్ వేసుకుంటూ అంతలో ఇంటి ముందు కారాగింది.

అందులోంచి దిగిన వ్యక్తి సరాసరి గేటుతీసుకుని లోపలికి వస్తూ వినోద్‌ను చూస్తూ విష్ చేయటం తార చూసంది. ఆశ్చర్యంగా.

"ఈయనెవరు? మీకు ముందే తెలుసా? అంది.

"నాకేం తెలుసు? విష్ చేస్తూంటే నేనూ విష్‌చేస్తున్నాను అంతే!" అన్నాడు తడువుకోకుండా వినోద్. తర్వాత ఆ వ్యక్తి వినోద్ చూపించిన సోఫాలో కూర్చుంటూ నవ్వాడు.

తార లేచి లోపలికి వెళ్ళిపోయింది. అదిచూసి, "ఆగమ్మా, అలా కూర్చో... నేను వచ్చింది మీ కోసమే..." అంటూంటే తార ఆశ్చర్యపోయింది. భర్త వంక చూసింది. "నాకేం తెలవదు. అతనెవరో, ఏందుకొచ్చాడో" అన్నట్లుగా తన ఆశ్చర్యం ప్రకటిస్తూ చూసాడు అమాయకంగా మొఖం పెట్టి.

"నేను వచ్చేది ఫోన్ చెయ్యకుండా, మీకు చెప్పకుండా సడన్‌గా రావటం జరిగింది. మీ ఇద్దరికీ నేను తెలవదు. మీకు నేను కొత్త. కానీ, నాకు మీరు తెలుసు! తార ఓ మంచి ప్రఖ్యాత నాట్యతారగా, ఆమె భర్త అభిరుచులు, అవగాహన, ప్రోత్సాహం అందించే మంచి వ్యక్తిగానూ.

వినటమేగాక, నిన్న ప్రదర్శనలో కళ్ళారా చూసాను. మీ ఇద్దర్నీ మనసులోనే అభినందించడం కాక, అంటూంటే కించిత్ కోపం మనసులో తమ ప్రయాణానికి అతను అడ్డుగా వచ్చాడన్న కోపం ఉండగా, పైకి మాత్రం నవ్వుతూ...

"పర్సనల్‌గానూ కలిసి అభినందించి వెళ్ళాలని వచ్చారా సార్. థాంక్యూ వెరీమచ్... మేము బయటికి వెళ్ళామని రెడీగా ఉన్నాం... అవునా, మీకు మీ అడ్రసు ఎవరిచ్చారు?..." అంటూంటే, అతను ఆశ్చర్యంగా, అర్థంకాక వినోద్‌వైపు చూశాడు. వినోద్ కళ్ళతో సౌజ్ఞచేస్తాడు.

"అంతా తర్వాత చెప్తాను కంగారు పడకండి" అన్నట్లుగా.

"పర్శనల్‌గా అభినందించటమే కాదు తల్లీ... నీతో పని ఉండికూడా వచ్చాను." అన్నాడు నవ్వుతూ.

"నేనింక నాట్య ప్రదర్శనలు ఇవ్వనండీ..." ముందే చెప్పేసింది.

"ఇవ్వద్దమ్మా ఇంక ప్రదర్శనలిచ్చినా ఏం బావుంటుంది.... అది డీగ్రేడ్ అయిపోదూ..."

“మా బాగా చెప్పారు. ఆ మాట మా వారితో అనండి.” అంటూ సంతోషిస్తూ “ఈయనెవరో నా హితోభిలాషిలా ఉన్నాడు” అనుకుంటూ వినోద్ పక్కనే కూర్చుంది.

“చూడండి వినోద్‌గారూ, తాతగారు చెప్పంది నిజమే! ఇకపై ఎకాయెకి నటనతో ఎదిగిపోతుంది. నటిగా నటనలో తన సామర్థ్యం నిరూపించుకోవాలి ఇక ముందు, ఏమంటారు?” ఏమీ ఎరనట్లే అతను సంభాషణ ప్రారంభించాడు.

పంతయినా డైరెక్టరుకదా, సినిమాలలో క్యారెక్టర్స్‌తో ఆడుకుని, ఆడుకుని, వాల్ళని ఎలా మరల్చాలో, వాళ్ళ నాడిని ఎక్కడ పట్టుకోవాలో, వారి నుంచి తనకు కావలసిందేమిటో ఎలా రాబట్టుకోవాలో బాగా తెలిసిన పక్స్‌పీరియన్స్‌డ్ డైరెక్టరాయె!

“ఏమిటి? మీరంటున్నది?... నాట్యం వద్దు అంటున్నారు. నటిగా ఎదగాలంటున్నారు అంటే ఏమిటి?

“ఇంకా అర్థం అవలేదా సార్... నేను డైరెక్టర్ రవితేజని. ఇప్పటికి చాలా సక్సెస్‌ఫుల్ సినిమాలు తీసాను. ప్రస్తుతం ‘ఆమెకి ఇద్దరా?’ అన్న పిక్చర్‌కి మన తారని హీరోయిన్‌గా తీసుకుందామని వచ్చాను. రెమ్యూనిరేషన్ కింద మీరు ఊఁ అంటే పదిహేనులక్షలు ఇద్దామనకుంటున్నాను. ఇదిగో టోకెన్ ఎడ్వాన్స్‌గా ఐదు లక్షలు. ఇవిగో ఇవి అగ్రిమెంట్ కాగితాలు. అన్నిటితో ప్రిపేర్ అయ్యే వచ్చాను.” అంటూంటే వినోద్ ముఖం ట్యూబ్‌లైట్‌లా వెలిగిపోయింది ఆనందంతో. తారకి మాత్రం పట్టరాని కోపం వచ్చింది. అనుమానంగా వినోద్‌ని చూసింది. ఇది ఇతని ప్లాన్ కాదుకదా అన్నట్లుగా, అతను అమాయకంగా మొఖం పెట్టి ఆశ్చర్యంగా నటించాడు. “చూడండి. నాట్య ప్రదర్శన వద్దంటే మీరు నాతరపు మాట్లాడి, వా వారికి బుద్ధిచెప్తారని ఆవించానే కాని, నటిగా చేసి నన్ను మరింత మురికి కూపంలోకి లాగుతారని అనుకోలేదు. పైగా డబ్బు, అగ్రిమెంట్లు కూడా తేవటానికి a అంగీకారం, ముఖ్యంగా నా అంగీకారం అక్కర్లేదా? ప్లీజ్ గెట్ అవుట్...” అంటూంటే రవితేజా, వినోద్‌లు ఆశ్చర్యపోయారు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 9

***జరిగిన కథ: ముందే ఫోన్‌చేసి ఐదుగంటలకు రమ్మని రవితేజకు చెప్పి తను ఇంటికి వచ్చాడు వినోద్. తారను త్వరగా తయారవ్వమన్నాడు. తార రెడీఅయ్యి వచ్చింది. ఇంతలో వచ్చిన రవితేజను చూసి వినోద్ విష్‌చెయ్యడం తారకు అనుమానంగానే***

***అనిపించింది. అతను తారను అభినందించేందుకే వచ్చాడనుకుంది. కానీ సినిమాకు నటిగా బుక్ చేసుకునేందుకు తన అంగీకారాన్ని తెలుసుకోకుండా అగ్రిమెంటుతో వచ్చానని రవితేజ చెప్పేసరికి, తార పట్టరాని ఆగ్రహంతో "ప్లీజ్ గెట్ అవుట్" అంటుంటే రవితేజ, వినోద్‌లు ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత....***

అప్పుడర్థమయ్యింది వారిద్దరి మనోభావాలు రవితేజకి. అతనికి కళపట్ల యిష్టం. ఆమెని పైకి తీసుకురావాలన్న తాపత్రం అతనిలో చాలా ఉంది. అమె అందుకు విరుద్ధం. అయితేనేం భర్తగా ఆమెను ఒప్పించగలడు నయానో, భయానో, ఆమెకి ఇష్టం లేకున్నా, ఎందుకంటే, ఓ పక్క అవకాశం అనుకోనంత డబ్బు కళ్ళముందు ఉంది. భర్తకి ఇష్టంలేని పని భార్య చేసి నెగ్గలేదు. కానీ, భార్యకిష్టంలేకున్నా భర్తచేయించగలడు. ఒకవిధంగా వినోద్ తనకి ఫేవర్‌గా ఉన్నాడు కాబట్టి అతనే చూసుకుంటాడు, భార్యని ఎలా ఒప్పించాలో అనుకున్నాడు మనసులో.

అంతలో వినోద్ తారని-

"తారా, నువ్వేం మాట్లాడుతున్నావో తెలిసే మాట్లాడుతున్నావా? ఆయన ఓ పెద్ద గుర్తింపుగల డైరెక్టర్. స్వయంగా వచ్చి నిన్ను ఓ మంచి నటిగా తీర్చిదిద్దుతానంటే, యస్ ఆర్ నో అన్నది ఆలోచించుకుని టైం తీసుకుని చెప్పాలి. అంతే కానీ, ఇలా చిన్నపిల్లలా ఏం బాగోలేదు" మందలిస్తున్నట్లుగా అని -

"సారీసర్... ఆమెకి తొందరెక్కువ, పైగా ఇష్టంలేకున్నా నా మాట మీద నిన్న వచ్చి ప్రోగ్రామ్ ఇచ్చింది. ఇంకా ఆ కోపం పోలేదు. ఇంతలో మీరు వచ్చి మరో ఆఫర్ ఇచ్చేసరికి తిక్కపుట్టింది. తను ఓ ప్రొఫెషనల్‌గా నిలబడాలనుకోవటం లేదు. తనని నేనే ఓ ప్రొఫెషనలిస్టుగా పెద్ద ఖ్యాతిలో, ఉన్నత స్థాయిలో చూడాలని తాపత్రయ పడుతున్నాను. ఎనీహౌవ్, ఆమె తరపున నేను మరోసారి సారీ చెప్తున్నా..." అన్నాడు. రాణిని పిలిచి, బిస్కెట్స్, టీలు పట్రమ్మని ఆర్డర్ యిచ్చాడు. తార మౌనంగా కూర్చుంది. ఇష్టం లేకున్నా. "ఈ యములాడు పందుకొచ్చినట్లో, నా ప్రాణాలు తీయటానికి అసలే వినోద్‌కి ఖ్యాతి, కళ డబ్బు పిచ్చి ఎక్కువ. ఇంక సినిమావాడు కనిపిస్తే వదులుతాడా! నా ప్రాణాలు తీసయినా ఒప్పించడూ!" మనసులో గొణుక్కుంది పైకి ఏమీ అనలేక, చెయ్యలేక. రాణి ఒక ట్రేలో బిస్కెట్లు, మూడు కప్పుల్లో టీలు పట్టుకొచ్చింది.

"తీసుకోండి రవిగారూ...." వినోద్ అన్నాడు.

అతను అవి తీసుకోలేదు. తారని చూస్తున్నాడు.

"తీసుకోండి..." అంది, తనూ ఓ కప్పు అందుకుంటూ.

అప్పుడు రవితేజ టీతోపాటు నాలుగు బిస్కెట్లు తీసుకున్నాడు.

అతను అందంగా లేకున్నా పరసనాలిటీకేం లోటులేదు. మంచి వ్యక్తి. పట్టుదల మొండితనం ఎక్కువ. తనకు కావల్సింది అందుకోటమూ సాధించటమూ అతనికి తెలుసే తప్ప, సహజంగా ఓటమి అంగీకరించడు. అందుకే అన్ని సూపర్‌హిట్ సినిమాలు చేయగలిగాడు. అయితేనేం తార విషయంలో ఖంగుతిన్నాడు. ఇక్కడ పట్టి మొండితనం చాలదు. జగమొండిగా మారవలసిందే! రివర్స్ గేర్‌లో కాకుండా ఫావరబుల్‌గా మంచితనంగా ఆమె పట్లస్థానం సంపాదించుకోవాలి. ఒకేసారి కాకుండా మెల్లమెల్లగా ఆక్రమించాలి. ఇలా ఆలోచిస్తూ టీ పూర్తిచేసి, కప్పు టీపాయ్‌మీద పెడ్తూ...

"మరీ నే వెళ్ళిరానా?" అడిగాడు ఇద్దర్నీ చూస్తూ.

" సరే..." అంది తార గబుక్కున.

వినోద్ మాత్రం ఏం మాట్లాడలేదు. "విషయం ఏదో తేల్చుకునే వెళ్ళండి" అన్నట్లుగా చూసాడు. అది గ్రహించి, "ఏమ్మా, అగ్రిమెంట్ సంతకం చేసి, డబ్బుతీసుకుంటేనే వెళ్ళొస్తామరి. ఫరదర్ డిటైల్స్ పరదర్‌గా చెప్తాను" అంటూంటే, తార భర్తని చూసింది. "నా అభిప్రాయం నువ్వే చెప్పెయ్యి" అన్నట్లుగా.

అతను ఆమె ఉద్దేశ్యానికి నెగిటివ్‌గా ఆమె అంగీకారం కోసం ఆశించక -

"నేను చెయ్యనా, అగ్రిమెంట్‌మీద సైన్..." అన్నాడు.

"లేదు ఆవిడే చెయ్యాలి... ఆవిడే కదా మా హీరోయిన్" అన్నాడు.

తార లేచి వెళ్ళిపోయింది లోపలికి కోపంగా.

వినోద్ రవితేజ ఆ అకస్మాత్ సంఘటనకు ఆశ్చర్యపోయారు.

"ఇఫ్ యూ డోంట్ మైండ్, మళ్ళీ వచ్చి కలవండి. నేనెలాగయినా ఆమెని ఒప్పించి, నచ్చజెప్పి, నచ్చచెప్పించి, మీకు సైన్ చేయిస్తాను! నాది భరోసా! ఈ విషయంలో నేను ఆమెతో కాంప్రమైజ్ అవను సరికదా. మీతోనే ఫుల్‌గా సహకరిస్తాను. నా కోపరేషన్ మీకే ఫుల్‌గా ఉంటుంది. పందుకంటే నా భార్యని ఓ మంచి నటిగా మీ చేతుల్లో పెడితే మీరు తీర్చిదిద్దగలరన్న నమ్మకం నాకుంది. ఆమె పైకి రావాలన్నదే నా తపన. నా ఆకాంక్ష! అందుకు నేనేం చేయటానికైనా సిద్ధమే." అంటూ హామీ ఇచ్చాడు. రవితేజ చాలా ఆనందించాడు. ముప్పై లక్షలు ఇవ్వనిదే తనకు హీరోయిన్ రాదు. ఈ పాత్రకి. అలాంటిది పదిహేను లక్షలకే మంచి గ్లామర్ క్వీన్‌ని పట్టేసాననుకుంటూ మురిసిపోయాడు.

"అయితే పట్టుకొచ్చిన డబ్బు పట్టుకుపోవటం ఎందుకు? మీ దగ్గర ఉంచండి. మీకు లొంగకున్నా లొంగేమార్గం మా సినిమా వాళ్ళదగ్గరుంటుంది. అందులో ఒకటి మీకు చెప్తాను. మీరు నేనూ కలిస్తే ఆమెని లొంగదీయటం ఎంత? మరి నేవస్తాను రెండు రోజుల తర్వాత" అంటూ అతను కదిలాడు పళ్ళికిలించుకుంటూ. అతని మనసులో ఉన్న ఆలోచన వినోద్‌కేం తెలుసు. రవితేజ వెళ్ళంగానే వినోద్ డబ్బు తీసుకువచ్చి బీరువాలో పెట్టాడు. తార ఏం చేస్తోందోనని ఆమె ఉన్న గదివైపుకి వెళ్ళి తొంగి చూసాడు. మంచమీద బోర్లా పడుకొని తలగడలో తలదూర్చి ముఖం మూసుకుంది. వినోద్ అది చూసి సైలెంట్‌గా హాలులోకి వెళ్ళి రిలాక్సింగ్‌గా సోఫాలో కూర్చుని సిగరెట్టు తీసి వెలిగించి ఆలోచనగా కళ్ళు మూసుకున్నాడు.

* * *

మర్నాడు ఉదయం నిద్రలేచిందగ్గర్నుంచి తార వినోద్‌ల మధ్య మాటలులేవు. ఎవరి పనుల్లో వారున్నారు. వినోద్ కూడా ఆమెని డిస్టర్బ్ చేయదల్చుకోలేదు. కూల్‌గా ఆలోచించుకోనీ అనుకున్నాడు తనలో తాను. టిఫిన్‌చేసి ఫ్యాక్టరీకి బయలుదేరాడు.

"వస్తాను....! అంటూ వెళ్ళి కారు స్టార్టు చేసాడు.

ఆమె గ్రహించుకుంది అతనికి తన మీద కోపం వచ్చిందని. రాకపోతే, అలా మాట్లాడకుండా కవ్వించకుండా నవ్వించకుండా ఉండనే ఉండదు. కాస్త హుషారైన స్వభావం అతనిది. బాగా కోపం వస్తేకానీ మూడ్ పాడవుతే కానీ అలా ఉండదు. అది తనకి ఒకసారి అనుభవం అయింది ఈ పెళ్ళయిన కొన్నాళ్ళలో. అదీ తొలిరోజుల్లోనే. ఆరోజు తనకి బాగా గుర్తుంది. అటూ ఇటూ మూడు నిద్రలు అయినాక, హనీమూన్‌కి వెళ్ళి వచ్చాక ఆరోజు రాత్రి అమ్మానాన్నలు, అత్తామామలు అంతా కలిసి డిన్నర్ చేయటం పూర్తయ్యాక డాబామీద వంటరిగా తనతో అన్నమాటలు అవి -

"మనకోసం చక్కటి ప్రదేశంలో చక్కటి ఇల్లు కాస్త సిటీకి అవతలగా, సాంఘీ టెంపుల్‌కి దగ్గరగా కట్టించాను. మనం ఇక్కడా అక్కడా కాకుండా మన ఇంటికి పోయి కాపురం పెట్టుకుందాం. మీ ఇంటికీ మా ఇంటికీ వచ్చి పోతూందాం. అందువలన మనకి స్వేచ్ఛా స్వాతంత్రాలు, అవగాహనలు వస్తాయి. పైగా నీకూ నీ కళకూ స్వేచ్ఛ దొరుకుతుంది. ఇవి వాళ్ళకు అఫ్‌కోర్స్ మీ వాళ్ళకు ఇష్టమే అయినా మా వాళ్ళకు ఇష్టం లేకపోతే అది నాకు నచ్చదు - " అంటూంటే-

"ఫర్వాలేదు నాకింకా మంచిది. అయితే వాల్ళదగ్గరే ఉందాం... ఫోర్సు ఉండదు. నాకెలాగూ నా నాట్యానికి ప్రదర్శనలకీ గుడ్‌బై చెప్పేయాలనే ఉంది." అంది మాటమధ్యల్లోనే అందుకని ఆనందంగా",

*(ఇంకావుంది)*

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 10

***జరిగిన కథ: రవితేజను తిట్టినందుకు తారను మందలించి, అతనికి ఆమె తరఫున సారీ చెప్పాడు వినోద్. తారకు ఇష్టంలేకున్నా వినోద్ ఫావరబుల్‌గానే ఉన్నందుకు కొంత సర్దుకున్నాడు రవితేజ. అగ్రిమెంట్‌మీద సైన్ చేయడానికి ఇష్టంలేక తార అక్కడనుంచి లేచి లోపలికి వెళ్ళిపోయింది. తారని నయాన్నో, భయాన్నో ఒప్పించి మీకు సైన్ చేయిస్తానని భరోసా ఇచ్చాడు వినోద్. పట్టుకొచ్చిన డబ్బును వినోద్‌కు ఇచ్చి వెళ్ళాడు రవితేజ. మర్నాడు వినోద్ ఆఫీసుకు వెళ్ళాడు. వినోద్ కోపాన్ని గ్రహించి, పెళ్ళిఅయిన కొత్తలో-1న అతని కోపాన్ని ప్రదర్శించిన తీరు గుర్తుతెచ్చుకుంటోంది తార. ఆ తర్వాత...***

"నీకు తెలీదు. నేనెందుకు చెప్తున్నానో విను. ఈరోజు రాత్రే నేను అమ్మానాన్నలకు చెప్పేస్తాను"

"వద్దు, నాకిష్టంలేదు, నేను అత్తామామలతోనే ఉండాలని కోరుకుంటున్నాను"

"కానీ, నాకు స్వేచ్ఛ కావాలి. కష్టపడి ఆ యిల్లు మనకోసమే కట్టించాను."

"అయితే అందరం కలిసి అక్కడే ఉందాం!"

"నాన్నకు ఆ ప్రాంతం ఇష్టంలేదు. పైగా ఇండస్ట్రీకి దూరం అంటారు కూడా..."

"నాకు రావాలని లేదు." అంటూ తను కిందికిదిగి వెళ్ళిపోయింది.

అనుకున్నంత పనీ చేసాడు వినోద్ ఆరాత్రి ఆ సంభాషణ అందరిముందూ తెస్తూ!

అత్తగారు బాధపడ్డారు. "కొత్త కోడల్ని కొన్నాళ్ళయినా నా కళ్ళముందు వుంచవా బాబూ?" అంటూ.

"ఉండనీవే వాళ్ళని ఎక్కడో అక్కడ! పెళ్ళయినాక వాళ్ళకీ స్వేచ్ఛా స్వాతంత్రం విడిగా బ్రతకాలనుకోవటం, కోరిక ఉంటుందికదా. మనం లేము అలాగే!" అంటూ నచ్చచెప్తూనే భార్యకి -

"ఏరా ఇది అమ్మాయి ఆలోచనా? నీ ఆలోచనా?" అన్నాడు నవ్వుతూనే చిన్నగా ఇద్దరికీ చురకపెడుతున్నట్లుగా.

ఆమాట తనకి బాధనిపించింది. ఎందుకనిపించదూ, వినోద్ వల్లేకదా, కొత్త కోడల్ని అయిన తనమీద వేరుకాపురం కోరిందా అన్న నిందపడిరది అనుకుంది. తనాసమయంలో నొచ్చుకుని -

“లేదునాన్నా... నేనే తనకి నచ్చచెప్తున్నా... ఇష్టంగా కట్టుకున్న ఇల్లని... కానీ ఆమె ఒప్పుకోవటంలేదు. మీ దగ్గరే ఉంటుందిట.”

“చూశారా బావగారు మా అమ్మాయి ఎలాంటిదో” నాన్న అన్నారు. ఆయన మాటలకి నాన్నా బాధపడి ఉంటారు. అందుకే వెంటనే అనేసారు.

అమ్మ ఏం మాట్లాడలేదు. ఆఖరికి అందరూ, “మీ ఇద్దరి ఇష్టం ఎలా ఉంటే అలా చెయ్యండి. మీరెక్కడ వున్నా సుఖంగా పిల్లాపాపల్ని కని మాకు పారెయ్యండి చాలు” మామగారు అన్నారు.

“మరి మాకో!” అమ్మ అంది అప్పుడు -

“కవలల్ని కని చెరొకరికి యిచ్చి వాళ్ళు ఏ బాదరబదీ లేక చిలకా గోరింకల్లా ఉంటారులే వదినా” అంది అత్తగారు. అందరూ నవ్వుకోవటం వరకూ బాగానే ఉంది. కానీ నేను మాత్రం “రాను ఇక్కడే వారితో పాటే ఉంటాను” అని ఖచ్చితంగా చెప్పేసాను. దాంతో అందరూ ఆనందించినా శ్రీవారు మాత్రం అలిగి నాలుగురోజులు మాట్లాడలేదు. ఆఖరికి అందరూ కాంప్రమైజ్ చేసి నన్నూ ఒప్పించి, వేరింటికాపురం పెట్టించారు. అంత మొండి మనిషి వినోద్. తనకు కావల్సింది తను సంపాదిస్తాడు. ఎదుటివారిని నొప్పించో వప్పించో మరీ! అందుకే తనకా భయం ఈ సినిమా విషయంలోనూ ఏం జరుగుతుందో అని. ఇలా ఆలోచిస్తూ తార తలనొప్పి తెచ్చుకుని మంచమీద వాలిపోయింది. రాణి పలకరించినా లేవలేదు.

* * *

తన కేబిన్‌లో కూర్చున్నా వినోద్‌కి ఆలోచనలు ఆగలేదు. ఫుల్‌స్టాప్ పడలేదు. సరిగ్గా సమయానికి కుమార్ గుర్తుకువచ్చాడు.

కుమార్ కూడా వినోద్‌తో చదువుపూర్తిచేసాడు. ఇంజనీర్‌గా చేస్తున్నాడు ఓ పెద్ద ఇండస్ట్రీలో. వినోద్ వాళ్ళ ఫ్యాక్టరీ మరీ అంత పెద్దది కాకపోవటం, తన అవసరమూ లేకపోవటం వలన అతను అక్కడ స్థిరపడ్డాడు. మంచి వ్యక్తి. అందం, అణుకువ, ఆలోచన, నెమ్మదితనం అన్నీ ఉన్నాయి అతనిలో. కుమార్‌కి వినోద్, వినోద్‌కి కుమార్ సలహాలిచుకుంటూ, ఏ విషయం దాచిపెట్టుకోరు ఒకరి నుంచి ఒకరు. వీళ్ళ పెళ్ళిలోనే తార

ఫ్రెండు గీతతో పరిచయం ఏర్పడి క్రమంగా ప్రేమగా మారింది. అవసరం అవకాశ, సమయం వచ్చినప్పుడే తమ ప్రేమ విషయం చెప్దామని ఆగాడు కుమార్. వినోద్ దగ్గర ఆ ప్రస్తావన ఎత్తకుండా.

గుర్తుకు వచ్చిన తడవుగానే వినోద్ ఫోన్‌చేసాడు కుమార్‌కి. వెంటనే రమ్మనమని ఎంతో అవసరం అర్జంటు ఉంటేగాని వినోద్ తననలా రమ్మనడని కుమార్‌కి తెలుసు! అందుకే మరో అరగంటలో వచ్చి వాలాడు వినోద్ ముందుకి.

వస్తూనే ఆదుర్దాగా-

"ఏరా, అంత అర్జంటుగా రమ్మన్నావు? ఏం జరిగింది? చెల్లాయి తార బావుందా? అమ్మ, నాన్నలు కులాసాయేకదా!" వర్షంలా కురిపించేడు ప్రశ్నలని.

"అబ్బ, అందరూ ఓకేనేలేరా! నీ కంగారు మండా... ముందు అలా కూర్చో, నీళ్ళుతాగు. ఆ తర్వాత టీ తీసుకో, ఆ తర్వాతే అసలు విషయానికొద్దాం." అంటూ అని తెప్పించాడు ప్యూన్ చేత.

కుమార్ అవి తాగటం గబగబ పూర్తిచేసేస్తూంటే - 'అతని, హడావిడికి వినోద్‌కి నవ్వాగింది కాదు. పకపకా నవ్వేడు. అది చూసి కుమార్ -

"అమ్మయ్య నువ్వంతలా నవ్వానంటే చెప్పేది సీరియస్ మేటర్ కాదన్న మాట!... అయితేనేం? దెన్ యూ కెన్ ప్రొసీడ్ భయ్..." అన్నాడు మజాగ్గా.

"ఏం లేదురా, చిన్న చిక్కు వచ్చి పడిరది. మొన్న మీ చెల్లాయి తారకి డ్యాన్స్ ప్రోగ్రామ్ జరిగింది కదా.

"కదా"

"అప్పుడా ప్రదర్శనని ఓ ప్రఖ్యాత డైరెక్టర్ రవితేజ చూడటం జరిగింది. అంతకు ముందే తార గురించి ఆయన విన్నాడట. తన పిక్చర్‌లో "ఆమెకి ఇద్దరూ!" అనే పిక్చర్‌లో ఆమెని హీరోయిన్‌గా తీసుకుంటూనంటూ వచ్చాడు.

"మరింకెందుకు ఆలోచన. సరే అన్నావా?"

"నన్ను చెప్పనియ్యి పూర్తిగాa. అప్పుడకదా నీకు పరిస్థితి అర్థమయ్యేది" విసుగ్గా అన్నాడు.

"సరే చెప్పు"

“కానీ ప్రాబ్లం వచ్చి పడిరది.”

“ఏఁ పారితోషికం ఇవ్వనన్నాడా?”

“అదికూడా కాదు. పదిహేను లక్షలిస్తానన్నాడు. ఐదు లక్షలు ఎడ్వాన్స్ కూడా తెచ్చిచ్చాడు. ఎగ్రిమెంట్ మీద తారని సైన్ చెయ్యమని”

“ఇంకేం! తొలిగానే హీరోయిన్ ఛాన్స్. అదీకాక పెద్ద పేరున్న డైరెక్టరు దగ్గరే పదిహేనులక్షలతో ఆఫర్. నిజంగా నీవు లక్కీఫెల్లోవిరా. మా చెల్లాయిని పెళ్ళి చేసుకున్నావు. కళాకారులు ఎలాగూ కళాకారులేకదా. వాళ్ళని కట్టుకోవడం వలన ఏదో ఒకరోజు సంపాదన లాభం, పేరు. ప్రతిష్ట అన్నీ వస్తాయి. ఇంకేం, ఇంత మంచి విషయాన్ని అంత బాధాకరంగా చెప్తున్నావు” అన్నాడు కుమార్.

“కానీ తార ఒప్పుకోవటంలేదు. ఆయన్ని ముఖాన్నే పట్టుకుతిట్టేసి, గెట్ అవుట్ అంది”.

“ఎందుకు?”

“ఆమెకి ఈ ప్రదర్శనలు, నాట్యం, నటనలు ఇవేం ఇష్టం లేవట! అక్కడ తల్లిదండ్రుల బలవంతంతో చేసేదిట. ఇక్కడ అవి చస్తే చెయ్యనంటూ బింకం పట్టుకుకూర్చుంది.”

“అదేమిటి?, మరి మొన్న ప్రదర్శన బాగానే యిచ్చిందిగా”

“అదీ నా బలవంతంతోనే, పైకా ఇదే ఆఖరిసారి నా ప్రదర్శన నీకోసం” అంటూ మరీ వచ్చింది కోపంగా.

ఇంతలో ఈ ఛానſ్స వచ్చింది. నేను చెప్పినా విన్పించుకునే స్థితిలో లేడు. ఆయనేమో వదిలిపెట్టడం లేదు. నాకూ నో అనటానికి మనసురావటంలేదనుకో. ఎందుకంటే, హీరోయిన్ ఛాన్స్ పదిహేను లక్షలు ఒకేసారి ఆదాయం. ఇదీ నా పరిస్థితి”

“మళ్ళీ ఆయనెప్పుడు వస్తానన్నాడు?”

“రెండు మూడు రోజుల్లోనే...’

“పోనీ నేను నచ్చ చెప్పానా చెల్లాయికి?”

“నిన్ను తిడుతుంది”

“మరెలాగ?”

“అదే ఆలోచిస్తున్నా!”

“పోనీ, గీత చేత చెప్పిస్తే”

“గీతా, గీత ఎవరురా?”

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 11

***జరిగిన కథ: వినోద్‌కి తారను ఎలా ఒప్పించాలో అర్థం కావటంలేదు. కాబిన్‌లో కూర్చున్నా ఆలోచనలు ఆగలేదు. ఇంతలో కుమార్ గుర్తుకు వచ్చి సలహాకోసం వెంటనే రమ్మనమని ఫోన్ చేశాడు. వెంటనే వచ్చి వాలిన కుమార్‌తో, తార సంగతి విపులంగా చెప్పాడు వినోద్. పోనీ తనే చెప్పిచూస్తానన్నాడు కుమార్. తార తిడుతుందని, అలాగే రవితేజను కూడా తిట్టిందని వివరించాడు వినోద్. మరి గీతచేత చెప్పాద్దాం అన్నాడు కుమార్. గీత పవరా అన్నది ముందుగా వినోద్‌కు గుర్తుకురాలేదు. గీతా, గీత ఎవరురా? అంటూ అడిగాడు వినోద్. ఆ తర్వాత...***

"ఒరేయ్ ఫూల్, ఎరగనట్లు అడుగుతావేరా? గీత తెలీదా, నీ భార్య ఫ్రెండు, క్లోజ్ ఫ్రెండు..."

"అది తెలుసు! ఆ గీత నీకెలా తెలుసా అన్నదే నాకు తెలీదు...."

"ఆమె... ఆమె..."

"నాకు తెలుసురా! నీ లవర్! యామ్ ఐ కరెక్ట్?"

"ఊఁ సారీరా, నీకు అవకాశం, సమయం వచ్చినప్పుడు చెప్తామని ఆగాను అంతే!

"ఇట్స్ ఆల్‌రైట్, ఇట్స్ ఆల్ రైట్..."

"అవునూ, నీకెలా తెలుసు"

"ఏమిటీ?"

"అదే ఆమె నా లవర్ అని!"

"నాకు కాదు, మీ చెల్లాయికీ తెలుసు! ఆరోజు డ్యాన్స్ ప్రోగ్రామ్ అవ్వగానే అరగంట ముందే ఇద్దరూ మా ఇద్దరి దగ్గర నుంచీ చెక్కేసి, గువ్వపిట్టల్లా అక్కడున్న ఓ బెంచీమీద కూర్చుని కుచ్ కుచ్ లాడుకుంటూంటే చూసాము. సంగతి అర్థమైపోయినా డిస్టర్బ్ చేయటం ఇష్టం లేకా వెళ్ళిపోయాము"

"ఐ యామ్ సారీరా...."

“ఫర్వాలేదన్నానుగా, మేము. ఒకప్పుడు అలా చేసినవాళ్ళమే. ఆ తర్వాతే మీరూ కనుక్కున్నారు!” అన్నాడు నవ్వి. అదిసరే. గీత చెప్తే తార వింటుందా?”

“వినకపోవచ్చు”

“అంత మొండికేసిందా, అయితే పోనీలేరా ఆమెని ఇబ్బంది పెట్టకు. కళాప్రదర్శనలే ఇష్టంలేదంటున్న ఆమె నటిగా ఏం చేస్తుంది ఇష్టంలేకుండా, హాయిగా సంసారం చేసుకోండి. ఎవరికోసమో మీరు గొడవలు పడటం, స్పర్ధలు తెచ్చుకోవటం ఎందుకు?”

“......”

“పైగా సినిమా అంటే అర్థం తెలుసుకదా! సిగ్గు, నీతి, మానం, అన్నీ వదులుకుని, రావాలి ఆ ఫీల్డులోకి అని అంటారుకదా అనువజ్ఞులు. మరి అలాంటిది. తెలిసి తెలిసి తారని హీరోయిన్‌గా బలవంతంగా దింపటం అన్నది ఏమంత మంచి పని చెప్పు?”

“..........”

“లక్షలకు, పేరుకు, అవకాశానికీ, ఆశపడి, లక్షణమైన ఇల్లాలిని గడపదాటనీయకురా! ఆ ఫీల్డు మంచిదికాదు. కాకుల్లా ఎగరేసుకుపోతారు లేడీస్‌ని. సంసారాలు పాడుచేస్తారు. కాపురాలు కూలగొడతారు. భార్యాభర్తలని విడదీసి ఎవరో ఒకరు సెటిలైపోతారు ఇంట్లోనో, ఆమెతోనో సహజంగా ఈ ఫీల్డు పరిస్థితి ఇంతే! తెలిసి తెలిసి అడుసుతొక్కటం ఎందుకరా? ఆమె జీవితం పాడుచేసినవాడవు అవుతావు. పైగా నీకు మనశ్శాంతి ఉండదు” అంటూంటే...

“స్టాపిట్....” అంటూ అరిచాడు. వినోద్.

కుమార్ ఆశ్చర్యపోయాడు అతని అరుపుకి.

“ఏ నిర్ణయం నేనే ఆలోచించుకోక నిన్ను నా బెసĉ్ట ఫ్రెండువని సలహా అడగటం నాదే బుద్ధి తక్కువ. వింటున్నాను కదాని రాంగ్‌రూట్ సలహాలిస్తూ నీతులు చెప్తున్నవు. ఎంతయినా నీవు మగాడివి కదా, కుళుసĉ్ళ,, ఈర్ష్యా, పొడుచుకొచ్చింది నా అదృష్టాన్ని అవకాశాన్ని చూసేసరికి, ముందు మంచిగా సలహా ఇస్తున్నావనుకున్నాను. కానీ, నీలో క్షణికంలో కుళ్ళు చోటు చేసుకుని తప్పుడు అర్థాలు, తప్పుడు సలహాలు ఇస్తావనుకోలేదు”

“నేనన్నదాంట్లో తప్పేముందిరా? ఆ ఫీల్డు దరిద్రపుగొట్టు ఫీల్డు అన్నాను. చెల్లాయికి ఇష్టంలేదు కాబట్టి, ఆమెని భర్త అన్న అధికారంతో బలవంతంగా తొయ్యకురా, కక్కుర్తి పడకురా అన్నాను. ఇది నీ స్నేహితుడిగా, ఓ శ్రేయోభిలాషిగా చెప్పటం తప్పా!” నచ్చచెప్తూ అడిగడు.

“తప్పు నీది కాదు. నీ సలహా అడగటం నాదీ తప్పు - ఇంక దయచేయి” కోపంగా అరిచాడు.

“వెళ్తాను కానీ, ఈ విషయంలో అనవసరంగా సంసారాలు కూల్చుకోవటం చెయ్యొద్దు.” హెచ్చరిస్తున్నట్లుగా అన్నాడు.

“నాకు అంతా తెలుసు! అయినా, నాకు కావలసింది ఆమె ఉన్నతి, అభివృద్ధి.” మొండిగా సమాదానం ఇచ్చాడు వినోద్.

“భార్యని అందలం ఎక్కిస్తే, ఆ తర్వాత ఏడ్చేది భర్తే! ఆమె సుఖం మీకు దుఃఖంగా మిగల్చకుండా చూసుకో! ఒకటి మాత్రం నిజం. నీవు ఆశించినట్లుగా ఆమె ఉన్నతి మాట ఎలా ఉన్నా నీ పతనం మాత్రం జరగటం ఖాయం. ఎందుకంటే ఆ ఫీల్డు, ఆ సినిమా పక్షులు, ఆ క్రేజు అటువంటిది”

మరోసారి హెచ్చరికగా చెప్పాడు కుమార్.

“అయినా సరే, ఆమె గొప్ప నటి అవ్వాలన్నదే నా కోరిక, ధ్యేయం! ఈ అవకాశం వదలనివ్వను. ఆమె నటిగా ఎదగటానికి నేను ఎంతటి త్యాగాలు చేయటానికయినా వెనుకాడను. ఏం జరిగినా సరే, చివరికి కాపురం కూలినా ఆమె ఫీల్డులో నన్ను వదిలేసి మరెవరితోనో సెటిలయిపోయినా నాకేం బాధలేదు. కానీ, నా పట్టుద నెగ్గాలి. నా భార్య హీరోయిన్లా తెరకెక్కాలి దట్సాల్!

“అంతేనా నీ నిర్ణయం”

“అంతే!”

“నిన్నేదో శని ఆవరించింది. ఆలోచించుకునే శక్తి... వినే యుక్తీ నశించింది. ఆనక నువ్వు తీసుకున్న గోతిలో నువ్వే పడి ఏడుస్తావు. అందాకా నీకు అర్థంకాదు ఎవరి నీతులు మాటలు వస్తాను. చివరిగా ఒకమాట. నీ నిర్ణయం నీదయినప్పుడు ఇంకెవరినీ కూడా నాలా సలహాలడిగి షేమ్ చేసి పంపకు, ఎందుకంటే, అందమైన భార్యలని ఫణంగా సినిమా ఫీల్డుకు అప్పగిస్తానంటే డబ్బుకోసం ఒద్దనే చెప్తారు ఏ బుదిస్థ ఉన్న వాళ్ళయినా” అంటూ మరోసారి, మరోసారి హెచ్చరించిమరీ కోపంగా వెళ్ళిపోయాడు కుమార్. నెటిగివ్‌గా మాట్లాడటం వినోద్‌కి నచ్చలేదు. అందుకే అతను వెళ్తున్న వైపుకే కోపంగా చూస్తూ వచ్చి కారెక్కి టాంక్‌బండ్ వైపుకి పోనిచ్చాడు. మనసు బాగోలేనప్పుడు ఆలోచనలు తెగనప్పుడు ప్రశాంతతకోసం. ఓ నిర్ణయం కోసం, వంటరిగా వచ్చి అలా ట్యాంక్‌బండ్ బెంచీమీద కూర్చుని సిగిరెట్లు పీలుస్తూ గాలివదులుతూ నిర్ణయించుకోవటం వినోద్‌కి మొదటినుంచీ అలవాటే.

* * *

“హాయ్ తారా....” అంటూ వచ్చింది గీత సరాసరి బెడ్‌రూమ్‌లోకి.

“హాయ్... ఏ!!మిటే ఈ సర్‌ప్రైజ్ విజిట్!” అంటూ లేచింది తార నవ్వుతూ...

గీత వచ్చి ఆమె పక్కనే బెడ్‌మీద కూర్చుంది.

“ఏమిటే అలా ఉన్నావ్? ఏమైనా విశేషమా?” తారని పొట్టరాస్తూ అడిగింది చిలిపిగా గీత.

“ఏం లేదే! అలాంటి భాగ్యంకూడానా?” నిష్ఠూరంగా అంది.

“మరి అలావున్నావేం! నీరసంగా, నలిగినట్లుగా, టైర్డ్‌గా, అన్నయ్య నిన్ను నిదురపోనివ్వటంలేదా ఏం,” అంది చిలిపిగా గీత.

“ఛీ పోవే.... నోరువిప్పావంటే పాడుమాటలే కాని, మంచి మాటలురావు కదా... నీకెప్పుడో అదేగోలా... ఛీ.... అంది చిరుకోపంగా.

“సరే, నావి పాడుమాటలే, పోనీ నువ్వు మంచి మాటలు చెప్పవే వింటాను”అంది. ఆమెచేతిని అందుకుంటూ రాస్తూ....

“ సరే చెప్తాను. అంతా విని సలహా చెప్తావుకదూ” అంటూ డ్యాన్స్ ప్రోగ్రామ్ ఇచ్చిన దగ్గర నుంచి ఈ మధ్యకాలంలో జరిగనదంతా చెప్పుకొచ్చింది. వినోద్ తనమీద అలిగాడని తన మీద తన ప్రొఫెషనిలిజమ్ మీద, తన అభివృద్ధి మీద ఎంతో ఆశలు పెట్టుకున్నాడని, కానీ తనకిష్టంలేక అంగీకరించటం లేదని, అందుకే ఇద్దరిమధ్యా స్పర్ధలు, కోపాలు, ఎడమొఖాలు, పెడమొఖాలు వచ్చాయని” ఏడుస్తూ చెప్పంది. అంతావని-

“బావుందే నీ వరస! మీ అమ్మానాన్నలకనుగుణంగా అల్లుడు, వాళ్ళ అమ్మానాన్నలకు అనుగుణంగా కోడలు భలే దొరికారు. అయితేనేం మీరిద్దరి అభిప్రాయాలు ఆలోచనలు వేరువేరుగా ఉన్నాయి. ఇలా బేదాభిప్రాయాలతో వేరువేరు కలవని ఆలోచనలతో సంసారాలు ఈదటం, కలిసి ఒకచూరుకింద బ్రతకటం చాలా కష్టం. మనశ్శాంతి, ఆనందం, లేకా దుర్భరంగా ఉంటుంది. జీవితం” అంది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 14, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 12

***జరిగిన కథ: కుమార్ ఇచ్చిన సలహాకు వినోద్‌కు కోపం వచ్చింది. కుమార్‌ను తిట్టాడు. శ్రేయోభిలాషిగా తను అన్నదాంట్లో తప్పులేదని కుమార్ ఇంకా అర్థమయ్యేట్టు చెప్పడానికి ప్రయత్నించాడు. కానీ వినోద్ కోపంగా కుమార్ వెళ్ళమని చెప్పాడు. అయినా వెళ్ళేముందు మరొక్కసారి నీ నిర్ణయానిన్న మార్చుకోమని హెచ్చరించాడు కుమార్. వినోద్ నిర్ణయం మారలేదు. సడన్‌గా వచ్చిన గీతన చూసి ఆశ్చర్యపోయింది తార. వినోద్ నిర్ణయాన్ని గీతతో వివరించింది. ఆ తర్వాత***

"ఎలాగే మరి? ఇప్పుడేంచేయాలి నేను! హాయిగా సంసార జీవితాన్ని జనరల్ లైఫ్‌ని ఇల్లాలు స్థానాన్నే నేను కోరుకుంటున్నాను. తను నన్నో నటిగా, అగ్రశ్రేణిలో చూడాలని, నిలపాలని అనుకుంటున్నాడు. ఈ విషయం తేలే వరకూ చికాకులు తప్పవు" అంటూంటే,

"అవునుకదా, అందుకే ఎవరో ఒకరు మరొకరితో కాంప్రమైజ్ అయిపోయేలా ఉండాలి. ఎలాగూ మగవాళ్ళు మన మాట గెలవనివ్వరు. కాబట్టి నువ్వే" అంటూ ఏదో అనబోతున్న గీతమాటలకు అడ్డువస్తూ.

"అంటే, అంటే, నేను అతనితో కాంప్రమైజ్ అయిపోయి, నటిగా జీవించాలా తెరమీద!"

"అందులో తప్పేంఉందే? అందానికి అందం, టాలెంట్, గ్లామర్, అవకాశం, అన్నీ కలిసి వచ్చాయి. పైగా భర్త ఎంకరేజ్‌మెంట్, కోపరేషన్ ఎక్కువగా ఉంది. మంచి చెడులు ఏవి వచ్చినా ఇదంతా అతని బలవంతంతోనే జరుగుతోంది. కాబట్టి, రేపు పొద్దున్న ఎటువంటి ఏ సమస్య వచ్చినా అతడే బాధ్యుడు, నిందితుడు, కారకుడు అవుతాడు అంతే కదా..."

"అలా అని ఫిజికల్‌గా, మెంటల్‌గా నేను నలిగిపోనా? నేను సఫర్ అవ్వనా? నాకు చెడ్డపేరు రాదా? నేనెంత బలైపోతాను అటూ ఇటూ మధ్య. ఎందరి జీవితాలు, వినటంలేదు, చూడటంలేదు, తెరకెక్కాకే నటులుగా మారినాక వారి అవస్తలు, గాసిప్‌లు, చులకనగా వారిని సంభోదించడాలు! డబ్బొంటావా? అది ఎలాగూ వారికి చెందదు. వారిని ఫీల్డులోకి ఎంటర్ చేయించి కర్రపెత్తనం, అధారిటీ, బాధ్యత వెలగబెడ్తున్న, అన్నో, తమ్ముడో, తండ్రో, తల్లో, భర్తో, మామో, ఇలా ఎవరో ఒకరిచేతికి చిక్కుతుంది అసలు డబ్బు. పోనీ అలా అని ఆర్టిస్ట్ ఉంచుకున్నా వెనక సాధింపులూ, హెరాస్‌మెంటులూ, ఇక భరించలేరు. ఏ పెద్ద ఐడియా, స్వభావం లేనిదే ఎవరూ ఎవరినీ దింపరు అన్నది నా నమ్మకం" అంటూంటే.

“అంతే… నీ భర్త కూడా!” అడిగింది ఆశ్చర్యంగా గీత.

“అఫ్‌కోర్స్ ఆయనా మగాడేకదా!

డబ్బాశ ఎందుకుండదు. పైగా కష్టపడకుండా లక్షలు వ్చి పడుతూంటే, ఏం చేద్దా?” అంది కసిగా.

“అలా అనే నువ్వనుకున్నా అవకాశాలు మాత్రం అందరికీ రావే, పైగా అతని ఎంకరేజ్‌మెంట్, ఎలాగూ అతను నీ దారిలోకి రాడు. అందుకని, నువ్వే అతని మాట వినటం బెస్టు.”

“……”

“నాకే ఇలాంటి అవకాశం వస్తే వదులుకోను నీలాగ గుడ్డిగా, పిచ్చిగా మూర్ఖత్వంగా, ఆలోచించి, ఇదిమాత్రం గోల్డెన్ ఛాన్స్‌లాంటిది నీకు”

“అదికాదే, నా ఆలోచన ఓ చక్కని ఇల్లాలిగా…” మాట మధ్యలో గీత కట్‌చేస్తూ.

“ఏమిటే ఇల్లాలి గొప్పతనం…. చదువు, పెళ్ళి, పిల్లలు, కాపురం, అందరూ వెలగబెట్టేదే! కానీ, కళకు అంకితమయ్యేది కళాకారులుగా మిగిలేది, జనంలో గుర్తింపుపొందేదీ, రేపు ఛస్తే ఫలానా మనిషి అని చెప్పుకునేది ఎవరినే? టాలెంటెడ్ ఎండ్ పాపులర్ వ్యక్తులనేగా! అలాంటిది మంచి అవకాశం, అందం, అదృష్టం, అండ, అన్నీ నీకు తగిలాయి! అదృష్టదేవత ఒకేసారి వచ్చి తలుపుతడుతుందట… అదే దరిద్ర దేవత తలుపు తీసేదాకా పదే పదే తలుపుతట్టి మరీ తాండవిస్తుందట. అలాగే అదృష్టం అందలమెక్కిస్తానంటూ నీ భర్త రూపంలో వస్తే, దురదృష్టం బురదలోకి లాగుతానంటోందిట నీ బుద్ధి రూపానవచ్చి. అలా ఉంది నీ భాగోతం. నా మాటవిని వినోద్ రాగానే నీ అంగీకారం చెప్పెయ్యి. అగ్రిమెంట్‌మీద సైన్ చేసి మంచి తారవి అనిపించుకో. తారగా వెలిగిపో తెరమీద నీ టాలెంట్ చూపించుకుని” అంటూ ఆవేశంగానే క్లాసుతీసుకునా అందులో కొన్ని పాయింట్లు మాత్రం ఆమె బుర్రకి ఎక్కి ఆలోచింపచేస్తున్నాయి అన్నట్లుగా తారని గీత గమనించకపోలేదు.

తార ఆలోచనలో పడిరది.

గీత మౌనంగా కూర్చుంది.

“సారీనే నిన్ను నొప్పిస్తే…. మంచి అవకాశం, అదృష్టం సెంటిమెంట్ పేర పాడుచేసుకుంటున్నావే, అందరి ఆడవాళ్ళలా ఇంటిపట్టునే ఉండాలి అనుకుంటూ నీ

టాలెంట్‌ని కళని చంపుకుంటున్నావే అన్న ఆలోచనా, బాధా తట్టుకోలేక నాలో ఆవేశం పెల్లుబికింది... సారీనే... ఐయామ్ వెరీ వెరీ సారీ....'' అంది గీత.

''ఇందులో నీవన్నదేం తప్పులేదు. నీకు ఆలోచించుకునే సత్తాని, వినోద్‌పట్ల అవగాహనాభావాన్ని, సంసారం నిల్పుకునే పద్ధతినీ బోధించావు. చాలా థాంక్స్, నీకే నేను చెప్తున్నాను. ఈ విషయంలో బాగా ఆలోచిస్తాను. ఒక నిర్ణయానికి వస్తాను. సరేనా...'' అంది ఆమె చేతుల్ని ఆప్యాయంగా తన చేతుల్లోకి తీసుకుంటూ.

ఆ తర్వాత ఇద్దరూ కలిసి టిఫిన్ చేసారు. టీ తాగటం పూర్తయ్యాక.

'' మరి నే వెళ్ళిరానా?'' అడిగింది గీత.

''ఊఁ... '' అంది తార నవ్వుతూ.

గీత బయలుదేరింది. గేటుదాటింది. తార అలా చూస్తూ నిలబడిపోయింది.

* * *

వినోద్ వచ్చాడు. రాత్రి భోజనాలయినాక వెళ్ళి తనొక్కడే తలగడ తీసుకుని హాలులోకి వెళ్ళి పడుకున్నాడు. సోఫాలో.

తార తన రూములోకి వెళ్ళి పడుకొంది. అతనికి యింకా కోపం పోలేదని గమనించింది. అతనూ ఆమె ఇంకా తన దారిలోకి వచ్చినట్లుగా లేదు అని అనుకున్నాడు. ఏ సంగతీ పొద్దున్న తప్ప మళ్ళీ ఈ రాత్రిపూట ఎత్తకూడదని వినోద్ నిర్ణయించుకున్నాడు. మళ్ళీ ఆ టాపిక్ ఎత్తి అతన్ని మరింత బాధపెట్టకూడదని, అయినా తనింకా ఏమీ ఆలోచించుకోలేదు. ఏమీ నిర్ణయించుకోలేదు. అయినా తనంతటతానే అడిగాకే మళ్ళీ ఏ సంగతీ చెప్పాలి కానీ, తనకు తానుగా ఏ వియం కదపకూడదు అని తారా అనుకుని వెళ్ళి మంచంమీద వాలిపోయింది.

రాణి భోజనం కానిచ్చి వంటయిల్లు సర్ది, వచ్చి అన్నిచోట్లా లైట్లు ఆఫ్‌చేసి మరీ, తను వెళ్ళి పక్క పరుచుకుని పడుకొంది.

ఉదయం వెళ్ళబోయేముందు వినోద్‌కి టిఫిన్ వడ్డించింది తార. అతను తింటూ-

''నువ్వు తినవా?'' అంటూ అడిగాడు.

''నువ్వు తిని వెళ్ళు, ఆనక ఆకలనిపించినప్పుడు నేను తింటాలు'' అంది.

''లేదు నువ్వూ నాతోపాటు తిను నాకు అప్పుడే తృప్తి'' అన్నాడు. ఆమెకీ తనే ప్లేటుపెట్టి వడ్డిస్తూ,

"తార కాదనలేక తినటం మొదలు పెట్టింది. తినటంలో పొలమారింది ఆమెకి. గబుక్కున లేచి అతను ఆమె నెత్తిమీద కొడుతూ మంచినీళ్ళు తాగించాడు.

"మెల్లగా తిను, కంగారులేదు. నేను నీది పూర్తయ్యే వరకూ తోడుగా ఉండి తింటాను." అంటూ ఆప్యాయంగా అన్నాడు. అతనికి ఆమెపట్ల అంత అనురాగం, ప్రేమ, మమకారం, అంతకన్నా అభిమానం.

తారకి కళ్ళునీళ్ళు తిరిగాయి.

"కారంగా ఉందా పచ్చడిః" ఆదుర్దాగా అడిగాడు నీళ్ళు అందిస్తూ. అతనికి తెలియదు అవి కారం వలన వచ్చిన కన్నీళ్ళు కావని, ఆప్యాయతకి అనుబంధానికి ఆమె స్పందించగా వచ్చిన ఆనందభాష్పాలని! అయినా కాదనకా అవి అందుకని తాగింది.

అతను ఏ విషయం ఎత్తటంలేదు. బయలుదేరటానికి సిద్ధమయ్యాడు.

కానీ ఆమె అంది!

"రవితేజకి ఫోన్ చెయ్యడం, రమ్మమని" అంటూ.

"అయితే నీకిష్టమేనా?" అడిగాడు ఆనందంగా.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 13

***జరిగిన కథ: ఏవిషయానికైనా ఇద్దరిలో ఎవరో ఒకరు కాంప్రమైజ్ అయిపోవాలి. లేదంటే కలిసి బతకడం కష్టం. అలాగే ఆడవాల్ళమాట ఎలాగూ వినరు మగవాళ్ళు, అందులోనూ అతని ఎంకరేజ్‌మెంటుతోపాటు మంచి అవకాశం వచ్చినప్పుడు నువ్వే అతని మాట వినడంలో తప్పేంలేదు అంటూ తారకు నచ్చచెప్పి వెళ్ళింది గీత. తర్వాతతార ఆలోచనలో పడిరది. మర్నాడు ఉదయం వినోద్ ఆఫీసుకు బయల్దేరేముందు రవితేజను రమ్మని ఫోన్ చెయ్యమంది. నీకిష్టమేనా అన్నాడు వినోద్. ఆ తర్వాత...***

ఇష్టాఇష్టాలు ఆడవాళ్లకు ఉండకూడదు. ఎందుకంటే అవి పుట్టింటా చెల్లవు, అత్తింటా కలిసిరావు."

“అంతే?” ఆశ్చర్యంగా అన్నాడు.

“అంతే ఏముందు... కాంప్రమైజేషన్ అనేది పుట్టుకతో ఆడడానికి అబ్బిన విద్య! కాంప్రమైజ్ అయితేనే జీవితం ఆడదానికి! అక్కడా ఇక్కడా నేనదేచేస్తున్నాను” అంటూ లోపలికి వెళ్ళిపోయింది.

“ఏ విధంగా అయితేనేం ఆమె సరే అంది. ఇప్పుడు మాటలు పొడిగించకుండా ఆమెని రెచ్చకొట్టకుండా వెళ్ళిపోవటమే బెస్ట్! లేదంటే కథ మొదటికి రావచ్చు! తర్వాత ఆమె ఆనందిస్తుంది. ఎడ్జస్ట్ అవుతుంది! డబ్బూ, హోదా, పలుకుబడి, అభిమానులను, చూసేసరికి తనని గొగుడ్తుందికూడా ఇంత మంచి పని చేస్తున్నందుకు” అని మనసులో అనుకుని, ఇంక ఆలస్యం చేయకుండా బయటకు కదిలిపోయాడు వినోద్!

* * *

ఆ సాయంత్రం రవితేజతో సహా వచ్చాడు వినోద్. రవితేజని కూర్చోబెట్టి తను లోపలికి వచ్చాడు. తార ముస్తాబవుతోంది. ఆమెకు తెలుసు అతని సంగతి, వచ్చాక అయినా ముస్తాబుచేయిస్తాడు. ఎలాగూ రవితేజతోనే వాస్తాడు. అనుకున్నది సాధించేవరకూ వదలని మొండిఘటం అని! అందుకే తన టైము చూసుకుని తయారవటం మొదలు పెట్టింది.

“వెరీగుడ్... ఇప్పుడు నాకు నచ్చిన భార్యవి అనిపించుకున్నావు. త్వరగా వచ్చెయ్యి, రవితేజగారు వెయిట్ చేస్తున్నారు...” అన్నాడు.

రాణిని పిలిచి కాఫీ టిఫిన్‌లకి, ఆర్డర్ యిచ్చాడు. తను వెళ్ళి మళ్ళీ హాల్లో రవి తేజకెదురుగా కూర్చుని నవ్వాడు.

“తార రెడీ అవుతోంది. వచ్చేస్తుంది.” అన్నాడు.

“పర్వాలేదులెండి....” అన్నాడు రవితేజ.

“ఈలోగా ఈ ఆల్‌బమ్స్ చూస్తుండండి...” అంటూ ఇచ్చాడు తార ఆల్‌బమ్స్.

రవితేజ చూడటం ఆరంభించాడు.

రాణి కాఫీ టిఫిన్‌లు పట్టుకొచ్చి అందించింది. ఈలోగా తార వచ్చింది. రవితేజ తలెత్తిచూసాడు ఆమెని. ఆమె నవ్వుతూ చేతులు జోడిస్తూ నమస్కరించింది. వచ్చి వినోద్ పక్కన కూర్చుంది. అతను ప్రతి నమస్కారంగా తల ఆడిరచిననవ్వాడు. వినోద్ “టిఫిన్ తీసుకోండి, చల్లారిపోతుంది.” అంటూ అందించాడు. రవితేజకి ఒక ప్లేటు, తారకి ఒకప్లేటు.

వాళ్ళందుకుని తినటం ఆరంభించారు. తను ప్లేటు తీసుకుని తినటం ప్రారంభించాడు. తర్వాత కాఫీల వ్యవహారం కూడా పూర్తయ్యాక అసలు విషయానికొచ్చారు ముగ్గురూ.

“ఏమ్మా నీకిష్టమేకదా నా పిక్చర్‌లో అదే “ఆమెకి ఇద్దరా!” పిక్చర్‌లో నటిగా చేయటానికి?” మరోసారి ఎందుకయినా మంచిదని అతని ఫోర్స్ కాక ఆమె ఇష్టం ఎంతవరకూ ఉందో తెలుసుకోవాలని అడిగాడు.

తార వినోద్‌ని చూసింది.

వినోద్ తారని ఆర్తిగా చూశాడు.

“ఊఁ, యిష్టమే!” అంది ముభావంగా.

“యింకేం అగ్రిమెంట్లమీద సైన్ చేసుకుందామా?” అంటూ బ్రీఫ్‌లోంచి తీసాడు.

మొత్తం మీద అగ్రిమెంట్లు సైన్ కూడా పూర్తయింది. మరి బ్యాలెన్స్‌గా మిగిలిన పదిలక్షలు రెండు విడతలుగా ఇస్తానన్నాడు. వినోద్ సరే అన్నాడు ఆనందంగా. తార ఏమీ మాట్లాడలేదు. ఆమెకి కొంచెం భయంగా బెరుకుగా వణుకుగా అనిపించింది. నాట్యం వేరు, నటన వేరు. ఆఫీల్డు వేరు. ఈ ఫీల్డు వేరు. ప్రతి విషయాన్ని ఇందులో స్పోర్టివ్‌గా తీసుకోవాలి. కాస్త ఫ్రీగా మూవ్ అవుతూ సోషల్‌గా మెలగాలి. చొరవగా మాట్లాడగలగాలి. నిజానికి అవన్నీ తనకి నెగిటివ్ పాయింట్స్. అందుకే ముఖ్యంగా వద్దంది. కానీ, వినోద్‌తో ఈ విషయంలో తెగతెంపులు, కాపురం కూలిపోయే పరిస్థితి, కూడా ఏర్పడబోయింది. అందుకే గీత హెచ్చరిక మేర బాగా ఆలోచించి ‘సరే’ అనక తప్పిందికాదు తనకి. ఒక విధంగా అతను చాలా ఆనందంగా ఉన్నాడు. కానీ, తనో సముద్రంలో ఈదవలసి వచ్చినంత భయం వణుకు అశాంతి అనుభవిస్తోంది.

“ఏమిటి తారా, అంతగా ఆలోచిస్తున్నావు?” రవితేజ ఆ సంబోధలతో ఉలిక్కిపడటమేకాక ఆశ్చర్యపోయింది కూడా! అప్పటిదాకా తారగారూ అంటూ పిలిచిన వ్యక్తి అగ్రిమెంటు మీద సైన్ పెట్టగానే తార అనే పదంలోకి, పిలుపులోకి, చదువులోకి వచ్చేసాడా? ఇంకానయం, ఇంకాస్త చనువిస్తే పక్కకొచ్చి కూర్చుంటాడు, ఆపైన మీద చెయ్యి వేస్తాడు. ముందే తుంచెయ్యాలి ఇలాంటి వాళ్ళని అనుకుంటూ కాస్త కోపంగా చుర్రున లేచింది.

ఆమె కోపం వినోద్ గ్రహించాడు. ఒక విధంగా తనూ ఆశ్చర్యపోయాడు. అయినా, పదిహేను లక్షలు హీరోయిన్ చాన్స్, భార్య అవకాశం అంత ఎత్తు పదిగిన దృశ్యం కళ్ళముందు కనిపించేసరికి, “ఆఁ” అనుకున్నాడు. నాలిక మెలితిప్పుకుని మరీ! తారకి ఏకవచన సంబోధన నచ్చలేదని గ్రహించి రవితేజ “క్షమించండి... నా కన్నా మీరు

చిన్నవారు. అండీ, గారు అంటే మీకు ఆయుక్షీణం అని అలా పిలిచాను. తప్పయితే మన్నించండి. తారగారూ అనే పిలుస్తాను'' అంటూంటే, మధ్యలో వినోద్ కలిగించుకుని-

''అదేంటండీ, మీరు పెద్దవారు, పైగా తారకి తండ్రిలాంటి వారుకూడా! మీరు తార అని పిలవటమే మాకిష్టం. పైగా మా అభివృద్ధి కోరే మీలాంటి వ్యక్తులు మాకు బాగా ఆప్తులు కూడా! అన్నాడు.

తార నవ్వి ''పర్వాలేదు, మీకు ఎలా వీలయితే అలాగే పిలవండి'' అంది. ఎందుకంటే, ఎలాగూ వినోద్ తెలివిగా తండ్రిలాంటివారు అంటూ వరస చెప్పేసాడుగా, యింక భయంలేదు. అని మనసులో ఆనందపడే అప్పుడప్పుడు వినోద్‌కూడా తెలివిగానే మాట్లాడగలడన్న మాట అనుకుంది.

రవితేజ ఇకిలించాడు. ఒక్కొక్క స్టేప్పే తను గెలుస్తున్నందుకు! ''అయితే రేపే యాడ్ యిచ్చేస్తాను. ఎల్లుండి అన్ని పేపర్లలో వచ్చేస్తుంది. ఈనెల పది నుంచి వర్క్ నేర్పించటానికీ, చెప్పటానికీ, డైలాగ్ రిహార్సల్స్ చెప్పించటానికీ, రోజూ వస్తాను. ఇరవై ఐదునుంచి ఒకే షెడ్యూల్‌లో పూర్తిచేసేస్తాను. ఈ సినిమా టాకీపార్ట్ మొత్తం! ఒకేనా? అన్నాడు.

''ఒ.కే.'' అన్నాడు వినోద్ ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ.

''మీరుకాదు అమ్మాయి ఓ.కే. అంటే నాకు ఆనందం పరమానందం'' అన్నాడు రవితేజ.

''సరే మీ యిష్టం. మీరెలాగంటే అలాగే... నాదేముంది? అంది.

''అందరూ పాత ఆర్టిస్టులే! ఆఖరికి ఇద్దరు హీరోలూ కూడా! ఎటొచ్చీ వాంటెడ్‌లీ కొత్త హీరోయిన్‌ని పరిచయం చెయ్యాలనే నిన్ను బుక్ చేసుకున్నాను.

అందుకే నాట్యంలో ప్రవేశమున్నా, నటనలో కొత్త కాబట్టే, రిస్క్‌తో నేనే నిన్ను ఎంకరేజ్ చేస్తున్నాను కాబట్టి, ఓ డైరెక్టర్‌గా నీకు రిహార్సల్ నేర్పించడం చేస్తానని అన్నాను. ఇద్దరికీ భవిష్యత్ నిలబడాలి. మంచిపేరు రావాలి. కాబట్టి, నిన్ను నేను తర్ఫీదు ఇచ్చి ఫస్ట్‌క్లాస్ హీరోయిన్‌గా మరల్చాలనే నా పట్టుదల, తపన. ఒకటిమాత్రం గుర్తుంచుకోండి. నేను ఏది చెప్పినా, ఏది చేసినా, అన్నా మీ మంచికోసమే అని మాత్రం మర్చిపోవద్దు. ఉంటాను'' అంటూ లేచాడు. తార మళ్ళీ నమస్కరించింది. ఇష్టం లేకున్నా.

''అమ్మయ్య, సుత్తి వదిలాడురా అనుకుంటూ.

రవితేజని కారు ఎక్కి వెళ్ళేవరకూ, వినోద్ కూడా కూడా ఉండిమరి, వంగి వంగి సలాములు చేసిమరీ పంపించాడు. ఇంట్లోకి వచ్చి, "నా ముద్దులభార్య సినీతార అవుతోంది. హాహా ఎల్లుండే పబ్లిసిటీ వచ్చేస్తోంది పేపర్‌లో" అంటూ వెర్రెత్తిపోతూ నెమ్మదిగా అంటున్నాను అనుకుంటూనే గట్టిగా అరిచేశాడు.

తారమాత్రం "డబ్బుచూసా ఇతని ఆనందం, లేక నిజంగా నేను నటిని అవుతున్నాననేనా?" అనుకుంది పదే పదే మనసులో.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 14

***జరిగిన కథ: తార రవితేజ తెచ్చిన అగ్రిమెంట్లమీద సైన్ చేసింది. రేపు పేపర్లలో యాడ్ ఇచ్చేస్తాను ఎల్లుండి అన్ని పేపర్లలో వచ్చేస్తుందని చెప్పాడు. ఈ నెల పది నుంచి వర్క్ నేర్పించడానికీ, డైలాగ్ రిహార్సల్స్ చెప్పించటానికీ రోజూ వస్తానని చెప్పి, వెళ్ళివస్తానంటూ బయల్దేరాడు రవితేజ. వినోద్ గేటుదాకా కారు పక్కివెళ్ళేదాకా ఉండిమరీ వచ్చాడు. లోపలకు వస్తూనే ఆనందంతో తారను పొగుడుతూ, రేపే యాడ్ వచ్చేసుందని మురిసిపోతూ గట్టిగా అరిచేశాడు. తార ఇదంతా డబ్బుచూశా, నేను నటినవుతున్నాననా అనుకుంది మనసులో. ఆ తర్వాత....***

ఓ రాత్రివేళకి ఆమెకి నిద్రపట్టింది గాఢంగా, కానీ వినోద్‌కి కంటిమీద కునుకు రాలేదు. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా, ఈ విషయం తన వారనుకున్న వారందరికీ ఎప్పుడెప్పుడు చెప్పేద్దామా? ఫోజులు కొడ్డామా? అన్నదే అతని ఆలోచన, తండ్రితో కూడా చెప్పెయ్యాలి. "ఇక ముందు తారని తారవిషయాలని చూసుకోవాలి. ఫ్యాక్టరీ పనులు చూసుకోటం కష్టం, మీరే చూసుకోండి, అని చెప్పేయ్యాలి" ఇలా ఆలోచించి ఆలోచించి ఏ తెల్లారురఃాముకో నిద్రపోయాడు. ఉదయం లేచాక, కాఫీ టిఫిన్‌లు గబగబా ముగించి, రోజుకన్నా కాస్త ముందుగానే బయలుదేరబోయాడు. అప్పటికే తార అడిగింది.

"ఏమిటివ్వాళ ఇంత అర్జంటుగా కంగారుగా టైముకాకున్నా బయలుదేరి పోతున్నావు? రాత్రంతా జాగారం చేసినా అసలటగా లేదా? నాకయితే వళ్ళంతా నొప్పులుగా తీపులుగా ఉంది. బద్ధకంగా ఉంది" అంటూ కవ్విస్తూ నవ్వుతూ అంది.

"ఆ బాధలన్నీ మీ ఆడాళ్ళకేనోయ్, మాకలాంటివేమీ ఉండవుకదా... అంటూ చిలిపిగా నవ్వి-

“కొన్ని కొన్ని ముఖ్యమైన పనులున్నాయి. అవి చక్కపెట్టేసుకుంటే మనశ్శాంతిగా ఉండచ్చు. ఇంక ఆపీసుజోలికే పోనక్కర్లేదు. అంతా నాన్నే చూసుకుంటారు”అన్నాడు.

“అదిసరే... రేపు ఉదయం పేపర్లో వచ్చేవరకూ ఎవరికీ తెలీనీయకయ్యా బాబూ... ఆ చాటింపు కోసమేకదా తమరింత కంగారుగా బయలుదేరుతూంట! అందరూ పేపర్లో చూడాల్సిందే.

మనం చెప్పద్దు. సరేనా” అంది.

“మందు కాళ్ళకు బంధం వేసేసావా? సరేలే, నీ ఈ చిన్న ఇష్టం ఎందుకు కాదనటం అన్నాడు.

అతను అటు వెళ్ళగానే తార లోపలికొచ్చి, ఫోన్ అందుకుంది. గీతకి రింగ్ చేసింది. అన్ని విషయాలు చెప్పింది. అటునుంచి ఆమె ఆనందించింది. కంగ్రాట్స్ చెప్పింది. ఎన్నో కబుర్లు ఎన్నో ఊసులు మాట్లాడుకున్నారు. తార భయాలన్నింటికీ గీత జవాబులు చెప్తూ నచ్చచెప్పసాగింది.

మొత్తానికి ఆరోజు గడిచింది. అతి కష్టంమీద రాత్రి గడిచితెల్లారింది.

ఉదయం ఆరుగంటలకే పేపర్‌బాయ్ ముందురోజే వినోద్ చెప్పి ఉండటంతో అన్నిరకాల పేపర్లు తెచ్చి పడేసాడు. అన్ని పేపర్లలో యాడ్ వచ్చింది. ఇద్దరితో పాటు అక్కడే ఉన్న రాణికూడా ఆదుర్దాగా చూసింది. వినోద్ చదవటం మొదలుపెట్టాడు.

శ్రీ సూర్య ప్రొడక్షన్స్ వారి “ఆమెకి ఇద్దరా!” చిత్రంలో నూతన పరిచయంగా, ప్రఖ్యాత నాట్య కళాకారిణి ‘తార’ తన పేరును ఈ చిత్రం ద్వారా ‘తారశ్రీ’గా మార్చుకుని ప్రముఖ పాత్రని ఇద్దరు ప్రఖ్యాత హీరోల నడుమ వేయనునాన్నరని తెలియజేయుటకు ఆనందిస్తున్నాం. ‘కుమారి తారశ్రీగారు’ సరసన అమిత్, ఆచ్చుత్ నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఈ నెల ఇరవై ఐదు నుంచి వైజాగ్‌లో జరిగి ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేసుకుంటుంది. దానికి నిర్మాత ఆంజనేయులు, దర్శకుడు రవితేజ కెమేరా బోసుబాము.

చదవటం పూర్తిచేసాక వినోద్‌కి నోటమాటరాలేదు. రవితేజకి తెలుసుకదా తారకి పెళ్ళయినట్లు! అదీకాక తారశ్రీగా మార్చనా వద్దా అనయినా అడగక్కర్లేదా? తనే పేరు మార్చేసి తారశ్రీగా ప్రకటించేసాడు! మనసులో అనుకున్నాడేగానీ పైకి అనలేకపోయాడు. ఎందుకంటే తారలో మళ్ళీ ఇదే వంకన ఏ మార్పు వస్తుందోనని భయం కలిగి.

అయినా తార అడగనే అడిగింది.

"శ్రీమతి తారగారి నాట్య ప్రదర్శన అంటూ ఎంతోమందికి ఈ మధ్యనే కదా చాటింపు వేసింది. అంతలోనే కుమారి ఏమిటి? పైగా తారశ్రీ ఏమిటి? ఇదంతా మీకు చెప్పే చేసాడా ఆయన?" కోపంగా అడిగింది.

"కుమారి అని అచ్చుతప్పుపడిరది కాబోలు, ఇకపోతే ఓల్డ్ నేమ్‌గా ఉందికదా తార అంటే, అందుకే శ్రీ చేర్చి ఉంటాడు న్యూస్టైప్ నేమ్‌లా ఉంటుందని కాబోలు. పోనీ అన్నివిషయాలు తూచి తూచి పట్టుకుంటే మనం ఒక్క మెట్టుపైకి ఎక్కలేము. తెలిసిందా? కుమారి గురించే అడుగుతాను పొరపాటేమో తెలుసుకుంటాను సరేనా?" నచ్చచెప్తూ అన్నాడు. 'సరే' అంది, "అదీ కరెక్ట్‌కదా" అనుకుంటూ మనసులో, మరో అరగంటకల్లా ఫోనుల వర్షం కురిసింది. నాట్యప్రదర్శనలతో తారకి ఎందరో అభిమానులు ముందే చాలామంది ఉన్నారు. ఇక సినీతారగా రాబోతోందని పేపర్లో చూడగానే ఉన్న రెండు ఫోన్లూ కూడా వన్ బై వన్‌గా, నాన్‌స్టాప్‌గా మోగాయి. కంగ్రాట్స్ చెప్తూ, మిమ్మల్ని వచ్చి కలుస్తామంటూ, మాకు ఏదైనా ఆఫర్ మీ డైరెక్టర్‌గారిగి చెప్పి ఇప్పించరా అంటూ, ఒకరు మీకు బాడీగార్డ్‌లా ఉండమా అంటూ, మరొకరు అసిస్టెంట్‌గా ఉంటామంటూ, మరొకరు మీ వ్యవహారాలను మీ పర్సనల్ విషయాలను జాగ్రత్తగా చూసుకుంటాము మాకా అవకాశం ఇస్తారా అని, ఐ లవ్ యూ, అనీ, మాకు ఛాన్స్ కల్పించరా అని, ఇలా వినోద్ అందుకున్నా ఆమెకి ఇవ్వమంటూ విసిగించి మరీ ఫోన్‌లు చేసారు. తారకే ఆశ్చర్యం వేసింది. ఒక్క సినిమా యాడ్ విలువ ఇంతా? తనకు తెలీకుండానే తనకింతమంది అభిమానులు డ్యాన్స్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఏర్పడ్డారా? ఓ మై గాడ్! అనుకుంది ఆశ్చర్యంగా. కించిత్ తొలుతగా ఆనందమూ కలిగింది. చెప్పొద్దు క్షణంపాటు అన్ని ఫోనులు తనకోసం అభిమానంతో రెండువైపులా మోగిపోయేసరికి ఉక్కిబిక్కిరి అవటమే కాక కించిత్ గర్వంకూడా అనిపించింది.

నిజానికి తను మగనించేది కాదు కానీ, ఎప్పుడు ప్రోగ్రాం ఇచ్చినా ఏ హాలయినా నిండిపోయేది. పైగా టిక్కెట్లు దొరికేవి కాదు కొందరికి. కొందరయితే పాపం నిరుత్సాహంగా వెనక్కి తిరిగి వెళ్ళిపోయేవారు. చాలామంది అందుకే అడ్వాన్స్ బుకింగ్ చేసుకునేవారు టిక్కెట్లని వారం ముందు తన ప్రోగ్రాం పేపర్‌లో రాగానే. ఇవన్నీ అమ్మానాన్నలు ఎంతో ఉబ్బితబ్బిబ్బయిపోతూ చెప్తుంటే తనేం లెక్కచేసేదే కాదు. నిజానికి ఏనాడూ నిండుగా కళ్ళారా సభని, ప్రేక్షకులనీ, చూసేదీకాదు. గమనించేదీ కాదు. కోపం, కక్ష్య, అసహ్యాలతోనే నాట్యం ముగించేది. అభిమానులు ఉత్తరాలురాస్తున్నా, రియాక్ట్ అయ్యేది కాదు. అలా ప్రవర్తించినా వారి అభిమానం చావక నటిగా కూడా చూస్తామనుకునే సరికి వెర్రి అభిమానం, ఆనందాలతో తెల్లారేసరికే ఫోన్లు చేసేస్తున్నారు. నిజంగా తనెంత మూర్ఖురాలు. తనని అభిమానించేవారిని ద్వేషించింది, తనను ప్రేమించే వినోద్‌ని నిందించింది. కళ, కళ పట్ల, కళాకారులపట్ల యింకా జనాలకు వ్యామోహం చావలేదన్నమాట. తనే అన్నివిధాలా

అందరితో మూర్ఖత్వంగా చివరకి రవితేజ, వినోద్‌లతో సహా మూర్ఖత్వంగా ప్రవర్తిస్తూ మాట్లాడిరది. వినోద్ ఆమెను తట్టి పిలుస్తూ-

“ఏమయింది?” అడిగాడు.

“ఒక్క యాడ్‌కే ఎందరో అభిమానుల అభిమానం బయటపడిరదంటే ఆశ్చర్యంగా ఉంది” అంది.

“ఇంకా ఏముంది? ముందు ముంధు చూదువుగాని, నాట్యప్రదర్శనలతోనే ఇందర్ని ఆకట్టుకుకన్న నువ్వు ప్రఖ్యాత డైరెక్టర్‌చేతిలో మలచబడి ఎంతగొప్ప నటనను అందించగల్గుతూ మంచి నటిగా అతి త్వరలోనే గుర్తింపు తెచ్చుకుంటావో చూద్దువుగాని.... నిన్ను అప్పుడు నేనెలా కాపాడాలో ఏమో, ఈ విధంగా యాడ్‌కే ఉద్రూతలూగి బయటపడిన అభిమానులను చూస్తే, నీ పట్ల నేను చాలానే జాగ్రత్త తీసుకొవాల్సి వస్తుంది” అన్నాడు. ఇద్దరూ పకపకా నవ్వుకున్నారు. ఒకరకమైన ఆనందం ఇద్దరిలోనూ చోటుచేసుకుంది. అంతలో రెండు కార్లు ఇంటిముందుకొచ్చి ఆగాయి. మళ్ళీ రెండు ఫోన్లూ కూడా అదే సమయానికి రింగవసాగాయి.

***(ఇంకావుంది)***

**వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## ఆశల వలయం - 15

***జరిగిన కథ: తార సినిమాలో నటిస్తున్నట్లు వార్త పేపర్లో రాగానే వినోద్ ఆనందంతో అందరో వినేట్టుగా చదివాడు. రవితేజ పేరుమర్చినందుకు, 'కుమారి' అన్నందుకు తారావినోద్‌లు ఆశ్చర్యపోయారు. ఎందరో అభిమానులనుంచి ఫోన్లు ఆగకుండా వస్తూనే ఉన్నాయి. ఇంతమంది అభిమానుల్ని తనెప్పుడూ గుర్తించలేదే, కళాకారులపట్ల ఇంకా వ్యామోహం చావలేదన్నమాట అనుకుంటూ ఆలోచనలోకెళ్ళింది. వినోద్ తట్టిపిలిస్తే ఈలోకంలోకి వచ్చింది. ఇంతలో ఇంటిముందు రెండు కార్లాగాయి. ఆ తర్వాత...***

ఒకటి వినోద్, ఒకటి తార ఎత్తారు. అభిమానులని తెలుసుకున్నాక వాళ్ళ గ్రీటింగ్స్‌కి, కంగ్రాట్స్‌కీ, థాంక్స్ చెప్పి పెట్టేసింది తార.

ఇంతలో ఆ కార్లలోంచి దిగిన వ్యక్తులు సరాసరి దూసుకువస్తుంటే చూసి ఆశ్చర్యపోయారు. తార అమ్మానాన్నలు. వినోద్ అమ్మానాన్నలు! ఇంకే వాళ్ళదగ్గర నుంచి ఫోన్ వస్తుందని వీళ్ళు అనుకుంటున్నారు. తీరాచూస్తే వాళ్ళే వచ్చేసారు. అదిసరే ఇద్దరూ కలిసి ఒకేసారి ఒకే టైములో ఎలా వచ్చారా అన్నదే వారి ఆశ్చర్యం. "ఏం కంగారు పడకండి, ఏం ఆశ్చర్యపడకండి, పొద్దున్నే పేపర్లో చూసి ఒకరికొకరం ఫోన్లు చేసుకుని, చెప్పుకొని, ఆశ్చర్యపోయి, అప్పుడు కలసి బయలుదేరాం ఒకేసారి ఇక్కడుకు చేరుకునేలా" వినోద్ తండ్రి గోపీనాథ్ అన్నాడు.

"ఏరా మాతో ఒక్కమాటయినా అన్నావా? మా పర్మిషన్ అడిగావా? మేం చచ్చావనుకున్నారా?" తల్లి సుశీల దీర్ఘంతీస్తూ అంది.

"వీధిలో ఎందుకు? లోపలికి రండి మాట్లాడుకుందాం! జరిగిందంతా చెప్తాను. అప్పుడు తిట్టండి తిట్టేదేమయినా ఉంటే, అదీ దాన్నికాదు, నన్ను.... నన్ను తిట్టండి. ఏపాటి తప్పు జరిగినా అంతా నావల్లే జరిగినట్లు..." అంటూ అందరినీ లోపలికి తీసుకెళ్ళాడు వినోద్. అతని వెనకే కోపంగానే వచ్చి అందరూ కూర్చున్నారు.

"రాణీ, ముందు అందరికీ టీలు పట్రా అన్నాడు. ఆమె పదినిమషాల తర్వాత తెచ్చి అందరికీ ఇచ్చింది. టీలు తాగటం పూర్తయ్యాయి. అప్పుడు జరిగినదంతా క్లుప్తంగా అందరికీ చెప్పాడు. ఈలోగా మళ్ళీ మళ్ళీ ఫోన్లు రింగపుతూ విసుగు పుట్టిస్తుంటే రిసీవర్లు తీసి పక్కనపెట్టేసాడు వినోద్.

“ఏం బాబూ, పెద్దవాళ్ళం మేమంతా ఉన్నాంకదా. ఒక్కసారి విషయం మా చెవులనేస్తే మేము సలహా చెప్పేవాళ్ళం కదా!” కామేశ్వరరావు అన్నాడు అల్లుడితో.

“ఇదంతా అనుకోకుండా ఆలోచించుకునే సమయం - అవకాశం కూడా లేకుండా జరిగిపోయింది. అయినా ఇందులో తప్పేముంది. ఆమె మొదటిసారిగా స్టేజ్ ఎక్కటంలేదు. ఓ డ్యాన్సర్‌గా మీ వల్లే కదా గుర్తింపు పొందింది. ఇప్పుడు నా దగ్గరకు వచ్చాక సినిమా అవకాశం వచ్చింది.”

“నాట్యం వేరు, నటన వేరు నాయనా! నాట్యం ఒంటరిగా చేసేది, వేలెత్తిచూపించే అవకాశం ఎవరికీ ఉండదు. కానీ, నటన అలాకాదు. అందిరితో కలిసి, అందరిచేతుల్లో నలుగుతూ నటించాల్సి ఉంటుంది. పరాయి, అనేది లేకుండా అందరి మగాళ్ళచేతుల్లో మెలగాల్సి ఉంటుంది. పతివ్రతలావచ్చినా పతితే అనేది సినిమా! కాబట్టి అవి మనకు వద్దు” కామాక్షి అంది అల్లుడితో వినయంగా నచ్చచెప్తూ.

“ఆమెకు నాట్యం గుర్తింపుతోనే నటనకు అవకాశం వచింది. నా దృష్టిలో స్టేజయినా తెరయినా ఒకటే. ఇక మీరే అంటున్నారు నటనని. అంటే ఆమె ఎవరితో ఎలా ప్రవర్తించినా, మెలిగినా, తిరిగినా, నటించినా, నలిగినా, అది నటనే కదా! ఫర్వాలేదు. నాకేం అభ్యంతరం లేదు”

“అంటే?” కామేశ్వరరావు అడిగాడు.

“అంటే ఏముంది, పెళ్ళికాకముందు మీకు నచ్చినట్లుగా ఆమెచేత మీరు నాట్య ప్రదర్శనలు చేయించారు. అలాగే పెళ్ళయ్యాక నాచేతుల్లోకొచ్చాక నా యిష్టంగా నేను ఆమె భర్తగా ఆమెపై అధికారంతో నిటిని చేస్తున్నాను. మీ దోవకి అడ్డురాగా. నేను ఆమెని పెళ్ళిచేసుకున్నాను. అలాగే మీరు నా దోవకి అడ్డుపడక మా కాపురం పాడుచేయక మా ఇద్దరికీ ఇష్టమైనట్లుగా మమ్మల్ని బతకనివ్వండి. పెళ్ళితోనే మీకు ఆమెపై పెత్తనం పోయింది. అది గ్రహించుకోండి” అంటూ చెంపని చెళ్ళున చరిచినట్లుగా మాట్లాడాడు వినోద్ కాస్త కరువుగానే.

“అంటే, ఆమెతో నిన్ను కాపురం చేసుకోమని పెళ్ళిచేసామేకానీ, ఇలా డబ్బులకి అమ్ముకోమని కాదుగా!” కామేశ్వరరావు అడిగాడు కోపంగా.

“ నాపెళ్ళాం రక్షణ, సేఫ్టీ నాకు తెలుసు! ఆమెపై బాధ్యత, అధికారం, నాకు తప్ప మరెవరికీ లేదని గమనించండి! ఇదే నా వార్నింగు అందరికీ వర్తిస్తుంది”

“అంటే మాకూనా? తల్లీ తండ్రీ ఏకకంఠంగా అడిగారు.

"ఊం..."

"అందుకేనా వేరుకాపురం పెడ్తే?" అడిగింది వినోద్ తల్లి.

"ఇలా జరిగేవరకూ నాకు తెలియదు. యాక్సిడెంటల్‌గా దాన్ని అదృష్టం వరించింది. భర్తగా నేను సహకరిస్తున్నాను. దట్సాల్"

"అయితే ఆమెని తెరకెక్కిస్తే ఇంక మేమెవరమూ నీ గుమ్మం తొక్కం. మీతో మాకు బంధాలు కట్..."

"సరే మీ యిష్టం.... పిల్లల మనసులని అదృష్టాలని అవకాశాలని అర్థంచేసుకోలేని పెద్దలు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే..." నిక్కచ్చిగా అన్నాడు.

"ఏమ్మా నీ ఉద్దేశ్యం, నీయిష్టం అంతేనా?" ఆమె తల్లి అడిగింది కూతుర్ని.

" మీ దగ్గరా, నాయిష్టం, ఉద్దేశ్యం చెల్లలేదు. ఇక్కడా చెల్లడం లేదు. అక్కడ మీ ఇష్టప్రకారం నడిచి బాల్యం యవ్వనం గడుపుకున్నాను. ఇక్కడ ఈతన ఇష్టప్రకారం నడుచుకుని మిగిలిన జీవితం గడుపుకుంటాను. నువ్వేకదా ఎప్పుడూ నూరిపోసేదానివి. ఆడపిల్ల మాట్లాడకూడదు. చెప్పినట్లు చేస్తూ జీవితం వెళ్ళబుచ్చుకోవాలని, నేనూ అదే పని చేస్తున్నా" ఈసారి తారమాటలు చెప్పుతో కొట్టినట్లు అయ్యాయి ఆమె తల్లిదండ్రులకి, బాధగా మూల్గారు.

"ఆ కక్ష ఈ విధంగా సాధించుతోందన్నమాట." అనుకున్నారు బాధగా ఎవరి మనసుల్లో వారే ఇద్దరికిద్దరూ.

"ఏమ్మా అత్తమామల్నయినా లెక్కచేస్తావా? అసలు నాట్యగత్తెని చేసుకోద్దురా అని చిలక్కి చెప్పినట్లుగా చెప్పాను. విన్నాడా! మానేస్తుందిలేవే పెళ్ళయ్యాకా... అన్నాడు. ఇప్పుడు చూడు మానలేదు సరికదా ఇద్దరి మగాళ్ళమధ్య నలిగే హీరోయిన్‌గా "ఆమెకిద్దరా!" అంటూ నటిస్తోంది. ఛీ.. ఛీ... ఎరక్కపోయి చచ్చుసన్నాసిని కనబట్టి ఇటువంటి పిల్ల మా యింటికోడలు అని చెప్పుకోవాల్సి వచ్చింది. ఇంక తెరమీద అందరూ చూసాక ఇంకెన్ని సూలాల్లాంటి మాటలు బాణాల్లా విసురుతారో?" కన్నీరు కారుస్తూ లెక్కరిచ్చినంత ధోరణిలో రాగాలు తీస్తు అంది సుశీల.

" ఏరా ఇంజనీర్ అయ్యావు, సొంత ఫ్యాక్టరీ ఉంది. కావల్సినంత ఆస్తి ఉంది. ఇంకా పెళ్ళాన్ని తెరకెక్కించి తైతక్కలాడిరచి సంపాదించే సంపాదనా కావాలా? ఇంచక్కా కాపురం చేసుకుంటూ పిల్లాపాపల్ని కని హాయిగా ఉండకా!" గోపీచంద్ నచ్చచెప్పబోయాడు.

"దయుంచి ఈ విషయంలో నా నిర్ణయం మారదు, ఇంకెవరూ ఎలాంటి సలహాలు ఇవ్వకండి!" అంటూంటే -

"అయితే మనకిక్కడేం పని, పోదాం పదండి. వాడేనా మనం తెగతెంపులు చేసుకోలేమా?" అన్నాడు తండ్రి బయటకు నడుస్తూ - అవునంటే అవునంటూ అందరూ బయటికి నడిచారు. వినోద్ ఆపాలని చూడలేదు.

తార ఏడ్చింది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 16

***జరిగిన కథ: రెండు కార్లలోంచి తార, వినోద్‌ల తల్లిదండ్రులు కలిసికట్టుగా వచ్చారు. తార సినిమాల్లో నటించడం గురించి అందరూ వ్యతిరేకంగా మాట్లాడారు. కానీ వినోద్ మూడోవ్యక్తి అడ్డుపడక, మాకిద్దరికీ ఇష్టమైనట్లుగా బతకనివ్వమని కాస్త కరువుగానే చెప్పాడు. తార నిర్ణయాన్ని కూడా అడిగారు. ఆమె తనకు పెళ్ళికిముందు, ఇప్పుడుకూడా స్వతంత్రం లేదని అదే అలవాటయిందని తల్లిదండ్రుల్ని చెప్పి పొడిచింది. గోపీచంద్ కూడా చెప్పిచూశాడు. వినోద్ నిర్ణయం మారదన్నాడు. అయితే మనం తెగతెంపులు చేసుకోలేమా అంటూ అందరూ బయటికి నడిచారు. ఆ తర్వాత...***

"కొన్ని సాధించాలంటే జీవితంలో కొన్ని పోగొట్టుకోవాలి. అందలం ఎక్కేటప్పుడు వెనక్కి తిరిగి చూడకూడదు. తిరిగి ఊబిలో పడిపోయే ప్రమాదం ఉంటుంది. అవకాశాలకే అదృష్టాలకే అవరోధాలు ఎక్కువ. అలాగే మనకీను. టేకిట్ ఈజీ.... ఈ పెద్దలతో కూర్చున్నా, వారి మాటలు వింటూన్న, పాటిస్తున్నా, ఏ పిల్లలూ పైకి రాలేరు. డేరింగ్ మనది. భయం వారిది." ఇలా ఎంతగానో నచ్చచెప్తూ...

"రేపు నీకు ఓహో, ఆహా, అంటూ పేరు ప్రఖ్యాతులు రాగానే రాళ్ళంతా పరుగులెత్తుకుంటూ, ఇదిగో ఈనాడు నీ అభిమానులు ఇన్నాళ్ళూ దాక్కునాన ఈరోజు బయటపడినట్లు ఆరోజు వాళ్ళూ వస్తారు. అందాకా మన ఎయిమ్ మనది. ఎవరినీ లెక్క చెయ్యొద్దు. బాధపడవద్దు. వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని మన సత్తా నిరూపించుకుందాం... నీకు అండగా, తోడుగా, నీడగా ప్రేమగా నేనున్నాను!" అంటూ అక్కున చేర్చుకున్నాడు. భర్త మాటలతో తార ఊరడిల్లి అతని ఎదలో తలదూర్చింది. రాణి మళ్ళీ ఇద్దరికీ కాఫీ పట్టుకొచ్చి యిచ్చింది. వేడిగా తాగారు. అంతలో మళ్ళీ ఫోన్ రింగయింది. ఈసారి గీత చేసింది. వినోద్ తారకిచ్చాడు. గీత కంగ్రాట్స్ చెప్పి, ఇంకా ఏదో ఏదో చాలాసేపే చెప్తోంది. తార మాత్రం ఊఁ కొడుతోంది అంతా వింటూ ఇవతలినుంచి. తర్వాత కిలకిలా నవ్వింది. వినోద్‌కి యాంక్సైటీగా ఉంది ఆమె ఏం చెప్తోంది. ఈమె ఏం వింటోంది. ఎలాగయితేనేం పాజివ్ మాటలే అయ్యుంటాయి అందుకే తార మొఖం ట్యూబ్‌లైట్‌లా వెలుగుతూ కిల కిలా నవ్వుతోందంటే అనుకున్నాడు. ఆ తర్వాత రిసీవర్ పెట్టేసాక అడిగాక ఆమె చెప్పింది.

"నేను అసలు మీ ప్రపోసల్‌కి అంగీకరించి రవితేజని పిలిపించు అని చెప్పటానికి కారణం గీత హితబోధే. తను ఎన్నో విధాల నాకు నచ్చజెప్పి కన్వీన్స్ చేసింది. ఇప్పుడు తనమాట విన్నందుకు నీ మాట దక్కించినందుకు ఎప్రిసియేట్ చేస్తూ కంగ్రాట్స్ చెప్తోంది. అంతేకాదు, ఎప్పుడూ ఏ అవసరం, సహాయం, సలహా, కావాలన్నా వెంటనే వస్తానంది." అంది తార.

వినోద్ మనసులోనే గీతకి అభినందనలు చెపుకున్నాడు. "కుమార్ కన్నా నీవే నయం. కుళ్ళు ఈర్ష్యా లేకా నీ ఫ్రెండు అంతెత్తున ఎదగాలని ఎంకరేజ్ చేసావు. వచ్చిన అవకాశాన్ని వినియోగంచేసుకోమంటూ, తారని మర్చినందుకు మా మధ్య సఖ్యత కుదిర్చినందుకు రియల్లీ ఐ ఎప్రీసియేట్ టు యు. అన్నాడు మనసులోనే.

యాడ్ వచ్చిన మొదలు ఉదయం నుంచి ఇంట్లో అంతా సందడిగా ఫోనులు, పెద్దలరాకలు, తిట్లు, వెళ్ళిపోడాలు, చాలా టెన్షన్ కలిగించింది ఇద్దరిలో.

మూడు, నాలుగు, ఆ ప్రాంతంలో భోజనం అయిందనిపించుకున్నారు. టైర్డ్‌గా ఉంటే నడుం వాల్చారు. అడపా దడపా పొద్దున్నంతటి జోరు తగ్గినా ఫోన్‌లు వస్తూనే ఉన్నాయి తారకి. అందుకే ఆమె పడుకున్న బెడ్ పక్కనే ఉంచాడు ఫోన్ వినోద్.

"వినోద్ యింక యిలాగే కంగారుగా బిజీగా హడావిడిగా టెన్షన్‌గానే గడుస్తుందా జీవితం" అంది కంగారుగా.

“ఇప్పుడు కొత్తకదా అలాగే ఉంటుంది. కానీ, తర్వాతతర్వాత అలవాటైపోతుంది. బిజీలైఫ్. డోంట్‌వర్రీ.... అదొక థ్రిల్ లైఫ్... ” అన్నాడు నవ్వుతూ.

తారకి నిద్రవస్తోన్నట్లుయి...

“ఐ వాంట్ టు స్లీప్...” అంది.

“ పడుకో... కాస్త రెస్టు తీసుకుంటే ఫ్రెష్ అవుతావు. ఆలోచనలూ ఫ్రెష్‌గా వస్తాయి. రిలీఫ్ అవటం బెటర్! ఇది మనకోకొత్త అనుభవం. అందుకే టెన్షన్ ఫీలవుతున్నాము” అన్నాడు నవ్వుతూ.

తార పడుకుంది వినోద్ అలా ఆమెని డిస్టర్బ్ చేయకుండా నడుం వాల్చాడు.

* * *

రవితేజ వచ్చాడు. వస్తూనే, పేపర్‌లో యాడ్ చూసుకున్నారా? ఎలావుంది?” అంటూ అడిగాడు.

“నర్తకిగా ఆమె అభిమానలు మంచి రెస్పాన్స్ ఇచ్చారు. మా పెద్దలు వచ్చి దుయ్యబట్టి వెళ్ళారు. ఎనీహౌవ్ వుయ్ ఆర్ హాపీ - బట్... ” అంటూ ఆగితే -

“ఏమిటో చెప్పండి, సందేహం దేనికి? నేను పదిని వస్తానని చెప్పి, ఇప్పుడే వచ్చేసానేమిటి అనా మీ సందేహం?” అనుమానంగా అడిగాడు రవితేజ.

“నో నో అందేంకాదు. మీతో మేము, మాతో మీరు కమిట్ అయ్యాము ఓ ప్రాజెక్ట్‌లో. అది పూర్తయ్యేదాకా ఎప్పుడయినా పోవచ్చు! ఎందుకంటే మీ పనులు అంతగా ఉంటాయి మరి! కలిపే వరకూ నా పూచీ అయిపోయింది. ఇక మీ హీరోయిన్, మీరు ఏం చేసుకుంటారో, ఏం మాట్లాడుకుంటారో, ఎలా ఎక్కడ రిహార్సల్స్ వేసుకుంటారో, మీ ఇష్టం. యిష్టాలు మీవి. కోపరేషన్ నాది” అంటూ గలగలా నవ్వాడు.

“మరింకేమిటి సందేహం?”

“శ్రీమతి అని తెలిసి కూడా పబ్లిసిటీలో ‘కుమారి’ అని రాసారేంటి? తారాశ్రీ అని పెట్టడంలో అర్థం, పరమార్థం ఏమిటి? ఇవి మీ ఇద్దరిలో యాడ్ చూడగానే తలెత్తిన అనుమానాలు, ప్రశ్నలు...”

“ఓ ఆదా! వెరీ సింపుల్! ఈ రోజులో నెంబర్ వన్ స్థానంలో ఉన్న హీరోయిన్లే పెళ్ళిచేసుకున్నారంటే పీల్డులోంచి తోసేస్తున్నారు. శారీరక సుఖాలు రకరకాలుగా అందిరితోనూ అంటే ఫైనాన్సర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్, కెమెరామెన్, మేకప్ మెన్, ఈ

వరసక్రమంలో దిగజారందే నెంబర్ టెన్ కయినా చేరలేదు. ముఖ్యంగా తారలు, పక్స్ట్రాలు,... ప్రతివ్రతనో మడికట్టుకున్నాననో అంటే అసలే, ఈ ఫీల్డుకి పనికిరారు. అలాంటిది పెళ్ళికాకుండా వేషాలెయ్యచ్చు కానీ హీరోలసహితంతో, లైసెన్స్ మాత్రం... అదే పెళ్ళి, తాలిమాత్రం ఈ ఫీల్డుకి నిషిద్ధం.''

''అందుకని?''

''అందుకని, హీరోయిన్లుగా చెలామణి అవ్వాలనుకునే వారికి లైసెన్స్ పనికిరాదు. అలాంటప్పుడు ఆల్‌రెడీ లైసెన్స్ తగిలించుకునే నటిగావస్తే బొమ్మ ఒక్కరోజు కూడా తెరమీద ఆడదు. ఆడనివ్వరు. ఆడియన్స్ ఒప్పుకోరు. మరి నాబొమ్మ ఈ బొమ్మతో ఆడాలంటే లైసెన్స్ అడ్డంకదా! అది వుందని ఎందరికి తెలుసు? కొందరికే! అందుకని అందరికీ తెలీకూడదనే, ప్రమాదమనే కుమారిగా ప్రకటించాను''

''మరి లోకం దృష్టిలో నేనో?''

''వుడ్‌బీ.. అంటే, కాబోయే భర్త.. ఆమెనట జీవితం ముగించుకున్నాక మీరు ఆమెను లోకం చూసేలా కట్టుకుంటారన్నమాట...!''

''ఇదన్యాయం సార్! ఇవన్నీ ముందు మీరేం మాకు చెప్పలేదు''

''చెప్తే మీరు ఒప్పుకుంటారా? అయినా సినిమా కథలు ఇంతే! ఒకేసారి చెప్పెయ్యరు. కొంచెం కొంచెం చెప్పి, గ్రిప్ తీసుకుంటుంటారు. డైరెక్షన్ చేయాలంటే క్యారెక్టర్స్ నాడి తెలుసుకుని డైరెక్టుచేస్తూ మెలగాలి డైరెక్టర్.

''నాకంతా కన్ఫ్యూజ్‌గా ఉంది''

''డోంట్ వర్రీ.... అగ్రిమెంట్ అయ్యే వరకూ మేము మీ మాట వింటాం! అగ్రిమెంట్ అయినాక మీరు బొమ్మ తెరకెక్కే దాకా నా మాట వినాలి. తప్పదు. అన్నీ రూల్సు ముందే చెప్పేస్తే మాకు ఆర్టిస్టులే దొరకరు. భయపడి పారిపోతారు. ఈ ఫీల్డు ఈ గొడవ అంతే! కష్టాలూ ఉంటూ, సుఖాలు ఉంటాయి. డబ్బూ, ఖ్యాతి, హోదా, పరపతి, అభిమానులతో పాటు కష్టాలు, సమస్యలు, టెన్షన్‌లు, ఐటీలు, గాసిప్స్ పన్నీ ఉంటాయి...'' అని వినోద్ భుజం తడుతూ నవ్వి -

''ఏం కంగారు పడకండి! దిగితేనే కదా లోతు తెలిసేది. అదేవిధంగా నిండా మునిగాకా చలీ ఉండదు. ఇకపోతే తారాశ్రీ అన్నది అచ్చొచ్చే పేరు. మాలాశ్రీ, శుభశ్రీ, వాణిశ్రీ, రాజశ్రీ, జయశ్రీ, లతశ్రీ, ఈ శ్రీకలిపిన ప్రతినటి బాగా పైకి వస్తుంద. మన తారా అంతే! అందుకే తారాశ్రీగా నేనే వేయించా! బావుందా? ఆమెకి లోకం దృష్టిలో యింకా పెళ్ళి కాలేదు. అందుకే

‘కుమారి తారాశ్రీ’. మీరు ఆమెను కన్విన్స్ చెయ్యండి ఈ విషయంలో. మళ్ళీ నిజంగా నేను పదినే వస్తాను రిహార్సల్స్ కోసం. ఈ లోగా మరొక యాడ్ వస్తుంది. అమ్మాయి పడుకుందన్నారుకదా. లేపకండి. ఈ వేళ్టి సిట్యువేషన్ ఎలా ఉందో చూద్దమనే వచ్చాను. వస్తాను’’ అంటూ రవి తేజబయలుదేరాడు. వినోద్‌లో హుషారు తగ్గి అతను వెళ్తూంటే అలా చూస్తుండిపోయాడు. ‘‘తారని చేజేతులాం గంగలో దించానా’’ అనుకుంటూ బాధగా!!

*(ఇంకావుంది)*

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 17

***జరిగిన కథ: అందరూ వెళ్ళిపోయారని ఏడుస్తున్న తారకు ధైర్యం చెప్తాడు వినోద్. ఇంతలో గీత ఫోన్ చేసి అభినందనలు తెలియజేస్తుంది. ఆ తర్వాత అసలు నేను ఒప్పుకోడానికి కారణం గీతే అన్న విషయం వినోద్‌కు చెప్తుంది తార. ఉదయం నుంచి అలసిపోయి గొంతసమయం నిద్రపోతుంది తార. ఆ సమయంలోనే రవితేజ వస్తాడు. వినోద్, యాడ్‌లో తారను కుమారి అని ఎందుకన్నారో రవితేజని అడుగుతాడు. దానికి రవితేజ సినిమా ఫీల్డే అంత అంటూ వివరణ ఇస్తాడు. తారను చేజేతులా గంగలో దించానేమో అని అనుకుంటాడు వినోద్. ఆ తర్వాత...***

వినోద్‌కి తొలిసారిగా దిగులు అనిపించింది. రవితేజ వెళ్ళగానే వచ్చి సోఫాలో వాలిపోయాడు. నేను తప్పు చేసానా, నా నిర్ణయం పొరపాటా? తారనిబ్బంది పెడుతున్నానా? అనవసరంగా రచ్చకీడ్చిన వాడవుతున్నానా? పెద్దలతో విరోధం వచ్చిందే! నాకేమయింది. పిచ్చిపట్టిందా. ఉన్న ఒక్క మంచి ఫ్రెండ్ కుమార్‌కి తను చేసేపని నచ్చక హితవు చెప్తే విననందుకు కోపం తెచ్చుకుని దూరమయ్యాడు. ఇంకానయం. గీత అయినా సపోర్టింగా ఉంది. ఇలా ఆలోచనలతో ఆవేదనతో అతని బుర్ర పేలిపోతోంది. ఉత్సాహస్థానే నిరుత్సాహం చోటుచేసుకుని వెక్కిరిస్తోంది.

అంతలో తార లేచి వచ్చింది వస్తూనే -

"వినోద్, రవితేజ ఇచ్చిన ఐదు లక్షలూ బ్యాంకుచేయలేదా! అంతడబ్బు ఇంట్లో ఉంచితే ఎంత ప్రమాదం! పైగా బీరువాకి తాలం కూడా వేయలేదు. గాజులు అందులో పెడ్దామని తీస్తే లాకర్‌లో అంత డబ్బు ఉంది." అంది.

డబ్బు, లక్షలు, కట్టలకట్టల నోట్లు గుర్తుచేయగానే అనుకోకుండా వినోద్‌లో పోయిన ఉత్సాహం వచ్చింది. ఒక సినిమాకే పదిహేనులక్షలు! రెండో సినిమాకి పాతిక లక్షలు. ఇలా సినిమా సినిమాకి పారితోషికం పెరిగిపోతూనే ఉంటుంది. అప్పుడు కోటికి పడగెత్తుతాము! ఈ బంధాలు, అల్పంగా స్వల్పంగా వచ్చే ఫ్యాక్టరీడబ్బు, టోటల్లీ పదిలక్షలయినా చేయని తండ్రి ఆస్తి, ఇవన్నీ, ఈ సినిమా డబ్బు ముందు లక్షలు కోట్లు ముందు ఆఫ్టరాల్ కదా? సంతోషం ఉత్సాహం వచ్చాయి. సడన్‌గా తారమాటలకి.

"ఏదీ రేపు వేసేయనూ బ్యాంకులో! అమ్మో అంత డబ్బు ఉంటే ఇంట్లో కష్టమే!" అన్నాడు.

“అబ్బ అప్పుడే ఏడయిందా? లేపకపోయావా? ఫోన్‌లేమయినా వచ్చాయా మళ్ళీ? అడిగింది.

“ఉదయం నుంచి చాలా టైర్డ్ అయిపోయావు. పైగా ఆ పెద్దల ధమాయింపు. దీంతో అలసిపోయి పడుకున్నావు పడుకోనీ అని కావాలనే లేపలేదు.” అంటూంటే, రాణి ఇద్దరికీ చెరోప్లేట్లో పకోడీలు వేడివేడిని తెచ్చిపెట్టింది. ఇద్దరూ తింటున్నారు.

“ఆఁ నాలుగైదు ఫోన్లు వచ్చాయి.... అదే మొన్న ప్రోగ్రాం ఇచ్చిన వాళ్ళ దగ్గర్నుంచే కంగ్రాట్స్ చెప్తూ...”

“అలాగా! యింకేమన్నారు?”

“కుమారి అని అచ్చుతప్పుపడిరదా అని అడిగారు!”

“అంటే ఏమన్నావు?”

“అది అంతేలెండి అన్నాను” అంటూ నీళ్ళగ్లాసు అందుకునీ నీళ్ళుతాగీ కిందపెడుతూ-

“రవితేజ వచ్చాడు....”

“ఎందుకు?”

“రెస్పాన్స్ యాడ్ చూసి ఎలా ఉందో స్వయంగా చూసి పోదామనీ వచ్చాట్ట”

“లేపకపోయావా?”

“వద్దు పడుకోనీ అన్నాడు. ఫోన్‌ల గురించి. నీ అభిమానుల రెస్పాన్స్ గురించీ, పెద్దల తిట్లు గురించీ అంతా చెప్పాను. అవేం పట్టింకోవద్దు. మీ పావులారిటీ చూసీ మళ్ళీ వాళ్ళే వస్తారు. వాళ్ళకోపాలు ఎంతసేపు వుంటాయి. డబ్బును చూస్తే శిలలా ఉన్న దేవుడే మనిషి అవతారం దాల్చి ఆ డబ్బు సుఖం అనుభవించి వెళ్తున్నాడు. ఈ రోజుల్లో... అంటూ ఏదో నచ్చజెప్పాడు” అన్నాడు.

అదివినీ తార నవ్వింది. అది అందమైన నవ్వు. ఆ నవ్వు అతనికెంతో ఇష్టం. అన్ని బాధలు, అన్ని కష్టాలు, అన్ని ఆలోచనలూ ఆ నవ్వుని చూడగానే మర్చిపోతాడు. ఆ ప్రాణమున్న బొమ్మంటే అతనికి ప్రాణానిం ప్రాణం మరి! రాణీని పిలిచీ “ఈ పూజ భోజనం వద్దు! నువ్వు ఉన్నమటుకు తినెయ్యి. కాస్సేపు అమ్మగారూ, నేనూ అలా వెళ్ళి వస్తాము.” అన్నాడు. తార తయారవనా అంటూ అడిగింది.

“వద్దు, ఈ నలిగిన చీర, చెదరిన జట్టు, నిద్దరలేచిన మొఖంలోనే ముద్దుగా ఉన్నావు. ఉన్నఫళంగా వెళ్దాము” అన్నాడు అలా షికారుగా!

ఇద్దరూ బయలుదేరారు అలా సాంఘీగుడివైపుగా కారులో షికారుగా!

* * *

గుడికి వెళ్ళి దైవదర్శనం ముగించుకొని ఒకచోట కూర్చున్నారు. కాస్సేపు అలా చల్లగాలికీ, మనసు ప్రశాంతతకూ వినోద్ అడిగాడు మెల్లగా తారని -

“తారా... నిజం చెప్పు, నామీద నీకేం కోపం లేదుకదూ” తార చిన్నగా నవ్వి -

“ఎందుకలా అడుగుతున్నారు చిన్న పిల్లాడు చిన్న పిల్లని అడిగినట్లో లేక ప్రియుడు ప్రేయసిని అడిగినట్లుగానో... అయినా మీ కెందుకొచ్చింది ఆ అనుమానం?” అంది.

“నిన్ను బలవంతంగా నేనే దింపానా ఈ ఫీల్డులోకి?”

“ఇది మరీ బావుంది... లేదంటే నాకు మనశ్శాంతి ఉండదు.” అతడు ఒత్తిడి చేస్తూ అడిగాడు.

“ఏది ఎలా ఎప్పుడు ఎందుకు జరగాలో జరిపించాలో, అది దేవుడే చేస్తాడు. లేదంటే, మీ పుర్రెకు ఇలాంటి ఆలోచన, బుద్ధి, కోరకా వస్తాయి. ఎలా జరగాలని ఉంటే అలా జరిగిపోతాయి రోజులు.” ఒక విధంగా ఆనందంగా తృప్తిగా కాక, విరక్తిగానో భయంగానో అన్నమాటలు తారవి.

“అయితే నామీద కోపంగా లేదా? అతను చిన్నపిల్లాడిలా మళ్ళీ మళ్ళీ అడిగితే ఇక లాభం లేదనుకుంటూ అతని మనసు నొప్పించడం ఎందుకనుకుంటూ, నిజంగానే కాస్తకోపం, కాస్త బాధ మనసులో దాగినా అది బైటపడనీయకుండా చిన్నగా ఓ నవ్వు నవ్వి “లేదులే వినోద్” అంది.

ఆ మాటతో అతని మనసు కాస్త తేలికపడినట్లయింది. హాయిగా ఊపిరిపీల్చుకున్నాడు. తనమీద ఎవరికి కోపం, అలక, వస్తేనేం? తన భార్య తనని మన్నించింది. అంతేచాలు. అనుకున్నాడు. మనసులో, అలా ఆలోచిస్తూ మధ్యలో మళ్ళీ అడిగాడు.

“సినిమా ఫీల్డు అంటే ఒక రొంపా అనవసరంగా దిగామా?”

“ఏం, ఈ ఆలోచన ముందే రాలేదా? అయినా రొంపో గింపో మొత్తనికి దిగిపోయాము. ఇంక భరించాల్సిందే.. అయినా నాకు రావాల్సిన ఆలోచనలు నీకు వస్తున్నాయి ఏమిటి? ఎవరయినా ఏమయినా అన్నారా?” అనుమానంగా భర్తముఖంలోకి చూస్తూ అడిగింది తార.

“అదేం లేదు... నీవేం ఆలోచిస్తున్నావో ఎలా ఫీలవుతున్నావో తెలుసుకుందామని”

“......” తార మౌనంగా ఉంది. అది చూసి, అతనే,

“సరేకానీ, అటుచూడు, ఆ మెరిసే స్టార్‌ని! ఎలా మిలమిలా మెరిసిపోతోందో నీలా!” అన్నాడు.

“అంటే?”

“కొన్నాళ్ళలో స్టార్‌లో స్టార్‌వై నీవూ అలాగే ఈ సినీప్రపంచంలో వెలిగిపోతావు... ” ఆశగా అన్నాడు.

“అది మెరిసిపోతున్న తార.... అందుకే అది మనెవ్వరికీ అందక అందుబాటులో లేక అంతదూరంలో ఉంది అందర్నీ ఊరిస్తూ కవ్విస్తూ మురిపిస్తూ ముచ్చట్లుచెప్పిస్తూ మరీ!”

“అంటే, ఎదిగిపోయిన నీవూ ఎవరికీ అందనట్లే నాకూ అందవనే సూచన ప్రాయంగా చెప్తున్నానా?

“లేదు... మీ అందుబాటులో ఉనÊ దాన్ని, అందుకే మీ రాడిరచినట్లు ఆడుతున్నాను. ఇంక మీకు నేను ఎదిగినా, పెరిగినా, పెద్ద స్టర్‌నే అయినా, అందక పోవడానికి ఇంకేముంటుంది.” ఆమె ఏ ఉద్దేశ్యంతో ఏటామలు అంటున్నా అవి లెక్కచేయకుండా వినోద్ యింక ఆ మాటలని అక్కడితో ఆపేయాలనే చోసాడు.

“నీవు తర్వాత్తర్వాత చాలా బీజీగా అయిపోతావు. అస్సలు తీరికుండదనే అనిపిస్తోంది. అందుకనీ మనం నాలుగు రోజులుపాటు అలా ఏ ఊరయినా సరదాగా జాలీగా హ్యాపీగా వెళ్ళొద్దమా?” అంటూ ఆమె ముఖంలోకి చూసాడు వినోద్. ఆ మాటలు ఆమెకి ఎంతో నచ్చాయి. సంతోషాన్నిచ్చాయి.

“ఎక్కడికి వెళ్లదాము?” ఆశపడ్తూ అడిగింది.

“నీ యిష్టం...”

“కొడైకెనాల్... ” తడువుకోకుండా చెప్పింది.

ఆ ప్లేసంటే తారకి చాలా ఇష్టం. ఒకసారి అక్కడ ఓ పార్టీవాళ్ళు ఆహ్వానించి ఆమెచేత డ్యాన్స్ ప్రోగ్రాం చేయించారు. అందుకే ఇదే అవకాశంగా మరోసారి చూడవచ్చని అక్కడికి వెళ్దామని అడిగింది. అతనూ కాదనలేదు. ఏదో ఒక చేంజ్ ఉత్సాహం, సంబరం ఆమెలో కలిగించాలని అతని ప్రయత్నం. అందుకే వెంటనే ఒప్పేసుకున్నాడు.

''ఓ.కే.... అయితే ప్రయాణానికి రేపే ఏర్పాట్లుచేసేస్తా''

''రేపేనా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అవును... రేపే .... ఇంక ఆలస్యం చెయ్యకూడదు, నీ ఈ చిరుకోరికని... ఎందుకంటావా?''

''ఎందుకు?''

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 18

***జరిగిన కథ: రవితేజ వెళ్ళిన తర్వాత వినోద్‌కి తొలిసారి దిగులుగా అనిపించింది. తార నిద్రలేచివచ్చి డబ్బు గుర్తించి గుర్తుచేయగానే తిరిగి ఉత్సాహం వచ్చింది. తారకు రవితేజ వచ్చివెళ్ళినట్లు చెప్పి, అతను నచ్చచెప్పి వెళ్ళినట్లు కూడా చెప్పాడు. వినోద్, తారలు షికారుకు వెళ్ళి దైవదర్శనం చేసుకొన్నాక, తన మనసును తేలికచేసుకునేందుకు, తారకు ఇష్టం ఉందూ లేదో మరొక్కసారి తెలుసుకుందామని చూసాడు. తార మౌనాన్ని గమనించి మాటమారుస్తాడు. మాటల్లో ఇద్దరూ కోడైకెనాల్ వెళ్ళేందుకు నిర్ణయించుకుంటారు. ఆ తర్వాత...***

పదవ తారీఖునుంచే నీకు రిహార్సల్స్ మొదలు. ఇంక్క ఎక్కడికీ కదలడానికి ఉండదు. రిహార్సల్స్ పూర్తి అవగానే షూటింగ్ మొదలు! అదో నెల... ఆ తర్వాత డబ్బింగ్... అంతేకాదు! పబ్లిసిటీలో పేపర్లలో వాల్ పోస్టర్స్‌లో, నీవు బాగా జనాలమధ్యకు వెళ్ళిపోయి పబ్లిక్ ఫిగర్‌గా తారగా మరింత గుర్తింపు తెచ్చుకుంటావుకదోయ్! అప్పుడెలా నీ యిష్టంవచ్చినట్లు నీవు బయట తిరుగుతావు. కనపడతావు? అందుకే ఆ అచ్చట్లు ముచ్చట్లు సరదాలు, తిరుగుళ్ళు ఈ నాల్లురోజుల్లో తీర్చేసుకుందాం... అంతే కాదు, నువ్విలా తీరుబడిగా నాతో గంటలు గంటలు కూర్చుని మాట్లాడేందుకు వీలు ఉంటుందా ఏం?" అంటూ వినోద్ సంబరంగా చెప్పుకుపోతోంటే తార చాలాసేపు పొట్టచెక్కలయ్యేలా విరగబడీ, పగలబడీ, ఎవరైనా చూస్తారేమో, అన్నది కూడా లేకుండా నవ్వింది. వినోద్‌కి ఆమె ఎందుకలా నవ్వుతోందో, తను అంతగా ఏం జోక్ చేస్తూ మాట్లాడేడో కూడా అతనికి ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. అదేమాట ఆమెని అడిగాడు. ఆమె ఇంకా నవ్వి అతని తలమీద ఓ మొట్టికాయ మొట్టి "ఇంకా వేరే ఏం జోక్‌చెయ్యాలబ్బా?... ఈ జోక్ చాలదూ... ఇంకా ఆ ఫీల్డ్‌లోకి అడుగుపెట్టనేలేదు. అప్పుడే అన్నన్ని ఊహాగానాలా బాబూ నీకు..." అంటూ మళ్ళీ పగలబడి నవ్వితే - "నా మాట అక్షరాలా నిజం! అదిగో గుడిగంటలు మోగుతున్నాయి నేననంగానే.... నీవూ ఓ పెద్ద స్టార్ వైపోయి ఎవరికికాదు చివరికి నాకూ అందనంతగా ఎదిగిపోతావు... అదిగో... ఆ తారలా ..." అంటూండటగానే అదేమిటో విచిత్రంగా ఓ తార నేలరాలినట్లయింది, రాలింది! "తారలు తారలు గా ఎదిగీ, తారలై తళుక్కుమంటూ, ఆ తారల్లా అందనంత పత్తు ఎదిగినా, ఆ తారల్లా ఈ తారలూ రాలిపోతాయన్నదానికి నిదర్శనంగానే కాబోలు, ఆ తార రాలిపోయింది వినోద్..." ఆమె అలా అంటూంటేనే మధ్యలో ఆమె నోరుమూసాడు.

“అది ఉట్టుట్టి తార... అందుకే రాలిపోయింది. దాంతో నీకు పోలికేమిటి?” అని ఓ క్షణం ఆగి, నవ్వుతూ-

“మరి మనప్రయాణం రేపే కదా?”

“అవును ముందు ముందు ఇంక నేను బిజీ అయిపోతేనూ మీతో ప్రయాణాలకే కాదు కబుర్లకీ నాకు టైము ఉండదు....” వ్యంగ్యంగా అతన్ని కవ్విస్తూ ఆమె అంది.

“ఏయ్... పిల్లా... నా మాటలు నాకే అప్పగిస్తున్నావా?”

“లేదు... పద వినోద్, యింక వెళ్దాం.. చాలా పొద్దు పోయింది. నాకు చలిగా కూడా ఉంది...” ఆమె మాటలు ఇంకా పూర్తవకముందే - “అయితే వెచ్చనిగిలి కావాలా?” అంటూంటే-

ఆమె కోపంగా “దేవుడి సన్నిధిలోనూ ఇలాంటి మాటలు?” మందలించింది.

“సరేలే... ఈ దేవుడ్నే వెనకేసుకొన్నావా?” ఆఁ,

“ఆయనకిద్దరు!”... ఎవరూ? భార్యలు... ఆయనకు నాకన్నా సరసాలు, మురిపాలు, ఇంకెన్ని తెలుసో. నీ-కేం తెలుసు?

“రామ, రామ, ఆయన దేవుడు...” కోపంగా అంది.

“అయితేనేం ఇద్దరు భార్యలు పోరు, పొక్కు, సంసారం, సాధింపులగోల అన్నీ ఆయనకీ తెలుసు..” అంటూ, ఆమెని మరింతగా కవ్విస్తూ మెట్లు దిగసాగాడు. తారకూడా భర్తని అనుసరిస్తూ, “మీరు బాగా పోకిరీగా తయారయ్యారు.” అంది. “నేనేంటి, యింకా ఫీల్డులో ఎందరో తారసపడతారు. అందరిమీదా నువ్విలా కోపంతో ఊగిసలాడిపోతావా?”

“వైనాట్...”

“అమ్మో... ఇంకేమయినా ఉందా నవ్వలా ఉంటే, ఆ తార పథం నుంచి నిలువునా నిన్నూ ఇందాకా పడిన తారలాతోసేయ్యరూ?” భయంగా అన్నాడు.

“అంటే, ఏంటి నీ ఉద్దేశ్యం? నేను పోకిరీలతో పోకిరీ మాటలతో పోకిరీవేషాలతో నలిగి నలిగి కుమిలి కుమిలి చావాలనా ఏం? అదేం కదర్దు... అయితే అగ్రిమెంట్ కౌన్సిల్ చేసెయ్యి....”

“ఏం ఎందుకు?”

"డాక్యుమెంట్లు, అదే అగ్రిమెంట్లో అంతా పకడ్బందీగా కండీషన్స్ రాసి ఉన్నాయి..." అంటూ నవ్వి, "నిన్ను ఏడిపించాలని, కవ్వించాలని, హాయిగా ఆనందంగా నేనో స్టార్కి భర్తనన్న గర్వం సంతోషం ఫీలవ్వాలని నిన్ను అలా ఆటపట్టించాను. సారీ... పదపోదాం..." అంటూ ఆప్యాయంగా ప్రేమగా ఆమె చెయ్యి పట్టుకుని మరీ మెట్లుదిగిపించాడు. ఇద్దరూ అక్కడ ఉన్న ఆంజనేయస్వామి గుడికికూడా బయటి నుంచే సందర్శించి వచ్చి కారెక్కారు. కారు స్టార్టు చేసాడు. వినోద్. స్పీడందుకోగానే చలికి ముసుగేసుకుంటూ తలమీదుగా కప్పుకుని, సుతారంగా, డ్రైవ్చేస్తున్న భర్త భుజాన్ని ఆనీ ఆననట్లుగా ఆనుకుంది వెచ్చదనంకోసం తార

* * *

సడన్ బ్రేకు పడటంతో ఉలిక్కిపడిన తార లేచిచూస్తూ.

"ఏవయింది వినోద్...." అంటూ అడిగింది.

"ఏయ్ నిద్రపోతున్నావా అయితే?" ఆశ్చర్యంగా అడిగాడు.

"కళ్ళుమూసుకున్నా అంతే! నిద్రకాదు. మీరు పోనీండి సార్. అయినా కారెందుకాపారు?" అంటూ గోముగా అడిగింది.

"ఏయ్ పిల్లా, ఇది బెడ్రూమ్కాదు. నన్ను కవ్వించకు డ్రైవ్చెయ్యలేను. మళ్ళీ..."

నవ్వి - ఆమె అలా తనమీద వాలిపోతూ గోముగా ముద్దుగా ముద్ధగా మాట్లాడుతూంటే సంబరపడిపోతూ-

"ఏదో, పాపం చిన్న కుక్కపిల్ల అడ్డొస్తే సడన్బ్రేక్ వేసి దాన్ని పోనిచ్చాను. అదిసరే, నువ్వు నన్ను అప్పుడప్పుడు నువ్వు అనీ కాక మీరు, ఏవండీ, అంటూ సంభోదిస్తావుకదా, అది నాకు బాగా నచ్చింది. నువ్వుఅనటం మానేసి ఏవండీమీరు, అంటూ పిలవరాదూ...."

"నేను పిలవను..." చిరాగాంగ అంది.

"అయినా అన్ని సంభోదనలేంటోయ్ నాకు..."

"నా యిష్టం, ఎలాగయినా నిన్ను పిలుస్తా, నువ్వు పలకాల్సిందే..."

"సరే పలకక చస్తానా గానీ, నా సరదా కూడా తీర్చాలి కదా..."

"అందుకే అప్పుడప్పుడు 'మీరు' అంటాను... సరేనా... "

ఇద్దరూ నవ్వేసుకున్నారు. ఒకచేత్తో డ్రైవ్ చేస్తూ మరోచేత్తో ఆమెని దగ్గరగా పొందికగా పట్టుకున్నాడు వినోద్.

"నా పెద్ద కోరిక, ఆశ, యాంబిషన్ తీరుస్తున్నావు తారవవుతూ, అందుపనీకన్నీ నా దగ్గర కన్‌షేషన్లే ఇక ముందు నుంచి" అంటూ తలమీద ముద్దుపెట్టుకున్నాడు.

"పాపం, నేనో పెద్ద పొజిషన్‌కి రావాలని, అందరిలో వెలిగిపోవాలని, సూపర్‌స్టార్‌ని అవ్వాలని అవుతాననినీ నా మీద ఎన్ని ఆశలు, కలలు, కోరికలు, పెంచుకున్నాడో నా వినోద్. ఈ సినిమా ఫీల్డంటే నాకెందుకో భయంగా జిగుప్సగా ఉంది. అయినా అతనికోసం ఒప్పుకుంటున్నాను. ఆపైన ఏం జరుగుతుందో ఏం జరగబోతోందో అంతా దేవుడిదయ మరి" ఆలోచించుకుంటోంది మనసులో. వినోద్ యింక ఆమెనేం డిస్టర్బ్ చేయక డ్రైవ్ చేస్తున్నాడు.

* * *

ఇంటికి రాగానే రాణిని అడిగాడు వినోద్.

"ఏఁవయినా ఫోన్లు వచ్చాయా?" అంటూ.

"ఆఁ, చాలా వచ్చాయి... అమ్మగారి అభిమానులమంటూ సానామందే చేసారు." పనిపిల్ల చెప్పింది.

"అంతేనా?" మళ్ళీ వినోద్ అడిగాడు.

"రవితేజగారట! ఆయన ఒక్కరే మూడుసార్లు చేసారు ఫోన్లు..."

"అలాగా! ఏమన్నారు?" వినోద్ కుతూహలంగా అడిగాడు.

"రేపు ఉదయం వస్తారుట పదిగంటలకి... తమని ఇంట్లోనే ఉండమన్నారు."

"ఇంకేం అన్నారు"

"మీరిద్దరూ ఏడకెళ్ళారు అని అడిగితే చెప్పాను! ఇంత సలిలో టెంపుల్‌కెందుకట... అంటూ గొణుక్కున్నారు. ఇంకేం అనకా సెప్పకా ఫోను పెట్టేసారు..." ఆమె చెప్తూంటే "సరేలే, నువ్వెళ్ళి భోజనాలకి సిద్ధంచెయ్యి. అయ్యా నేనూ వస్తున్నాము. నాకు చాలా ఆకలిగా ఉందసలే...." అంది తార. ఆమె అటువెళ్ళగానే కోపంగా "ఈయనకెందుకు మనమెటుపోతే... ఎలాపోతే? అయినా అస్తమానూ రావటం ఎందుకు ఏదో వంకపెట్టుకుంటూ, పది వరకూ రానని రేపెందుకు రావటం?" తార అంటూంటే, ఆమె మాటలు అతనికి భయంకలిగించాయి.

*(ఇంకావుంది)*

వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 19

***జరిగిన కథ: తారా వినోద్‌లు గుడికి వెళ్ళి ఇంటికి వచ్చాక, ఎందరో అభిమానులతోపాటు రవితేజ కూడా ఫోన్‌చేసినట్లుగా, రేపు ఉదయం పదిగంటలకు వస్తానని చెప్పినట్టుగా చెప్తుంది రాణి. అదివిన్న తార పదోతారీఖున వస్తానని ఈలోపు మళ్ళీ ఎందుకు రావటం అని గొణుక్కుంటుంది. ఆమె మాటలు భయం కలిగిస్తాయి వినోద్‌కు. ఆ తర్వాత...***

ఆమె ఎక్కడ ఏ పాయింట్‌ని ఆదారంగా పట్టుకుని రివర్స్ తిరిగి నో, అంటుందో అనీ అతని భయం. ఆమె సంగతి అతనికి బాగా తెలుసు. అందుకే "పోనీలే, సినిమా అన్నాకా ఓ డైరెక్టర్‌గా అతనికి బాధ్యతలు అతనికుంటాయి. రానన్నా రాకా తప్పదు. వస్తానని, రాలేకపోవటం తప్పదు ఈ ఫీల్డుకి." అంటూ అక్కడి నుంచి నడిచాడు బాత్రూమ్ వైపుకి. తర్వాత ఇద్దరూ ఫ్రెష్ అయివచ్చి కూచున్నారు. ఆమెకి తనే తినిపించాడు వద్దన్నా డ్రైనింగ్‌టేబుల్ దగ్గర. వచ్చి పడుకోగానే ఆమెకి నిద్రపట్టేసింది. వినోద్ ఆమెని ఆరాధనగా చూసాడు.

* * *

రాత్రి భార్యని ఆరాధనగా ప్రేమగా, ఆప్యాయంగా చూడటమేకాదు, ఆమె అందానికీ, సౌమ్యతకీ, వర్చస్సుకీ, అప్పుడే ఆ అందాలు తొలిసారిగా చూస్తున్నవాడిలా ముగ్ధుడవుతూ, అంతటి అందాలరాశి అపురూప సౌందర్యవతి అంతకన్నా సుగుణాలరాశి అయిన భార్య తనకు లభించినందుకు పొంగిపోయాడు. పైగా ఆమె 'తార' అయితే ఎంత రెస్పాన్స్ వస్తుందో అభిమానులనుంచి, జనాలనుంచి, అందరూ ఆమె అందాన్నీ్రష్టద నటననీ ఎంతలా పొగుడుతారో అది కూడా తనలో తానే ఊహించుకునీ మురిసిపోతూ, పొంగిపోతూ అలా ఎంతసేపు ఎన్ని గంటలు గడిపాడో ఆమెనలా డిస్టర్బ్ చెయ్యకుండా చూస్తూ అతనికే తెలీలేదు. చివరికి అలిసిన కళ్ళు ఏ తెల్లారురఝాముకో మూతలు పడ్డాయి. అందుకే పాపం తొమ్మిది కావస్తున్నా ఇంకా లేవలేకపోయాడు. ఈ సంగతి తెలీని తార, గడికోసారి వచ్చి భర్త లేచాడా లేదా అని చూసిపోతోంది. అతన్ని లేపబుద్ధికాలేదు ఎందుకో ఆమెకి. పైగా మనసులో "పాపం, పడుకోనీ, కాస్సేపు అయినా అలసటా, ఆలోచనా, మరచిపోయి... నాకోసం అతి ఆశలు అతి ఆనందాలు పెట్టుకుని అందర్నీ ఎదిరించి మరీ ఈ ఫీల్డులోకి దింపాలనే నిర్ణయించుకునే మొండి పట్టుకదలతో రాబోయే కష్టాలు, నష్టాలు కూడా ఆలోచించుకోకుండా అతి ప్రయాస పడుతుajన్నడు. నిజానికి నాకిష్టంలేకున్నా తన ఆశ, తన కోరికా, నెరవేర్చాలనే ఇంక చేసేదిలేకా సంసారం నరకం చేసుకోలేకా ఒప్పుకున్నాను.

అందువల్ల అటు అత్తారింటికీ, ఇటు పుట్టింటివారికీ కూడా దూరమయినట్లే... ఈ మనిషికి ఈ పట్టుదల ఏమిటో ఎందుకొచ్చిందో కూడా అర్థం కావటంలేదు. నాకా ఫీల్డు కొత్త. ఏం తెలీదు... ఎవరిపరిచయాలు తెలీవు... యాక్షన్ చేయడం అసలే తెలీదు. నాకూ భయంగా కొత్తగా అలవాటులేని పనిలోకి దిగుతున్నాననే గుబులూ ఉంటోంది లోలోపల...

"ఈ మనిషా చెప్తే వినడు. ఆలోచించుకోడు." అనే ఆలోచనలతో మనసు తొలిచేసుకుంటోంది. చూస్తూ చూస్తూ పదయింది. ఫ్లైట్ టికెట్స్ తెస్తానన్నాడు వెళ్ళీ, లేపనా వద్దా? వెళ్దామననా వద్దననా? ఏం చేయాలి? అనుకుంటూండగా రాణి వచ్చింది. పైకి, వాళ్ళ బెడ్‌రూమ్‌లోకి. అమ్మగారూ, వసే1్త తిడతారేమోననే భయపడ్తూనే, "అమ్మా... రవితేజగారంట... వచ్చారు..." అంది.

"అలాగా! వస్తున్నాను పద..." అంటూ పనిపిల్లతోపాటు తనూ కింది దిగివచ్చింది.

"నమస్కారమండీ..." అంది వస్తూనే.

"రామ్మా... అలా కూర్చో...." అంటూ దిక్కులు చూస్తూ...

"ఏరీ మీ ఆయనగారు లేదా?" అని అడిగాడు.

"పడుకున్నారు. ఇంకాలేవలేదు ఎందుకో... లేపి తీసుకొస్తానుండండి." అంటూ ఆమె తిరిగి వెళ్ళబోతుంటే,

"ఏం ఫర్వాలేదు, లేస్తారులే, అయినా ఇకముందు నుంచి నీతోనేకదా నాకు పనీ, అవసరం... అందాకా మనము మాట్లాడుకుందాం అలా కూర్చో..." అంటూంటే ఆమె ఇబ్బందిగానే వచ్చి ఎదురుగా కూర్చుంది.

"చెప్పండి..." అంది.

"రిహార్సిల్‌కోసం హొటల్ రూమ్ బుక్ చేస్తున్నాం అక్కడికో, ఆఫీసుకో వస్తావా? లేక ఇక్కడే పెట్టుకుందామా?" అంటూంటే-

"డ్యాన్స్‌లకీ, స్టేజ్ ప్రోగ్రామ్స్‌కీ, రిహార్సిల్స్ ఉంటాయేకానీ, సినిమాకి నటించటానికి కూడా రిహార్సిల్ ఉంటుందా అవసరమా సార్!" ఎదురు ప్రశ్న వేసింది.

"నీకు నటనవచ్చా?"

"రాదు!"

"మరి యాక్షన్" అనగానే చేసేయగలవా?

''ఊఁ హూఁ...''

''ఏడవమనంగానే ఏడ్చేసి, నవ్వమనంగానే నవ్వేసి నటించేయగలవా?''

''అమ్మో... అలా ఎలా చేయగలను?''

''సిగ్గుపడకుండా హీరోలచేతుల్లో కౌగిలిలో, బెడ్‌రూమ్‌ల సీనుల్లో నటించగలవా?''

''ఛీ పాడు ... ఇలాంటివేం నేనో డాన్సర్‌గా చేయనవసరం లేదు, చేయలేదు. నాట్యం అభినయం ఉంటే చాలు చూపిస్తేచాలు మాకు స్టేజిమీద...''

''అంటే నటన, అలానటించడం, జీవించేలా నమ్మించేలా నటించడం కూడా రాదా?''

''నాకు నటనతో అస్సలు టచ్‌లేదు''

''నీ భర్తతో ఇవన్నీ ఎక్స్‌పీరియన్స్ ఉన్నాయికదా?''

''ఇది జీవితం''

''ఆఁ, ఈ జీవితంలో నేర్చుకున్న అనుభవాలనే అక్కడ అనుభవిస్తున్నంత ఫీలింగ్స్ ఇస్తూ నటించేయాలి... అంతే!''

''అయినా నాకు భయంగా ఉది...''

''అందుకే ఈ రంగం, ఈ నటనలు, ఈ జీవితం కొత్తే కాబట్టే బెరుకుతనం పోగొట్టటానికే రిహార్సల్స్ కావాలి నీకు. నీకే కాదు నీ పొజిషన్‌లో ఉన్న ఏ కొత్త వారికయినా కూడా...''

''మగవాళ్ళకి కూడానా?''

''కొత్త అన్నాకా నేర్చుకోవాల్సిందే అన్నాకా, ఆడాలేదు, మగాలేదు, అందరికీ ఉంటుంది ఈ రిహార్సిల్స్. ఇప్పుడు చెప్పు, ఇవం రాని, టచ్‌లేని, అనుభవం లేని, నీకు రిహార్సిల్స్ అవసరమా కాదా? అందులో నిన్ను నేను కావాలని కొత్త పరిచయంగా కొత్త హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నానాయె! ఇది నీకూ రిస్కు! నాకూ రిస్కు! అవునా? వస్తే ఇద్దరికీ పేరు వస్తుంది. లేదా నోటమట్టికొట్టుకుపోతాం మరో అవకాశం. మరో ప్రాజెక్టుదాకా... అందుకనే నష్టదీకు రిహార్సిల్ కావాలంటున్నది నా ఆలోచన సరైనదేనా?'' వివరించాడు తారకి, ఆమె ఒకనిమిషం ఆలోచించి -

''మీరన్నదీ నిజమే! కొత్తవారితో రిస్కు! కొత్తవారికి రిహార్సిల్స్ అవసరం. అయితే ఈ రిస్కు మీకెందుకు? హాయిగా పాత హీరోయిన్నే పెట్టుకోవచ్చుగా. ఎలాగూ అందరూ పాత ఆర్టిస్టులే అంటున్నారు. పైగా హీరోలు పాతవారే కదా! ఇప్పుడు నన్ను పరిచయం చేస్తూ

మీరు రిస్కు తీసుకోవడం ఎందుకు? అసలే ఇది కోట్ల రూపాయలతో కూడుకున్నవని, సగం భయం నాకు అందుకే కూడా. నా ప్రొఫెషనల్ నాకెటువంటి సమస్యలూ లేవు. రాలేదు. ఇది నటన, నటిస్తూ జీవించాలి. జీవిస్తూ నటించాలి. అందుకే భయం!''

''నీకా భయం నేను పోగొడతానుగా... ఎందుకు కంగారు? అలా నాలుగు రోజులుగడవనీ, నీ భయాలూ, బెరుకులూ, అంతా ఫటాఫట్ అయిపోతాయి. అది నాకో పెద్ద సమస్యకాదు. ఇక కొత్త అమ్మాయినో, కొత్త అబ్బాయినో తెరకు పరిచయం చేయటం నాకు అలవాటు. హీరో పాత అయితే హీరోయిన్ కొత్తమ్మాయిని సెలెక్షన్ చేస్తాను. హీరోయిన్ పాతదయితే హీరోని కొత్తగా పరిచయం చేస్తాను. ఆడియన్స్ అదే కోరుకుంటారు. ఈ రోజుల్లో... ఇకపోతే నీ డౌట్లు అన్నీ తీర్చినట్లేగా, అసలు విషయానికొద్దాం'' అంటూ ఆగి అక్కడ ఉన్న జగ్గులోని నీళ్ళు వంపుకుని తాగుతూంటే -

''కాఫీ తెప్పించనా సార్?'' అడిగింది తార.

''వద్దు'' కాస్సేపు ఆగి అడుగుతానులే...

నాకు మీ ఇంట్లో మొహమాటం ఏమిటి? ఇక ముందునుంచీ ఇది మీ ఇల్లేకాదు నాయిల్లుకూడా! అలా అనుకోవచ్చా?'' అంటూ ఆమెని అదోలా, క్రీగంటగా, చూస్తూ అడుగుతూంటే-

''ఈయనకి అస్సలు మొహమాటం లేనట్లుంది.'' ఇసింటరా నాయనా అంటే ఇల్లంతా డేకేసేటట్లున్నాడు'' అతి చనువుగా అతి చొరవగా అప్పుడే మాట్లాడేస్తున్నాడు. ''నీ భర్తదగ్గర అనుభవం సంపాదించావుకదా అలా'' అంటున్నప్పుడే నాకసహ్యం పుట్టింది. ఈ వెధవ అంటే ఇప్పుడిలా పైగా నాయిల్లే అంటున్నాడు క్లోజయిపోతూ'' మనసులో తెగగొణిగేసుకుంది రవితేజ మాటలను చూపులను అసహ్యించుకుంటూ

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 20

జరిగిన కథ: రాత్రి బాగా లేటుగ నిద్రపోయిన వినోద్ ఉదయం తొమ్మిదయినా లేవడు. లేపుదామా వద్దా అని ఆలోచనలో పడ్డ తారకు రాణి వచ్చి రవితేజ వచ్చాడని చెప్పడంతో స్పృహలోకి వస్తుంది. రవితేజ మాట్లాడే మాటలకు, చూపులకు తార మనసులోనే తిట్టుకుంటూ, అసహ్యించుకుంటుంది.

"ఏం, తారాశ్రీ... మాట్లాడలే? మీ యిల్లు నాయిల్లు కాదా? నేనూ మీ యింట్లో ఓ సభ్యుడ్ని కాకూడదా?" రెట్టిస్తూ అనేసరికి మొహమాటం కొద్దీ లేని నవ్వు పెదాలపై తెచ్చుకుని, "అనుకోండి, అనుకోవచ్చు... నేనేం కాదన్ను, మీ ఇష్టం ఎలా అయినా అనుకోవచ్చు" అంది పైపైకి ఇష్టం లేకున్నా. వీళ్ళ మాటలు ఇలా కొనసాగుతూనే ఉన్నాయి. ఇంతలో వినోద్ లేచి వచ్చాడు, వస్తూనే-

"సారీసార్... బాగా మొద్దు నిద్రపట్టేసింది. చాలా లేటుగా నిద్రపోయాను. అందుకే లేవలేకపోయాను. తార లేవలేదు. సారీసార్, చాలాసేపయిందా వచ్చి?" అంటూ అడిగాడు.

"వచ్చీ గంటయింది." అదోలా చెప్పింది తార.

"అయ్యో, అవునా? మరి నన్ను లేపలేకపోయావా?"

"మీరెందుకూ నాకు తారతో అవసరం, తారతోపని, తారే కావాలి కానీ మధ్య నసగా మీరెందుకు?" రవితేజ మనసులో గొణుక్కుని, పైకి మాత్రం నవ్వి -

"ఫర్వాలేదులెండి, మీ రెళ్ళి ఫ్రెష్ అయిరండి." అన్నాడు.

వినోద్ తారతో -

"అందాకా నువ్వు వారికి కంపెనీ ఇవ్వు! నేనో పని నిమిషాల్లో వచ్చేస్తాను..." అంటూంటే -

"వినోద్‌గారూ, హర్రీలేదు, మెల్లగా ఫ్రెష్ అయి రండి" అంటూ పైకి నవ్వుతూ అని - మనసలో మాత్రం కసిగా-

"నీవెందుకు మామధ్యలో పానకంలో పుడకలా... నీ పెళ్ళాం నీకే సొంతం అనుకున్నవాడివి, నీకీ సినిమాల గోలెందుకురా, నీ పెళ్ళాన్ని ఎవరితో మాట్లాడనివ్వవా ఏం..." అనుకున్నాడు రవితేజ.

వినోద్ వెళ్ళాడు. రవితేజ నవ్వాడు తారను చూసి. ఆమె అతను ఎందుకు పళ్ళికిలించాడో కూడా తెలీకుండానే బావుండని లేని నవ్వు కొని తెచ్చుకుంటూ మరీ నవ్వింది.

''ఈ డైరెక్టర్‌గారికి కాఫీ, టిఫిన్‌లాంటి అతిధిమర్యాదలేం లేవా తారా...?'' రవితేజ నిర్మోహమాటంగా అడిగాడు. పైగా తనే, ''మా సినిమా మనుషులకి, సినిమా వాళ్ళకి మొహమాటాలు అస్సలుండవు, తెలుసా? కావలిసింది అడిగి తీసుకుంటాము. కాదంటే లాక్కుంటాము... హీహీహీ... ఇకపై నీ ధోరణీ అలాగే మారుతుంది ఈ ఫీల్డులోకి ఎంటరయ్యాక, అన్నీ నీవు చెప్పేకాదు, అనుభవంతో తెలుసుకుంటావు.'' అంటూండగానే వినోద్ వచ్చేసాడు.

''ఏమిటీ అనుభవం అంటున్నారు? నటనగురించా?''

''కాదు అతిధిర్యాదలు లేవా, కాఫీ టిఫిన్‌లు రావా. అంటున్నాను జోక్‌గా ఆమెతో...''

''బలేవారే జోక్ ఏమిటి? రండి, టిఫిన్ కానిచ్చి, కాఫీ తాగుదాం...'' అంటూ డైనింగ్ హాలు దగ్గరకు రవితేజను తీసుకెళ్ళాడు వినోద్. ముగ్గురూ తినటం తాగటం పూర్తిచేసారు. రవితేజ అడగగా ఇల్లంతా చూపించి తీసుకువచ్చాడు వినోద్ రవితేజకి. వచ్చి కూర్చున్నాకా -

''నాకు మీ ఇల్లంతలో బాగా నచ్చింది బెడ్‌రూమ్! చాలా బావుంది. అందుకే, మీరంతసేపు పడుకుంటురామో! చాలా బావుంది. వర్ణనచేయలేను. అంతలా బావుంది. అన్నాడు రవితేజ పళ్ళికిలిస్తూ, తారని చూస్తూ.

''నిజంగానే అంటున్నారా సార్?'' వినోద్ పొంగిపోతూ అడిగాడు.

''నేను అబద్ధం చెప్పటంలేదు. అందమైన బెడ్‌రూమ్‌లో అంతకన్నా అంతకు మించిన అందమైన దేవకన్యలాంటి అప్సరస భార్య... నిజంగా వినోద్‌గారూ మీరు చాలా లక్కీఫెజల్లోసుమా!'' అంటూంటే వినోద్ పొంగిపోయాడు. భార్యని తనివితీరా చూసుకున్నాడు. ఆమె ఆ ఇద్దర్నీ కోపంగా చూసింది. జిగుప్సగా ఫీలయ్యింది.

''అందుకే, నేను రిహార్సల్ ప్లేసు ఈరోజే నిర్ణయించేసాను...''

''ఎక్కడా?'' వినోద్ అడిగాడు.

''మీ బెడ్‌రూమ్ కొన్నాళ్ళపాటు మాకు రిహార్సిల్ రూమ్‌గా ఏ డిస్టర్బెన్స్ లేకుండా ఉంటుంది కాబట్టి, పైగా చాలా నీట్‌గా విశాలంగా స్పేషియస్‌గా ఉంటుంది కాబట్టి. మేం షూటింగ్ వర్క్‌కి వెళ్ళే వరకూ ఇవ్వగలరా? అదీ తారకోసమే! నాకోసం కాదు! రిహార్సిల్ పేర

ఆమెని బయటికి తిప్పటం, రమ్మనటం నలుగురికీ అప్పుడే చూపించేయటం నాకు ఇష్టంలేకా ఆ ఏర్పాట్లూ ఈమెకోసమే ఇక్కడే సరే అంటున్నాను. కాదంటే హెూటల్‌రూమ్స్ ఉండనే ఉన్నాయి...'' అంటూంటే వినోద్ యింకేం ఆలోచింకుకోకుండా -

''అలాగే, మీ ఇష్టప్రకారమే తీసుకోండి. మీకెలాంటి, ఆఖరికి నావల్లకూడా డిస్టర్బెన్స్ ఉండదు. మాకు ఇంకో రెండు బెడ్‌రూములు కూడా ఉన్నాయిగా. అందులో మేము ఎడ్జస్ట్ అవుతాము. కొన్నాళ్ళే కదా మీరడిగింది.అలాగే కానీయండి'' సంతోషంగా ఒప్పుకుంటూంటే తారకి చాలా కోపం వచ్చింది. అయినా ఏమీ అనలేక మౌనంగా ఉండిపోయింది.

''ఇంతకీ నేను వచ్చిన పని చెప్పాను కదూ! తారకి స్టిల్స్ తీయించాలి. ''ఇదిగో ఈ స్క్రిప్టు నీకే. ఇది నీకు సంబంధించిన పాత్ర కథ. ఇది చదివితే నీకు కొంత వరకు అర్థమవుతుంది'' ''ఆమెకి ఇద్దరా?''లో నీ పాత్ర ఏమిటి? ఎటువంటిదీ? అన్నది'' అంటూ ఇస్తూంటే తారకి. ఆమెకి ఆగకుండా ఓ నాలుగు తుమ్ములు వరసగా వచ్చేసాయి.

''ఇదేమిటి అపశకునం?'' అంటూ వినోద్ కంగారుపడితే -

''అపశకునమా, పాడా, ... చల్లగాలిలో అమ్మాయిని అలా షికార్లకనీ తీసుకెళ్ళావు రాత్రి! పడిశం పట్టేసిందిలా వుంది. ఇంకా నయం జ్వరం రాలేదు.'' అనీ, మళ్ళీ తనే చనువుగా కోపంగా -

ఇకనుంచి ఎక్కడికి బయటికి తీసుకెళ్ళకండి తారని. పడిశాలు, జలుబులూ దగ్గులూ తెప్పిస్తే నా షూటింగ్‌గతీ, నా బొమ్మగతీ ఏమయిపోవాలి? ఈ బొమ్మని ఆడిరచటంకోసం ఈ బొమ్మని 15 లక్షలు పోసి కొనుక్కున్నాను నేను. ఇప్పుడు ఈ బొమ్మే అడ్డం పడితే నాగతేంకాను? ప్రొడ్యూసర్ గతేం కాను?'' అనేస్తూంటే తార ఆశ్చర్యపోయింది. కించిత్ కోపమూ వచ్చింది. తనని బొమ్మా, బొమ్మా అంటూ సంబోధిస్తూ కొనుక్కున్నాను, కొనుక్కున్నాను అంటూ పదే పదే అంటూంటే-

కానీ, ''ఏమీ అనకు ప్లీజ్...'' అన్నట్లుగా వినోద్ ఆర్తిగా చూసేసరికి నోరుమూసుకు ఊర్కుంది.

''సరేసార్... ఇక ముందునుంచీ నేను తారని బయట ఎక్కడా తిప్పను. తిరగనివ్వను. మీరన్నదీ అక్షరాలా నిజం ఆమెని ఈ సినిమా అయ్యేవరకూ జాగ్రత్తగా చూసుకుంటాను. నాదీ పూచీ...'' వినోద్ చెప్పాడు. ''మరి ఊరో?'' తార వెంటనే అడిగేసింది.

''ఊరా? ఊరేమిటీ?'' మధ్యలో జోక్యం చేసుకుంటూ ఆశ్చర్యపోతూ అడిగాడు రవితేజ.

వినోద్ అంతా తాము నిన్నటిరాత్రి అనుకున్నదీ నిర్ణయించుకున్నదీ మాట్లాడుకున్నదీ అంతా చెప్పాడు. అదివిని రవితేజ మండిపడ్డాడు.

"ఆరుబయట తిప్పినందుకే ఆమెకి తుమ్ముల వర్షం కురిస్తే, ఇంక కొడైకెనాల్‌కి అందులోనూ ఈ చలికాలంలో తీసుకెళ్తే ఆమె ఎందుకయినా పనికి వస్తుందా? నీకు కాదు, నాకు, మాకు, ఎందుకండీ ఇలాంటి పనలు చేస్తారు... ఆమె కాబోయే సూపర్ హీరోయిన్. బంగారుకోడిపెట్ట. జాగ్రత్తగా చూసుకోవాలి మనం. ఇకపై ఆమె బాధ్యత నాకప్పగించండి. నేను చూసుకుంటాను. "ఈసారి నచ్చచెప్తూ మాట్లాడాడు. అంతేకాదు, తారని "ఇక నీవు లోపలికి వెళ్ళవచ్చమ్మా..." అంటూంటే -

"అయితే మా ప్రయాణం!" అంది

***(ఇంకావుంది)***

వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 21

***జరిగిన కథ: వినోద్ నిద్రలేచి వస్తాడు. ముగ్గురూ కలిసి టిఫిన్, కాఫీలు తీస్కోడం అయ్యాక, రవితేజకు ఇల్లంతా చూపిస్తాడు వినోద్. ఇల్లంతలో మీ బెడ్‌రూం నాకు బాగా నచ్చింది ఇదే రిహార్సిల్ రూమ్‌గా చేసుకుంటాం అంటాడు రవితేజ. ఇంతకీ తన తారకి ఈరోజు స్టిల్స్ తీయించాలని చెప్తామని వచ్చినట్టు చెప్తూ, తార పాత్రకు సంబంధించిన కథను ఆమెకిస్తాడు. తారకు తుమ్ములు వాచ్చాయనే వంకతో ఇకనుంచి ఎక్కడకూ తీసుకువెళ్ళొద్దని చెప్తాడు. అయితే మా ప్రయాణం అంటుంది తార. ఆ తర్వాత...***

"కౌన్సిల్ ..... కావాలంటే ఓ సాంగ్ నీతో నీ ఇద్దరు హీరోలతో కలిపి అక్కడ పెట్టిస్తా షూటింగు. అప్పుడు చూద్దువుగాని ఆ ఏరియా ఆనందంగా థ్రిల్‌గా, లేదా, నేను తీసుకెళ్ళి చూపించుకొస్తా నిన్ను కావాలంటే, అంతగా సరదాగా ఉంటే...."

"అవన్నీ మేం చూసుకుంటాంగా... మా దగ్గర ఆ కిటుకులూ ఉంటాయి." అంటూ రవితేజ తనకు వచ్చిన కోపాన్నీ కసినీ అణిచివేసుకుంటూ అప్పటికి సమాధానం ఇచ్చాడు. వినోద్ తారని లోపలికి పంపించేసాడు.

"మీరేం అనుకోకండి సార్! అది అంతే! మొండి ఘటం!" వినోద్ అంటూంటే -

"దానిదేముందిలే" అంటూ పైకి అన్నా "ఆమె మొండిఘటం అయితే నేను జగమొండిని.... అంత శులభంగా ఏదీ వదిలిపెట్టను. దారిలో పెడ్తాను. దారికి తెచ్చుకుంటాను. అది మా సినిమా వాళ్ళకు పరిపాటే. అలవాటే! అని మనసులో అనుకుని-

"నాదో చిన్న రిక్వెస్ట్..." అన్నాడు రవితేజ వినోద్‌ని.

"చెప్పండి, రిక్వెస్ట్ కాదు సార్ ఆర్డర్ వెయ్యండి చాలు..." వినోద్ అన్నాడు.

"మీరు ఇకనుంచి ఆమెతో కాస్త సెక్సువల్ లైఫ్‌లో చాలా తక్కువగా మెలగాలి. ఇలా అన్నానని ఏమీ అనుకోకండి. ఆమె లావెక్కడం, ఐ మీన్ ఒళ్ళుచేయటం అంత మంచిదికాదు. అలా స్లిమ్‌గానే ఉంచాలి మీరు... పెళ్ళయినా, సెక్స్‌కు దూరంగా ఉంటే ఆడవాళ్ళు స్లిమ్‌గా నాజూగ్గా ఉంటారు. గ్లామర్ తగ్గదు పెరుగుతుందేకాని... కాబట్టే -

రవితేజ అంటున్న మాటలు వినోద్‌కి కాస్త షాక్ ఇచ్చినట్లే అయ్యాయి. అందుకే ఏమీ మాట్లాడలేకపోయాడు.

"విన్నారా నే చెప్పింది? ఈ ఫీల్డు మీకు కొత్త! అన్నీ నేనే చెప్పాల్సి వస్తోంది. ఓ డైరెక్టర్‌గా ఆమె మంచి, ఎదుగుదలా, కోరి..." ఆ కండిషన్ కుళ్ళుతోనే పెట్టినా, పైకి మాత్రం ఆమె మంచికోరే అంటున్న రవితేజ మాటలకి వినోద్ నోరే పడిపోయింది. ఆతను కుదపగా, రెట్టించగా, నవ్వి -

"సరే... అలాగే దూరంగా ఉంటా..." అన్నాడు వినోద్.

రవితేజ వెళ్ళిపోయాడు. ఈవినింగ్ వచ్చి స్టిల్స్ తీయిస్తానంటూ. వినోద్ నిగ్రహం తెచ్చుకుంటూ విగ్రహంలా కూర్చుండిపోయాడు హాలులో వంటరిగా.

* * *

రవితేజ ఆరోజు సాయంత్రం దగ్గరుండి మరీ రకరకాల స్టిల్స్ వివిధ రకాల ఫోజుల్తో, డ్రస్సుల్లో, తీయించాడు. అలా మేకప్ చేయించి వివిధ రకాల డ్రస్సులు మార్పిస్తూ తన భార్యని తనకి మరింత అందంగా చూపిస్తుంటే తమ గార్డెన్‌లోనే, వినోద్ తెగమురిసిపోయాడు. అదంతా చూస్తూ దూరంగా కుర్చీవేసుకుని కూర్చున్నాడు. రవితేజ డ్రస్సులు కూడా తెప్పించాడు. స్టిల్ ఫొటోగ్రాఫర్‌తోపాటుగా, కాస్ట్యూమర్‌చేత! తార క్యాజువల్‌గా డైరెక్టర్ ఇచ్చిన ఫోజులు పెడ్తూ స్టిల్స్ తీయించుకుంటోంది. సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్న తనకిది మొదటి ఘట్టం అనుకుంటూ, మొత్తానికి ఆ తంతు పూర్తయింది. మూడవరోజు యాడ్ పెద్ద పబ్లిసిటీతో "నూతన తార నటించబోయే చిత్రం "ఆమెకి ఇద్దరా?" ఆంటూ మరిన్ని వివరాలతో, టోటల్ ఆర్టిస్టుల పేర్లతో, ఎప్పుడు స్టార్టయ్యేదీ షూటింగ్ - ఎప్పుడు పూర్తయ్యేది, పాటలు ఎక్కడెక్కడ షూట్ చెయ్యాలనుకుంటున్నదీ అంతా విశదంగా ప్రకయనలో తార స్టిల్‌తో సహా వచ్చింది. పేపర్లన్నీ కొన్నాడు వినోద్. అతనికి చాలా ఆనందంగా అనిపించింది. తారకి ఆనందంకన్నా భయం అనిపించింది. ఏడుపు వచ్చింది బాగా. "అయిపోయింది. అంతా అయిపోయింది. ఇంక చాలు వెనక్కు లాక్కోలేనంతగా ఆ బురదలో తన కాళ్ళు పూర్తిగా ఇరుక్కుపోయాయి. ఈ యాడ్‌తో. నటన మానేసినా అందరి ప్రశ్నలతో వేదింపబడాలి. నటించి మరింత ఇరుకున పడాలి. ఫోటోతో సహా తను ఈసారి రచ్చకెక్కినట్లయింది" ఇలా ఆలోచిస్తూ ఆమె బాధపడసాగింది. వినోద్ పక్కనుంచి, రకరకాల స్టిల్స్‌తో రకరకాల పేపర్లనిండా ఎలా యాడ్స్ వచ్చిందీ, ఆతను ఆమెకు చూపిస్తున్నా అవేం ఆమె చూడటమూ లేదు, పట్టించుకోవటమూలేదు. రాణి కూడా అవన్నీ అయ్యగారి చేతి నుంచి లాక్కుంటూ, చూస్తూ, ఆనందిస్తోంది.

ఇంకా ఏడు ఎనిమిదయినా అవలేదు. అప్పుడే ఫోనులపోరు, హోరు. అభిమానుల దాడీ మొదలయ్యింది. కంగ్రాట్స్ చెప్తూ మీ స్టిల్స్ బావున్నాయి అంటే, అన్నీ వినోద్

అందుకుంటున్నాడు. శ్రద్ధగా, ఓర్పుగా, ఆనందంగా సమాధానం ఇస్తున్నాడు విసుక్కోకుండా మరీ. తారలో ఎటువంటి రెస్పాన్స్ అతనికి కనిపించకపోయినా ఆమెని కదపలేదు, కుదుపలేదు. ఆమె బాధ అతనికి తెలుసు! అయినా ఖ్యాతి, డబ్బు ముందు అతనేం అవి పట్టించుకోదల్చుకోలేదు. అతని సంతోషాన్ని ఆమె ఓకంట గమనిస్తూనే ఉంది. అయినా చలించలేదు. ఆరోజు సాయంత్రానికి రవితేజ వచ్చాడు. వస్తూనే "ఈరోజు సెకండ్ యాడ్ విత్ స్టిల్స్‌తో వచ్చింది చూసారా?" అని అడిగాడు. వినోద్ "ఆ చూసాం... తార చాలా బావుంది. చాలా ఆనందించింది కూడా. ఆమెకి డ్యాన్సర్‌గా ఎంతమంది అభిమానులు ఆమె పట్ల అభిమానంతో ఆమె వెనుక దాగిఉన్నారో ఈ ఫోన్లే చెప్తున్నాయి." వినోద్ అంటూంటే, తారమధ్యన "అసలు నా ఫోన్ నెంబర్ వీళ్ళందరికీ ఎలా తెలుసు?" అంది కలగచేసుకుంటూ.

"అదేంటి తారా... నీవు మొన్న రవీంద్రభారతిలో ప్రోగ్రాం ఇస్తున్నప్పుడు కార్డ్స్ వేయించారుకదా వాళ్ళు! అందులో నాపేరు, ఎడ్రసు, ఫోన్ నెంబర్లు కూడా రాసారు. వాళ్ళు, అసలు వాళ్ళు అలా ఎందుకు వేసారో కూడా నాకు అర్థంకాలేదు. నాకు అదే కొత్తకదా మన పెళ్ళయ్యాకా... అదే సిస్టమ్ కాబోలు అనుకున్నా... అలా అందరికీ నీవు వెల్‌నోటెడ్ అయివుంటావు" వినోద్ చెప్తూంటే "చూడు తారా... టాలెంట్ ఉంటే అది దాగదు. ఎలాగో అలా బయటికి వస్తుంది. నీదీ అంతే - యాడ్‌కే ఇలా ఉంటే రేపు సినిమా రిలీజ్ అయితేనో, హండ్రెడ్ డేస్ ఆడితేనో యింక చెప్పక్కర్లేదు అభిమానుల గురించి.

నాకు నీ సంగతి తెలుసు. అందుకే వాంటెడ్‌లీ నిన్నే బుక్‌చేసుకున్నాను. నాకు నీకొచ్చిన రెస్పాన్స్‌ని చూసి చాలా ఆనందంగా ఉంది." రవితేజ అన్నాడు... తార చిన్నగా నవ్వింది.

రేపటి నుంచి రిహార్సల్స్ మొదలు! గుర్తుందా? ఈరోజు మాకేదయినా పార్టీ ఉందా?" నిర్మొహమాటంగా అన్నాడు -

"పార్టీ... పార్టీ.... పార్టీ అంటే విందు భోజనమా?" వినోద్ అడిగాడు.

"ఛ అది మాకెందుకు, మందు భోజనం... అదే మందు పార్టీ..."

"మాకు అలాంటి అలవాట్లేమీ లేవు..." తార అంది.

"లేవంటే ఎలా? ఇక ముందు చేసుకోవాలి.. మీరు తాగాలి. మాకు తాగించాలి.. ఈ మందులు, విందులు, పార్టీలు, సినిమా ఫీల్డు జనాలకు మామూలే... అలవాట్లులేని వాళ్ళు వచ్చి అలవాటు చేసుకుంటారు. తప్పదు. ఎందుకంటారా? అక్కడి శ్రమా కష్టం అలసటా అలాంటివి. అవి ఈ మందుకి తప్ప మరేమందుకీ తగ్గవు. డే అంతా అలిసిసొలసిపోయినా

రాత్రి పడుకునే ముందు ఓ పెగ్గు ఈ మందు తీసుకుంటే చాలు. ఆడయినా మగయినా తెల్లారి హుషారుగా ఆనందంగా చలాకీగా లేవచ్చు. తారా ఇవి షరా మామూలు. అలవాటు చేసుకోక తప్పదు.'' అంటూ ఇంట్లో తిష్టవేసుక్కూర్చుని మందు కావాలి తెప్పించు అంటూ వినోద్‌కి ఆర్డర్ వేసాడు రవితేజ. తారకి ఆశ్చర్యం కోపం దుఃఖం వచ్చాయి. వినోద్‌కి కుమార్ మాటలు గుర్తుకొచ్చాయి.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 22

***జరిగిన కథ: మీ ప్రయాణం కాన్సిల్, కావాలంటే ఒక పాట షూటింగ్ కొడైకెనాల్‌లో ప్లాన్ చేస్కుందాం అని చెప్తాడు రవితేజ తారతో. మర్నాడు రకరకాల ఫోజుల్లో స్టిల్ ఫోటోలు తీయిస్తాడు దగ్గరుండి రవితేజ. ఆ మర్నాడు అన్ని పేపర్లలో యాడ్స్ మరిన్ని వివరాలతో వస్తాయి. అవిచూసి ఆనందంలో మునిగిపోతాడు వినోద్. సాయంత్రానికి రవితేజ వచ్చి, రేపట్నుంచి రిహార్సల్స్ మొదలని గుర్తుచేస్తాడు. పార్టీ ఇమ్మని అడుగుతాడు. తారా వినోద్‌లు అలవాటులేదన్నా చేస్కోవాలి అంటూ తిష్టవేస్తాడు. తారకు కోపం వస్తుంది. వినోద్‌కు, కుమార్ మాటలు గుర్తుకు వస్తాయి. ఆ తర్వాత...***

"సినిమా వాళ్ళని గేటులోకి రానిస్తే చాలు మెల్లగా ఇంటినీ, ఇల్లాలినీ సైతం కైవశం చేసుకుంటారు జాగ్రత్త" అంటూ మళ్ళీ మొదటి మొదటి యాడ్ వచ్చిన రోజునే హింట్ ఇచ్చాడు హెచ్చరిస్తూ, మళ్ళీ మా శ్రేయస్సుకోరేవాడినంటూ ఫోన్‌చేసి -

ఇతని వాలకం చూస్తే అలాగే ఉంది. ఒక్కొక్కటే సాధంచుకు వస్తున్నాడు. బెడ్‌రూమ్ కావాలన్నాడు. ఓ.కే! సెక్స్‌కి దూరంగా ఉంచమన్నాడు తారని కొన్నాళ్ళపాటు ఓ.కే.! ఇప్పుడు మందు అంటున్నాడు. ఎలా? ఏం చేసేది? ఇరుక్కుపోయానా? తనలో తానే ఆలోచించుకుని తదేకంగా, "ఆఁ తెచ్చిస్తేపోలా? ఇంతగా ఆలోచించాలా? మనసు పాడుచేసుకోవాలా? పదిహేనులక్షలు, పాపం నా భార్యని మంచి హీరోయిన్‌గానూ పాపం ఆయన చెయ్యటంలేదా?" మళ్ళీ తనే ఆలోచించుకుని -

"ఎవరు తెస్తారు అవి" అంటూ అడిగాడు వినోద్ -

"నువ్వే ... ఐ యామ్ సారీ... మీరే..."

"నేనా... నాకు ఆ పేర్లు కూడా తెలీదు... సారీ..."

"అయితే నా పి.ఎ. వెళ్తాడు ఉండండీ...." అంటూ కారు దగ్గరే నిలబడి ఉన్న పి.ఎ. మనోజ్‌ని పిలిచి విషయం చెప్పాడు. వినోద్ డబ్బులు యిచ్చాడు. పి.ఏ. ఒక గంటన్నర తర్వాత వచ్చాడు. చెప్పినవన్నీ తెచ్చాడు. టీపాయ్‌మీద ఉంచాడు.

"కలపడం వచ్చా?" వినోద్‌ని రవితేజ అడిగాడు.

"ఏం కలపాలి? అంటూ అతను అమాయకంగా అడిగాడు. దానికి రవితేజ పక్కుమని నవ్వి -

“అంటే, వీటితో మీకు పూర్తిగా సంబంధంలేదన్నమాట! ఓ.కే.... కొన్నాళ్ళు పోతే మీకే అన్నీ తెలుస్తాయి.. మీరే అన్నీ అలవాటు పడతారు. అదిసరే ఐస్‌క్యూబ్స్ ఉన్నాయా? ఓ రెండు ప్లేట్లు కూడా తెండి, అలాగే మూడు గ్లాసులు, ఒక ప్లేట్లో ఈ జీడిపప్పు పకోడీలు, ఇంకోదాంట్లో వేయించిన జీడిపప్పులు వేద్దాం.” అంటే -

“అవన్నీ మీరు తెండి... నాకీ వాసనలు పడవు... నేను లోపలికి వెళ్ళిపోతాను” తార అంది -

“చూడు తారా... నీవు థమ్సప్ తాగు, చాలు. మాతో కంపెనీగా... మేమిద్ధరం ఈ ఆనంద సమయంలో ఇవి పుచ్చుకుందాం... అంతేకానీ నన్ను ఇన్‌సల్ట్ చేసి వెళ్ళిపోకు... నేనూ తాగుబోతునేంకాదు. ఆనంద సమయంలో ఇదో సరదా పార్టీ ఈ సినిమా వాళ్ళకి. అంతే! తప్పుగా తాగుబోతువానిలా అర్థంచేసుకోకు, అనుకోకు, నా హీరోయిన్ ఇంట్లో నాకీమాత్రం స్వేచ్ఛలేదా? ఆనందం దొరకదా? ఏమంటారు వినోద్‌గారూ?” రవితేజ మాటలని కాదనలేకపోయాడు వినోద్.

“అవును మీరన్నదీ, మీరాశించినదీ, రెండూ కరెక్ట్...”

గ్లాసులో పాయడాలు కలపడాలు ఐస్‌క్యూబ్స్ వేసి అందించడాల పని పి.ప. చేసాడు. అతను తిరకాసు చేసి ముగ్గురికీ మందుపోసి యిచ్చాడు. అలా చెయ్యమని రవితేజ అతనికి చెప్పాడు గుసగుసగా. థమ్సప్ అలవాటులేని తార అది తాగాలంటేనే దాని రంగును చూసే బెంబేలెత్తిపోయింది. ఆ వాసన కూడా ఆమెకు నచ్చలేదు. అది విస్కీవాసనో, థమ్సప్ వాసనో కూడా ఆమె తెలుసుకోలేకపోయింది. ఎందుకంటే, అది రుచిచూడటం కూడా ఆమెకు మొదటిసారే. అందుకే ఆరంగూ రుచీ వాసనా ఆమెకు సరిపడకే ఎప్పుడూ మాజా తప్ప మరే కూల్‌డ్రింకూ తాగదు. ఇప్పుడు భర్తా, డైరెక్టర్ల బలవంతం, ఒత్తిడి మొహమాటాలవల్ల కళ్ళు మూసుకుని గుటగుటా తాగేసింది! అంతే! ఆమెకి వెంటనే కిక్ ఎక్కి పడిపోయింది. వినోద్ కంగారుపడ్డాడు. “ఏం ఫర్వాలేదు. గ్లాసులు పొరపాటున మారిఉంటాయి. నాది మామూలు డ్రింక్ గ్లాసు వచ్చింది పాపం, మాగ్లాసు ఆమెకి వచ్చి ఉంటుంది. పొరపాటున. ఏం ఫర్వాలేదు. కొంచెంసేపో, కొన్ని గంటలో నిషాగా ఉన్నా ఫ్రెష్‌అయి లేస్తుంది లెండి తార....” రవితేజ వినోద్‌కి ధైర్యం చెప్పాడు.

“అదికాదు నా బాధ... లేచాకా గొడవ చేస్తుందేమో, నన్నూ మిమ్మల్ని తిడుతుందేమో, రివర్స్‌లో మారిపోతుందేమో, నానా గొడవా రభసా చేసేస్తుందేమో” ఇలా చాలా భయపడిపోతూ అంటూంటే, రవితేజ నవ్వుతూ -

“అందుకే, మీరేం ఎదురుగా ఉండకండి.... నేను చూసుకుంటాను అంతా.. ఆమె లేవగానే ఆ బాధలేవో నేను పడ్డాను” రవితేజ అంటూంటే -

"మీకు తెలియదండీ ఆమె గురించీ..."

"మీరేం వర్రీ అవకండి. ఆమె ఏం తిట్టినా కొట్టినా అవన్నీ నేను పడ్డాను. నేను అనుభవిస్తాను"

"పోనీ మీరు బయలుదేరండి. అవి నేను చూసుకుంటాను" వినోద్ భయపడ్తూ అన్నాడు. ఆమె ఏంచేసినా ఏమన్నా ఈ సినిమా ఛాన్స్ ఎక్కడ ఆమెకు చెడిపోతుందో అనే భయంతో.

'అబ్బ ఆశ... ఇంతా చేసింది నే వెళ్ళిపోడానికా... మీ ఇద్దరి మధ్యా చిచ్చుపెడితేనే కదా ఆమె నాకు దక్కేది. నీ నుండి విడిపోయి... మీరిద్దరూ అలా చిలకా గోరింకల్లా అతుక్కుపోతూ ప్రాణంగా ఉంటూ, కరుచుకుపోతూంటే, నా బొమ్మ ఎలా పైకి వస్తుంది. ముంధు ఈ బొమ్మకి ఫ్రీడన్, ధైర్యం ఇండిపెండెన్నీ అన్నీ రావాలి. అందుకు ముందు నిన్ను ఈమెనుంచి తప్పించాలి. అంటే మధ్యా పాలిటిక్స్ నడవాలి, నడపాలి! అప్పుడే కదా నా పంట పండేదిః ఈ యింట. ఇదే సాకుతో ఇద్దరిమధ్యా చిన్న ఎడబాటు, అపవాదు, ఘర్షణ... అది నాకు వర్కవుటు... ' ఇలా ఆలోచిస్తోంటే రవితేజ -

"ఏవంటారు డైరెక్టర్‌గారూ..." అంటూ వినోద్ మళ్ళీ రెట్టిస్తూ అడిగితే -

"ఆఁ, అన్నట్లు మర్చిపోయా... ఇదిగో మరో మూడు లక్షలు తెచ్చా మీకోసం... మిగిలిన ఏడూ బొమ్మ పని పూర్తవగానే రీలీజింగ్‌కి ముందే ఇచ్చేస్తాను. అంటూ సూట్‌కేస్ తెరిచి, హీరోకివ్వాలనుకుని తెచ్చిన మూడులక్షలు వినోద్ నోరు మరోసారి ముందుగా మూయించాలని కొనేయాలని, నొక్కిపెట్టుకోవాలని, అతనిలో డబ్బాశ చూసి, సమయంచూసి విసిరాడు.

వినోద్ ఆనందంగా తీసుకున్నాడు. "అయితే మీ ఇష్టం, మీరెలా చెప్తే అలా... ఇవి లోపల పెట్టుకువస్తాను సరేనా?" అడిగాడు అతివినయం ఆనందం చూపిస్తూ."

"అలాగే వెళ్ళి లోపల పెట్టండి. డబ్బుని... అది సరే మీరు అక్కడే ఉండండి. కిందికి రాకండి తార విషయం నేను చూసుకుంటాను. మీరేం కంగారు పడకండి. మీకూ కిక్ ఎక్కుతున్నట్లుంది. హాయిగా విశ్రాంతి తీసుకోండి...." రవితేజ అంటూంటే - వినోద్ తూలుతూ "మిమ్మల్ని ఇలా, ఇక్కడ ఒంటరిగా వదిలేసా?" అన్నాడు వత్తి వత్తి పలుకుతూ-

"ఏఁ తారని మింగేస్తానని భయమా? టక్కున అడిగేసాడు రవితేజ -

“నో నో నో … అదికాదు నా ఆలోచన, ఇలా ఇంటికి వచ్చిన గెస్టుని వదిలేసి నేను అక్కడా ఆమె ఇక్కడా ఇలా ఇలా పడుకుండిపోతే ఏం బావుంటుంది అనీ నా అర్థం, ఆలోచన”

“ఓ అదా… అయితే ఏం ఫర్వాలేదు, మీరయినా ఈమయినా ఓ గంటలో లేస్తారు. అంతే!”

“అయితే సరే మీయిష్టం …” అంటూ వినోద్ పైకి వెళ్ళిపోయాడు.

*(ఇంకావుంది)*

**వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## ఆశల వలయం - 23

***జరిగిన కథ: పార్టీ అంటూ తిష్టవేసిన రవితేజ మొత్తానికి అలవాటులేదన్నా వినిపించుకోకుండా ప్లాన్ ప్రకారం వినోద్, తారల చేత తాగిస్తాడు. అలవాటు లేకపోవడంతో తాగినద్రష్టద వెంటనే కిక్ ఎక్కి పడిపోతుంది తార. లేచాక గొడవచేస్తుందేమోనని భయపడుతున్న వినోద్‌కు ఇదే ఆదునని మరో మూడు లక్షలు ఇచ్చి, డబ్బు లోపల పెట్టి రమ్మనే వంకతో ఊరుకోబెట్టి, ధైర్యం చెప్తూ ఆమెను నేను చూసుకుంటానంటూ, బలవంతంగా పైన పడుకోమని పంపించేస్తాడు రవితేజ. ఆ తర్వాత...***

పి.ఏ. రవితేజ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ నవ్వుకున్నారు. "ఎలా ఉంది నా ఎదుగుదల ఈ యింట్లో" అడిగాడు రవితేజ-

"మీకేంసార్... ఇవి మీకు ఫీల్డుకొచ్చాక అలవాటుగాను పరిపాటిగానూ తప్పనిసరిగానూ అయిపోయాయి. ఇలా చెయ్యనిదే ఈ హీరోయిన్లు లొంగరుకదా! డైరెక్టర్ పోస్టు అంటే మాటలా? ఇలా పాపం ఎన్నో వీళ్ళతో, ఇబ్బందులు పడితేగానీ కుదరదాయె! ముందు మనుషులను లొంగదీయడం, విడదీయడం, మస్కాకొట్టుకోటం, గ్రిప్‌లోకి లాక్కోవటం చేస్తేనే కాదా ఈ హీరోయిన్స్ ఆర్టిస్టులూ లొంగుకొచ్చి పడుండేది. అందులో ఇది మరీ పోట్లగిత్తిలా ఉంది పాపం మీకు కష్టమే! పి.ప. అంటూంటే -

"చూద్దుగానిగా, ఇలాంటిదికాదు, ఎలాంటి పోట్లగిత్తనయినా పొగరుబోతునయినా మొండి ఘటాలనయినా లొంగదీసుకుని నాదారిలోకి తెచ్చుకుని నాకు కావలసిన రీతిలో వంచుకోటం మరల్చుకోటమే ఈ రవితేజ స్పెషాలిటీ, ఇదీ అంతే! చూస్తుండు!" అంటూ ఓ పెగ్ లాగేసి, పి.ఎ.కీ అందించాడు. "ఈరోజు నువ్వూ నాతో కంపెనీగా పుచుకో! ఏం ఫర్వాలేదు. నేనేం అనుకోను..." అంటూ ఇచ్చిందే తడవుగా రవితేజ పి.ఎ. మనోజ్ లాగించేసాడు. "ఎంతసేపలా నిల్చుంటావు. నీవూ అలా ఓ కుర్చీలాక్కుని కూర్చో..." రవితేజ అన్నాడు. మనోజ్ అలాగే ఓ కుర్చీ లాక్కునిమరీ కూర్చుని, రవితేజ ఇచ్చిన పకోడీలు అవీ తనూ తినసాగాడు.

దరిదాపుగా పదీ పదకొండు గంటలకి తారకి మెలకువ వచ్చింది. తల బరువుగా భారంగా పడిపోతున్నట్లుగా అనిపించిందామెకి. మెల్లగా కళ్ళు తెరిచి చూసింది. ఎదురుగా రవితేజ, మనోజ్ కనిపించారు. అంతే! ఆమెకు ఉన్న మత్తు పూర్తిగా దిగిపోయింది. ఆ యిద్దర్నీ చిరాగ్గా కోపంగా అసహ్యంగా చూసింది.

"సారీ తారా... ఇందులో మా తప్పేంలేదు. అందుకే ఇక్కడే కూర్చున్నాం నీకు మెలకవు వచ్చేదాకా. నీ భర్తే కావాలని గ్లాసులు మార్చి మరీ నీకందించాడు. పైగా నిన్ను నాకు బహుమతిగా ఈరోజు అనుభవించండి ఆమెతో జాలీగా అంటూ మరీ చెప్పాడు. నేనలాంటివాడ్ని కాను, నాకు అలాంటివి ఇష్టం ఉండవు. ఐయామ్ సిన్సియర్. అని నే చెప్పకున్నా పర్మిషన్ ఇష్టం, కోపరేషన్, లేనిదే ఏ లేడీని ముట్టుకోను. అలాగే నిన్నూ అంతేకదా! అందుకే ఇలా దూరంగా నా పి.ఎ.ని సాయంగా పెట్టుకుని కూర్చుని నిన్ను కాపలా కాస్తున్నాను." అంటూంటే...

"వాడేడి..." కోపంగా అడిగింది.

"వాడా? ఎవరు?

"ఇంకెవరు? భర్త అని చెప్పుకోడానికే సిగ్గుపడేలా చేసినవాడు..."

"తప్పుతారా... కోపంలో కూడా భర్తని వాడూ వీడూ అని పిలలకూడదు. అతను నీ శ్రేయోభిలాషి. నీవంత ఎత్తు ఎదిగి, ఓ సూపర్‌స్టార్ వైపోవాలని, కోట్లలో గడిరచాలనుకుని, నిన్నో అందలంలో ఉండాలకుని పిచ్చి ఆశ. పిచ్చి ధ్యాస. పెట్టుకున్న ఓ పిచ్చి మనిషి పాపం! నీ ఉన్నతి ఆశిస్తున్నాడు. కోరుకుంటున్నాడు. అందుకే కాబోలు, నీ మంచికోరీ ఏ భర్తా చెయ్యనిపని అతను సాహసంగా చేసాడు. భార్యచేత మోసంచేసి విస్కీ తాగించి డైరెక్టర్ పక్కలోకి తొయ్యాలనుకున్నాడు. ఇందులో అతని స్వలాభం ఏముంది? కేవలం డబ్బు, ఖ్యాతి, భార్య ఉన్నతిస్థితి, అవీ భార్యకోసమే కొరుకున్నాడు కాబోలు" అని ఒక్షణం ఆగి ఆమె ఆలోచనలో పడటంచూసి, మనోజ్‌వంక తిరిగి కన్నుగీటి "ఎలా ఉన్నాయి నా పుల్లలు... అనీ గొణిగి మెల్లగా మళ్ళీ ఆరంభించాడు.

"ఉన్నతస్థితి కోరుకోటం భర్తగా సహజమే కానీ, మరీ ఇలా విస్కీ డైరెక్టర్ పక్కా, ఇవేం బాగోలేవు. ఇంకానయం నేను కాబట్టి సరిపోయింది. లేదా మరో కామాంధుడైతే నీ బతుకేం జరిగేది? అవకాశం వచ్చింది కదాని ఈ పాటికి నమిలి మింగేసేవాడు. పాపం, ఏ మత్తులోపడిపోయిన ఆడదయినా ఏంచేయగలడు చెప్పు? అంటూంటే మధ్యలో మనోజ్ అందుకుని -

"మా సార్ దేవుడులాంటివారు. నయం వచ్చొచ్చి మంచిదేవుడిలాంటి డైరెక్టర్ సార్ చేతిలో పడ్డారు. నేను పోదామాసార్, లేటవుతోంది అంటున్నా 'ఉండు ఆమెకి తెలివిరానీ, విషయం చెప్పిపోదాం అంటూ అలాగే మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటూ కూర్చున్నారు పాపం -" చెప్పాడు. అప్పుడు తలెత్తి రవితేజని చూసింది తార. ఆమె కళ్ళునిండా నీళ్ళు. జలజలా రాలిపడుతున్నాయి.-

''అయ్యయ్యో ఏడుస్తున్నావా? జరిగింది పొరపాటుకాదు కావల్సి చేసిందే మీ ఆయన... కానీ ఏం చేస్తాం? అతని తపన పట్టుదల ఆకాంక్ష అలా చేయించాయి. అతని గుణం బయటపడినా నేనేం నిన్ను తాకలేదు కదా. ఏడవకు - ఇకముందయినా అతన్ని నమ్మకు. ఈరోజు నేను బంగారంలాంటి వాడ్ని. ఓ సిస్టమ్, ఓ ప్రిన్సిపుల్, కలవాడినీ కాబట్టీ, ఇచ్చిన, వచ్చిన, అవకాశం కన్నా, గుణం, మంచితనం, మర్యాదే ప్రధానం సెక్స్‌కన్నా అనీ, అనుకునేవాడిని కాబట్టి, నిన్ను తాకలేదు. మరో డైరెక్టరో మరో సినిమా మనిషో అయితేనా. ఇంక చెప్పక్కర్లేదు. అందుకే చెప్తున్నాను నీవు నాతోతప్ప ఇంకెవరితో సినిమాలు చెయ్యకు, ఒప్పుకోకు, ఇప్పుడేకాదు, ఫ్యూచర్‌లో కూడా! అందరినీ మంచివాళ్ళని నమ్మలేం. మరి నే వెళ్ళిరానా? రేపు సాయంత్రం వస్తాను. రిహార్సల్స్‌కి సిద్ధంగా ఉండు -'' అంటూంటే -

''వినోద్‌ని లేపుకువస్తాను ఆగండి...'' అంటూ లేచి వెళ్ళబోయింది.

***(ఇంకావుంది)***

వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 24

***జరిగిన కథ: ప్లాన్ సక్సెస్ అయినందుకు పి.ప. రవితేజ ఒకర్నొకరు చూసి నవ్వుకుంటారు. ఆ సంతోషంలో మనోజ్‌కూడా తనతోపాటు తాగమని ఇస్తాడు రవితేజ. తారకి మెలకువ వచ్చిన తర్వాత వినోద్‌పై ఉన్నవీ లేనివీ కల్పించి మంచిగానే చెప్తున్నట్లుగా, తారకు వినోద్‌పై ఆగ్రహం కలిగేట్లుగా చెప్పి, తనను మంచి చేసుకుంటారు రవితేజ. తార వినోద్‌ను అమర్యాదగా పిలవడం చూసి, ఇదే సందని తనను మరింత మంచిగా చెప్పుకుని, ముందు ముందు ఇంకెవరి సినిమాలలో నటించవద్దని చెప్తాడు. రేపు రిహార్సల్స్‌కి వస్తానని చెప్పి, రవితేజ వెడుతుంటే వినోద్‌ను లేపునాంటుంది తార. ఆ తర్వాత...***

"లేదమ్మా. నీవు కళ్ళు తిరిగి మైకంతో పడిపోయాక నిన్ను నాకు అప్పగించి అనుభవించి ఆనందించండి అని చెప్పి, మరో మూడులక్షలు అడిగి తీసుకున్నాడు. మిగిలన ఏడులక్షలూ బొమ్మ రిలీజింగ్‌కు ముందు ఇవ్వండి అని హెచ్చరించాడు. నేను సరే అంటూ ముందు మరో మూడు లక్షలు కూడా ఇచ్చాను అతను మరో మూడు నాలుగు పెగ్‌లు నేను వద్దంటున్నా వినకుండా తాగేసి పైకి వెళ్ళాడు ఆ డబ్బు దాచుకువస్తానని. బహుశా పైనే పడుకుని ఉండి ఉంటారు మైకంతో. కొత్త అలవాటుకదా ఇది. అంత శులభంగా జీర్ణంచేసుకోటం కష్టమే." అంటూంటే -

"ఛీ... ఈ మనిషి ఎంతకు దిగజారాడు.. లేవంగానే దులిపేస్తా, కడిగేస్తా జాడిరచేస్తా.. అన్నీ అడిగేస్తా" అంటూ ఆవేశంగా తార ఊగిపోతూంటే, రవితేజ, మనోజ్ ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు.

చూడుతారా... అంతపని మాత్రం చెయ్యకు. నీవేం ఎరగనట్లు, తెలవనట్లు, ఉండు! అతనితో చొరవా, మాటలు, పక్కా బంద్ చేసెయ్. అతని తప్పు అతని తొందరపాటు అతనికి తెలుసు! కానీ అవేం పట్టించుకోడు ప్రస్తుతం. ఎందుకంటావా నేనింతగా చెప్తున్నది, ఇప్పుడు నీకు అతని నైజం, నా మంచిగుణం బాగా తెలిసాయి. రేపటినుంచి 'శివోహం' అంటూ రిహార్సల్స్ మొదలు పెట్టబోతున్నాం. ఇప్పుడు అల్లరి, అలజడి, గొడవ, ఏం బావుంటుంది చెప్పు? ఈ సినిమా మనిద్దరినీ నిలబెట్టాలి. మనిద్దరికీ మంచి పేరు తెచ్చిపెడ్తూ మరిన్ని మన కాంబినేషన్‌లో ఆఫర్లు రావాలి. అందుకు నీకు చేతనయితే అతన్ని దూరంగా ఉంచి నాతోచేతులుకలుపు. నాతో కోపరేట్‌చెయ్యి, నిన్ను బంగారంలా తీర్చిదిద్ది పైకి తీసుకువస్తాను. అంతేకాని, నామీద ఏమాత్రం గౌరవం ఉన్నా ఈ టాపిక్ అతని దగ్గర ఎత్తక, యాక్షన్‌లో అతన్ని దూరంగా ఉంచు. నాకు దగ్గరవు. అదీ సినిమా కోసం... వందరోజుల

ఆటకోసం" అంటూ ఆమెకి చెప్పాల్సింది చెప్పి, అతన్ని కదపను అనీ మాటియ్యి నేను చెప్పినవీ నీవు విన్నవీ మనమధ్య జరిగిన ఈ టాపిక్‌లూ ఏవీ కూడా అతన్ని అడగను, అతని దగ్గర ఎత్తను, అని ప్రామిస్ చెయ్యి. నేను నీ వెల్‌విషర్‌ని కదా... అంటూంటే అసలే భర్తమీద కారాలు మిరియాలు లోలోపల నూరేస్తూ అసహ్యించుకుంటూ కక్షకట్టుకున్న తార, రవితేజ మీద ఓ సదభిప్రాయం, అతనిపట్ల నమ్మకం, అతని గుణంపై ఓ నిర్ణయం, కించిత్ అభిమానం ఏర్పరచుకున్నదై చక్కని నవ్వు. ఓ నవ్వు విసిరి, "అలాగే సార్... మీరెలా చెప్తే అలా చేస్తాను. వింటాను, పాటిస్తాను. చూద్దురుగానిగా మీరు రేపటి నుంచి నా రియాక్షన్‌లో యాక్షన్‌ని...! మొత్తానికి ఈ ఇన్సిడెంట్‌తో ఎవరెరి గుణం ఎలాంటిదో తేలిపోయింది. నా కళ్ళు తెరుచుకున్నాయి" అంది. రవితేజ తను ఆయింట ప్రవేశించిన పనుల్లో ఒక్కొక్కటే అలా తేలిగ్గా శులభంగా సునాయాసంగా ముగిసిపోతున్నందుకు చాలా ఆనందించాడు. హాయిగా ఊపిరిపీల్చుకుంటూ గర్వంగా కళ్ళెగరేస్తూ పి.ప.ని చూసి, "మనం వెళ్దామా మరి... రేపు ఈవినింగ్ వస్తాను తారా! సిద్ధంగా ఉండు! ఒకటికి రెండుసార్లు ఆ స్క్రిప్టు చదువుకుని ఉండు. అతనిని పలకరించకు, గొడవపడకు, పలకరించినా కోపం బింకం చూపించు." అంటూ ఓ.కే. ఓ.కే. అంటూ మరీ చెయ్యచాపాడు షేక్‌హ్యాండ్ ఇమ్మన్నట్లుగా తారని. తార నమస్కరించింది రెండు చేతులతో. "ఏం కరచాలనం చెయ్యకూడదా? మేము అంటరాని వాళ్ళమా?" అంటూ నవ్వితే, యింక ఆమె తప్పనిసరిౖౖౖౖ చెయ్యి అందించింది. అతను ఆమె చేతిని అదే మొదటిసారిగా తాకడంతో ఓ రకమైన తమకం పుట్టి గట్టిగా ఒత్తుతూ ఊపుతూ అనందించి వదిలాడు. ఆమెకీ అదేంటో అది ఓ గమ్మత్తుగా కొత్తగా పులకరింపుగా ఓ క్షణంపాటు అనిపించి, అతను వెళ్తున్న వైపుకే చూసింది.-

బయటికొస్తున్న రవితేజని మనోజ్ -

"ఏమిటిసార్.. మీ దగ్గర పనిచేయాల్సిన హీరోయిన్ ఆమె! ఓ లాగుడు లాగిపారేయకా ఇంత నాన్చటం డిలే చేయడం, బ్రతిమాలుకోటం ఏంటిసార్... నాకేం నచ్చలేదు... ఇంతకు ముందు ఏ కొత్తా పాతా హీరోయిన్లయినా మీతో ఇలా ప్రవర్తించారా? లేక మీరే వాళ్ళని ఇలా కాకాపట్టుకున్నారా? ఇదేం చోద్యం మరి ఇక్కడ, వింతగా ఉంది నాకు మిమ్మల్ని చూస్తుంటే" అంటూ చులకనగా తేలిగ్గా మాటలు అనేస్తూంటే -

"అదే మరి నీకూ నాకూ తేడా ఆలోచనలో....కార్యంలో... ఇంతకు ముందు అందరూ నాకాళ్ళమీద పడినవారు క్యారెక్టర్లకోసం, కానీ, ఈమె పొగరుది. మొండిదీ. జగజ్జంత్రీది. పైగా నటించటం సుతారమూ ఇష్టంలేనిది. ఇదంతా భర్త బలవంతంతో ఈమె అయిష్టంతో జరుగుతోంది. అందుకే ఆమె భర్తని ముందు లైనులోకిలాగి కొంత పని జరగంగానే అతన్ని పక్కకు నెట్టేసి ఈమెని లైనులోకి లాక్కోవాలనే నా ఈ ప్రయత్నం. అందుకే జీలకర్రా బెల్లంలా అతుక్కుపోయే ఈ జంటని, చిలకా గోరింకలా కుచుకుచూలాడుకుంటూ కూర్చునే ఈ జంటని గువ్వపిట్టలా కులుక్కునే ఈ జంటని ముందుగా విడదీస్తేనే కానీ, నా పంట

పండదు. ఆమె నాటామ వినదు. నాకు లొంగదు. నా సినిమాలకు పనిచేయదు. అనే, బాగా ఆలోచించే ముందు ఈ యింట్లో ఇద్దరిమధ్యా తొలిచీలిక ఈరోజు తీసుకువచ్చాను. ముమ్ముందు ఇంకా చూద్దువుగాని, ఆమె నన్నే ఎలా ఆశ్రయిస్తుందో, శరణు అంటుందో, నా వెంటే పడి తిరుగుతుందో, పూకి రావాల్సిన టాలెంటెడ్ పర్సెన్స్‌కి అఫెక్షన్లు, బంధాలు, స్నేహాలు, బాంధవ్యాలు, చుట్టరికాలు, ఇవేం పనికిరావు. అవి వాళ్ళలో ఉంటే అక్కడ మనం మన ఫీల్డు పనికిరాదు. అందుకే ఓ డైరెక్టర్‌గా మొదటి పని పూర్తచేస్తాను. తప్పదుమరి. జాలిపడితే ఎలా చెప్పు... ఈమె వల్లా నాకూ మంచి ఆదాయం, ప్రాజెక్టులూ, ఖ్యాతీకూడా వచ్చే అవకాశం ఉంది. అది పోగొట్టుకోలేనుగదా! అందుకే ఈ బాధ! నేనేకాదు నా స్థానంలో ఎవరున్నా పొగరుబోతుతనాన్ని ఇలాగే లాజిక్‌లో, మ్యాజిక్‌లు, జిమ్మిక్‌లు చేసే పోగొడతారు." అంటూ వచ్చి కారెక్కాడు. మనోజ్ అతని ఆలోచనకు, మేధావితనానికీ ఆశ్చర్యపోతూ, మనసులో "అందుకే ఇంత బుర్ర, ఇంత తెలివి ఉంది కాబట్టే, ఇంత త్వరలో ఇంత పెద్ద డైరెక్టర్‌వి అయ్యావు" అనుకుంటూ వచ్చి తనూ కారెక్కాడు. డ్రైవరు కారు స్టార్ట్‌చేసాడు. కారు రోడెక్కగానే స్పీడందుకుంది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 25

***జరిగిన కథ: తారను తనకు అప్పగించటమే కాక, మరో మూడు లక్షలు అడిగి తీసుకున్నాడని మిగిలిన డబ్బు సినిమా రిలీజ్‌కు ముందే ఇవ్వాలని హెచ్చరించాడని వినోద్‌పై లేనవన్నీ కల్పించి చెప్తాడు రవితేజ తారతో. అంతేకాక తిరిగి వినోద్‌ని అడగొద్దని, అతనికి దూరంగా ఉండి తనతో చేతులు కలిపితే భవిష్యత్తు తీర్చిదిద్దుతానంటాడు. అలాగని ప్రామిస్ చెయ్యమంటాడు. తార అన్నింటికీ ఒప్పుకున్నాక, భార్యాభర్తల మధ్య తొలిచీలిక తెచ్చినందుకు ఎంతో ఆనందపడతాడు రవితేజ. మర్నాడు వచ్చి రిహార్సల్స్ మొదలుపెడాదామని, ఇచ్చిన స్క్రిప్టు చదువుకుని ఉండమని చెప్పి వెళ్ళికారెక్కుతాడు రవితేజ ఆ తర్వాత...***

తార మెల్లగా మెట్లెక్కి పైకి వచ్చింది. వినోద్‌ని చూసింది. అతను నోట్లకట్టలను పక్కన పెట్టుకుని గట్టిగా హత్తుకుని బోర్లా మంచానికి అడ్డంగా పూర్తిగా మంచాన్ని ఆబరించి మరీ పడుకున్నాడు. గాఢనిద్రలో ఉన్నాడు ఆ అవతారం చూసేసరికి రవితేజ చెప్పిందీ, వినోద్ అక్షరాలా చేసే ఉంటాడు అని నిర్ధారించుకుంది తార. ఆమెకు చాలా బాధనిపించింది. అతను, తనను, నటనా, అందం, సంపాదనా, ఖ్యాతి ముందు ముందు ఇలా సంపాదించుకోవచ్చనే ఆలోచించుకునే ప్రేమించినట్లుగా వెంటపడి మరీ పెళ్ళి చేసుకున్నట్లున్నాడు. అందుకే ముందుగా ప్లానుగా పెద్దలనుంచి వేరుచేస్తూ వేరింటి కాపురం పెట్టించాడు. ఆ తర్వాత బలవంతంగా డ్యాన్స్ ప్రోగ్రామ్స్‌కి లాక్కెళ్ళాడు. ఇప్పుడిలా సినిమాకోసం అమ్ముడుపోయాడు. ఛీ... నయవంచకుడు...'' అనుకుంటూ మనసులో తిట్టుకుని కసిగాచూసి, భళ్ళున తలుపు బద్దలయ్యేలా వేసి మరీ కిందికి వచ్చింది. మరో బెడ్‌రూమ్‌లోకెళ్ళి పడుకుంది. చాలాసేపటికి కానీ ఆమెకి ఆలోచనలు వీడలేదు, నిద్దరా పట్టలేదు.

ఉదయం లేస్తూనే బ్రెష్ చేసుకుని రాణియిచ్చిన కాఫీ తాగి, విషయాలు ఆమెనడిగి కొంతవరకూ తెలుసుకున్నాడు. ''వాళ్ళెప్పుడు వెళ్ళారు? అమ్మగారు వాళ్ళనేమయినా అందా? నేవెళ్ళి పడుకున్నాకా అసలేం జరిగింది కింద, గొడవ జరిగిందా? వాళ్ళు కోపం వచ్చి వెళ్ళిపోయారా? వాళ్ళు మళ్ళీ ఎప్పుడొస్తానన్నారు. అవేమయినా నీవు విన్నావా, నీకు తెలుసా?''

''తెలుసయ్యగారూ, కొంతవరకూ. వాళ్ళయితే ఈరోజు సాయంత్రానికి గాని రానన్నారు. అమ్మగారు చాలా కోపంగా ఉన్నారు. ముఖ్యంగా మీమీద. ఆళ్ళనీకోప్పడ్డారు. ఏడ్చారు తారమ్మగారు. అమ్మగారికి మెలకువ వచ్చేవరకూ నేను అక్కడే కూకున్నాను. మెలకువ

వచ్చాక వాళ్ళు తిట్లుతినీ వెళ్ళిపోయారు. నేనొచ్చి ఇటు పడుకున్నాను. అమ్మగారు ఈ కిందరూమ్‌లోకి పోయి తలుపేసుకున్నారు''

''తలుపు తట్టి లేపుతారా?''

''అమ్మో! నేనే ..., చంపెయ్యరూ ఆ కోపం మీద నన్ను''

''పోనీ నన్నే లేపమంటావా?''

''నా మాట వినండయ్యా... ఇప్పుడామెని ఒంటరిగా అలా వదిలెయ్యండి. మీరేం పలకరించక... అనవసరంగా రెచ్చగొట్టినట్లవుతారు.'' రాణి చిన్నదే అయినా పరిస్థితి అంతా గమనించే గ్రహించే ఉంటుంది. అందుకే పెద్ద సలహానే మంచి సలహానే ఇవ్వగలిగింది. ఫర్వాలేదు ఆమె ఉప్పుతింటూ పెరిగినందుకు ఈమెకూ తెలివితేటలు బాగానే వంటపట్టాయి. అనుకున్నాడు మనసలో... వెళ్ళి పేపరందుకుని హాల్లో కూర్చున్నాడు. తారకు ఓ అరడజను వరకూ ఫోన్లు వచ్చాయి అభిమానులనుంచి. ''ఫర్వాలేదు, ఈమంటే చాలామందికే క్రేజ్ ఉంది'' అనుకుంటూనే ఓపిగ్గా హ్యాపీగా సమాధానిచ్చాడు. తర్వాత స్నానం అదీ ముగించుకుని టిపిన్ తినటం పూర్తిచేసి, డ్రెసప్ అయి బ్రీఫ్‌కేసులో డబ్బంతా రవితేజ ఇచ్చిన ఎనిమిది లక్షలూ జాగ్రత్తగా సర్ది బయలుదేరాడు. వెళ్ళబోయే ముందు రాణితో, ''అమ్మగారు ఎలాగూ నామీద చాలా కోపంగా ఉన్నట్లుంది కాబట్టి నేను ఎదురుగా ఉండేకన్నా అలా బయటికి బ్యాంకు వరకూ వెళ్తున్నాను. ఒకవేళ తార లేచి అమెతిన్న ఆమే నా గురించి అడిగితే బ్యాంకుకెళ్ళారు అని చెప్పు. లేదంటే ఊరుకో, కాస్త అమ్మగారిని అందాకా నేనొచ్చేదాకా జాగ్రత్తగా చూస్తుండు. లేవంగానే ఆమె మూడ్ ఎలా ఉంటుందో ఏమో! సరేనా! ఫోన్లు వచ్చినా ఆమెను లేపకు. నువ్వే అటెండ్ చెయ్యి.'' అంటూ హెచ్చరించి మరీ వినోద్ బయట పడ్డాడు.

* * *

వినోద్ బ్యాంకులో డబ్బంతా జమకట్టాడు. పాస్‌బుక్ చూసుకుని మురిసిపోతూ ముద్దులు పెట్టేసుకుంటూ ఇవతలకు వస్తోంటే, కుమార్ తనూ మెట్లుదిగుతూ పక్కనే కనిపించాడు.

''కుమార్ నువ్వా!'' ఆశ్చర్యంగా అడిగాడు వినోద్.

''ఆఁ నేనే...''

''నువ్విక్కడ?''

''ఏఁ, నేను రాకూడదా... నీలా నేను పెద్ద ఎకౌంట్స్ వేయలేక పోయినా నాదీ ఓ చిన్న ఖాతా ఉందిలే ఇందులో...''

''ఈ డబ్బు నాదికాదు తారది... ఎనిమిది లక్షలు. మొదటి విడతగా ఆమె సంపాదన పదిహేనులో భాగం ఎనిమిది లక్షలు వేసి వస్తున్నాను.'' గర్వంగా చెప్పాడు వినోద్.

"ఛీ. నీకు సిగ్గనిపించటంలేదు. నీ భార్యదీ ఆమె అందాన్నీ ఫణంగా పెట్టి సందాదించి తెచ్చిన డబ్బులు వేసుకున్నదే కాక నీ పేరన, గొప్పగా గర్వంగా ఓ ఫోజిస్తూ మరీ చెప్పుకోడానికి? నిన్నటి యాడ్‌లో ఆమె స్టిల్స్ నీకు సిగ్గనిపించలేదా? బాధనిపించలేదా? సలక్షణంగా కాపురం చేసుకోకా, పాపం ఆమెని తీసుకెళ్ళి నీ భార్య అయిన పాపానికి తెలకెక్కిస్తున్నావు, భయపెట్టో, బామ్మాలో, బాధలుపెట్టో... లేదంటే నా చెల్లాయి ఇలాంటి పనికి దిగదు. దిగజారదు." అంటూంటే, వినోద్ ఏమీ మాట్లాడలేకా, "ఇప్పుడు మీరంతా ఇలాగే అంటారు. ఆ తర్వాత నన్నే హర్షిస్తారు. తారా ఆనందిస్తుంది ఆ తర్వాత. ముందు ముందు ఏదైనా, చేదుగానే ఉంటుంది. కానీ రోగం నయం అయితేనే కానీ దాని విలువ ఆ మింగిన వాళ్ళకు తెలియదు. ఇదీ అంతే, నేనెవ్వరి మాటలు అందుకే పట్టించుకోదల్చులేదు!" అంటూ కుమార్‌కి బై చెప్పి కారెక్కేసాడు. కుమార్ చిరాగ్గా అసహ్యంగా అతన్ని ఓ చూపుచూసి బైకు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు.

* * *

తార లేచీ, ఫ్రెష్ అయి, వచ్చి కూర్చుంది. అవి పూర్తిచేసేవరకూ ఆగినప్పుడు చెప్పింది రాణి.

"అమ్మా... అయ్యగారు బ్యాంకు వరకూ వెళ్ళివస్తానంటూ ఓ బ్రీఫ్‌కేసు తీసుకుని వెళ్ళారు" అంటూ...

"నేనడిగానా ఆయన గురించి?" కోపంగా అంది -

"కాదమ్మా నేనే చెప్తున్నా... " అంటూ ప్లేటూ, కాఫీకప్పు అందుకుని మరేం మాట్లాడకుండా రాణి లోపలికి వెళ్ళిపోయింది. ఇంకా అక్కడ ఉంటే తార తిడుతుందని

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 26

***జరిగిన కథ: వినోద్ నోట్లకట్టలపై పడుకున్న తీరుని చూశాక రవితేజ చెప్పింది నిజమేనని తార నిర్ధారించుకుంది. నటన, అందంతో సంపాదించవచ్చునని ప్రేమించినట్లుగా తెలుసుకొని బాధపడుతుంది. పనిమనిషి ద్వారా ఇంట్లో జరిగి విషయాలు, తార కోపంగా ఉన్న విషయాన్ని తెలుసుకొని ఆమెను లేపకుండానే***

***వినోద్ బ్యాంకుకు వెళ్ళిపోయాడు. వినోద్‌కు బ్యాంకులో కుమార్ కనిపిస్తాడు. తార అప్పుడే నిద్రలేస్తుంది. ఆ తర్వాత...***

కుమార్ తారని చూడటం కోసం ఇంటికి వచ్చాడు. ఒకవేళ వినోద్ ఇంటికే వచ్చినా, ఇంట్లోనే ఉన్నా తనకేం భయమని అనుకుంటూనే తారకోసం. తారని పలకరించి విషయాలు సేకరించడం కొరకు వచ్చాడు. ఇంటిముందు కారు లేకపోవడం చూసి, "ఈ మహానుభావుడు ఇంకా ఇంటికి రానట్లున్నాడు. రాచరికాలు ఎక్కడెక్కడ వెలగబెట్టి వస్తాడో..." అనుకుంటూ వస్తుండగా ఎదురుగా హాల్లోనే సోఫాలో దర్శనమిచ్చిన తారని చూస్తూ "హాయ్. చెల్లెమ్మా! ఎలా వున్నావు? బావున్నావా? బాగా ఎదిగిపోయినట్లున్నావే యాడ్స్‌లోనే అంతగా.. ఈ అన్నయ్య గుర్తున్నాడా? గుర్తుంటాడా? ఇప్పుడూ, ముమ్ముందు" అంటుంటే తారకి ఏడుపు ఆగింది కాదు. పాపం ఎప్పుడూ కుమార్ అంతే! తోడబుట్టిన అన్నయ్యలు లేని లోటు తీరుస్తూ అలా ఆప్యాయంగా నిండుగా పలకరిస్తూ కష్టసుఖాలు ఎప్పటికప్పుడు సొంత అన్నలకంటే ఎక్కువగా అడిగి తెలుసుకుంటుండాడని అతను అలా ఆప్యాయంగా పలకరించగానే దుఃఖం ఆగింది కాదు తారకి. ఆమె అలా ఏడుస్తుంటే కుమార్ షాక్ తిన్నాడు. ఆశ్చర్యంగా చాలాసేపు అలా చూస్తుండిపోయాడు. తర్వాత తేరుకుంటూ, "ఏమ్మా ఏం జరిగింది? నేనన్నదానికి బాధపడ్డావా?" అంటూ కంగారుeా అడిగాడు. ఆమె "కాదు" అన్నట్లుగా అలా తల అడ్డంగా ఊపుతూ సమాధానం ఇచ్చింది ఏడుస్తూనే.

"మరి? మరెంకుకమ్మా ఏడుస్తున్నావు?"

తార కాస్త నిదానించి, ఊరడిల్లి, కళ్ళు తుడుచుకుని, రాణిచేత అతనికి కాఫీ తెప్పించి ఇచ్చి - జరిగినదంతా మొదటి నుంచీ ఆ ముందు రోజు వరకు కథలా జరిగిన తమ యింటి భాగోతం గురించి వివరంగా చెప్పింది. ఆఖరికి అమ్మానాన్నలు, అత్తమామల తిట్ల గురించి కూడా వివరించింది. కుమార్ తనకు అంతే తెలిసినా, తార చెప్పేది కూడా పూర్తిగా శ్రద్ధగా విన్నాడు. అంతేకాదు. తనకి వినోద్ బ్యాంకులో కనిపించిన విషయం. తమ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణల గురించి కూడా వివరంగా ఆమెకు తను చెప్పాడు. అతని చర్యకు. ఆశలకు., చేష్టలకు కుమార్‌కే ఆశ్చర్యం వేసింది. వీడిలా మారిపోయాడేంటి, ఎవరినీ లెక్కచేయకుండా, ఎవరి మాటలూ వినిపించుకోకుండా, ఇలా ప్రవర్తిస్తున్నాడేంటీ? వీడికేమైనా డబ్బు, ఖ్యాతి పిచ్చిపట్టిందా? అయినా వాడికేం తక్కువ డబ్బు పిచ్చి అనుకుందామన్నా, ఒక్కడే కొడుడుక. బోలెడంత ఆస్తి. ఇండస్ట్రీ చిన్నదే అయినా దానికే వారసుడు. మరిదేం బుద్ధి? ఇలా వక్రించింది? నటన, కళ, వృత్తి, ఖ్యాతి.... ఇవేటే వాడికి చాలా అభిమానం మొదటినుంచి. వాడు వొట్టి కళారాధకుడు. అందుకే తారని వరించి కట్టుకున్నాడు. ఆమె కళనీ, టాలెంట్‌నీ, అభివృద్ధి చేయాలన్నదే అతనో కళారాధకుడిగా పడుతున్న తాపత్రయం అయివుంటుంది. అందుకే ఈ పట్టుదల. కృషి. అయినా అది

అందమైన భార్యని మరొకరి చేతిలో పెడితే అనర్థాలు, అపవాదులు, అపనిందలు ఎలా వచ్చి పడ్తాయో వాడికి తెలీదా? తెలిసి నిర్లక్ష్యమా? వీటన్నింటికి ముందు ఖ్యాతే ముఖ్యముకుంటా! ఇలా కుమార్ దీర్ఘాలోనచలో పడ్డాడు.

“ఏమిటన్నయ్యా అంతగా ఆలోచిస్తున్నావు?”

“ఏం లేదమ్మా... నీవు చెప్పినదాన్ని బట్టి చూస్తే వీడి గుణం ఏమిటో బయటపడిరది. అంతేకాదు, ఆ రవితేజగారి వ్యక్తిత్వం తెలిసింది. ఆయనో మంచి వ్యక్తనీ, నీవు చెప్పిన రాత్రి సంఘటనలను బట్టే తెలుస్తోంది. దిగిన దానివి దిగావు. పబ్లిసిటీ అయిపోయావు ఈ చిత్రం యాడ్ ద్వారా. అందుకొరకు రవి తేజగారితో మంచితనం చేసుకొని ఎలాగోలా ఈ సినిమా పూర్తిచెయ్యి” అని ఓ క్షణం ఆగి, “ ఈయనతో మంచిగా ప్రవర్తించి మచ్చిక చేసుకో. హ్యాపీగా జాలీగా నటించేసి నీ బాధ్యత నీవు పూర్తిచేసుకో. ఓ గొప్పనటిగా పేరు తెచ్చుకో. వినోద్‌ని నిర్లక్ష్యంగా చూడు. ఎందుకంటావా? ఇకపై వాడి హీనస్థితిని వాడే తెలుసుకుని సినిమా ఛాన్స్‌ల ఆఫర్లకు వేరే ప్రాజెక్టులకు ఎంకరేజ్ చెయ్యడు. అప్పుడు నీకు యిష్టముంటే ముందుకెళ్ళు లేదా వెనక్కి వచ్చెయ్యి. ఇదే వాడికి తగిన శాస్తి నేను ఎన్నో విధాలుగా చెప్పినా వాడు లెక్కచెయ్యలేదు. అవమానం జరిగితే వాడే దారికొస్తాడు. నువ్వు మారిపోతే వాడికదే పెద్ద షాక్. నేను చెప్పే సలహా ఏదైనా మీ సంసారం బాగుపడాలనే సుమా” అంటూ నచ్చచెప్పాడు.

ఆ సలహా తారకి బాగానే అనిపించింది. “ఈ సినిమా ఎలాగోలా ముగించేసి రవితేజ గారిని మచ్చిక చేసుకుని ఒడ్డున పడతాను. నాకు ఇదేం ఇష్టంగా లేదు. దిగాను కాబట్టి కాళ్ళు కడుక్కొని బయటపడుతాను” అని చెప్పి, “గీత కలిసిందా. ఏమంటోంది నా గురించి” అని అడిగింది.

“నీకు నూరిపోసింది తనే అంటూ గొప్పగా చెప్తే తిట్టిపోసాను. మరోసారి ఇలాంటి బోడి సలహాలివ్వదంటూ” అని చెప్పి, “మరి నేను వెళ్ళిరానా? చెప్పినవన్నీ గుర్తున్నాయి కదా! ఎలాగోలా ఇది ముగించేసుకో” అంటూ కుమార్ వెళ్ళిపోయడు.

తార ఆలోచిస్తూ అలాగే చూస్తుండిపోయింది. రాణి వచ్చి “భోజనం వడ్డించమంటారా అమ్మా” అని అడిగింది.

“సరే, వడ్డించు. వస్తున్నాను” అంటూ ఓ నిమిషం ఆగి మరీ లేచి లోపలికి వెళ్ళింది ఆకలికి ఆగలేక.

* * *

వినోద్ బ్యాంకు నుంచి ఫ్యాక్టరీకి వచ్చాడు. అక్కడ తండ్రి కూర్చుని ఉన్నాడు. వినోద్‌వైపు కోపంగా చూసాడు.

“ఏం రానన్నావుగా ఫ్యాక్టరీకి. మళ్ళీ ఇలా వచ్చావేం?” అంటూ అడిగాడు కోపంగా.

“పని ఎలా జరుగుతున్నదీ చూసుకోవడానికి మీరున్నారుగా. ఇన్నాళ్ళూ చూసుకున్నారు. అలాగే మరికొన్నాళ్ళపాటు మీరే ఈ వ్యవహారాలన్నీ చూడండీ ఇందుకొరకు నేను రాలేదు. మిమ్మల్ని చూసిపోదామని వచ్చాను. ఇదిగో ఇది చూపించిపోదామని వచ్చాను” అంటూ పాస్‌బుక్ చూపించి విషయం చెప్పాడు.

ఆయనేం ఆనందించలేదు. పైగా విరుచుకుపడ్డాడు.

“సిగ్గులేకుంటే సరి. సినిమా యాడ్‌లో పెళ్ళాం బొమ్మలు ఎలా వచ్చాయో చూసావుకదా! ఆడదాన్ని వీదికీడ్చి సంపాదించుకోవడం సిగ్గులేకా పైగా పాస్‌బుక్ చూపిస్తున్నావా... ఈ విషయంలో మీ అమ్మ, నేను కూడా నిన్నుగానీ, ఆ అమ్మాయిని గానీ సమర్థించం. వెళ్ళు అవతలికి. అవి మానుకున్నాకే మాదగ్గరికి రా. అందాకా మీకు మేం లేమనుకో...” అన్నాడు.

“మీరు నన్నేమైనా అనండిగానీ తారని మాత్రం ఏమన్నా ఊరుకోను. ఇందులో ఆమె తప్పు వీసమంతైనా లేదు. పాపం ఆమె వద్దంటున్నా ఈ ఫీల్డులోకి నేనే దింపాను. ఆమె అందం, టాలెంట్ వృధాగా పోగూడదనే ఈ పనిచేశాను. ఇలాంటి అదృష్టం, అవకాశం ఎవరికి వస్తాయి? వచ్చిన అవకాశాల్ని కాలదన్నకుండా ఓ భర్తగా నా బాధ్యత నిర్వర్తిస్తున్నాను. ఆమెలోని గ్లామర్ బయటకు రావాలన్నదే నా ఆకాంక్ష”

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 27

***జరిగిన కథ: తారను చూసేందుకు కుమార్ ఇంటికి వస్తాడు. కుమార్‌ను చూసేసరికి తారకు దుఃఖం ఆగలేదు. ముందునుంచీ జరిగినదంతా వివరంగా చెప్పింది కుమార్‌తో తార. అంతావిని, తనకు వినోద్ బ్యాంకులో కన్పించిన సంగతి మాట్లాడిన తీరుకూడా చెప్పాడు కుమార్. ఎలాగూ ఒప్పుకున్నావు కాబట్టి, రవితేజతో మంచిగా ఉండి ఈ సినిమా పూర్తిచేసేపయ్యమని, వినోద్‌కు దూరంగా ఉంటే అతనే దారిలోకొస్తాడని సలహా ఇచ్చి వెళ్ళిపోతాడు కుమార్. వినోద్ ఫ్యాక్టరీకి వెళ్ళి తండ్రిని కలుస్తాడు. ఈ ఫీల్డు వదిలేదాకా ఇద్దరూ నాదగ్గరకి రావద్దని చెప్తాడు తండ్రి. తార టాలెంట్ వృధకాకూడదనే ఇలా చేసినట్లు సమర్థించుకుంటాడు వినోద్. ఆ తర్వాత...***

"నీవు లక్షలకాశపడుతున్నావు. అందుకనీ భార్య అందాన్ని ఫణంగా పెడుతున్నావు. నీలోనే ఆకాకాంక్షా రగిలింది. దురావా దుర్బుద్ధి కలిగింది. అందుకే ఈ పనిచేస్తున్నావు. గోపీనాథ్ అది ఆఫీసు అనీ కూడా చూసుకోకుండా అరిచాడు.

"అవును నాన్నా... నాది దురాశే.. వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలి. అయినా ఏం లాభం వస్తుంది. కానీ ఇక్కడ పెట్టుబడి లేకుండానే లక్షలూ, కోట్లూ సంపాదించవచ్చు."

"అందంకూడా పెట్టుబడే!"

"అఫ్‌కోర్స్... అది అందరికీ ఉండదుకదా! నా భార్యలో ఉంది. దాన్ని నేను ఉపయోగించుకుని సంపాదించుకుంటున్నాను అనుకోండి."

"మా కడుపున చెడబుట్టావు... నీ ఇంజనీరింగ్ చదువు ఆకరికి ఇందుకు ఉపయోగించిందా? మనకేం తక్కువని ఆస్తిలో, నీకా డబ్బు ఆశ అక్కడ?"

"అది కేవలం డబ్బు ఆశమాత్రమే కాదు. ఆమె టాలెంట్ బయటికి రావాలి. ఓ మంచి నటి అవ్వాలి. అందరిలో ఆమెకో గుర్తింపు ప్రముఖస్థానం రావాలి. దటీజ్ మై పయిమ్ అండ్ యాంబిషన్. మీకెరవరికీ ఇష్టంలేకున్నా నా యిష్టాన్ని నేను నెరవేర్చుకు తీరతాను.

"దాన్నో అందలంలో చూడాలనుకుంటున్న నీకు అధఃపాతాళమే మిగులుతుంది. పట్టుదలకు ఆశలకు పోతే, కష్టాలపాలౌతావు. పెద్దవాడినీ తండ్రినీ చెప్తున్నాను. ఇప్పటికయినా బుద్ధితెచ్చుకొని వెనక్కితిరుగు. ఆ తీసుకున్న డబ్బులేవో వాళ్ళ ముఖాన పారెయ్యి. హాయిగా సంసారం చేసుకో పిల్లాపాపలతో అభివృద్ధికా..."

"ఇవి ముసలి ఆలోచనలు... నాకు సరిపడవు. వస్తా, షమ్మని అడిగానని చెప్పండి. సారీ, నా మనసు మరి మారదు" అంటూ వినోద్ విసురుగా బయటికి నడిచాడు.

"వినాశకాలే విపరీతబుద్ధే అని పెద్దలు ఊరకే శాస్త్రం వల్లించారా? కళ్ళుమూసుకుపోయి ప్రవర్తిస్తున్నాడు. ఆనక వాడే సఫర్ అవుతాడు వెధవ..." అనుకుంటూ గోపీనాథ్ బయటికొచ్చి కారు స్టార్టుచేసాడు ఇంటి ముఖంపడ్తూ.

* * *

వినోద్ ఇంటికి వస్తూనే రాణిని పిలిచి -

"అమ్మగారు భోజనం చేసారా?" అంటూ అడిగాడు. తార హాల్లో లేకుండా బెడ్‌రూమ్‌లో పైన పడుకుని ఉండటం చూసి-

"ఆ చేసారండి" రాణి చెప్పింది.

"తమరు చేస్తారాండి... వడ్డించనా" అంటూ తనే అడిగింది.

"వద్దు... కాఫీ పట్రా చాలు" అని చెప్పి ఆమె కదలబోతూంటే - ఏయ్ ఇట్రా..." అంటూ పిలిచాడు మెల్లిగా.

"ఏంటయ్యా...." ఆమె మెల్లగా అంది.

"ఎవరైనా వచ్చారా ఇంటికి? ఏమైనా ఫోనులు వచ్చాయా? అమ్మగారికి కోపం తగ్గిందా?" అడిగాడు.

"కోపం అదీ మీమీద మరి తగ్గిందో లేదో నాకయితే తెలీదుకానీ, ఫోనులు మాత్రం అమ్మగారికి ఓ పదివరకూ వచ్చాయండయ్యా... ఇకపోతే - కుమార్‌సార్ వచ్చారు. అమ్మగారితో కాస్సేపు మాట్లాడి వెళ్ళిపోయారయ్యా..." ఆమె చెప్తూంటే అతను ఆలోచిస్తూనే పైకే అనేశాడు.

"ఆ వెధవ ఎందుకువచ్చాడిక్కడికి? మరిన్ని పుల్లలు పెట్టి తార మనసు పాడుచేయటానికా? ఛఛ... నాకందరూ ఎదురుతిరిగినవాళ్ళే! నాకందరూ శత్రువులే! అందరూ నా ఉన్నతిని నా అదృష్టాన్ని చూసే ఓర్వలేనివాళ్ళే బయలుదేరారు నా ఖర్మకి...

"కుమార్ సార్ అమ్మగారికి మంచిగానే చెప్పారండయ్యా... ఆమెని మంచిగానే ఒప్పించారు నటించడానికి. ఆమే సరేనంది చివరికి....

"నీకు తెలుసా?"

''ఆఁ నేనిక్కడే ఉన్నానయ్యా...''

''అయితే తారకి అతను మంచిగా చెప్పాడా?''

''అవునండయ్యా...''

''వెరీగుడ్... వాడూ నా దోవకి వచ్చినట్లున్నాడు. చాలా సంతోషం. పోయి కాఫీపట్రా... ఇలాగే నేను లేనప్పుడు విషయాలు సేకరించి నాకు చెప్తూండు. నీకు మంచి మంచి లంగాలు, ఓణీలు కొనిస్తుంటాను. ఏఁ సరేనా?'' అంటూంటే ఆమె ఆనందపడిపోతూ...

''ఆలాగేనండయ్యా...'' అని ఒకనిమిషం ఆగి, తలగోక్కుంటూ -

''అయ్యా ఓ చిన్న మనవి'' అంది నానుస్తూ గారంగా.

''ఏమిటే? అడుగు!'' తాపీగా అన్నాడు.

''నాకూ సినిమాలో ఛాన్స్ ఇప్పించరా? బాగా, మా బాగా నటించేస్తాను'' అంతే, ఆమె మాటలు పూర్తికాకుండానే వినోద్‌కి పగలబడి నవ్వు వచ్చింది. ఆశ్చర్యమూ వేసింది.

''నువ్వా నటిస్తావా?''

''ఆఁ ...నటించగలనయ్యా''

''దానికీ అందం కావాలే..., నా భార్య అందగత్తెకాబట్టి అలా అవకాశాలు కాళ్ళముందుకు వచ్చాయి.'' గర్వంగా కాలర్ ఎగరేసుకుంటూ చెప్పాడు.

''పనిమనిషి రోల్‌కో, వంటమనిషి రోల్‌కో అందం ఎందుకయ్యా... అయ్యా, అయ్యా, ప్లీజ్ అయ్యా...'' ఆమె కాళ్ళమీద పడిరది ఆఖరికి బ్రతిమాలుకుంటూ.

''సరేలే నీకూ నాలా ఈ పిచ్చి ఉందా?''

''పిచ్చికాదండయ్యా... చాలా చాలా ఇష్టం! అంతే''

''అయితే సరేలే, నాకు నేనడిగిన మెసేజ్‌లు, నేను ఇంట్లోలేనప్పుడు జరిగేవి, మీ అమ్మగారికి తెలీకుండా నాకు చెప్తూండు. పనిమనిషి వంటమనిషి కింద నీకేం ఖర్మ? సకెండ్ హీరోయిన్ పొజిషన్ ఇప్పించేస్తా రవితేజ గారిని అడిగి...'' అంటూ హామీ ఇవ్వగానే రాణి మహాదనందపడి పోతూ, అతనికాళ్ళను మరోసారి తాకి లోపలికెళ్ళిపోయింది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 28

***జరిగిన కథ: ఫ్యాక్టరీకి వెళ్ళి వచ్చిన వినోద్ తార మేడపై పడుకోవడం చూసి ఆమె మూడ్ ఎలా ఉందో రాణినడిగి తెలుసుకున్నాడు. ఇంటికి ఎవరొచ్చారో, ఫోన్లు ఏమేమి వచ్చాయో కూడా కనుకున్నాడు. కుమార్ వచ్చి వెళ్ళినట్టుగా చెప్పింది రాణి. అతనెందుకు వచ్చాడు? అంటూ తారకు ఇంకేమైనా నేర్పిస్తున్నాడేమోనని భయపడ్డాడు. కానీ రాణి అతను తారను ఒప్పించి వెళ్ళినట్లు చెప్పింది. దానికి ఆనందపడ్డాడు వినోద్. ఇక నడుచి నేనింట్లో లేనప్పుడు వచేఫోన్లు, వివరాలు అన్నీ అమ్మకు తెలీకుండా నాకు చెప్తుండాలి అని, ఆమె కోరిక మేరకు సినిమాలో ఛాన్స్ ఇప్పిస్తానని రాణికి మాటిచ్చాడు వినోద్. సంతోషంతో వినోద్ కాళ్ళను తాకి లోపలికివెళ్ళింది రాణి. ఆ తర్వాత...***

రాణి పదినిమిషాల్లో కాఫీ తీసుకుని వచ్చింది. అది తాగి అక్కడే సోఫాలో జాలుగా వాలాడు వినోద్. రాణిమాటలను ఆమె కొరికను ఆమె ఆశలను మరోసారి మరోసారి గర్తుచేసుకుంటూ పకపకా నవ్వుకున్నాడు. ఇంతలో ఫోను రింగయింది. రవితేజ బయలుదేరి వస్తున్నట్లుగా ఫోన్ చేసాడు. ఫోన్‌చేసిన మరో అరగంటకి రానేవచ్చాడు. వస్తూనే " ఎలా వుంది మా హీరోయిన్ పరిస్థితి, బిహేవియర్?" అంటూ అడిగడు. ఆమె తనను విరోధిగా చూస్తోందనీ, తనతో ఉదయం నుంచీ ఇంతవరకూ మాట్లాడలేదని ముఖం తిప్పుకుంటోందని చెప్పాడు వినోద్.

"ఏం ఫర్వాలేదు. నేను చూసుకుంటా అంతా... మీరు మీ డ్యూటీ పూర్తిచేసుకున్నారు. నేను మీకు ఇవ్వాల్సింది ఇచ్చేసాను. ఇకపోతే నేనే, నా పనలు నేనేం చెయ్యాలో, చెయ్యాలనుకున్నానో, చేయించాలనుకున్నానో అవి చేసుకుంటాను. మీరేం దిగులు కంగారు బాధపడకండి. అంతేచాలు, ఇక ముందు తారని నాకు వదిలిపెట్టండి. నేను చాకులా తయారుచేస్తాను. సరేనా?" నవ్వుతూనే నానార్థాలు వచ్చేలా మాట్లాడాడు రవితేజ.

"సరే, ఇక మీ యిష్టం. మీ హీరోయిను మీ యిష్టం ఇకమీదట. ఆ తంటాలేవో ఆమొండిదానితో మీరే పడండి" అన్నాడు.

తార అందంగా తయారయి కింది వస్తోంటే వినోద్ ఆ వింత పరిణామానికి ఆశ్చర్యపోయాడు. ఇంకా తాను రాణిచేత పైకి కబురంపించాలనుకున్నాడు నిద్ర లేచి ఫ్రెష్ అయి తయారయి ఉండు, రవితేజ వస్తున్నారు అని చెప్పి పంపాలనుకుంటే, ఆమె

ఆవిధంగా తయారయి రావటం అతనికి ఆశ్చర్యమూ ఆనందమూ రెండూ కలిగాయి. కళ్ళు మెరిసాయి.

"తారా...." అన్నాడు ఆప్యాయంగా. ఆమె మాట్లాడలేదు సరికదా. రవితేజని చూసి పలకరింపుగా నవ్వి. "పైకి వస్తారా రహార్సల్ అరంభిద్దాము...." అంది.

"వైనాట్... వెంటనే స్టార్టు చేద్దాము..." అంటూ రవితేజ ఆమెని తీసుకుని పైకి వెళ్ళాడు. ఓ రెండు గంటల తర్వాత రవితేజ. తార కిందికి దిగివచ్చారు.

"రైట్ వినోద్‌గారూ మరినే వెళ్ళిరానా? రోజూ ఇదేటైంకి వస్తా.... ఈ పదిరోజులూ కష్టపడితే చాలు. ఆమెకి మంచి ధైర్యం అనుభవం నటన వచ్చేస్తాయి. ఇంకెంత వెంటనే షూటింగేనాయె! తారకోసమే నేనీ ప్రత్యేక శ్రద్ధ ఇంట్రస్టు, టైమూ తీసుకుంటూంట. నా బొమ్మ కోసం ఈ బొమ్మతో ఈ పాట్లు, ముందు ఈ బొమ్మకి బెరుకుతనం, సిగ్గు, భయం ఇవి పోగొడ్తున్నాను. అప్పుడు అక్కడ ఆరుబయట వందలాదిమంది ముందు నటించటానికి, కెమేరాముందు భయంపోతుంది" అంటూంటే...

"చాలా థాంక్సండీ... ఆమె అభివృద్ధికోసం మీరేకాదు, మీతోపాటు నేనూ పాటుపడతాను" వినోద్ చెప్పాడు.

"సరే తారా వస్తాను. వస్తాను వినోద్‌గారూ..." అని ఒక నిమిషం ఆగి, గేటువరకూ వస్తారా అని అడిగాడు.

"అయ్యో ఎందుకు రానూ?" అంటూ వినోద్ అతనివెంట నడిచాడు.

"మీరు మళ్ళీ రాత్రి, ఆరోజు రాత్రి విషయం ఎత్తకండి. మళ్ళీ ఆమె గొడవ చేస్తే మొదటికొస్తుంది. నాతో కోపరేట్ చెయ్యండి చాలు..." అంటూ మళ్ళీ వారిద్దరో ఒకటైపోతారేమోనన్న భయంతో చెప్పి పెట్టి మరీ వెళ్ళాడు రవితేజ.

వినోద్ తారని ఎంతగా అభిమానిస్తున్నా, ఆరాధిస్తున్నా ప్రేమగాచూస్తూ పలకరిస్తున్నా ఆమె అతనితో మునపటిలాకాక ముభావంగానే ఉంటోంది. ప్రశ్నకు తగిన జవాబు ఇస్తోందేకానీ మనసు విప్పి ఆనందంగా హుషారుగా మాట్లాడటంలేదు. ఏదో, ఒకే ఇంట్లో ఉన్నందుకు మాటలు తప్పవు. అంతే అనుకుంటోంది ఆమె. వినోద్‌కి చాలా బాధగా ఉంది ఆమె ప్రవర్తన. అది ఆమె గర్వంగా మారిపోవటంకాదని అతనికి తెలుసు. మనసులో ఆనాటి సంఘటనే పదే పదే గుర్తుకు చేసుకుంటూ మదనపడుతోంది కోపంగా ఉంటోంది మనసులో తనని గాఢంగా అసహ్యించుకుంటోందని కూడా అతనికి బాగా తెలుసు! అందుకే ఏమీ చెయ్యలేని, ఏమీ చెప్పలేని అవస్థలో అతను బాధపడుతూంట. అయినా

తర్వాత్తర్వాత తన మనసు, కోరిక, మంచితనం ఆమె అర్థంచేసుకుంటుందిలే అని తనుకుతాను నచ్చచెప్పుకున్నాడు. ఆమె మాట్లాడుతుంది! కానీ, మనసు విప్పి కాదు. అతనితో కలిసే ఉంటోంది! కానీ, ప్రేమతో కాదు. తప్పనిసరై. అదే అతని బాధంతా.

గీత వచ్చింది. ఇద్దరూ కూర్చుని చాలాసేపు మాట్లాడుకున్నారు. నవ్వుకున్నారు. ఒకళ్ళనొకళ్ళు టీజ్‌చేసుకున్నారు. కిలకిలా నవ్వుకుంటున్నారు. కళకళలాడుతున్నారు. "భావున్నారా అన్నయ్యా?" అంటూ ముందు వచ్చి తనని పలకరించే వెళ్ళింది గీత. వినోద్ వీళ్ళ సంభాషణలని దూరంనుంచే వింటున్నా చూస్తున్నా ఆసక్తిగా వింటున్నాడు, చూస్తున్నాడు. గీత ప్రోత్సహిస్తుంది. హెచ్చరిస్తోంది. బాగా ఎంకరేజ్ చేస్తోంది తారని. తార అలాగే, అలాగే, సరే, అలాగే చేస్తాలేవే బాబూ... అంటోంది. మధ్యమధ్యలో వినిపించని గుసగుసలు. ఇలా ఓ రెండు గంటలు సాగాయి వారి మధ్య కబుర్లు. ఏవి ఎలావున్నా ఎక్కడవున్నా, ఎవరితో ఉన్నా తార ఆనందంగా సంతోషంగా సరదాగా ఉండాలన్నదే వినోద్ ఆశయం కోరిక. పాపం అందుకే దూరంలో కూర్చుని చూస్తూ ఆనందిస్తున్నాడు.

ఇంతలో రవితేజ వచ్చాడు. చాలా హడావిడి చేస్తూ "తారా... స్క్రిప్టు అంతా వచ్చేసినట్లేగా. ఎందుకంటే షూటింగ్ ఇంకా ఐదురోజుల్లో ఉంది. అక్కడ ఎన్ని పనులహడావిడి ఉంటున్నా నీకోసం ఇక్కడికి ఓగంటయినా రాకతప్పటంలేదు. తర్వాత, నిన్ను రేపొకసారి ఆఫీసుకు తీసుకెళ్తా ఫస్టుటైంగా. అక్కడికి మన స్టాఫంతా విత్ హీరోలతో సహా అంతా అక్కడికే వస్తారు.. అందర్నీ అక్కడికి రమ్మని చెప్పాను. నేను వచ్చినిన్ను తీసుకెళ్తాను! తెలిసిందా! రేపు ఉదయం పదకొండు గంటలకల్లా రెడీ అయి ఉండు" ఏకధాటిగా రవితేజ చెప్పేసి, రాణి అందించిన నీళ్ళుతాగి, కాఫీపూర్తిచేసి కప్పు రాణికి అందిస్తూంటే...

"మరి, ఈరోజు రిహార్సల్ అక్కర్లేదా?" వినోద్ అడిగాడు.

"ఎందుకు అక్కర్లేదు, రేపటి నుంచి అస్సలు సమయం దొరకదు. ఈరోజే లాస్టు ఇక్కడ! అయితే నేను రేపు ఆఫీసు చూపిస్తా కదా. నేను పిలవంగానే మీరే ఇకపై ఆమెను మీ వెంటతీసుకురావాల్సి ఉంటుంది. నాకు కుదరదుకదా." అంటూంటే వినోద్ ముఖం ట్యూబ్‌లైటులా వెలిగిపోయింది ఆనందంతో.

ఇంతలో రవితేజ సెల్ మోగింది....

"యస్... ఏమిటి విషయం" అంటూంటే అవతలినుంచి ప్రొడక్షన్ మేనేజర్.

"సార్, హీరోయిన్ పక్కన ఫ్రెండుగా రజిత మాత్రమే కుదిరింది. నళిని దొరకలేదు కుదరలేదు ఎలాసార్?"

"సరే, వేరే అమ్మాయిని చూద్దాంలే... యింకా ఐదురోజులు గడువుందిగా..." అంటూ ముగించాడు. అదివినీ తార, "ఏంటిసార్ విషయం?" అంది చనువుగా, అతను చెప్పాడు. అనుకోకుండా ఆలోచనలో పడిన అతని దృష్టి కాస్త దూరంలో ఓ సోఫాలో కూర్చుని వారి సంభాషణని ఆసక్తిగా వింటున్న గీతమీద పడిరది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 29

***జరిగిన కథ: ఫోన్‌చేసి అరగంటలో ఇంటికి వస్తాడు రవితేజ. రవితేజను చూసి తనంతటతానే రెడీ అయ్యి తార రావడం చూసి ఆశ్చర్యపోతాడు వినోద్. రిహార్సల్స్ పూర్తయ్యాతర్వాత రవితేజ వెడుతూ వినోద్‌ను పిలిచి "మళ్ళీ తారతో ఆ రాత్రి విషయం ఎత్తకండి మొదటికి వస్తుంది" అని, ఇద్దరూ ఒకటైపోతారేమోనన్న భయంతో చెప్పి వెళ్లాడు. గీతా తారా మాట్లాడుకుంటుండగా తిరిగి రవితేజ వస్తాడు. రేపట్నుంచి ఆఫీసుకు రావాలని చెప్తాడు తారతో. ఇంతలో ఫోన్‌లో ప్రొడక్షన్ మేనేజర్, తారతోపాటు నటించేందుకు సెకండ్ హీరోయిన్ దొరకలేదని చెప్తాడు. రవితేజ దృష్టి దూరంగా సోఫాలో కూర్చున్న గీతపై పడుతుంది. ఆ తర్వాత...***

"ఎవరా అమ్మాయి..." అంటూ అడిగాడు తారని.

" నాక్లోజ్ ఫ్రెండ్ సార్..." అంది.

"పేరు?"

"గీత..."

"పిలుస్తావా ఒకసారి ఇటు!"

"గీతా, ఒకసారి ఇటురావే! మా డెరెక్టర్‌గారికి పరిచయం చేస్తా..." అంటూ తార పిలవంగానే గీత వచ్చింది.

"నమస్కారం సార్!" అంది.

"కూర్చో గతా..." అని ఓ క్షణం ఆగి, "నీకు నటించాలని ఉందా? ఓ మంచి అవకాశం సైడ్ క్యారెక్టర్‌ది ఇస్తాను! వేస్తావా? ఎందుకంటే మా తార మాకు దక్కటానికి నీ ఎంకరేజ్‌మెంటే ఎక్కువగా మూలకారణం అనీ తార నాకు ఎన్నోసార్లు చెప్పింది ఈ మధ్యలో. అందుకనీ నీకో చిన్న సైడ్‌రోల్, మీ తార పక్కనే ఇక్కడిలా అక్కడా ఫ్రెండురోల్..." రవితేజ చెప్తూంటే గీతకి నోటమాట రాలేదు. ఆనందం ఆశ్చర్యం ఒకేసారి చోటుచేసుకుని ఉక్కిరిబిక్కిరి చేసేసాయి ఆమెని.

"ఏం గీతా... మాట్లాడవేం?" అన్నాడు.

"ఏంటిసార్ జోక్ చేస్తున్నారా?" అంది.

“కాదు నిజంగానే అంటున్నాను.”

“నాకు తారలా అందం, రంగూ, స్లిమ్‌నెస్ ఏవీ లేవుకదా సార్”

“నీలో మంచి కళ ఉంది. షార్ప్‌నెస్ ఉంది. యాక్టివ్‌నెస్ ఉంది. ఫాస్ట్‌నెస్ ఉంది. అంతకన్నా కూడా మంచి స్ట్రక్చర్ ఉంది. అది ముఖ్యం ముందుమాకు. పర్సనాలిటీ, స్ట్రక్చర్, అంతా బావుంది. అంతెందుకూ, నీవు ఈ మోడర్న్ ఫ్యాంటు షర్టులో ఈ డ్రస్సులో చాలా బావున్నావు. ఓ డైరెక్టర్‌గా నేను సర్టిఫై చేస్తున్నాను. ఏమంటావు యాక్ట్‌చేస్తావా?” అని రవితేజ అడుగుతూంటే, ఆమె అందాల్నీ, శరీరాన్ని, నఖశిఖపర్యంతం రవితేజ వివరిస్తూ వర్ణిస్తూ పొగుడుతూంటే గీతకి సిగ్గుతోపాటు సంతోషమూ కలిగింది. వినోద్‌నీ, తారనీ చూసింది. వాళ్ళేం అటూ ఇటూ మాట్లాడలేదు. “నీ ఇష్టం” అన్నట్లుగా సైగచేసారు కళ్ళతో.

“చెప్పు గీతా, ఇష్టమేనా?” రవితేజ అన్నాడు.

“నా ఫ్రెండుని అడిగి రేపు చెప్తా... రేపు మీరు ఎలాగూ ఇక్కడికి తారని తీసుకెళ్ళడం కోసం వస్తారుగా. అప్పుడు చెప్తా...” తెలివిగానే సమాధానం ఇచ్చింది.

“ఫ్రెండా? ఫ్రెండంటే? బాయ్ ఫ్రెండా? లవ్వరా?” అతనే చనువుగా ఆరాదీసాడు.

“కాదు ఆమెకు కాబోయే భర్త” తార అంది నవ్వుతూ.

“అలాగా! అతను ఒప్పుకుంటాడా?” అనుమానంగా అన్నాడు.

“మా ఆవిడని ఫీల్డులోకి దింపానని నాతో తగాదా పెట్టుకున్నవాడు వాడు! వాడేం ఒప్పుకుంటాడు సార్? వేరేవాళ్ళని చూసుకోండి” అంటూ వినోద్ మధ్యలో కల్పించుకుని అన్నాడు. అతనికి తారకి పోటీగా, అందులోనూ ఆమెని ఎక్కువగా రవితేజ పొగిడాడు కాబట్టీ, ఆమెను ఈమెకు పోటీగా రానివ్వడం ఇష్టంలేదు వినోద్‌కి. అందుకే టక్కున సమాధానం ఇచ్చాడు కోపంగా. భర్త కుళ్ళుబుద్ధి తార తెలుసుకుంది. రవితేజా గ్రహించలేకపోలేదు. కానీ గీతమాత్రం కుమార్ దోస్తే వినోద్ కాబట్టి అతని గుణం ఇతనికి బాగా తెలుసు. అనుభవం కాబట్టే అలా మాట్లాడాడు, అని అనుకుంది మనసులో. “సరే రేపు చెప్పు ఏ విషయం” అంటూ, ఓ గంట తారకి రిసార్సల్స్ యిచ్చి త్వరగానే వెళ్ళిపోయాడు రవితేజ. గీతకూడా వెళ్ళింది. తారా వినోద్ భోజనాలకు సిద్ధమయ్యారు. ఇంకేం చర్చించుకోకుండా!

* * *

మెల్లగా కుమార్‌ని కలిసీ, గీత విషయం చెప్పింది. అది విన్న అతను అంతెత్తున కోపంతో ఎగిరిపడ్డాడు

''నీక్కూడా సినిమాలలో నటించేయాలని ఉందా? నేను పరాయివాడి పెళ్ళామే సినిమాలలో ఎంటరవుతానంటే వద్దంటూ వాడు నా బెస్టుఫ్రెండు, చిన్ననాటి మిత్రుడు అన్న చొరవతో వద్దని వారించినవాడిని, నిన్ను కట్టుకోబోతున్నాను. ఎలా ఒప్పుకుంటాననుకున్నావు? సినిమా వాళ్ళు ఇళ్ళలోకి ప్రవేశిస్తే మనకే ప్రమాదం. మనం అక్కడికి ప్రవేశించినా మనకే ప్రమాదం. ఆ రంగంలో సుఖం, సంతోషం ఊహించుకునే కలలు, కల్పితాల కథలు రంగులకలలు వంటివి. జీవితాలకు సుఖసంతోషాలు డబ్బువల్లేరావు. మానసికంగా ఆనందం మనశ్శాంతి ఇవి ముఖ్యం. కానీ ఇవి అక్కడ లభించడవు అన్నది నా నమ్మకం. మాటలు పడాల్సి వస్తుంది. బ్లేమ్ అవాల్సివస్తుంది. బంధాలకు దూరమవుతాం. చక్కటి స్వేచ్ఛా జీవితాలను స్వతంత్రానికీ దూరం చేస్తాం. రంగులపూలతో, రంగుల కలలతోనే జీవించాలి. అవన్నీ ఎటువున్నా నీవు నటించటం నాకిష్టంలేదు. కాదంటే, నీవు నాతో జీవితాన్ని ఆశించకు. అందులోనే ఎవరినో ఒకరిని కట్టుకో'' గీతని ఇంకేం మాట్లాడనీయకుండా తన అయిష్టతనీ అభిప్రాయాలను స్పష్టంగా చెప్పేసాడు కుమార్. అయినా గీత అంది.-

''ఇది మంచి ఛాన్స్ కదా...'' అంటూ -

''ఏమిటి మంచి ఛాన్స్? ఆ గాలి నీకూ సోకిందా? తార అయితే కనీసం హీరోయిన్ పోస్టుతో ఎంటరవుతోంది. అదృష్టం బావుంటే హీరోయిన్‌గా సెటిలైపోతుంది. కనీసం అలా అయినా ఫర్వాలేదు. వ్రతం చెడినా ఫలితం దక్కిందనకోవడానికీ! నీ పొజిషన్ ఏమిటట? ఎక్స్ట్రా క్యారెక్టర్! నీ బ్రతుకు ఎక్స్ట్రాగా అక్కగా చెల్లిగా వదినగా అమ్మగా అమ్మమ్మగా ఇలా వేసుటుంటూ పోవాలి. కనీసం గుర్తింపుకూడా రాదు నలుగురిలో సూపర్‌స్టార్ అయ్యే అవకాశంలో ఉన్న తారే అడిగితే ''వద్దమ్మా ఇకపై ఈ ఫీల్డు వదులుకో... దిగినదానివి ఈ ఒక్కటీ ఎలగో అలా ఆ రవితేజ గారిని మస్కా కొట్టుకుని పూర్తిచేసుకుని, అయిందనిపించేసుకుని బయటపడు. ఇకపై వేరే సినిమాలకు సైన్ చెయ్యకు, ఆ ఊభిలోకి చొచ్చుకుపోకు'' అంటూ సలహా యిచ్చినవాడిని, నిన్ను చేరనిస్తానా? వాళ్ళు అందాలేకాదు అంగాంగాలు పొగిడి మరీ లేడీస్‌ని ఉబ్బితబ్బిబ్బుచేసి రొంపిలోకి సునాయాసంగా దింపేస్తాడు. పోస్టాఫీస్‌కు వెళ్ళిన ప్రతి ఉత్తరానికీ స్టాంపు పలా పడిపోతుందో అలాగే ఆడామగల జీవితాలకూ ఆ రంగంలోకి వెళ్ళంగానే వెళ్ళారని తెలవగానే, నిజంగా అక్కడేం జరిగినా, జరగకున్నా ఏం కాకున్నా, బుద్ధిగానే ఉన్న, ముద్రపడిపోతుంది జనాల్లో. అందుకే ఆ ఫీల్డు నాకునచ్చదు. నాకు ఇష్టం ఉండదు. నువ్వెళ్ళొద్దు.'' ఖచ్చితంగా చెప్పాడు.

''అంటే ఆ రంగం మంచిదికాదా?''

''అలాగనే అందరూ అంటారు. నా అభిప్రాయమో అదే!''

"అంటే, నీ ఉద్దేశ్యం అందులోకెళ్ళిన ప్రతివారూ పాడయిపోతారనా? పాడయిపోయారనా?"

"అలా అన్నీ నేనెవర్నీ అనను. అనటం లేదు. అలా అంటూ సమర్థించనూ సమర్థించను. నాకిష్టం లేదు. నాకు నచ్చదు."

"అయితే సరే... "నీకిష్టంలేదు, నేను నటించను. హాయిగా పెళ్ళిచేసుకుని సంసారం చేసుకుంటూ భర్తనీడనే ఉండి పల్లల్ని కనీ వాళ్ళతో ఆడుకుంటూ ఇదే, నా నిర్ణయం. ఆన మాటే నామాటాను అనీ చెప్పేస్తా..."

గీత అంటూంటే కుమార్‌కి సంతోషం కలిగింది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 30

***జరిగిన కథ: గీతకు సినిమాలో ఫ్రెండ్‌రోల్ ఇస్తానంటాడు రవితేజ. కానీ దానికి గీత నా ఫ్రెండునడిగి ఏ విషయం మర్నాడు చెప్తానంటుంది. గీత జరిగిన విషయం కుమార్‌కు చెప్తుంది. అతను సినిమా సినిమా ఫీల్డు ఒక ఊబిలాంటిదని, దానిలో దిగితే బయటపడలేమని వివరించి, ఆ ఫీల్డు నాకు నచ్చదు, నువ్వూ వెళ్ళొద్దని ఖచ్చితంగా చెప్తాడు. నీకిష్టంలేకపోతే నాకూ ఇష్టంలేదు. అయితే రేపు రవితేజకు ఆయనమాటే నా మాటను అని చెప్పేస్తా, అంటుంది గీత. గీతమాటలు విని కుమార్ సంతోషపడ్తాడు. ఆ తర్వాత...***

"ఇప్పుడు నిజంగా నిన్ను హర్షిస్తున్నాను. మనిద్దరినీ ఒకే మాటగా, ఒకే బాటగా, గడవాలి జీవితమంతా. లేదంటే, భార్యాభర్తల్లో బేదాభిప్రాయాలు ఉన్నాయన్న విషయం బయటివాళ్ళకు ఎవరైనాసరే తెలిసిందంటే ఇంకాస్త పుల్లలు పెట్టి విడదీయడమూ, లేదా ఇదిగో అలా ఏ గ్యాంగో వచ్చి దూరిపోవడమూ చేస్తారు. ఇప్పుడు అతని ఆశా, కోరికా, ఉత్సాహం, వల్ల ఆమె ఇరుకున పడిరది. ఇద్దరిమధ్యా చీరిక మొదలయ్యింది. ఇక ఆ సంసారంలో కలతలు తప్పవనిపిస్తోంది." కొద్దిగా బాధపడ్తూనే అన్నాడు కుమార్.

"అయితే, గీత తారతో స్నేహం చెయ్యొచ్చా? అదీ వద్దా? చెప్పండి మహాశయా?" వ్యంగ్యంగా అంది గీత.

“దానికి నేనేం వద్దనటంలేదు. అంతేకాదు. నేనూ వినోద్‌ని స్నేహంలో విడిచిపెట్టను. ఎటొచ్చీ ఆ ఫీల్డు మనకి వద్దంటున్నాను. అంతే!” క్లియర్‌చేసాడు కుమార్.

“చీకటి పడుతోంది. అమ్మ ఎదురు చూస్తూంటుంది. ఇంక నే వెళ్ళివస్తా” అంటూ గీత కదిలింది అక్కడినుంచి. కుమార్ సరే అంటూ ఆమెని పంపించాడు నవ్వుతూ.

* * *

గీత ఇంటికి ఆలస్యంగా వచ్చింది. ఆమె రాకకోసం ఆరుబయటే ఆదుర్దాగా ఎదురు చూస్తున్న జానకమ్మ కూతురి రాక చూస్తూ కంగారుగా ఎదురువచ్చి “ఏమ్మా ఈ రోజు ఇంత లేటయింది. ఆఫీసులో వర్క్ ఎక్కువగా ఉందా..? అంటూ అడిగింది. గీత తల్లి కంగారుచూసి నవ్వుతూ లోపలికి వచ్చి కూర్చుంది. అప్పుడు చెప్పింది. చిన్నగా’ “ఈరోజు సగంపూట శలవుపెట్టుకుని బయటికి వచ్చేసాను. ఎందుకో వర్క్ చెయ్యబుద్ధి కాలేదు. ఊరికే కూర్చుంటే బాసు తిడతాడు. లేదా వర్క్ లేదనుకునీ అయిపోయిందనుకునీ మరో వర్క్ ఎవరిది పెండిరగ్ ఉందో అది చూసుకుని నా ముఖాన్న పడేస్తాడు. అందుకే తల నెప్పిగా ఉందని బటపడ్డాను. ఆ తలనెప్పి అంటే గుర్తుకొచ్చింది. మంచి కాఫీ ఇవ్వవూ ముందు వేడివేడిగా...” అంది గోముగా తల్లి కొంగు చిన్నపిల్లలా లాగుతూ. “ఇస్తానుకానీ మరి ఇంత ఆలస్యంగా వచ్చావేం ఇంటికి, ఇంకెక్కడికెళ్ళావు? జానకమ్మ అంటూ ఆరాతీసింది.” గీత చిరాగ్గా ముఖం పెట్టి చూసింది తల్లిని.

“అబ్బా... అన్నీ చెప్తానులేకానీ, ముందు కాఫీ ఇయ్యి, కాఫీపడితేకానీ బోలెడన్ని విషయాలు చెప్పాలి అవి చెప్పలేను మరి నీకు...” ఊపిరిస్తున్నట్లుగా అంది గీత. జానకమ్మ గిర్రున వెనుతిరిగింది. లోపలికెళ్ళి ఓ ఐదునిమిషాల్లోనే కాఫీకప్పుతో వచ్చింది. గీత అందుకనీ తాగటం మొదలుపెట్టింది.

“చల్లగా ఉంది కాఫీ... బాగా వేడిగా లేదు...”

“గుటుక్కన తాగేసి, చటుక్కున అన్ని వషయాలూ చెప్పేస్తావని అలా కాస్త గోరువెచ్చగానే వెచ్చపెట్టి తెచ్చాను.” అంది పక్కన కూర్చుంటూ.

“అమ్మ... ” ఏం పనమ్మా ఇది అన్నట్లుగా రాగం తీసింది అమ్మా అంటూ.

“చెప్పమ్మా, ఆదుర్దాగా ఉంది! ఏం రాచకార్య చేసుకొచ్చావు? అంటూ అడిగింది జానకమ్మ.

“నేను చెప్పను, భోజనం చేసాకా చెప్తాను!” తల్లిని ఏడిపిస్తూ సరదాగా అంది గీత. జానకమ్మకి తెలుసు కూతురి సంగతి ఏదో రాచకార్యం వెలగబెడితేనే కానీ ఆలస్యంగా

రాదని. తండ్రినిపోలి ఉంది అంతా తండ్రిబుద్ధులు పుణికిపుచ్చుకుంది. ఆయనా ఏ విషయాన్ని అంత త్వరగా చెప్పడు. ఊరించి ఉబ్బించి ఏడిపించి, ఏడిపించి, మరీ చెప్తాడు. అదే పోలిక దీనికీ వచ్చింది. అనీ జానకమ్మ ఎప్పుడూ అనుకుంటూంటుందికూడా. అదే మాటలు ఇప్పుడూ అనుకుంది మనసులో. తల్లీ దీనంగా మొఖం పెట్టడం చూసి, జాలేసి, గీత అంది.

“తిట్టుకుంటున్నావా అప్పుడే తిట్టుకోకు నాన్నతో పోల్చి నమిలేసేలా చూస్తున్నావా చూడకు, అలా.. చెప్పేస్తున్నా విను...” అంటూ తల్లి చెయ్యిపుచ్చుకు లాగి తన పక్కనే కూర్చోపెట్టుకుని చెప్పింది అంతా.

“అమ్మా, తార యింటికి వెళ్ళాను. అక్కడో గమ్మత్తు జరిగింది. దాని డైరెక్టరు రవితేజగారు అక్కడ నన్ను చూసి, సినిమాలో ఓ పాత్రకి ఆఫర్ ఇచ్చాడు. నేను ఆలోచించి మా వాళ్ళని అడిగీ చెప్తాను” అంటూ అప్పటికి బయటపడ్డాను. నాకు మనసులో ఆఫర్ వచ్చినందుకు ఆనందంగానే ఉన్నా ఎలా ఒప్పుకుంటాను? అదీకాక ఈ సినిమా విషయంలోనే కదా, వినోద్ తార గొడవలుపడ్తూంట! ఒకరిది యిష్టం. మరొకరిది అయిష్టం. అందుకనీ, నీ సలహాకన్నా నీ ఒప్పందంకన్నా నా పార్టనర్ ఒప్పందం సలహా నాకు ముఖ్యం. అందుకే కుమార్‌ని వెళ్ళి కలిసాను.” అంటూంటే...

“అతనేం అన్నాడు? ఒప్పుకున్నాడా?” ఆత్రంగా అడిగింది తల్లి.

“లేదు” వద్దు, నాకిష్టంలేదు “అంటూ అందులోని సాధకబాధకాలన్నీ వివరంగా చెప్పాడు. తనను నేను పెళ్ళిచేసుకోవాలంటే ఆ నిర్ణయం వదులోకోమన్నాడు. అంటూంటే, మధ్యలో జానకమ్మ “మరి నీ నిర్ణయం ఏమిటని చెప్పావు. అతన్ని చెందనాడుకునీ వచ్చేసావా?” కంగారుగా అడిగింది జానకమ్మ. గీత చిరాగ్గా ముఖం పెట్టి -

“అంత కంగారెందుకు, చెప్తున్నాను కదా జరిగిందంతా...” అనీ తల్లిని కోప్పడి మళ్ళీ తిరిగిచెప్పసాగింది.

“నేను అతని ఇష్టాన్ని సరే అన్నాను. కష్టాలు బాధలు సినీ ఫీల్డు గొడవలు అపోహలు అపనిందలు అన్నీ కుమార్ అంత చక్కగా వివరించాకా కూడా ఇంకెందుకు ఆ సినిమాలకు యాక్టింగ్‌కోసం వెళ్ళాలనుకుంటాను. అందుకే నీమాటే నామాట, నీ యిష్టమే నా యిష్టం అంటూ చెప్పాను”

“అతనేమన్నాడు అప్పుడు?”

“చాలా సంతోషించాడు.”

“పోనీలే మంచి నిర్ణయం తీసుకున్నావు! ఏదో, తారతో కలిసి చదువుకున్నావు. అక్కడితో వదిలేయకా. ఆ అమ్మాయిలాగే పెళ్ళయినాకూడా స్టేజీ షోలు నాట్యాలు సినిమాల్లో నటించడాలు అంటూ నేర్చేసుకుంటావేమోనని భయపడ్డాను. తెలివిగానే నిర్ణయం తీసుకుని పెళ్ళి, కుమార్, సంసారం అంటూ వీటికే విలువిచ్చావు...” తృప్తిగా కూతురి తల నిమరుతూ అంది జానకమ్మ. ఆనందపడుతూ మళ్ళీ తనే అంది.

“మీ నాన్న లేరు నీకు! మనకా పెద్ద ఆస్తీలేదు. ఈ ఇల్లు తప్ప. ఏదో, మీ నాన్న ఉద్యోగం నీకిచ్చారు! నాకొచ్చే పెన్షనూ, నీ జీతంతో, ఆడవాళ్ళం ఏదో అలా కాలక్షేపం చేసుకువస్తున్నాము. అనుకోకుండా కుమార్‌తో నీకు సంబంధం ఆ దేవుడే కుదిర్చిపెట్టాడు. అదికాస్తా జారవిడుచుకుంటే నేనెలాగూ నీకు సంబంధాలు వెతకలేను. నయం, ఇంకా మనకో మగదిక్కుగా ఆసరాగా వస్తాడనుకున్న కుమార్‌ను చెందనాకుడున్నావుకాదు!” అంది కూతిరి ఆలోచనా, తెలివికీ మురిసిపోతూ.

“నాకు తెలవదామ్మా మన పరిస్థితీ. స్థితీ! ఆకాశంలో మబ్బులుచూసి ముంతలో ఉన్న నీళ్ళను పారబోసుకునేదాన్ని కాదమ్మా నేను. ఆశతో... ఆలోచిస్తాను... నిర్ణయం తీసుకుంటాను...” అంది గీత కళ్ళలోని తృప్తినీ అశ్రువులనూ చూస్తూ.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 31

***జరిగిన కథ: కుమార్ అభిప్రాయాన్ని తెలుసుకుని గీత ఇంటికి రావడం లేటవడంతో ఆమె తల్లి జానకమ్మ ఆదుర్దాగా ఎదురుచూస్తూ. గీత రాకను చూసి ఆదుర్దాగ ఆలస్యానికి కారణం అడిగింది. కొంత సమయం తల్లిని ఊరించి చివరికి జరిగిన విషయమంతా వివరంగా చెప్పింది గీత. తార నిర్ణయానికి జానకమ్మ ఎంతో సంతోషపడిరది. కూతురి ఆలోచన, తెలివితేటలకు మురిసిపోయింది. తల్లికళ్ళలోని అశ్రువులను చూసి మన స్థితికి తగ్గట్టు నేను ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటానని, తల్లిని ఓదార్చింది గీత. ఆ తర్వాత...***

“పదమ్మా, అన్న తిందువుగని... ఆఁ, అన్నట్లు కుమార్ నాన్నగారు అమ్మగారు ఎప్పుడు వస్తారట మనింటికి? ఏవయినా చెప్పాడా అతను? అసలు వాళ్ళు ఊరినించి వచ్చారా లేదా ఇంకా... అడిగావా?” అడిగింది జానకమ్మ. ఆమెకు కూతురిపెళ్ళి తర్వాత చేసెయ్యాలని ఆశ. కోరిక. అస్తమానూ అనుకుంటూంటుంది వంటరిగా కూర్చుని ఆలోచిస్తూ “సాధ్యమయినంత త్వరగా గీత పెళ్ళి జరిపించెయ్యాలి. రోజులు అసలే మంచివికావు. ఎటునుంచి ఎటుతిరిగినా జరిగినా మంచి సంబంధం దాటిపోతుంది. కుమార్ తల్లిదండ్రులూ, చెల్లెలు, కూడా చాలా మంచివారు. అంతా గీత అదృష్టం. అంతమంచి కుటుంబం, ఇంజనీర్ భర్త దొరకడం అంటే. అందుకే ఆలస్యం చెయ్యకుండా వాళ్ళు ఇళ్ళూ పొలాలు ఏవో అమ్ముకుని సొమ్ములు తెచ్చుకుని వస్తామంటూ ఊరెళ్ళి కూడా చాలారోజులే అయింది. ఇక రాగానే ఆలస్యం చెయ్యకూడదు. ఆస్తులు అమ్మి సొమ్ములు మూటకట్టుకుని వస్తున్నారు అత్తమామలు, నా కూతురికోసమే అన్నట్లుగా” ఇలా అనుకుంటూ కూతురి అదృష్టానికి మురిసిపోయింది జానకమ్మ.

“అడిగాను... అక్కడి పని పూర్తయిందట... ఓ వారంలోగా తిరిగివచ్చేస్తున్నారట...” అంది గీత.

“పోనీలే మంచి మాట చెప్పావు. అన్నం వడ్డిస్తాను రా... అకలిగా ఉంది నీకు ...” అంటూ లోపలికి నడుస్తూంటే.

“ఏఁ నువ్వు తినవా? అదేం కుదరదు. ఇద్దరం కలిసే తిందాము. ఇద్దరికీ వడ్డించు. ఈలోగా నేను వెళ్ళి బట్టలు మార్చుకుని వస్తా” అంది గీత. జానకమ్మ వడ్డించేలోగా గీత నైటీ వేసుకుని, కాళ్ళు చేతులు కడుక్కుని వచ్చింది. ఇద్దరూ భోజనం కానిచ్చారు. మరో

పావుగంటకల్లా మంచానికి అతుక్కుపోతారు ఇద్దరూ అలిసిపోయినవాళ్ళే కదా పాపం. అందుకే ముద్దపడంగానే కడుపులో, సొమ్మసిల్లిపోయినట్లు మంచంమీదకు వాలిపోయారు.

* * *

మర్నాడు, ఆఫీసుకు వెళ్ళేముందు గీత తార యింటికి వచ్చింది. అప్పటికే అక్కడికి రవితేజ వచ్చి ఉన్నాడు. గీతని చూసేసరికి రవితేజకి ఇంత ముఖమయ్యింది. వినోద్‌కి మాత్రం ముఖం ముడుచుకుపోయింది. గీత చెప్పేమాటకోసం తార ఆశగా, ఆతృతగా ఎదురు చూస్తోంది. అందుకే, ఆమె రాగానే పదురొచ్చి అడిగింది. "ఏమే, ఏం నిర్ణయం తీసుకున్నావు? అంటూ. గీత, అందరి ఆత్రుతా, మనసులు పసిగట్టినిది కాబట్టి ఓ నిమిషం నిదానించే అంది. "సారీసార్.... నా వుడ్‌బీకి ఇష్టంలేదు. వద్దనాన్నడు. తనని కాదనీ నేను ఏదీ చెయ్యను." అంది తాపీగా. రవితేజ ముఖం పాలిపోయినట్లయింది. "సరే, నీయిష్టం. బలవంతం ఏమీలేదు. లైనులో మరో అమ్మాయిని కూడా సిద్ధంచేసి వుంచాం. నీ జవాబు వినాకేన ఆ అమ్మాయిని పిలుద్దాం అని అనుకున్నాం" అంటూ చెప్పాడు. వినోద్ చాలా ఆనందించాడు. అందం తన భార్యకన్నా మంచి పర్సనాలిటీ గీతకు ఉందంటూ రవితేజ అనగానే నిజంగా అతనికి ప్రాణంపోయినంత పనే అయ్యింది. తారని గీత బీట్‌చేస్తుందా అనీ! ఆమె నోటి నఉంచి రిజల్ట్స్ వినేవరకూ అతనికి చాలా టెన్షన్‌గానే ఉంది. తన భార్య అదృష్టానికి ఆమె అడ్డం వస్తోందా అని.

ఆమె నో అనటం విన్నాకా తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. హమ్మయ్యా అనుకున్నాడు. తారమాత్రం చాలా బాధపడిరది. గీత తనకి సపోర్టింగ్‌గా ఉంటుందని ఆశపడిరది. కానీ గీత నో అనేసింది. అయినా కోపం ఆపుకోలేకా "నీవు వద్దనుకున్నదానివి మరి నన్నెందుకు ఈ సినిమా ఫీల్డులోకి రమ్మన్నావు. చేరమంటూ సలహా యిచ్చావు. అడిగింది. రవితేజకి వినోద్‌కీ ఆమెకోపం, ఆమె మాటలు చూస్తూ టెన్షన్ పెరిగిపోయింది" ఇప్పుడు ఈమె కాస్తా వెనక్కిపోతుందా స్నేహితురాలు వద్దనుకుందనీ" అనుకున్నారు ఇద్దరూ మనసలో. అంతలోనే గీత అంది. రవితేజ, వినోద్‌ల చూపులు సారాంశం, మనసులోని భావం, హృదయంలోని ఆరాటం, మైండ్‌లోని టెన్షన్, టెన్షన్‌తో కూడిన కాళ్ళ వణుకు చూసి.

"నీ భర్త యిష్టప్రకారం నడుచుకోటం నీ కర్తవ్యం. అతనికి నీవు నటించాలని కోరిక. అది నీవు తీర్చాలి. అది నా బాధ్యత. చేస్తున్నావుకూడా! అలాగే, నాకు ఇంకా భర్తకాకున్నా కాబోయే భర్తగా అతని యిష్టాయిష్టాలు మన్నించడం గౌరవించడం, నా ధర్మం. నాకర్తవ్యం. బాధ్యత! అందుకే నాకు చాలా యిష్టమే అయినా ఈ అవకాశాన్ని చేజేతులా వదులుకున్నను. ముందుగా భర్త కావలిసిన అతని దగ్గరకే వెళ్ళి సలహా అడిగానే కాని, కనీపెంచిన అమ్మని సహితం విషయం చెప్పి, సలహా అడగలేదు. కారణం ఆమె నా కోరిక

కాదనలేదు. కారణం నా కోరిక కాదనలేదు. కాసులకీ కక్కుర్తిపడవచ్చు. అందువల్ల నా కుమార్ నాకు దూరమవుతాడు. నాకు జీవితాంతం తోడుగా నిలవాల్సింది కుమార్! అందుకే, అతనిమాటే నా మాట" అంటూంటే వినోద్ ముఖం వెయ్యిబల్బులు వెలిగినంత వెలుతురుగా వెలిగిపోయింది. "ఆమె ఇన్‌డైరెక్టుగా భర్త మాటని గౌరవించు" అనీ చెప్పిందన్నమాట అత మాటలలో సారాంశంగా, నీతిగా, బుద్ధిచెప్పింది తారకి అని అతను అర్థం తీసుకుని పొంగిపోయాడు.

రవితేజ ఆనందించాడు. ఆమె స్నేహితురాలికి పుల్లలు పెట్టనందుకు బుద్ధి చెప్పినందుకు!

తార యింకేం మాట్లాడలేదు. మౌనంగా ఉండిపోయింది. మనససులో మాత్రం అనుకుంది. "గీత అన్నదీ కరక్టే. భర్తతో జీవితాంతం గడపాలి. అందుకే అతని మాటలే గౌరవిస్తే ఏ ప్రాబ్లమ్ ఉండదు జీవితంలో. అందుకేకదా తనూ వినోద్ మాట గౌరవించే హీరోయిన్‌పాత్ర ఒప్పుకుంది. కుమార్‌కి ఇష్టంలేదు. వద్దన్నాడు. ఆమె మానుకుంది. వినోద్‌కి ఇష్టం, తను చేస్తోంది." అందుకే ఆమెకి గీతమీద కోపం రాలేదు. దగ్గరగా వచ్చి, "నన్ను వదిలేయవుగా పెళ్ళయినా నీవు?" అంది జాలిగా ముఖం పెట్టి. గీత నవ్వి నెవ్వర్.... స్నేహం స్నేహమే! మన స్నేహం ఎప్పటికీ పోదు. కుమార్ కూడా అన్నాడు. వినోద్‌ని ఏనాడూ తనో స్నేహితుడుగా విడిచిపెట్టననీ! కానీ, నీ బాధ నీ అయిష్టతా చూసే అతను వినోద్ నుంచి దూరంగా ఉన్నాడు. అంతే" అంది తర్వాత వాచీ చూసుకుంటూ, "నేవెల్తాను, ఆఫీసుకు టైమవుతోంది." అంటూ అందరికీ చెప్పి వెళ్తూ "వినోద్ మనసు కష్టపెట్టకు. రవితేజగారితో కోపరేట్ చెయ్యి. ఆయన నీకిచ్చిన ఓ మంచి సదవకాశాన్ని వినియోగం చేసుకో. నీ భర్త ఇష్టాన్ని గౌరవించు. వస్తాను" అంటూ హితవు చెప్పిమరీ వెళ్ళి,ది గీత! గీతకు తెలుసు! ఆమె కాస్త డిసప్పాయింట్ అయిందనీ, భయపడ్తోందనీ, అందుకే, తన అండా, నటించాలని తనక్కూడా కోరికుందనీ, గ్రహించుకునే అలా అందరికీ సరిపడా మాటలు అప్పగించి మరీ బయటపడిరది. అందరితోపాటు మనోజ్ కూడా ఆమెనే చూస్తున్నాడు వెళ్తూంటే

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 32

***జరిగిన కథ: గీత మర్నాడు ఆఫీసుకు వెళ్ళబోయేముందు తార యింటికి వెడుతుంది. రవితేజకు తన నిర్ణయం చెప్తుంది. తనను ఒప్పించి, గీత చేరనంటున్నందుకు తారకు కోపం వస్తుంది.నీ భర్త యిష్టాన్ని మన్నించడం, గౌరవించటం నీ ధర్మం. అలాగే నాకు కాబోయే భర్త చెప్పినట్లుగా వినటం నా ధర్మం అంటూ తారకు నచ్చచెప్పి, గీత ఆఫీసుకు బయల్దేరుతుంది. వెళ్ళేముందు వినోద్ మనసును***

*కష్టపెట్టకు, రవితేజగారితో కోపరేట్‌చెయ్యి. అంటూ హితవు చెప్పి వెడుతుంది. అందరికీ సరిపడే మాటలు చెప్పి వెడుతున్న గీతకేసి చూస్తుండిపోయాడు మనోజ్. ఆ తర్వాత..*

రవితేజ అన్నాడు "ఏమిటోయ్ మనోజ్?" అంటూ, "ఏం లేదుసార్ ఆ అమ్మాయి ఎంతమంచి అమ్మాయో, స్నేహితురాలి మంచీ, బాగు, కీర్తీ కోరుకుంటోంది అని చూస్తున్నా! ఆశ్చర్యపోతున్నా" అన్నాడు. "అందరూ అలాంటి వారుంటున్నారా చెప్పు. ఎక్కడో కొందరు అలా మంచికోరేవారు ఉంటారు" రవితేజ చెప్పాడు. వినోద్ అన్నాడు, "మా కుమార్‌కి తగిన భార్య అవుతుంది ఆమె. పందుకంటే, ఇద్దరి అభిప్రయాలు, ఆలోచనలూ, నిర్ణయాలో ఒకేవిధంగా ఉన్నాయి. అతనేం చెప్తే, ఆమె అదే సరే అంటుంది. ఇంకే మావాడు చాలా చాలా అదృష్టవంతుడు" అన్నాడు తారకేసి చూస్తూ. తార కోపంగా, "అంటే మీకే ఓ పెంకి, మొండి పెళ్ళాం వచ్చిందనీ, మీరే అదృష్టవంతులు కారనా మీ ఉద్దేశ్యం." అడిగింది. " అలాకాదు నా ఉద్దేశ్యం! నీలా నాలా వాళ్ళూ, ఓ మంచి జంట అవుతారని అంటున్నాను." అన్నాడు. రవితేజ మళ్ళీ ఈ యిద్దరూ ఎక్కడ ఒకటైపోతారోననీ మనసులో శంకించి "వినోద్‌గారూ, తార చాలామంచిది. కాబట్టే, తనకిష్టంలేకున్నా మీ యిష్టాన్ని గౌరవించింది. ఈ ఫీల్డుకొచ్చింది. ఈమె చాలా గొప్పది. మీకోసం సినిమాల్లోకి వచ్చింది. పాపం! ఈమెని మీరు చిరకాలం మన్నించాలి. గౌరవించాలి. మాటఅనకూడదు" అన్నాడు. తర్వాత తారతో "మనం కాస్సేపు రిహార్సల్స్ చేసుకుని వద్దామా పైకెళ్ళి..." అడిగాడు. తార "సరే పదండి... మరి మనం ఆఫీసుకు ఎన్నిగంటలకల్లా వెళ్ళాలి... అందరూ ఎదురు చూస్తుండరా" అంటూ అడిగింది.

"డైరెక్టర్ వచ్చేవరకూ అందరూ ఎదురు చూడాల్సిందే. కానీ, అందరికోసం డైరెక్టరు పరుగులు, ఉరుకులు తీస్తూ వెళ్ళడు. నేను ఎప్పుడు వెళ్ళాలనుకుంటే అప్పుడు టైమయినట్లు, అంతేకానీ, ఓ టైమంటూ నాకు ఆఫీసుకు ఉండదు. ముందు ఇక్కడ నీ పని పూర్తయ్యాకా అప్పుడు అక్కడ పని. అంతే... పద రిహార్సల్ వేసుకుందా... " అనీ, "వినోద్‌గారూ... ఓ గంటలో కిందికి వస్తాం" అంటూ నడిచాడు. "తార ఇకమీది... మీ యిష్టం. మీ చేతుల్లో పెట్టాను" అంటూంటే రవితేజ ముసిముసిగా నవ్వుకుంటూ పైకి వెళ్ళాడు. ఓ రెండు గంటల తర్వాత బయటకి వచ్చి, రవితేజ, తార బయల్దేరారు. రవితేజ వస్తామని చెప్పాడు. కానీ తార చెప్పలేదు.

"తారకి కొత్తకదా ఆఫీసు అదీ... నేను రానా తోడుగా?" అంటూ అడిగాడు వినోద్! తార అంది ఆలోచించుకుని "రండి..."అని. రవితేజ గుర్రుగా తారని చూస్తూ మళ్ళీ నవ్వి, "నీకూడా నేనున్నానుకదా. యింక ఆయనెందుకు? కొన్నాళ్ళు పోనీ, నేనే చెప్తాను ఆయన ఎప్పుడు వస్తే బావుంటుందో" అంటూంటే, వినోద్‌కి తిక్కపుట్టింది.

“అదేమిటీ, నేను రాకుండా.. నేను ఆమె భర్తనేకదా...” ఆశ్చర్యపోతూ అడిగాడు.

“అవునండీ... ఈమె ప్రస్తుతం ‘కుమారి’ కదా అందరి దృష్టిలో...”

“నేను వుడ్‌బీనే కదా!”

“అందుకే, ఈసారికి వద్దు... నేను చెప్తాను. అప్పుడు మీరు వద్దురుగాని...”

“మొదట్లో మీరిలా అనలేదు... ఆమె ఒక్కరే రావటం, చూసినవాళ్ళకి మావాళ్ళందరికీ ఏం బావుంటుంది చెప్పండి? నేనూ ఉంటేనే నయం! ఆమె షూటింగ్‌లకు పోతే, నేను ఇంట్లో గోళ్ళుగిల్లుకుంటూ కూర్చోవటం, ఆమెరాకకు ఎదురుచూడటం లాంటివి చేస్తూంటే ఏం బావుంటుంది? తన కూడా ఉంటే ఆ దారి వేరు...!” కాస్త గట్టిగానే అన్నాడు. పైగా “మీరు మొదట్లోనే నాకిదేం చెప్పలేదు. కుమారి, తారాశ్రీ, వంటరిగానే రావాలి. నేను ఇంట్లోనే పడుండాలి అంటూ” అన్నాడు వినోద్ కోపంగా.

“ఈ భర్తలతో ఉన్న గోలే ఇది! దింపే వరకూ కాళ్ళుపట్టుకుంటారు. తీరా, దిగాకా ఇక ఆ నిర్మాతవో, డైరెక్టరువో కాళ్ళు పుచ్చుకు లాగేస్తుంటారు. తల్లులు వెనకాలుంటేనే నయం... మాకే తల నొప్పులూ ఉండవు... సరే, మరో కారులో వెనకే రండి మీరు కూడా.. మీరేనా, మీ పనిపిల్లా వస్తుందా?” వెటకారంగా అంటూ వచ్చి కారెక్కాడు రవితేజ.

తారకూడా వచ్చి కారెక్కింది! ఎందుకో తారకి బాధనపించింది రవితేజ తన భర్తనలా ఇన్సెల్టింగా మాట్లాడ్డం వల్ల. అందుకే ముఖం ముడుచుకుని కూర్చుంది. అదిచూసీ మనోజ్ “మేడమ్ మీరేం ఫీలయిపోకండి” మన రవితేజసార్ పనిలోకి దిగారంటే అలాగే టెన్షన్‌గా ఉంటూ అందరీ్నీ అలా కేకలువేస్తూనే ఉంటారు. మనమే కాస్త అడ్జస్ట్ అయిపోవాలి!” అన్నాడు.

తార ఏం మాట్లాడలేదు. రవితేజా ఏమీ అనలేదు. కారు ముందుకు సాగిపోయింది.

* * *

ఆఫీసు రానేవచ్చింది. ఇద్దరూ దిగారు. లోపలికి నడిచారు. అప్పటికే అక్కడికి బైకుమీద స్పీడుగా వచ్చి చేరుకున్నాడు వినోద్. ఎవరూ అతను అతన్ని రమ్మనకున్నా, గుర్తించకున్నా ఎవరూ, ఎవరు కావాలి, మీరెవరూ, అనయినా అగడకున్నా విష్ చేయకున్నా అతనూ వాళ్ళతోపాఅ లోపలికి వచ్చాడు. ఆఫీసు అంతా బిలబిలలాడుతోంది. రవితేజకి అందరూ వంగి వంగి నమస్కారాలు చేస్తున్నారు. అందరికీ, అతను తారని “మన కొత్త హీరోయిన్ ఈమె...” అంటూ పరిచయం చేస్తున్నాడు. తారకి అందరూ నమస్కారాలు, షేక్‌హ్యాండ్‌లూ ఇవ్వటం చేస్తున్నారు. హీరోలిద్దరూ అక్కడే స్ప్రింగ్ చైర్స్‌లో దర్జాగా

కూర్చుని ఉన్నారు. రవితేజ వచ్చినా లేచి నిలబడలేదు. రవితేజ అక్కడ వారిపక్కనున్న మరో చైర్లో కూర్చుంటూ "ఈమె తార.... మన సినిమాకి కొత్త హీరోయిన్. మీ ఇద్దరికీ ఈ సినిమాలో ఈమే హీరోయిన్. ఒకరికి భార్యగా, ఒకరికి లవర్‌గా నటిస్తుంది అన్నాడు." అది అందరూ  విన్నారు. వినోద్ కూడా విన్నాడు. భార్య పొజిషన్ అతనిని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది! హీరోలిద్దరూ మరో చైర్ లాగి "ఆమెకి ఇద్దరా?" కదా, మన టైటిల్! అందుకే మా యిద్దరి మధ్యలో కూర్చో తారా... అన్నారు. అమిత్, అచ్యుత్ హీరోలు! అందరూ సరదాగా నవ్వుకున్నారు. వినోద్ చూస్తున్నాడు. తనూ అదే టైములోనే అందరికీ తెలిస్తే, తెలిసేలా ఉంటే బావుంటుందనీ, అతని ఆశ. మొత్తం స్టాఫంతా అక్కడే కలిసారు కాబట్టి. ఈ టీమ్ అందరికీ తను తార మనిషిననీ తెలిస్తే బావుంటుంది. తనకీ మర్యాదా, గౌరవం ఉంటాయి. పైగా స్వేచ్ఛగానూ ఉంటుంది. అనీ ఆలచించుకునీ "తారా... తారా..." అంటూ పిలిచాడు. ఆమె పలకలేదు. బిజీగా వుంది. డైరెక్టర్ ఏదో ఆ ముగ్గురితోనూ డిస్కస్ చేస్తున్నాడు. వాళ్ళు వింటున్నారు. అందుకే తార తను పిలుస్తున్నా పలకలేదు. ఆఫీసునిండా జనం. కిటకిటలాడిపోతోంది. ఎవరి మాటలు వారివి, ఎవరి పనులు వారివి. ఇలా వుంది అక్కడి వాతావరణం. హీరోలిద్దరూ తారని కళ్ళార్పకుండా చూసారు. వినోద్‌కూడా చూసాడు. తన భార్యని చూసీ అందరూ ముగ్ధులవుతూంటే తను ఎంతో గర్వపడ్డాడు. ఎవరో వచ్చి, అతను అలాగే నిల్చుని ఉండటం, తారావ్వైపే చూస్తూండటం చూసీ "ఏం కావాలి సార్? మీరూ ఓ ఆర్టిస్టా... సార్‌తో పనుండీ వచ్చారా... " అంటూ అడిగాడు. వినోద్. "కాదు, కాస్త ఆమెని పిలుస్తారా" అంటూ అడిగాడు. అదివినీ, అతను ఆమెవైపు చూస్తూ "అమ్మో ఆవిడా... ఆవిడ ఈ సినిమా హీరోయిన్‌బాబూ, నువ్వెవరో పిలుస్తున్నావనీ పిలవాలా? ఇంకా నయం! నన్ను తిడతారు మేడమ్! అంటూంటే "పోవయ్యా, వెళ్ళి పిలు" అంటూ అరిచాడు వినోద్. ఆ అరుపుకి ఇతను పిలవక్కర్లేకుండానే వాళ్ళే ఇటు చూశారు. తార ఏమిటి అన్నట్లు సైగ చేసింది. రవితేజకి కోపం వచ్చింది. అయినా, "ఆయన మిష్టర్ వినోద్, తారని కట్టుకోబోయేది ముందు రోజుల్లో ఆయనే...! వుడ్‌బీ! వెనకే వద్దన్నా వినకుండా డిస్టర్బ్ చేయటానికి మనందరి మూడ్ పాడుచేయటానికీ వచ్చాడు. అసలు ఒక్క సినిమా అయినా ఆయన ఈవిడగారిని చెయ్యనిస్తాడో లేదో" అంటూ పరిచయం చేస్తున్నా, కసిగా కక్షగా పరిహాసం చేస్తూ మరీ అందరికీ చెప్పాడు. అందరూ అతనిని గౌరవించలేదు, నమస్కరించలేదు. సరికదా ఘొల్లుమని నవ్వారు. తార తలదించుకుంది. పాపం ఆమెకీ బాధనిపించింది. అందరూ భర్తనలా ఇన్‌సల్ట్ చేస్తున్నట్లుగా మాట్లాడుతోంటే. కళ్ళనీళ్ళు గిర్రుమని తిరిగాయి ఆమెకి. గబుక్కున అక్కడి నుంచి లేచి వచ్చేయబోయింది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 33

***జరిగిన కథ: రిహార్సల్స్ అయిన తర్వాత రవితేజా, తారా ఆఫీసుకి బయల్దేరతారు. తారకు కొత్త కదా నేనూ వస్తానంటాడు వినోద్. వినోద్‌ను ముందు వద్దని వారిస్తాడు. వినోద్ కోపాన్నిచూసి, చివరికి విడిగా రమ్మంటాడు రవితేజ. ఆఫీసులో వినోద్‌ను ఇన్సల్ట్‌చేస్తాడు రవితేజ. దాంతో తారకు బాధగా అనిపించి అక్కడి నుంచి లేచి వచ్చేయబోతుంది. ఆ తర్వాత...***

"కూర్చో తారా అలా వెళ్ళటం బావుండదు" అన్నాడు అచ్యుత్. ఈ సినిమా ఫీల్డులోకి వచ్చాకా బంధువులూ, బంధువర్గాలూ, సెంటిమెంట్స్ ఇవన్నీ కొంత వదులుకోవాలి. మనం ఎక్కడ పనిచేస్తూంటే అదే మన యిల్లు. మనం ఎవరితో కలిసి తిరుగుతూంటే వాళ్ళే మన వాళ్ళు. దట్సాల్. ఇప్పుడు నీ కుటుంబం ఇది మనమంతా ఓ కుటుంబ సభ్యులం. అందరం కలిసి కష్టపడీ పని చేస్తేనే కానీ బొమ్మ బయటపడదు.... ఇక్కడ నో రిలేషన్స్ అవన్నీ ఇంటికెళ్ళాకే.. అలా అయితేనే నువ్వు మాతో పనిచెయ్యి. అంతేకానీ అతన్ని ఇలా డిస్టర్బ్ చెయ్యొద్దను" అన్నాడు అమిత్. అలా కాస్త గట్టిగానే అంటే తారకు వళ్ళు మండిరది. "నాకీ సినిమా వద్దు, గినిమా వద్దు. నేను అందరిచేతా ఇలా మాటలు పడతాను," అంటూ రివర్స్ తిరగీ వినోద్ దగ్గరకు పరుగెత్తుకొచ్చేసింది. రవితేజ ఆశ్చర్యపోయాడు. "అమిత్, తార కొత్తమ్మాయి, అసలే భయం, బెరుకూ, అయిష్టతా, కొత్త! అలాంటిది ఇలా బెదిరించేస్తే ఎలా? మెల్లగా చెప్పాలి." అంటే నచ్చచెప్పి అతనికి, వినోద్ దగ్గరకు వచ్చాడు. చూసావా ఏం జరిగిందో! అందుకే వద్దన్నాను వెనకే! కాస్త మాతో అలవాటయితేనే కదా కలిసిపోయి నటించగలిగేది. నేను ఇన్ని రోజులూ రిహార్శల్స్ ఇచ్చినా ఏం లాభం?" అంటూ తారని చూసాడు. ఆమె భయంతో పాపం వినోద్‌ను కరచుకుపోయింది.

వినోద్ ఆశ్చర్యపోయాడు జరిగిన దానికి! అంతకన్నా ఎక్కువగా షాక్ తిన్నాడు. ఆమె తిరుగుబాటు చూసి! గొంతులో పచ్చి వెలక్కాయ ఇరుక్కుపోయినట్లుగా ఫీలయి, నోటమాట పెగల్లేదు. ఈలోగా తారే అంది "మనం పోదాం పద వినోద్... నాకీ సినిమాగోల వద్దు. వాళ్ళ డబ్బు వాళ్ళకు పడెయ్యి. మనుకున్నది మనకి చాలు. వీళ్ళతో నేను ఈ బాధలు పడలేను. పద పోదాం" అంది ఏడుస్తూ. డబ్బుమాట తార ఎత్తగానే వినోద్ నోరు మరింత పడిపోయింది. "అమ్మో ఎనిమిది లక్షలూ తిరిగి ఇచ్చేయాలా? పైగా ఇంకో ఏడు లక్షలు వస్తాయి. అదీకాక, తారమీద నేను పెట్టుకున్న ఆశలు, ఆశయాలు ఏమైపోవాలి? నా జీవితలక్ష్యం ఏం కావాలి? నా జీవితాశమయం తార ఓ పెద్ద స్టార్ అవ్వాలని! అది అనుకోకుండా కలిసివస్తే ఇప్పుడు వదులుకోటమా! నెవ్వర్! అది కల్ల! ఆమె తారగా

మిగిలిపోవాలి అంతే! అందుకే కదా మావాళ్ళందరీన్ని వదులుకున్నది." అని అనుకుని తార కళ్ళు తుడుస్తూ, "అమిత్ అన్నది నిజం, ఇప్పుడు ఇదే నీ యిల్లు! వీళ్ళందరే నీ వాళ్ళు. ఇంటికొచ్చాకే నేను నీ భర్తని. అంతే! వాళ్ళకి కోపరేట్ చెయ్యి..." అంటూ ఆమెనీ హెచ్చిరించి, "సారీ సార్, నేనే మిమ్మల్నీ, మీ మాటల్నీ అర్థంచేసుకోలేదు. నాకూ తనకీ ఈ ఫీల్డుకొత్త. కనీసం మీ అందరితో ఇలా కలిసిమెలిసి ఉండాలనికూడా మాకు తెలీదు. అందుకే నేను పిలిచాను. ఆమె అలా మాట్లాడిరది. ఇద్దరి తరపునా సారీ చెప్తున్నాను." అన్నాడు రవితేజ వినోద్ భుజం తడుతూ, "వెరీగుడ్, ఆశలో ఆశయాలో ఉండటమే కాదు, అవి నెరవేరటానికి కావల్సిన అవగాహనా ఉండాలి మరి. అది నీకుంది. ఇంకే తార సూపర్‌స్టార్ అయిపోయినట్లే మీరెళ్ళిరండి వినోద్. ఆమె సంగతి మేము చూసుకుంటాము ఏలోటూ రాకుండా డోంట్ వర్రీ" అన్నాడు రవితేజ. వినోద్ తారతో, "ఏం బయంలేదు" అంటూంటే తార కోపంగా చూసింది. మనసులో "అటూ వారినీ ఇటువారినీ దూరంచేసింది కాక డబ్బు ఆశతో నన్నో స్టార్‌ని చేసి ఇంకా డబ్బూ ఖ్యాతీ సంపాదించుకోవాలనే తపనతో, ఆశతో, ఆశయం పేరు చెప్పీ నీ "ఆశల వలయం"లో పకడ్బందీగా చిక్కుకునేలా చేస్తావా? నీకు పుట్టగతులుండవు" అంటూ మనసులో అక్కసుగా, కసిగా తిట్టుకుంది. అయినా ఆమె చూపుకీ, కోపానికటి అతనేం కరగలేదు. ఇంకాస్త ఏం మాటలు కలిసిని మొదటికే మోసం తెచ్చేలా ఉందనుకుంటూ వినోద్ వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. తారని, "రామ్మరా" అంటూ వెనక్కి తీసుకొస్తూ, "పకడ్బందీగానే అతను అగ్రిమెంటు చేయంచాడు. నీవు ఇంక వెనక్కి తిరిగిపోలేనట్లుగా, అతనిలో అంత సాడిజం ఉన్నప్పుడు నీవేం అతనిమీద జాలిపడతావు" అంటూంటే. "అవును తారా, డైరెక్టర్‌గారు చెప్పింది అక్షరాలా నిజం! అలాగే చెయ్యి బాగుపడతావు. రా.... వచ్చి ఇలా కూర్చో" అంటూ అచ్యుత్ అంటూంటే కోల్‌డ్రింక్స్ వచ్చాయి. అందరికీ. ప్రొడక్షన్ మేనేజర్ ఆర్డర్ చేసాడు. క్షణాల్లో కోక్స్ వచ్చాయి అందరి ముందుకు. బాయ్ అందరికీ ఇచ్చాడు. తార తీసుకోలేదు. అమిత్ అందుకుని, ఆమెకిస్తూ "మూడ్‌లోకి వచ్చేయ్యాలి. కమాన్..." అన్నాడు. ఆమె తీసుకుంది.

అది చూసి అచ్యుత్ "మేమెవరేం చెప్పినా అది నీమంచి కోసమే తారా! నీవు కాస్త అర్థంచేసుకోవాలి. కావాలంటే నీకు తోడుగా ఓ కుర్ర పనివాడిని తెచ్చుకో!" అన్నాడు.

తర్వాత తార, ఇంకేం: ట్రబుల్ పెట్టలేదు ఎవరినీ, నిర్మాత, ఆంజనేయులు, కెమేరామెన్ కూడా వచ్చారు. అందరూ కలిసి కథాచర్చలు, షూటింగ్ ప్లాన్స్ గురించీ అంతా వివరంగా చర్చించుకున్నారు. అంతా వింటూ కూర్చుంది తార. ఆ తర్వాత ఎక్కడివారు అక్కడికి, తమ తమ పనులమీద బయలుదేరి వెళ్ళిపోయారు!

"వైజాగ్‌లో షూటింగ్ అనీ డిసైడ్ అయిపోయిందికదా. ఈ నాలుగురోజులూ కాస్త మాతో కలిసి ఉంటూండు. ఆఫీసుకు వస్తూండు. నీకు కొత్తదనం పోయి, మా అందిరితో యింకా మాగా ఫ్రీగా తిరగగలుగుతావు!" అన్నాడు రవితేజ.

తారని కారులో ఇంటికి పంపించేసాడు రవితేజ. తార వెళ్ళగానే ఆంజనేయులతో రవితేజ అన్నాడు. "తారపక్కన రెండో స్నేహితురాలిగా మరో అమ్మాయి మిగిలి ఉందికదా, ఆ అమ్మాయిని కూడా సెలెక్ట్ చేసేసాను. ఇక ఈ రోజుతో ఆర్టిస్టుల సెలక్షన్లు అన్నీ పూర్తయినట్లే అన్నాడు" రవితేజ.

ఆ తర్వాత కాస్సేపు ఫైనాన్స్ గురించీ ఇద్దరూ మాట్లాడుకునీ, బయలుదేరారు. ఎవరిపనిమీద వారు.

* * *

వినోద్ ఇంటికి వచ్చినా తార గురించిన ఆలోచనలతోనే ఉన్నాడు. "తను నిజంగా తప్పుచేసాడా? కక్కుర్తిపడ్డాడా డబ్బుకోసం? ఖ్యాతి పిచ్చి, పెళ్ళాం పెద్ద హీరోయిన్ అయిపోవాలని అనవసరంగా ఆశపడ్డాడా? అయినా ఆరోజు డ్యాన్స్ ప్రోగ్రామ్ ఇవ్వకున్నా అసలు ఈ గోల వచ్చి పడేది కాదేమో! అలా ఎందుకనుకోవాలి. ఆమె సాక్షాత్తు తార. ఆ భువి నుండి దివికి దిగివచ్చిన తార! అందుకే అదృష్టం అలా కలిసివచ్చి వుంటుంది. ఆమె నిజంగా అదృష్టవంతురాలు కాబట్టే నాలాంటి భర్త దొరికాడు. ఇదంతా నేను ఆమె కోసమేకదా చేస్తున్నది. తార నన్ను అనవసరంగా అపార్థం చేసుకున్నట్లుంది. కానీ తారే కాదు, అందరూ తిరగబడ్డారు నామీద ఈనాడు. రేపు వాళ్ళందరికీ బుద్ధి రాకుండా పోతుందా? చూద్దాం! యింకా తార రాలేదేం? అసలు వస్తుందా ఈపూట! రాదా? సినిమాగోల అంటే మాటలా? ఎన్నో సమస్యలు అంటాయి వాళ్ళకి. ఈ సినిమా పూర్తయిపోయి అతిత్వరలోనే అదేచోట మరో పది అవకాశాలు పుట్టుకొస్తాయి నూతన తారంటే క్రేజ్‌తో, నా తార అదృష్టవంతురాలు. రాగానే దిష్టి తీయించాలి. ఈమె గ్లామర్ క్వీన్ అవుతుంది అంటూ నా ముందే పొగిడేశారు. అంటూ, ఇలా తనలో తానే మాట్లాడేసుకుంటూ, అనందపడిపోతూంటే -

(ఇంకావుంది)

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 34

***జరిగిన కథ: అచ్యుత్, అమిత్‌లు తారకు నచ్చచెప్పారు. అమిత్ కాస్త గట్టిగా చెప్పడంతో తారకు కోపం వచ్చి సినిమా, గినిమా వద్దు వాళ్ళడబ్బు వాళ్ళకు పడెయ్యి వెళ్ళిపోదాం పద అంటూ వినోద్ దగ్గరకొచ్చేస్తుంది. డబ్బుమాట వినగానే వినోద్ నోరు మూత పడిపోంతుంది. మొదటికే మోసం వచ్చేట్టుంది అనుకుంటూ తారకు నచ్చచెప్పి వినోద్ వెనక్కితిరిగి వెళ్ళిపోతాడు. ఇంటికి వెళ్ళి డబ్బుకు కక్కుర్తిపడ్డానా, అయినా ఇదంతా ఆమెకోసమేకదా చేసేది అని ఆలోచించుకుంటూ, తనకి తాను నచ్చచెప్పుకుంటూ, తారవచ్చాక దిష్టితీయించాలి. ఇలా తనలో తానే మాట్లాడేసుకుంటుంటాడు. ఆ తర్వాత...***

ఇంటి ముందు కారాగింది. వినోద్ కంగారుగా రాణిని లేపాడు. "మొద్దునిద్రా నువ్వూను... అప్పుడే నిద్రా నీకు? అమ్మగారొచ్చారు. హారతి పళ్ళా, దిష్టినీళ్ళు కలుపుకుపళ్ళా, ఫో తొందరగా ఫో..." అంటూ హడావిడి చేసాడు. ఈలోగా తార గేటులోకి రాబోతోంటే "ఆగు, అక్కడే...." అంటూ అరిచాడు. తార ఆశ్చర్యపోతూ ఆగింది. ఆమెకి భయం వేసింది అతని అరుపులాంటి కేకకి. అందుకే, అలా చూస్తోంది. అతనివైపే... ఈలోగా రాణి వచ్చింది. హారతి ఇచ్చింది. దిష్టితీసింది. కాళ్ళుకడిగింది. "ఇంక లోపలికి నడవండమ్మా..." అంటూ ఆమె ఆ నీళ్ళ పళ్ళెంలో గేటు అవతలికి వెళ్ళి నీళ్ళు పారబోసి వెనక్కి తిరిగివచ్చింది. తారని వినోద్ భుజం చుట్టూ చెయ్యివేసి మరీ లోపలికి తీసుకొచ్చాడు. ఇదంతా బయటి నుంచి డ్రైవరు చూస్తూనే ఉన్నాడు. కారు ఎక్కేలోపు అతనికి వినోద్ అరుపు వినిపించింది. అందుకే భయం వేసి "ఏం జరుగుతుందో" అనుకుంటూ అక్కడే నిలబడిపోయాడు. తీరా జరిగింది చూసాకా ఆశ్చర్యపోయాడు. "ఇంకా షూటింగ్ లోకేషన్ వెళ్ళలేదు, ఇంతవరకూ.. యాక్టింగే లేదు, అయినా అప్పుడే ఇంత హంగామానా... బావుంది నాయనా నీ వరస... మరీ ఇంతి పిచ్చి ఆశ పనికిరాదు" అనుకుంటూ అతను కారెక్కి స్టార్ట్ చేసాడు. రాణి పళ్ళాలు లోపలపెట్టి వెళ్ళి గేటువేసి వచ్చింది. తార వినోద్‌ని అడగలేదు కానీ వినోద్ తారని అడిగాడు "భోంచేసి వచ్చావా? ఇక్కడ చేస్తావా?' అంటూ. "నేనక్కడ చేసి వచ్చాను. అలసటగా ఉంది. నిద్రవస్తోంది. వెళ్ళి పడుకుంటాను. రేపటినుంచి రెగ్యులర్‌గా ఈ నాలుగురోజులూ ఆఫీస్‌కి వెళ్ళాలిట." అంటూ తనగదివైపుకి వెళ్ళిపోయింది.

ఆమె మాట ముద్దగా వస్తోంది. వినోద్‌కి ఓసారి అనుభవం అయిందీ, ఉందీ కాబట్టి ఆమె పరిస్థితి ఇప్పుడు త్వరగానే అర్థం అయ్యింది. "ఇది మొండిగా చేసి ఉంటుంది. లేదా, పార్టీ అయిందో చివరిలో... ఒకందుకు ఇదీ మంచిదే. టైర్డ్‌నెస్ తెలియదు. రవితేజగార్నన్నట్లు - అలసిపోయిన మాకు ఓపెగ్ అవసరం అవుతుంది అది వుంటేనే కానీ టైర్డ్‌నెస్ తగ్గదు. తిరిగి మళ్ళీ మర్నాడు మేము డ్యూటీ చెయ్యాలికదా!" అన్నాడు. అదీ

నిజమే అనుకున్నాడు మనసులో." అయ్యా, అమ్మగారు తినివచ్చారట... మీరు తిందురుగాని రండి. లేదంటే నిద్రపట్టదు. ఆకలితో మీరు వచ్చినప్పటి నుంచీ టిఫిన్ కూడా చెయ్యనేలేదు. పెట్టినా వద్దన్నారు. కనీసం భోజనం అయినా చెయ్యమంటూ ఇందాకే అడిగాను. అదీ వద్దన్నారు. "తార రానీ, ఇద్దరం కలిసి తింటాం అంటూ. మరి ఇప్పుడు అమ్మగారు తిన్నన్నారుకదా! మీరయినావచ్చి తినండి" అంటూ జాలిగా అడిగింది రాణి. అతని పరిస్థితి ఆకలీ, నీరసం, ఆదుర్దాతనం, ఆమె అతన్ని అడగక నిర్లక్ష్యంగా వెళ్ళిపోవటం ఇవన్నీ చూసి, ఆమెకీ వయసొచ్చింది కదా! మంచీ చెడులు రెండూ తెలుస్తున్నాయి. రాణి మాటలు వినీ నవ్వి, "నాకు ఆకలిగా లేదే! నువ్వు వెళ్ళి పడుకో! ఆఁ అన్నట్లు ఇందాకే నిన్ను తినేయమన్నాను తిన్నావా?" అంటూ అడిగాడు వినోద్. రాణిం ఏం మాట్లాడలేదు. తలొంచుకునీ నిలబడిరది. "తినలేదు కదూ... వెర్రిపిల్లా.. ఆకలిగానే పడుకున్నావా? వెళ్ళి కడుపునిండా భోంచేసి మరీ పడుకో.... ఆకలేస్తే నిద్ర ఎలా వస్తుంది చెప్పు... వెళ్ళి తినుపో" అన్నాడు.

"మరి మీరో?

"వద్దన్నాను కదా... ఓ పనిచెయ్యి! ఓ గ్లాసుడు పాలు పట్టుకొచ్చి యివ్వు... అవి తాగి పడుకుంటా!" అన్నాడు. రాణి తెచ్చిచ్చింది ఓ పదినిమిషాల్లో. తర్వాత అవి తాగేసి గ్లాసు అందించాడు వినోద్. రాణి వెళ్ళి, భోంచేసి, లైట్లార్పి పడుకుంది.

* * *

గీత యింటికి - కుమార్. తల్లి శాంతమ్మా, తండ్రి కాంతారావు ముగ్గురూ వచ్చారు. "రండి అన్నయ్యగారూ, రండి వదినగారూ, రా బాబూ కుమార్" అంటూ నవ్వుతూ ఆహ్వానించింది. వాళ్ళు వచ్చి కూర్చున్నారు.

"ఏది రాధ రాలేదా?" అంటూ అడిగింది జానకమ్మ. "వచ్చింది. వెనకనుంచీ వాళ్ళ వదిన ఉన్న గదిలోకి వెళ్ళింది. అక్కడ గీత ఎలా తయారయ్యిందో చూసెయ్యాలనీ దాని ఆరాటం" శాంతమ్మ చెప్పింది. "చిన్నపిల్లకదా, సరదా..." అంటూ నవ్వి మీరు కూర్చోండి. నేను వెళ్ళి గీతని తీసుకొస్తాను. సమయానికి దాని ఫ్రెండు తారయినా దానికి సాయంగా లదు." అంటూ లోపలికెళ్ళింది. మరి కాసేపట్లో, రాధ, గీత, జానకమ్మ ముగ్గురూ ఇతతలకొచ్చారు. గీత వచ్చి కూర్చుంది. రాధా వచ్చి గీత పక్కనే కూర్చుంది. "గీత చీరకట్టుకుంటే ఎంత అందంగా ఉందో, చీరా, వాలుజడా, పూలూ, ఇవే ఆడదానికి అందాలు. ఏమ్మా, గీతా పెళ్ళయ్యాకా కూడా ఇలాగే చీరలే కట్టుకోకూడదూ, మావాడికి ఇలాగే సరదా ఇష్టం! ఆ డస్సులు ప్యాంట్లు నాకూ నచ్చటంలేదమ్మా! కనీసం పెళ్ళయినప్పటి నుంచయినా గీతని చక్కగా చీరలే కట్టుకోమనమ్మా అంటూ ఒకటే గోల యింట్లో దానికి తగ్గట్లు బంగారు బొమ్మలా నగలతో అలంకరించుకుని మరీ అప్సరసలా ఉన్నావు. నలుపురంగయితేనేం కొట్టొచ్చినంత కళ నీ ముఖాన్నే ఉంది. అందుకే, మా వాడు ఆరోజు

చూపించగానే మేం ముగ్గురం సరే అనేశాం... ఆడపడుచూ నీకు అర్ధమొగుడులాంటిదే కదా. దానికీ నీవు బాగా నచ్చేసావు.'' అంటూ కోడలిని చూసుకుంటున్న ఆనందంలో శాంతమ్మ ఏకధాటిగా మాట్లాడేస్తూ, తమ మనసులోని మాటలూ, కోరికలూ, తమ యింటి కోడలు తామంతా ఎలా ఉండాలనుకుంటున్నదీ ఏకరువు పెట్టింది. ఈలోగా ట్రేలో కాఫీ కప్పులతో జానకమ్మ రానే వచ్చింది.

గీత అవి అందుకునీ తల్లి చేతుల్లోంచి అందరికీ యిచ్చింది. కుమార్‌కి కూడా యిస్తూంటే ''ఏమంటావోయ్ మా అమ్మ మాటలకు?'' అంటూ కాఫీ అందుకుంటూ అడిగాడు. ''నా నిర్ణయం కూడా అదే! కానీ, ముందే ఎందుకు చెప్పాలీ, ఆచరించి చూపించుదంలే, అనీ ఆ ప్రస్తావన ఎప్పుడూ మీ దగ్గర ఎత్తలేదు. తారలాగే నేనూ పెళ్ళయినప్పటినుంచీ శారీసే కట్టుకుందాం అనీ నిర్ణయించుకునీ, ఈ డ్రెస్సులబదులు, చాలా రోజుల నుంచి చీరలే కొనుక్కుంటూ, ఒక్కొక్కటే అమర్చుకుంటున్నాను. అందుకే ఈలోగా వీటిని రుబ్బేస్తున్నాను. ఎందుకంటే ఆ తర్వాత, వీటి అవసరం ఉండదుగా!'' అంటూంటే ''నాకు తగ్గకోడలే నా కోడలు. చాలా సంతోషమమ్మా'' అంది శాంతమ్మ మురిసిపోతూ. అందరి కాఫీలు పూర్తయ్యాయి. జానకమ్మ అడిగింది కాంతారావుని. ''అన్నయ్యగారూ, ఊరెళ్ళిన పనులన్నీ ముగించుకొచ్చినట్లేనా?'' అంటూ, దానికి ఆయన చిన్నగా నవ్వి, ''ఆఁ అన్నీ అయ్యాయమ్మా... మా యింటికి గీత కోడలిగా ఏ శుభసందర్భాన కుదిరిందో ఏమోకానీ వెళ్ళిన పనులన్నీ చకచకా అయిపోయాయి. రావలసినదానికంటే, ఆశించినదానికంటే ఎక్కువగానే వచ్చాయి ఇల్లూ, పొలాలూ అమ్మితే. అంతా బ్యాంకు చేసాము. వాడి సంపాదనా, నా సంపాదనా ఉంది. అదిచాలు మనకి ఇకపోతే పెళ్ళివిషయం అంటూ భార్యవంక చూసాడు కాంతారావు.'

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 35

***జరిగిన కథ: ఆఫీసు నుంచి వచ్చిన తారకు దిష్టి తీయిస్తాడు వినోద్. తను భోంచేసి వచ్చానని, అలసటగా ఉంది నిద్రపోతానంటూ తనగదిలోకి వెళ్ళిపోతుంది తార. గీత యింటికి కుమార్ తల్లిదండ్రులు వ్తారు. కుమార్ తల్లి శాంతమ్మ గీతకు డ్రస్సులు వేసుకున్నా చీరలే కట్టుకోమని, అలాగే మా అబ్బాయికీ ఇష్టమని చెప్తుంది. గీత పెళ్ళయిన తర్వాత నుంచి అలాగే చేస్తానంటుంది. పెళ్ళి విషయం మాట్లాడేందుకు కాంతారావు శాంతమ్మవైపు చూస్తాడు. ఆ తర్వాత...***

శాంతమ్మను పెళ్ళివిషయం నువ్వు చెప్తావా, నన్ను చెప్పమంటావా అన్నట్లుగా చూస్తాడు కాంతారావు. ఆమె మీరే చెప్పండి. మీరు చెప్తే బావుంటుంది అన్నట్లుగా సౌంజ్ఞ చేసింది. ఆయన నవ్వుతూ " అమ్మా చెల్లాయ్! ఇప్పుడు ఇరువైపులా మగదిక్కుగా నేనే పిల్లల పెళ్ళి విషయం చూడాలి. చూసుకోవాలి కాబట్టి రెండు రకాలుగా మనకి ముహూర్తాలు నిర్ణయించుకు వచ్చాను." అంటూ ఆగి జేబులోంచి ఒక పేపర్ తీసి చెప్పాడు అది చూస్తూ. "రాబోయేవి మూఢాలట! అటుతర్వాత పిల్లలిద్దరి జాతకం నక్షత్రం ప్రకారం ముహూర్తాలు నిర్ణయిస్తే సుమారు నాలుగు నెలల తర్వాత కానీ వాళ్ళకి సరిపడిన ముహూర్తం కుదరలేదు. అది చాలా దూరమైందనుకుంటే, మరొకటి దగ్గరలోనే, అతి దగ్గరలోనే, ఓ వారంలోనే ఉంది ముహూర్తం. మరి, మనం అందరం ఎలా కావాలనుకుంటే ఏది కావాలనుకుంటే అది నిర్ణయించుకుందాం. ఏమంటావు?" అంటూ అడిగాడు జానకమ్మని. జానకమ్మ తెలివిగా వదినగారూ, మీరేం ఆలోచించారు, మీరు ఇద్దరూ ఏదనుకుంటే అదే నాకూ సమ్మతం..." అంది. "వదినా... ఇప్పటికే మనం చాలా ఆలస్యం చేసాం, వాళ్ళ పెళ్ళివిషయంలో, ప్రేమించుకున్నారన్నది తెలిసి కూడా... ఇంకా జాప్యం చేయటం, మనం టెన్షన్ పడటం, వాళ్ళని ఇబ్బంది పెట్టడం ఎందుకు చెప్పండి. ఎలాగూ, మనం పెళ్ళి సింపుల్‌గానే చేద్దాం అనుకుంటున్నాను కదా! ఏమీ చెయ్యక్కర్లేదు. ఈ రోజుల్లో అన్నీ రెడీమేడ్‌లోనే దొరుకుతున్నాయి కాబట్టీ, ఈ వారంలోనే ముహూర్తం నిశ్చయించుకుందాం! అందుకే, నిన్న కుదుర్చుకునీ ముహూర్తం ఈ రోజే వచ్చేసాం. మా అందరికీ ?అదే యిష్టం. ఎలాగూ పెళ్ళికూతురు కాదనదు. ఆమెకీ పెళ్ళి వాయిదా వస్తే కోపం వస్తుందేమోగానీ, సాధ్యమైనంత తర్వరలో ముహూర్తం పెట్టేస్తూ పెళ్ళిజరిపించేస్తామంటే ఆనందమేకదా! అందుకే గీత అంగీకారం కుదిరినట్లే! ఇక నీ విషయం ఆడపిల్ల పెళ్ళి ఎప్పుడు అయి, గెంతుదామా, గట్టెక్కుదామా, ఊపిరి పీల్చుకుందామా అని నీకూ ఉంటుంది కాబట్టీ, నువ్వు ఈ మొదటి ముహూర్తానికే సరే అంటావని మా అందరి ఆశ, ఆరాటం, ఆలోచన!" అంది శాంతమ్మ విశదంగా చెప్తూ.

"నాకూ ఈ మొదటి ముహూర్తమే సమ్మతం. ఇదే కుదర్చండి ఇరువైపులా పెద్దగా చుట్టాలు లేరు కాబట్టి, మీరు ఎక్కడ, ఎలా అంటే అలాగే నాకూ యిష్టం!" అంది జానకమ్మ ఆనందపడిపోతూ. కూతురు అంతమంచి యింటికి కోడలు అవుతూందంటే ఆవిడకి కంటినిండా ఆనందభాష్పాలే నిండుకున్నాయి. "చూసారా వదినా మీ ఆనందభాష్పాలే చెప్తున్నాయి మీ పిల్ల పెళ్ళి నిర్ణయం.. అందుకే ఈ ముహూర్తానికే వెంకటేశ్వరుని కృపకోసం కళ్యాణం తిరుపతిలో ఏర్పాటుచేస్తున్నాం." అంతా ఈయన చూసుకుంటారు మీరేం కంగారు పడకండి! ఇరువైపులా నిలిచి ఈయనే చూస్తారు మీరు నిశ్చింతగా ఉండి, మీకు కావలసినవి కొనుకునే విషయంల చూసుకొండి చాలు. అవీ కావాలంటే మీ పిల్ల, మా అబ్బాయి చూస్తారు. మీరేం శ్రమపడకండి. ఇక మీ పిల్ల మా పిల్ల! ఏలోటూ ఏ కష్టం రానివ్వము. సరేనా?" అంటూంటే జానకమ్మ అమాంతం వచ్చి ఆ దంపతులిద్దరి కాళ్ళకూ నమస్కరించేంది. "భర్తలేని, తండ్రిలేని మా యిద్దరికీ మీరే దిక్కుగా ఆ దేవుడే ఈ సంబంధం కుదిర్చి ఉంటాడు" అంది. కళుసర్ళ తుడుచుకుంటూ తన చీరకొంగుతో, "ఎమర్రా, మీ ఇద్దరికీ మీ ఒప్పందం ఒప్పందమేనా?" అంటూ వెనక్కి తిరిగిచూస్తే ఏరీ, వాళ్ళు? అక్కడ లేరు...! రాధ అంది అప్పుడు. "వాళ్ళెప్పుడో దొడ్డివైపున్న జామచెట్టుకిందికి పరారయ్యారు. గువ్వపిట్టల్లా గుసగుసలాడుకుంటున్నారు." అంటూంటే, తండ్రి అడిగాడు నవ్వుతూ, "నీకెలా తెలుసు ఆ సంగతి?" అంటూ. "నేనూ వెనకాలే వెళ్తే, పో పొమ్మన్నారు... వచ్చేసా..." అంది బుంగమూతి పెట్టుకుని, "రేపు నీవయినా అంతేలే! నీకు కోపం వస్తుంది మధ్యలో పానకంలో పుడకలా ఎవరొచ్చినా!" అంది శాంతమ్మ నవ్వుతూ కూతుర్ని.

* * *

చెట్టుకింద గట్టుమీద కూర్చునీ జామకాయ కోసుకుని తింటూ మాట్లాడుకుంటున్నారు కుమార్. గీత.

"ఏయ్, ఈ పెళ్ళికి ముహూర్తం ఇంత త్వరగా ఎందుకు పెట్టించానో తెలుసా?"

"ఆఁ తెలుసు!" ఆమె రొమాంటిక్‌గా సమాధానం యిస్తుందని ఆశించాడు. కానీ, సరసంగా జవాబిచ్చింది.

"మూఢాలయ్యే వరకూ లేవని... అంతలో నన్ను మరొకరెవరయినా వల్లో వేసుకుని నీ నుంచి నన్ను దూరం చేసేస్తారనీ భయంతో...కదూ?" అంది.

"నీ తలకాయ, అదేంకాదు... ఆ రవితేజ మాటలు వినీ, నీవూ ఎక్కడ టెంప్ట్ అయిపోయి ఆ సినిమాల్లో చేరిపోతావోననే భయంతో, ఆ మూడు ముళ్ళూ వేసేస్తే ఇంక నా దారిలోనే ఉండిపోతావనీ... నాకు ముఖ్యంగా అదే భయం పట్టుకుంది" "నేనప్పుడే మాటిచ్చాగా!" "చ్చినా, ఆ సినిమా మోజు అన్నది ఇట్టే మనుషులను వశపర్చుకోగలదు!

వినోద్‌లా, తారలా! అందుకే నిజంగా నాకు ఆ ఆలోచనే భయం అనిపించింది. అమ్మా నాన్నలు రాగానే విషయం చెప్పి చర్చించాను, ఏమంటారో అనీ, అంతే వాళ్ళూ కంగారుపడీ ముహూర్తాలు వెంటవెంటనే నిర్ణయం చేసారు. ఏమాత్రం ఆలస్యం చేసినా గ్యారంటీగా నీ జీవితం పాడుచేసుకుంటావనీ మేమందరం గ్రహించాం."

"అంటే, నన్నూ నా మాటనీ నమ్మలేదా, అంతేకదా?" అది బుంగమూతి పెట్టి.

"ఏమో, అదంతా నాకు తెలీదు. నా జాగ్రత్త నాది. నా వస్తువు నాది. నావస్తువు నాకే సొంతం ఆఁ అంతే" అన్నాడు.

"అన్నయ్యా, అమ్మావాళ్ళు పిలుస్తున్నారు!" రాధ అంది.

"పద... " అంటూ నడిచాడు కుమార్. వెనకే గీతా వచ్చింది.

* * *

రవితేజ తార యింటికి వాచ్చాడు. తార ఆనందంగా ఎందుకు వచ్చ "రండిసార్, రండి... నేనే ఓ గంటలో బయలుదేరి వద్దామనుకుంటున్నా... ఇదిగో సామానంతా సర్దేసుకున్నాను." అంది నవ్వుతూ. దానికి అతను ఆమె భుజం తట్టి, "వెరీగుడ్... నీతో, మాట్లాడవలసిన ఓ పర్శనల్ పనుంది అందుకనే నేను వచ్చాను. పైకి పద." అన్నాడు ముందుగా తనే మెట్లు చొరవగా ఎక్కేస్తూ, వెనకగా తార వచ్చింది గదిలో కూర్చున్నాకా రవితేజ "ఓ వారంపాటు మీ ఆయన నీతో అక్కడ ఉండనీ... నీకు కొంత ఆసరాగా ఉంటుంది. అతనూ నొచ్చుకోడు. నీకూ ఇదే కదా మొదటిసారి కెమేరా ముందుకి రావటం, నేను బిజీగా వున్నా అతను నీకు తోడుగా ఉంటాడు. ఉండనీ, ఏమంటావు?" అన్నాడు. ఆమె సరే అంది విషయం రవితేజ వినోద్‌కి చెప్పాడు.

వినోద్, "ఆమె ఇదివరకటి తార కాదు. ఇప్పుడు ఓ తారాశ్రీ.. ఆమెకెలాంటి భయాలూ ఉండవు. మీరంతా వున్నారుగా తీసుకెళ్ళండి తీసుకురండి. నేను వస్తే లేనిపోని ప్రాబ్లమ్స్ వస్తాయి." అన్నాడు.

"మీరు రాకుంటేనే ప్రాబ్లమ్. ఎందుకంటే ఒకవేళ ఆమెకి అక్కడక్కడే వేరే వేరే సినిమాల నుంచి ఆఫర్స్, బుకింగ్స్ వచ్చాయంటే ఒక్కర్తే ఏం నిర్ణయం తీసుకోగలదు! అయినా ఆమె అలా డైరెక్టుగా మాట్లాడకూడదు. అంతా ఇంతా అని చెప్పకూడదు. అయినా ఆమెకి ఎవరో ఒకరు వెల్‌విషర్‌గా ఉండాలి. అందుకే రండి, " అన్నాడు.

వినోద్ తారకేసి చూసాడు. తారకూడా, రండీ... ఇలా నన్ను కొత్త ఫీల్డ్‌లోకి దింపీ అర్థాంతరంగా ముంచేస్తారా? ఇది మీకు న్యాయం ధర్మం కాదు" అంది జాలిగా, గోముగా, ముఖం పెట్టి.

"రండీ, పొండీ, అంటూ నన్ను అది పిలిచేది దానికి నేను బాగున్నప్పుడు, ముద్దొచ్చినప్పుడూ మాత్రమే! అందుకనే వెళ్తాను." అని మనసులో అనుకుని "సరే వస్తాను... మీకభ్యంతరం అవుతుందనీ భయపడే నేను రానా అని అడగలేదు. ఏదో మీదారిలో ఇప్పుడిప్పుడే పడ్తోంది. అవసరం అంటే నా చెయ్యిపెడదాం. లేదంటే అదే అలవాటు పడనీ, అని ఊరుకున్నా" అన్నాడు వినోద్.

వినోద్ బట్టలు సర్దాడు. తార రత్తాలుకి ఫోన్ చేసింది. నీవు వచ్చి రాణికి సాయంగా ఉండు, మేం రాగానే వెళ్లువుగాని అంటూ, రత్తాలు ఓ గంటలో వచ్చి వాలింది. రాణీకి, ఆమెకీ ఇల్లప్పగించి ముగ్గురూ బయల్దేరారు. కారు ఎక్కబోయేముందు వెనక్కి వచ్చి తార అంది "అమ్మావాళఉ్ళ బాగున్నారా?" అంటూ.

"ఆఁ బాగానే ఉన్నారు! మీరెళ్ళండి. బాగా చేసుకురండి. పదిబుకింగ్‌లతో తిరిగిరండి అంది రత్తాలు. కారు కదులుతూంటే రాణీ రత్తాలుకు తారా, వినోద్‌లు బై చెప్పారు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 36

***జరిగిన కథ: కుమార్ తల్లిదండ్రులు పెళ్ళికి ముహూర్తాలు పెట్టించుకొస్తారు. అందిరి ఆమోదం మేరకు వారం రోజుల్లోనే తిరుపతిలో పెళ్ళి జరిపేందుకు నిశ్చయించుకుంటారు. రవి తేజ, తార, వినోద్‌లు కలిసి వైజాగ్ షూటింగ్‌కోసం బయల్దేరతారు. వెళ్ళేముందు రాణికి తోడుగా రత్తాలును పిలిపిస్తుంది తార. బయల్దేరబోతూ తార వెనక్కివచ్చి తల్లిదండ్రుల క్షేమం అడిగి తెలుసుకుంటుంది. ఆ తర్వాత...***

గీత, కుమార్‌లిద్దరూ తార యింటికి వచ్చారు. వస్తూనే గీత ఆనందంగా "తారా తారా" అంటూ మేడమీది, గది వైపుకి వెళ్ళబోయింది. రత్తాలు "షూటింగనీ ఊరెళ్ళారు" అంది. "ఇద్దరూ వెళ్ళారా?" అడిగాడు కుమార్. "అవునండీ... ఇద్దరినీ రవితేజగారొచ్చి తీసుకెళ్ళారు. అమ్మగారికి కాస్త అలవాటు అయిందాకా ఉండీ, అయ్యగారు వచ్చేస్తానన్నారు. షూటింగ్ నెలరోజులట వైజాగ్‌లో. అందుకే అమ్మగారు అది పూర్తిచేసుకుని వస్తారు. అందాకా మా అమ్మని నాకు తోడుగా పిలిపించారు తారమ్మగారు. అయ్యగారు రాంగానే అమ్మ వెళ్ళిపోతుంది. తారమ్మగారి అమ్మగారింటికి" రాణి వివరంగా చెప్పింది. "అలాగా! అయితే

సరేలే. మేము వచ్చి వెళ్ళామని ఇద్దరికీ చెప్పు. వినోద్ రాగానే నాకు అర్జంటుగా ఫోన్ చెయ్యమనీ, నేను చెప్పాననీ మరీ చెప్పుడు, మర్చిపోకు!" అంటూ శుభలేఖలమీద పేర్లురాసి ఇద్దరిదీ చెరొకటీ ఇచ్చారు. ఇద్దరితరపునా. అది చూస్తూ రత్తాలు అడిగింది. "మెళ్ళమ్మా" అంటూ నవ్వుతూ, "అవును!" గీత చెప్పింది. "అయ్యో, సమయానికీ ఇద్దరో లేరే..." అంది రత్తాలు. "ఏం చేద్దాం, ఈ రోజుల్లో ఈదీఎవరిపనులు వారివి. తార పెద్దలనీ, వినోద్ పెద్దలనీ పిలిచాం. పెళ్ళి తిరుపతిలోకదా! అందుకే రాలేము అని ఇక్కడే చెప్పేసారు. ఇక వీళ్ళు పలాగూ రారు. అసలే తారకి షూటి,గ్ కొత్త. అందుకే వినోద్ కూడా ఉండిఉంటాడు. సరే. మేం వెళ్ళొస్తాం. వినోద్ రాగానే కార్డుయిచ్చి విషయం చెప్పు. మేయిద్దరం కలిసివచ్చామనీ, పిలిచామనీ, వాళ్ళు లేనందుకు బాధపడ్డామని గూడా చెప్పు..."' అంటూ మారు మాట్లాడకుండా వెనక్కి తిరిగాడు కుమార్. గీతా ఇంక చేసేది లేక అతన్ని అనుసరించింది. ఇద్దరికీ ఆ యిద్దరూ క్లోజ్ ఫ్రెండ్స్. వారిద్దరూ కూడా తోడుగా, పెళ్ళిసరయంలో ఆసరాగా ఉండకపోయే సరికీ ఇద్దరూ బాధపడ్డారు. ముఖాలు చిన్నబోయి, పైకి ఎవరూ ఏదీ తేలలేదు. కామ్‌గా వెళ్ళారు తారయింటి నుంచి బయటికి పాపం!

* * *

వైజాగ్‌లో షూటింగ్ జరుగుతోంది. తార బాగా యాక్టింగ్ చేస్తోంది. ఒకటి రెండు టేకుల్లోనే షాట్స్ అన్నింటినీ చేస్తోంది. అందరూ హ్యాపీగా ఉన్నారు. అసలు కొత్తమ్మాయిలాగానే లేదు. ఎంతో ఎక్సపీరియన్స్ ఉన్నదానిలా నటించేస్తోంది. అందరితో సరదాగా కలిసిపోతోంది. వో మై గాడ్, ముందు కొత్తమ్మాయితో ఇద్దరు హీరోలా అని భయపడ్డాం... కానీ చాలా సులువుగా షూటింగ్ అయిపోతోంది." ఓ గుంపుతో రవితేజ అంటున్నాడు. నిర్మాత ముఖం ట్యూబ్‌లైట్‌గలా వెలిగిపోతోంది తారని చూస్తుంటే. మొత్తానికి చక్కగా సాగిపోతోంది. వినోద్ హాయిగా, ఆనందంగా ఊపిరి పీల్చుకుంటున్నాడు. మధ్యలో ఓ నాలుగు సినిమావాళ్ళనుంచి ఆఫర్స్ వచ్చి, తారా, వినోద్‌లు, కలిసి మాట్లాడుకునే సైన్‌చేసి అడ్వాన్స్‌లు కూడా తీసుకున్నారు. నలుగురూకూడా ఐదేసి లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చారు. నలుగురుకీ వినోద్ రేటు పెంచకుండా పదిహేనులక్షలే ఆఫర్ చేసాడు. పెంచితే బావుండదనీ, వచ్చిన బేరం పోతుందనీ, అయినా అప్పుడే టెంపర్ వచ్చేసిందా రేట్లు పెంచేసింది అంటూ తన తారని అందరూ ఆడిపోసుకుంటారనీ తిట్టుకుంటారనీ రేటు అదే తీసుకుంటూ సైన్ చేయించాడు. ఇదంతా రూమ్‌లో జరగటం వల్ల రవితేజ వరకూ ఈ విషయం ఇంకా చేరలేదు. ఇద్దరూ జాగ్రత్తపడ్డారు ఈ విషయంలో రవితేజకి భంయపడి. అందుకే ప్రోగ్రాం అంతా ఆమె ఖాలీగా ఉన్న సమయంలో రవితేజ బిజీగా ఉన్న సమయంలో ఫిక్స్ చేసుకుని మాట్లాడేసుకుని ఏర్పాట్లు చేసేసుకున్నారు. రవితేజని కాక వినోద్‌నే సంప్రదించింది తారకూడ. ఎంతయినా భర్త భర్తే. ఎదుటివాడు పరాయివాడు పరాయివాడే అనుకుంది కూడా మనసులో. అందుకే, డబ్బంతా పట్టుకుని, అది వదలలేకే ఆమె వెనకే తిరగలేకా అది ఎక్కడ ఎవరు కొట్టేస్తారో ఆ మూకలో అని అతను

వ్యథపడుతూంటే అది కనిపెట్టీ తార అంది, అవకాశం చూసుకుని వచ్చి - "వినోద్ నువ్వ యింటికి వెళ్ళు, దీన్ని ఇక్కడ నువ్వు సేఫ్టీగా ఉంచలేవు. ఎలాగో అలా ఇల్లు చేరుకుని, బ్యాంక్‌లో వేసెయ్యి. అప్పటికి కానీ నీకూ నాకూ మనశ్శాంతి ఉండదు. నవ్వు ఎవరికీ ఇక్కడ చెప్పక్కర్లేదు. పర్మిషన్ తీసుకోనూ అక్కర్లేదు. కామ్‌గా వెళ్ళిపో. ఇక్కడ నేను చూసుకుంటాను. అడిగినవారికి సమాధానం నేను చెప్పుకుంటాను. ఎవరికి ఎలా సమాధానం చెప్పుకోవాలో నాకు తెలుసు. అదంతా నేను చూసుకుంటాను. ఇప్పటికే నీవు నావల్ల చాలా శ్రమపడ్డావు. అలిసిపోయావు. నాకు అలవాటైపోయింది వీళ్ళతో కాబట్టీ ఏం ఫర్వాలేదు. నా గురించీ ఏం ఆలోచంచకదు. చెప్పివెళ్తే సమస్య! లేదంటే, ఏ సమస్యా ఉండదు." అంటూ తార వినోద్‌ని హెచ్చరించింది కానీ వినోద్‌కి మనసు ఒప్పులేదు. తార చురుకుగా ఆనదంగా చాలాకీగా తయారయ్యింది. ఈ మధ్యకాలంలో! మాటలు, తెలివితేటలు, చురుకుదనం, షార్ప్‌నెస్ బాగా నేర్చుకుంది. ఫర్వాలేదెఅ. మనిషి పూర్తిగా మారింది. దారిలోకి వచ్చింది. ఈ వాతావరణానికి త్వరగానే అలవాటుపడిరది, అనీ మనసులోనే ఆనందిస్తూ ఆలోచించుకుంటూ మాట్లాడుకున్నాడు తనలో తాను. అయినా "అదికాదు తారా, మరెవరయినా పార్టీవాళ్ళు వస్తే నువ్వొక్కద్దానివే ఏం చేయగలవు? షూటింగ్ యింకా పదిహేనురోజులుందిట ఇక్కడే! నిన్ను కలిసినా నీవేం మాట్లాగడలవు? అదే నా బాధ! ఏదో, ముందుగా వచ్చిన ఆఫర్స్ తర్వాత వస్తాయోలేదో, ఈ సినిమా రిలీజ్ అయినకా పబ్లిక్ టాక్ ఎలా ఉంటుందో? దాన్ని బట్టీ కదా ఆ తర్వాత సినిమాలు వచ్చేది! ఇప్పుడయితే ఆ బాధలేం లేవు. గుడ్డిగా వచ్చి కేవలం నీ గ్లామర్, కొత్తక్రేజ్, కొత్తమ్మాయి, స్లిమ్‌గా ఉంది. అనుకుంటూ, రేటు పెంచవుకదా. సినిమా రిలీజ్ కాకముందయితే అన్నీ ఆలోచించుకుని మరీ విచ్చి బుక్‌చేసుకుంటున్నారు. ఇది మనకు మంచి అవకాశం ఆ తర్వాత ఆఫర్స్‌ని ఊహించలేం! వస్తాయో, రావో, కూడా తెలీదు. సినిమా ఆడటాన్ని బట్టి ఉంటుంది. ఏమంటావు?" అడిగాడు వినోద్. తార ఆలోచనలో పడిరది. వినోద్ షన్నదీ హండ్రెడ్ పర్సెంట్ కరెక్టే! ఆ తర్వాత సంగతి దేవుడెరుగు? కొత్త క్రేజులో బుకింగ్‌లే చాలా అయిపోవాలి. ఎలాగూ అందరిలో చెడ్డాను. విడిపోయాను. కనీసం వినోద్ నాకోసం ప్రాకులాడుతున్నాడు కాబట్టీ, ఎలాగూ భర్తే కాబట్టి, అతనే నా శ్రేయోభిలాషి అతని మాటే వింటూ అతని రూటులోనే వెళ్తేనయం. భర్తని మించిన నమ్మకస్తులు భార్యకి ఇంకెవరుంటారు కనకా... అనుకుంది మనసులో, అయినా-

"అయితే ఇప్పుడేమంటావు" అడిగింది.

"నేనూ ఇక్కడే ఉంటాను" చెప్పాడు.

"మరి డబ్బో?" అంది.

"అదీ సమస్యే... ఆఁ, ఓపనిచేస్తాను. నేను వెళ్ళి ఈ పని పూర్తిచేసుకునీ ఓ రోజులో తిరిగివచ్చేస్తాను. అందాకా ఎక్కడా నా ప్రస్తావన రానీకు. ఎవరడిగినా ఇక్కడే ఎక్కడో వుండాలి. బయట కాస్సేపు తిరిగివస్తానని వెళ్ళారు. ఇలా ఏదో ఒక సాకులు చెప్తూండు. ఈలోగా నేను వచ్చేస్తాను. రానూ పోనూ ఫ్లైట్ ప్రయాణం టైం వేస్ట్ అవదు" చెప్పాడు ఉపాయంగా. తారకి ఆ ఉపాయం నచ్చింది. "సరే వెళ్ళిరా" అంటూ పంపించేసింది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 37

***జరిగిన కథ: గీత, కుమార్‌లు వినోద్, తారలను పెళ్ళికి పిలిచేందుకు వచ్చి, వారిద్దరూ లేరని నిరాశతో తిరిగి వెడుతూ రాణితో, మేమిద్దరం వచ్చి పిలిచి వెళ్ళామని రాగానే చెప్పమని చెప్పి వెడతాడు. వైజాగ్ షూటింగ్‌లో ఉండగా తారకు మరికొనిన్ని ఆఫర్స్ వస్తాయి. రవితేజకు తెలియకుండా అందరి దగ్గరా ఎడ్వాన్స్ తీసుకుంటారు తారా వినోద్‌లు. ఆ డబ్బు ఎవరికీ తెలియకండా ఇంటి దగ్గర దాచి వచ్చేందుకు ఇద్దరూ కలిసి ప్లాన్ వేసి, వినోద్ ఫ్లైట్‌లో వెళ్ళి వచ్చేందుకు నిర్ణయించుకుని బయల్దేరతాడు. తార వెళ్ళి రమ్మంటూ పంపిస్తుంది వినోద్‌ను. ఆ తర్వాత...***

వినోద్ అటువెళ్ళగానే ఇటు రవితేజ ఓ అరగంట తేడాలో వచ్చాడు. అతనికి అనుమానం స్పాట్‌లో తార కనిపించలేదంటే, భర్తతో ఎక్కడ రాజీ పడిపోయి, మారిపోతుందోననే భయం! మళ్ళీ వాళ్ళిద్దరూ ఎక్కడ భార్యాభర్తల్లా ప్రవర్తిస్తారో అనే బెరుకు! ఎంత బిజీగా ఉన్నా అతని మనసంతా తారమీదే ఉంటోంది. పోనీ ఆమెకి సీన్లు లేకున్నా అక్కడే కూర్చోమందామన్నా ఆమె అలిసిపోతోంది. గ్లామర్ ఎండకి తగ్గిపోతుంది. అటూ ఇటూ తిరగలేదా, కాపలాకి మరో మనిషి నమ్మకస్తులు లేక, తారని కాపలాకాయలేకా విసుగెత్తిపోతున్నాడు రవితేజ. అదే విసుగులో వచ్చాడు అతను తారగదిలోకి. గదిలో ఒక్కర్తే హాయిగా పడుకుని విశ్రాంతి తీసుకుంటూండటం చూసి కొంత గాబరా తగ్గింది అతనికి. ఒక్కర్తే ఉండటం చూసీ హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు. లేని నవ్వు తెచ్చుకుంటూ "వినోద్ లేడా, నీకు సాయంగా! ఒక్కదానివే వున్నావా? అతనేడీ, నీకు తోడుగా, టైంపాస్‌గా సహాయంగా ఉండకా?" మనసులో ఆనందించినా, హమ్మయ్యా, అనుకున్నా పైకి మాత్రం అలా అడిగాడు. అతని ఆలోచనా అనుమానం కోసం టెన్షనుĖ, ఆదుర్దా ఇవన్నీ తారకి తెలుసు. వినోద్ తనూ మళ్ళీ ఎక్కడ కలిసిపోతారో, అతని మాట ఎక్కడ వినిపించుకోరో అనే భయం. అందుకే గంటకోసారయినా, పనికట్టుకుని తనకి అతనితో షూటింగ్‌తో పనిలేకున్నా కూడా ఏదో వంకతో గాబరాగా వస్తుంటాడని! తను కుమారి అని అందరికీ చెప్పాడు. పబ్లిసిటీ

యిచ్చాడు. తీరా, తామిద్దరం కలిసి ఉండటం, పడుకోటం, ఎవరయినా చూస్తే కొంపలు మునుగుతాయి కదా అని అతని ఆందోళనా ఆలచనా కూడా. అని కూడా తనకి తెలుసు. అదీకాక, అస్తమానూ ఎవరో ఒకరు పబ్లిసిటీ వాళ్ళు పేపర్లవాళ్ళు, రానే వస్తున్నారు. ఇంటర్వ్యూలు తీసుకుంటూనే వున్నారు. అలా ఎవరికంటపడినా, ఉన్నదీ లేనిదీ పేపర్లకీ వీక్లీలకీ ఎక్కించేస్తుంటారు. అది కూడా రవితేజలోని భయమే అనికూడా ఆమె గ్రహించింది. అందుకే ఏమీ ఎదిరించకా, నవ్వుతూ "రండి సర్..." అంటూ కుర్చీలాగింది. అతను "నీవు బాగా ఆరితేరిపోయావు. కొమ్మపట్టుకుంటే చాలు చెట్టంతా ఎగబాకేయగల సమర్ధతగలదానివి నువ్వు. ఇంక నీకు నాతో పని ఎందుకు" అన్నాడు.

"పోనీలెండి... అంతా మీ దయ.. మంచి పొజిషన్ ఇచ్చారు. నేనెంత ఎదిగినా, పాకినా అంతా మీ దయేకదా! అంది ఇద్దరూ నవ్వుకున్నారు. అతని ఆనందమల్లా వినోద్ గదిలో లేకపోవడమే!

* * *

వినోద్ ఇల్లు చేరాడు. రాణీ రత్తాలు ఎదురొచ్చారు. ఆనందంగా పలకరించారు. "అయ్యా... అమ్మగారు కూడా వచ్చేశారా?... షూటింగ్ పని పూర్తయిపోయిందా అప్పుడే!" అంటూ రాణి "బాగా జరిగిందా ప్రయాణం? అమ్మగారేరీ? సారూ వచ్చేశారా?" అంటూ రత్తాలు అడిగారు. వినోద్ నవ్వుతూ లోపలికి వచ్చి తాపీగా కూర్చుంటూ అప్పుడు సమాధానం ఇచ్చాడు. "అమ్మగారికి ఇంకో ఇరవై రోజులకన్నా పట్టచ్చు అక్కడ పని... నేనూ చిన్నపనిమీద అమ్మగారిని వదిలీ రావాల్సి వచ్చింది. మళ్ళీ రేపటిరోజునే వెళ్తాను..." అంటూ ఆగి, టీపాయ్ మీద ఉన్న కార్డు తీసి చూసాడు. కుమార్ గీతల పెళ్ళి శుభలేఖ అది. చదివి అయిపోయిందని గ్రహించాడు. అయినా ఏం మాట్లాడలేదు. రత్తాలే అంది అతనితో, "మిమ్మల్ని పిలుద్దామనీ ఇద్దరూ వచ్చారు. కానీ మీరు లేరుకదయ్యా! రాంగానే తమరిని ఆరికి ఫోన్ చెయ్యమన్నారు. మీరిద్దరూ లేనందుకు చానా మనసు కష్టపెట్టుకుని మరీ వెళ్ళారు. పాపం" అంది ఆమె. "సరేలే... వెళ్ళి కాఫీ పట్టుకురా..." అన్నాడు వినోద్. ఈలోగా లోపలికి వెళ్ళిన రాణి కాఫీకప్పుతో రానే వచ్చింది. వినోద్ అందుటుంటూ "పనిలో నీకన్నా రాణీయే నయం! చాలా చురుకైన పిల్ల!" అన్నాడు. కాఫీ తాగటం పూర్తిచేసి గ్లాసు టీపాయ్‌మీద ఉంచాడు. "భోజనం రెడీ చెయ్యమంటారా బాబూ?" అడిగిది రత్తాలు. "నేను అలా బయటపని వుంది... చూసుకొస్తాను.... అప్పుడు తింటాను" అంటూ గదివైపుకు నడిచాడు. మరో పావుగంటలో సాన్నం పూర్తచేసి డ్రెస్ మార్చుకొని వచ్చాడు. కూడా బ్రీఫ్‌కేస్‌లో అన్నీ సర్దుకుని మరీ వెళ్ళాడు. బ్యాంకుకు చేరుకుని క్యాష్ ఎకౌంట్‌లో వేసేసి తిరుగు ప్రయాణమయ్యాడు. వస్తూంటే కారు స్టార్టు చెయ్యబోతుంటే కుమార్ కనిపించాడు. అతనే ముందుగా వచ్చి వినోద్‌ని పలకరించాడు. "ఎప్పుడొచ్చావురా, ఫోనయినా చేసావుకాదే?

నేను అంతలా కానివాడినయిపోయానా? చిన్ననాటి స్నేహాన్ని ఒక్కసారిగా తుంచిపారేశావుకదరా...నేనేం చేసాననీ అంత అపరాధం? సలహా నాకు తోచించి ఇచ్చాను, అది తప్తాప చెప్పు? తప్పయితే క్షమించరా...'' అన్నాడు బాధగా.

''అదేంకాదులే... నేనూ ఇందాకే వచ్చాను. పనుండీ వచ్చాను. మళ్ళీ రేపు వెళ్ళాలి. తార అక్కడే ఉంది. ఓ పదిహేనురోజుల్లో షూటింగ్ కార్యక్రమం పూర్తవుతుంది వచ్చేస్తాం!'' అనాస్నడు వినోద్. మళ్ళీ తనే ''అవునూ మీ మేరేజ్ అయిపోయిందిగా!'' అడిగాడు.

''అవును... ఉన్న ఒక్కముహూర్తంలోనే అయిందనిపించేసాను. పెద్దవాళ్ళు, తర్వాత ఓ నాలుగైదు నెలల వరకూ మా యిద్దరికీ సరిపడ ముహూర్తాలు లేవంటే... తిరుపతిలో హడావిడిగా మా పెళ్ళి జరిగిపోయింది. కార్డ్సు చూసావా?'' అడిగాడు వినోద్‌ని కుమార్.

''ఆఁ రత్తాలు ఇచ్చింది. ఇదిగో, ఇక్కడి పని పూర్తిచేసుకున్నాకా ఇంటికెళ్ళి లీజర్‌గా ఫోన్ చేద్దామని ఆగాను. విష్ యూ ఏ హ్యాపీ మేరీడ్ లైఫ్...'' అంటూ అభినందించాడు. వినోద్'' ఇక్కడి పనంటే క్యాష్ కట్టడానికి వచ్చావా? అన్నాడు కుమార్ అనుమానంగా చూస్తూ. ''ఆఁ, అవును! ఇరవై లక్షలు! నాలుగు సినిమాల బుకింగ్ అడ్వాన్స్‌లు తారవి. అక్కడుంటే పోతాయని వచ్చి బ్యాంక్‌చేసా! ఆఁ ఇప్పుడు మీ చెంఃఅల్లయి బాగా మారింది. చురుకుగా తెలివిగా తయారయింది. ఎవరినీ అందుకే ఏ ఇబ్బందీ పెట్టడంలేదనుకో. పైగా, వచిస్చన ఆఫర్స్‌కి తనే సంతోషంగా సైన్ చేసిమరీ అడ్వాన్స్‌లు తీసుకుంది.'' అంటూ ఆనందంగా చెప్పాడు. ''పోనీలే, మీ ఇద్దరూ ఒకేమాటమీద ఉంటూ ఒకే బాటమీద నడుస్తూంటే, మీ సంసారానికీ, కాపరానికీ ఏ ఇబ్బందీ కష్టమూ, రాదు! మా అందరికీ కావలిసందీ అదేకదా... అవునూ, ఆమె పూర్తిచేసుకు వస్తుందిగా ఆ షూటింగ్ వర్కేదో.. మళ్ళీ నువ్వు అక్కడికెందుకు?'' అడిగాడు సందేహంగా కుమార్ వినోద్‌ని. వినోద్ నవ్వి, ''తను బిజీగా ఉంటుంది. క్షణం తీరిక ఉండదు. ఆ వచ్చే అవకాశాలను గ్రిప్‌లోకి లాక్కోవలిసింది మరి నేనేగా! అందుకనీ నేనూ అక్కడే పడుండీ అవకాశాల పట్టు పడుతున్నాను. అందుకే నేనూ వెళ్ళాలి...'' అన్నాడు

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 38

***జరిగిన కథ: వినోద్ వెళ్ళగానే తార దగ్గరకి రవితేజ వస్తాడు. ఎక్కడ వాళ్ళిద్దరూ మళ్ళీ ఒకటైపోతారోననే భయంతో మధ్యమధ్యలో వచ్చి చూసిపోతుంటాడు. వినోద్ లేకపోవడంతో మనసులో ఆనందపడతాడు. తారకూడా అతని మనసులోని భావాన్ని గ్రహిస్తుంది. వినోద్ ఇంటికిచేరి, డబ్బు బ్యాంకులో వేసేందుకు వెళ్తాడు. అక్కడ కుమార్ కలుస్తాడు వినోద్‌కు. వెళ్ళి విషయాలు, తార వివరాలు మాట్లాడుకుంటారు. తార బిజీగా ఉన్నప్పుడు అవకాశాలను గ్రిప్‌లోకి లాక్కునేందుకు నేను తిరిగి వెళ్ళాలని చెప్తాడు వినోద్ కుమార్‌తో ఆ తర్వాత...***

వినోద్ మాటలు విన్న కుమార్ “అంటే ... ఇంక ఎప్పటికీ తారతో షూటింగులకి అలా తిరుగుతూనే ఉంటూ కాలక్షేపం చేస్తావా?” అన్నాడు.

“ఏం, తప్పముంది వెళ్తే...”

“అలా ఇద్దరికీ బాగుండదురా... ఆమెని కాస్త అలా ఫ్రీగా వదులు. లేదంటే, యాక్టింగ్‌లో నువ్వెదురుగా ఆమె కళ్ళముందే కదలాడుతూంటే పరాయి మగావాళ్ళతో కలిసి నటించాలంటే ఆమె గిల్టీగా, ఇబ్బందిగా ఫీలవదూ? అందుకే నీ పద్ధతి మంచిదికాదు, మార్చుకో... ఇద్దరికీ మొదటి సినిమాకే చెడ్డపేరు వస్తుంది..”

“అంతేనంటావా?” వినోద్ ఆలోచిస్తూ అడిగాడు.

“అంతేరా... ” చెప్పాడు కుమార్.

“మరి, ఆమెకి అక్కడ తోడుగా ఎవరో ఒకరు, ఆసరాగా ఉండాలి కదా?” వినోద్ అడిగాడు.

“అలాంటప్పుడు రాణిని తోడుగా ఉంచు”

“మరి బుకింగులు?”

“తారని ఇంటికి పంపించమను.... ఎవరు వచ్చినా, వచ్చీ ఇక్కడ నిన్ను కలిసీ మాట్లాడమనీ చెప్పమనీ తారకి చెప్పు. ఇక్కడ నువ్వు చూసుకో ఆమె విషయాలు బుకింగ్‌లు, గోలలు, అడ్వాన్స్‌ల విషయాలు...”

కుమార్ సలహా వినోద్‌కి నచ్చింది. నిజానికీ, అతనికీ అక్కడ, బోర్‌గానే ఉంది. అందరూ ఏదో ఒక పనిలో ఉంటున్నారు. ఎవ్వరూ ఖాళీగా కనీసం తనతో కబుర్లు చెప్పటానికయినా ఏ ఒక్కరూ కనిపించలేదు, పనిలేనివారు! ఉన్నదల్లా అక్కడ అంతమంది గ్యాంగ్‌లో, తను ఒక్కడే అందరికంటికీ. ఖాళీగా గోళ్ళుగిల్లుకుంటూ కూర్చున్నవాడిలా

కనిపించింది. తనకూ బోర్‌గానే. సిగ్గుగానే అనిపించింది. అందుకే కుమార్ సలహా బాగా నచ్చింది. "సరేరా, నువ్వు చెప్పింది నాకు నచ్చింది. అలాగే చేస్తాను. తారతో ఫోన్‌లో మాట్లాడి చెప్తాను. మళ్లీ నేనేం చేసిందీ నీకు చెప్తాను. ఈరోజు ఆఫీసుకు వెళ్ళటంలేదా?" అంటూ అడిగాడు కుమార్‌ని.

"హాఫ్‌డే నుంచి వెళ్తున్నాను. రాధ కాలేజీ తరపున పిక్‌నిక్ అంటూ అందరూ టూర్‌కి వెళ్ళారు. ఏవేవో ఊళ్ళు తిరిగి వస్తారు. అందుకే ఆమెని కాలేజీ దగ్గర డ్రాప్‌చేసి, వాళ్ళందరికీ అప్పగించి, జాగ్రత్తలు చెప్పిమరీ వస్తున్నాను.."

"సరే, నేవెళ్తాను. మళ్ళీ నీకు నేను ఏ సంగతి ఫోన్‌చేస్తానులే. ఈవినింగ్ నువ్వూ గీతా మా యింటికి రండి. కాస్సేపు కూర్చునీ వెళ్దురుగాని..." అంటూ వినోద్ కుమార్‌ని ఆహ్వానించి తన యింటికి బయలుదేరాడు. కారు స్టార్టు చేసి అటు వినోద్ వెళ్ళంగానే ఇటు తన కార్టు స్టార్ట్ చేసి బయలుదేరాడు కుమార్.

* * *

ఈవినింగ్ గీతతో సహా వినోద్ యింటికి కుమార్ వచ్చాడు. చాలా విషయాలు మాట్లాడుకున్నారు. సినిమాల విషయంపట్ల ఇద్దరికీ ఏకాభిప్రాయం కలిసిందంటే గీతా ఆనందించింది. ఆ యిద్దరూ కాఫీ టిఫిన్‌లు ముగించి, కబుర్లు అయ్యాకా, వెళ్ళిపోతామనుకుంటూంటే, వినోద్ బలవంతం చేస్తూ భోజనానికి కూర్చోపెట్టాడు. ముందే వినోద్ ఆర్డర్ జారీ చేసాడు కాబట్టీ రత్తాలు అందరికీ మంచి విందు భోజనమే తయారుచేసి ఉంచింది. మొత్తానికి భోజనాల కార్యక్రమం కూడా పూర్తయినాకా, బయలుదేరే సమయంలో వినోద్ ఆ యిద్దరికీ చెరో గిఫ్ట్ యిచ్చాడు. అది వారు ఆశ్చర్యపోతూ తీసుకున్నారు. ఇప్పుడిదంతా ఎందుకురా?" అడిగాడు కుమార్.

"ఏదో మా సంతోషం! జరిగింది చెప్పే మీ చెల్లాయ్, ఇది మీ ఇద్దరికీ ఆఫర్ చేసింది కొనివ్వమని చెప్పానుగా, ఫోన్ చేసి మాట్లాడి తనను ఒప్పించిమరీ నేను ఇక్కడే ఉండిపోయాననీ, అప్పుడే, మీ ఇద్దరి పెళ్ళివిషయం కూడా చెప్పాను. ఆమె సలహానే ఈ విందుభోజనం ఏర్పాట్లు, గిఫ్ట్‌లు కొనడాలు" అంటూ ఆగి - "తీసి చూడండి!" అన్నాడు. ఇద్దరూ విప్పి చూసారు. ఆ ప్యాక్‌లు. డైమండ్ ఉంగరాలు ఉన్నాయి. ఆశ్చర్యంగా చూశారు వాటిని. వాళ్ళ ముఖంలో ఆనందంకన్నా ఆశ్చర్యమే ఎక్కువగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

"ఎందుకన్నయ్యా, ఇంత ఖరీదైన గిఫ్టులు?" అంది గీత.

"చూడమ్మా, అన్నా అని పిలవటానికి కనీసం రాధయినా ఉంది కుమార్‌కి. పైగా, తారకూడా వీడికి చెల్లేలే! నాకు ఎవరూ లేరుగా! అందుకే, నోరారా పిలుస్తున్న నీవే ఇకపై నాకు చెల్లెలివి. అందుకే, అన్న ఆమాత్రం చెల్లెలికి పెళ్ళికానుకగా గిఫ్టు ఇవ్వలేదా, చెప్పు.... " అంటూ ఓ క్షణం ఆగి మళ్ళీ "ఇద్దరూ నా ఎదుటే ఒకరికొకరు తొడుగుకోండి ఈ ఉంగరాలు!

అప్పుడు కాదు మీ పెళ్ళి, ఇదుగో ఇప్పుడే నా కళ్ళెదుటే పెళ్ళి జరిగినట్లు లెక్క...'' అన్నాడు. ఇద్దరూ నవ్వారు. తర్వాత వినోద్‌కి చెప్పి బయల్దేరారు. వినోద్ కారు ఎక్కించీ, వాళ్ళు వెళ్ళేవరకూ ఉండీ, చూసిమరీ, గేటువేసి వచ్చాడు. గది లోకి వచిస్చ పడుకున్నాడు. ఎంతసేపటికీ అతనికి నిద్రరాలేదు. అటూ ఇటూ దొర్లుతూ, లేస్తూ, నడుస్తూ, పడుకుంటూ, కాలక్షేపం చేస్తున్నాడు. పోనీ తారకి ఫోన్‌చేసి మాట్లాడుతూ కాస్సేపు కాలక్షేపం చేద్దామన్నా ఆమె చెప్పింది. ఈరోజు నుంచి వరసగా రాత్రి షూటింగ్, బిజీగా ఉంటాననీ, ఇంకా నయం నీకు బోర్‌కట్టకుండా వెళ్ళిపోవటమే నయం అయిందనీ అంది. అందుకనీ ఆఫోన్ ఆశలేదు. పోనీ కుమార్... ఛీ ఛీ ఏం బావుంటుందీ అయినా ఇప్పుడే కదా వాడు ఇంటికి వెళ్ళింది అయినా వాళ్ళు కొత్తగా పెళ్ళయిన వాళ్ళు. డిస్టర్బ్ చేస్తే ఏం బావుంటుంది పాపం! అయితే ఏం చెయ్యాలి? ఆఁ, తార ఆల్బమ్ చూస్తూంటే బావుంటుంది. చాలా ఫోటోలు రకరకాలవి ఉన్నాయి. అంటూ తీసాడు. వరుసగా ఒక్కొక్కటే చాలాసేపు తనివితీరా రెప్పార్పకుండా చూస్తూ మంచి హీరోయిన్ కాగలిగింది.'' అంటూ మరీ ఒక్కో ఫోటోలోని ఒక్కోపోజు చూస్తూ ఆనందిస్తూ మురిసిపోసాగాడు.

మధ్యలో రత్తాలు వచ్చి అడిగిమరీ వేడి వేడి కాఫీ ఇచ్చింది. కాఫీ మెల్లగా తాగుతూ మొత్త ఫోటోలు చూసాడు వినోద్. కొన్ని రత్తాలు చూసి, ఆ తర్వాత గ్లాసుతీసుకుని వెళ్ళిపోయింది. వినోద్‌కి నిద్రవచ్చింది కాస్సేపటికి.

*(ఇంకావుంది)*

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 39

***జరిగిన కథ: తారకు తోడుగా రాణిని పంపించమని సలహా ఇస్తాడు కుమార్ వినోద్‌కి. బుకింగ్‌ల పని ఉంటే వారందరినీ ఇంటికే పంపమని తారతో చెప్పమంటాడు కుమార్. వినోద్ ఆహ్వానం మేరకు గీత, కుమార్‌లు వినోద్ ఇంటికి విందుభోజనానికి వస్తారు. తార సలహా ప్రకారం వారిద్దరికీ డైమండ్ రింగ్స్ కొని ఇస్తాడు వినోద్. గీతా కుమార్‌లు వెళ్ళిన తర్వాత నిద్రపట్టక తార ఫోటోలు చూస్తూ కూర్చుంటాడు వినోద్. ఫోటోలన్నీ చూడటం పూర్తయ్యాక మెల్లగా నిద్రలోకి జారుకుంటాడు వినోద్. ఆ తర్వాత...***

తార తన షూటింగ్ ముగించుకునీ ఆ పూట వచ్చి తన రూమ్‌లో కూర్చుంది. ఆరోజుకి తనకింక పనిలేదు అక్కడ! ''ఎలాగా. ఎలా గడపాలి ఈపూట వంటరిగా, పోనీ, షాపింగ్‌కి వెడితే... అమ్మో జనాలు గుర్తుపడితే ఇంకేమయినా వుందా, సతాయించరూ వెంటపడుతూ,

ప్రశ్నలు వేస్తూ, ఆటోగ్రాఫ్ ప్లీజ్ అంటూ, ఒంటరిగా వెళ్ళి నెగ్గుకురాగలదా తను వినోద్ లేకుండా వెళ్ళి" అనుకుంటూ ఆలోచిస్తున్న సమయంలో "హాయ్ అక్కా.... అంటూ రాధ వచ్చింది. రాధని చేసేసరికి తారకి నోటమాటరాలేదు. ఆశ్చర్యపోయింది. నోరుతెరిచి అలా నమ్మలేకా చూస్తుండిపోయింది. ముఖం ముందు చికిటలు వేస్తూ, పిలుస్తూ, డిస్టర్బ్ చేస్తూ, "అక్కా, నేను రాధని... " అంటూ మళ్ళీ పిలిచింది. తార నమ్మలేకా. "నిజంగా నువ్వేనా? రాధవేనా? నువ్వ ఇక్కడ! ఏదీ గిల్లు మెల్లిగా!" అంది తార, రాధ గిల్లింది తోలు ఊడివచ్చేలా! తార కెవ్వమంది. అప్పుడే అక్కడికి వచ్చిన రవితేజ ఆమె తననే అతనినే అంత గట్టిగా గిలినట్లుగా ఫీలయిపోతూ "ఏమ్మా, అంత గట్టిగా గిల్లావు మా తారని! నొప్పి పుట్టీ చూడుపాపం ఎలా అరిచిందో?" అంటూ వచ్చి తార చెయ్యిని సుతారంగా రబ్‌చేస్తూంటే" ఫర్వాలేదు సార్... నొప్పేంలేదు అది అంతే! అలాగే గిల్లుతుంది! మా యిద్దరికీ ఇలా అలవాటే! దీనిపేరు రాధ. కుమార్ చెల్లెలు. నాకూ వినోద్‌కీ పెళ్ళయినప్పటినుంచీ దీనితో నాకు పరిచయం. కుమార్ దీన్నే కాదు నన్ను దీనికన్నా ఎక్కువగానే చెల్లిలగా గౌరవిస్తాడు. ట్రీట్‌చేస్తాడు. అందుకే దీనికి కుళ్ళు. అందుకే ఇలా గిచ్చి గిచ్చి కచిస్స తీర్చుకుంటూంది." అంది తార తమాషా రాధని పరిచయం చేస్తూ. రాధతో తార "ఈయన మా డైరెక్టర్" గాడ్‌ఫాదర్" నాకు. ఈయన దయవల్లే నేను ఈ ఫీల్డులోకి రాగలిగాను. అన్నయ్యకి ఇష్టంలేదు అస్సలు ఆయనకు ఇష్టం పట్టుదలా అందుకే ఆ ఇద్దరిమధ్యా గొడవ చెలరేగింది" అంది తార.

"మరి నువ్వు వస్తేనే ఇష్టంలేని వీళ్ళ అన్నయ్య ఇప్పుడు ఈమెని మాత్రం ఇక్కడికెలా పంపిం ఉంటాడు? అంతా అతనికి జెలసీ అంతేనమ్మా..." అంటూంటే రవితేజ, రాధకి కోపం వచ్చింది. "అదేంలేదండీ అన్నయ్యకి! తార అయిష్టత చూసి అన్నయ్యా అలాంటి సలహా యిచ్చాడు వినోద్‌గారికి, అంతేగానీ అన్నయ్యకి ఎలాంటి జెలసీలు ఎవరి మీదా ఉండవు రావు! అన్నయ్య మనసు వెన్న! అతను అంతా ఓపెన్ మైండెడ్‌గా ఉంటాడు. కుళ్ళూ కుతంత్రాలు తెలవవు! ఓపెన్‌గా మాట్లాతాడు అంతే ఏదివున్నా. "అంటూ ఓ క్షణం ఆవేశంగా అంటూంటే రవితేజ. అతని వెనకే వచ్చిన మనోజ్ కూడా ఆశ్చర్యపోయారు.! తార నొచ్చుకుంది. రాధ రాష్ సమాధానానికి! "అన్నయ్య మీద ప్రేమ చాలా వుంది నీకు కీపిటప్..." అంటూ ఆమె భుజాన్ని చరుస్తూ "మరి నువ్వెలావచ్చావ్ ఇక్కడికి? అన్నాడు. రాధ అతని చేతిని తన భుజం మీద నుంచి తీస్తూ "మేం, కాలేజీపిల్లలమంతా పిక్‌నిక్‌కనీ వచ్చాం. అక్క ఇక్కడ ఉంటుందని వదిన చెప్పింది. అందుకే వెతుక్కుంటూ వచ్చా! నాకూ ఈ ఫీల్డు అన్నా, షూటి,గ్ చూడాలన్నా చాలాయిష్టం! అందుకే వచ్చా! అందరినీ రూమ్‌లోనే ఉంచీ... ఇంకా నాలుగురోజులు ఇక్కడే ఉంటాను. వాళ్ళు అవన్నీ చూసుకువస్తుంటారు. నేనుమాత్రం ఇక్కడ అక్కదగ్గరే ఉండీ హాయిగా షూటింగ్ ఎలా జరుగుతున్నదీ ఈ నాలుగురోజులూ సరదాగా చూస్తూంటా! ఆఖరికి అందరం కలిసీ వెళ్ళిపోతాము. అసలు, గీత

వదిన చెప్పిందనే, అక్కకోసమే, ఈ ఊరు టూర్ అనంగానే వచ్చాను కానీ, అరకులూ అవీ చూడటంకోసం కానేకాదు" అంది. "సరేలే, నాతో ఈ నాలుగురోజులూ ఉండి వెళ్ళు. ఇది అన్నయ్యకేం తెలుస్తుంది" అంది తార. రవితేజ అడిగాడు "పోనీ నీకూ యాక్టింగ్ ఇంట్రస్టు ఉంటే చెప్పు... ఏదయినా ఓ చిన్న క్యారెక్టర్ ఇప్పటికిప్పుడు క్రియేట్‌చేసి, నీచేయ చేయించేస్తాను" అన్నాడు నవ్వుతూనే. "అమ్మో వద్దు. అన్నయ్యకి తెలిస్తే చంపేస్తాడు. అమ్మానాన్నలు తిట్టిపోస్తారు. అన్నయ్యమాత్రం! అంది భయంగా ముఖం పెట్టి. రాధ కూడా అందంగా ఉంటుంది. మంచి మేని ఛాయ! పొడవాటి అందమైన జుట్టు, భయంతోపెట్టిన ఆమె బుంగమూతి ఆమెకు మరింత అందాన్ని ఆ దీపపు వెలుగుల్లో పెంచింది. ముద్దుగా అనిపించింది అందరికీ. మనోజ్ ఆమెని కనురెప్ప వాల్చకుండా చూస్తున్నాడు. ఆమె నుంచి అతను చూపు మరల్చుకోలేకపోవటం ఇది రెండోసారి. ఆరాధనా చూస్తున్నాడు. అతనికళ్ళు ఆమెవైపు! రవితేజ అది గ్రహించాడు. అతను గ్రహించిందీ ఇదే మొదటిసారి గాదు, రెండో అనుభవమే! అందుకే ఆమెనే రెచ్చకొట్టాడు. "నీకీ ఫీల్డు యిష్టమా?" అంటూ- "ఓ చాలా యిష్టం! అలా అన్నీ వేషంకɜadు!" అంది ఆమె. "అయితే దానికి సంబంధించిన ఏ ప్రముఖ వ్యక్తినో హాయిa పెళ్ళిచేసుకో! ఓ యాక్టర్ భార్యగానో, ఓ డైరెక్టర్ భార్యగానో, ఓ నిర్మాత భార్యగానో సెటిల్ అయిపో. అప్పుడు ఎంచక్కా ఈ ఫీల్డుతో ఉండిపోతావు. నీ భర్తతోపాటు... " అన్నాడు. "నాకూ యిష్టమే, నాదీ అలాంటి కోరికే... కానీ తీర్చేదెవరు? అలాంటి భర్త నాకెప్పుడు దొరికేను?'చ" అనుకుంది పైకిమాత్రం అయిష్టత ప్రకటిస్తూ "ఛీ పొండి" ఆరోజు షూటింగ్ వర్క్ అయిపోయింది. లీజర్ టైం కాబట్టే రవితేజ కూడా గదిలో కబుర్లతో కాస్సేపు ఉండిపోయాడు. అందరూ కలిసి కాఫీలు తాగారు. మనోజ్ రాధని దొంగచూపులు ఓరకంటితో అలా అలా అపుడప్పుడు చూస్తూనే ఉన్నాడు. అనుకోని సంఘటన వల్ల ఆమె ఆతని మనసులో చొరపడిరది ఆనాడు.

***(ఇంకావుంది)***

వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 40

***జరిగిన కథ: అనుకోకుండా రూమ్‌లోకి వచ్చిన రాధను చూసి ఆశ్చర్యపోతుంది తార. ఇంతలోనే వచ్చిన రవితేజకు ఆమెను పరిచయం చేస్తుంది. రాధ ఉత్సాహం చూసి ఇంట్రస్టు ఉంటే ఒక క్యారెక్టర్ ఇస్తానంటాడు రవితేజ. కుమార్‌కు భయపడి రాధ ఒద్దంటుంది. మనోజ్ రాధవైపే ఆరాధనగా చూస్తుంటాడు. అది గ్రహించిన రవితేజ రాధను రెచ్చగొడతాడు. సినిమా ఫీల్డు ఇష్టమా అని. ఆమె తనకు యాక్టర్ అవ్వటంకన్నా సినీ ఫీల్డు అంటే ఇష్టమని చెప్తుంది. మనోజ్ ఒరకంటితో చూస్తూనే ఉంటాడు. ఆ తర్వాత...***

మనోజ్ రాధలను అలా చూసిన రవితేజ ఆలోచనలో పడ్డాడు.

కుమార్, రాదా షాపింగ్‌పని చేసుకుని వస్తూంటే రవితేజ, మనోజ్ కనిపించారు. అక్కడ కుమార్ రవితేజతో అన్నాడు. "మీ వల్ల తారకుటుంబంలో గొడవలు ప్రారంభమయ్యాయి. మీరు సినిమాలో అనవసరంగా మా చెల్లాయి తారని తీసుకున్నారు. అది ఆమెకు యిష్టంలేదు. వాడికేమో ఇష్టం. బలవంతంతో మీ సినిమాలో ఉంటోంది. నటిస్తోంది అంతే! కాబట్టి, వాళ్ళలో రిగిలిన గొడవలకు, కుటుంబ కలహానికీ, కారణం మీరే కాబట్టి, తారని మీరే మీ సినిమా నుంచి తొలగించేయండి" అన్నాడు రవితేజ. "అది అసాధ్యం... నేను ఒకసారి ఒకరిని సెలెక్ట్ చేస్తానంటే ఇంక వారిని విడిచిపెట్టను. అందులోనూ తారనా? అసలే వదలను." అన్నాడు రఫ్‌గా సమాధానమిస్తూ. ఇద్దరిమధ్యా చాలాసేపు ఘర్షణలాంటిదే జరిగింది. కుమార్ పట్టువదల్లేదు. రవితేజ లొంగలేదు. అదే సమయంలో రాధ చేతిలోని బ్యాగ్ జారి కిందపడిరది. అందులోని ఐటెమ్స్ అన్నీ కింప పడిపోయాయి. వాళ్ళిద్దరూ వాగ్యుద్ధంళొ ఉన్నారు. కుమార్ రాధని పట్టించుకోలేదు. కానీ, రవితేజ మనోజ్‌వైపే చూస్తూ గమనిస్తున్నాడు. కిందపడిన వస్తువులన్నింటినీ మనోజ్ జాగ్రత్తిగా బ్యాగ్‌లో వేసి రాధకిస్తూ చెయ్యి నొక్కాడు. అంతకు ఓ అరగంట ముందు నుంచే రాధ మనోజ్ కంటపడగానే అతని చూపులు, వైఖరి, ప్రవర్తనా మారిపోయింది. ఆమెని అదేపనిగా కన్ను ఆర్పకుండా చూస్తున్నాడు ఆరాధనగా. అది గమనించాడు రవితేజ. మనోజ్ రాధని ఇష్టపడుతున్నాడని గ్రహించాడు. ఎందుకంటే ఎన్నోసార్లు "సినీఫీల్డు అమ్మాయిని కాకుండా బయటి వాల్ళనే చేసుకుంటా, నాకు నచ్చిన అమ్మాయి ఇంతమందిలో ఎవరూ లేరు. ఉన్నా ఈ ఫీల్డుకి సంబంధం ఉంటే మాత్రం పెళ్ళి చేసుకోను! నా కంటికి నచ్చిన అమ్మాయి కనుక దొరికితే వదిలిపెట్టను. తాళికట్టి భార్యని చేసుకునేదాకా..." అన్నాడు రవితేజతో. అందుకే, అతని చూపులకర్థం రవితేజ

తెలుసుకోగలిగాడు. గమనించగలిగాడు. చూసీ ఊరుకున్నాడు కూడా. కుమార్‌కి, తగిన శాస్తి జరగాలి. మనోజ్ వలలో లాధ ఇరుక్కోవాలి. సినిమా మనిషితో సంబంధం కుమార్‌కి కంటకప్రాయం కావాలి. అందుకే, వారి చూపులు కలవాలి. లవ్‌పంట పండాలి. పెళ్ళిజరగాలి. రాధకూడా తారలాగే సినిమా మనిషి కావాలి. కుమార్ భోరు భోరున ఏడవాలి. అనుకున్నాడు మనసులో. కుమార్ తనని ఒక్కతిట్టుకాకుండా తిడుతున్నంసేపూ కూడా! అసలు, అతనేం వినిపించుకోటంలేదు. మనోజ్ చూపులు, రాధ నవ్వులు ఇద్దరూ చేతులు నొక్కుకోడాలూ వీటిపైనే ఉంది అతని దృష్టంతా! అందుకే వాళ్ళకి మరింత సమయం దొరకాలనే అవకాశం ఇంకా కల్గించాలనే కుమార్ తనని దుయ్యబడుతున్నా కదలకా మెదలకా ఎదురు అనకా అక్కడే నిలబడీ ఉంటూ, వింటూ రెచ్చగొడ్తూ కాలక్షేపం చేసాడు. కుమార్ తన మాటలు అతను వింటున్నాడని అనుకున్నాడు. కానీ, వినటంలేదనీ, నిర్లక్ష్యంచేస్తూ ఆ ప్రేమ జంటకి, ఇప్పుడిప్పుడే వికశిస్తున్న ప్రేమ పుష్పాలకి, తాను నాంది వేస్తున్నాడనీ కుమార్‌కేం తెలుసు? ఆఖరికి అరిచి అరిచి "రావే రాధా...." అంటూ కారెక్కాడు. రాధ వెళ్ళిపోయింది. మనోజ్ అలాగే చూస్తూండిపోయాడు. రవితేజ పిలిచాడు 'మనోజ్' అంటూ! "సార్!" అంటూ ఉలిక్కిపడీ తలదించుకున్నాడు. "ఇష్టమా? లవ్వా? నచ్చిందా? ఒకేనా?" అంటూ అడిగాడు. మనోజ్ నవ్వీ, "సార్, నేను వెతుక్కునే అమ్మాయి కావాలని కోరుకునే రూపం ఇలాంటిదే! కానీ..." అంటూండగా "డోంట్‌వర్రీ... నేనున్నానుకదా! అందులోనూ తారా, గీతా, మనసైడున్నారు. వినోద్ మనకి ఫేవర్! రాధని ఎలా ట్రాప్ చెయ్యాలో ఆలోచిస్తాను. కుమార్ మీద పగతోనైనా నీకు రాధని అందిస్తాను. అందుకో! వాడి కడుపులో చిచ్చుపెట్టు. ఆ యింటికి అల్లుడివై, వాడి బావవై, ఓ సినిమా వాడివై" అంటూ హామీ ఇచ్చాడు. అందుకే షూటింగ్ వంకతో, టూర్‌వంకతో రాధ, మనోజ్ కోసమే ఇక్కడికి వచ్చిందని రవితేజకి తెలుసు! అలా ఆలోచన నుంచి బయటికొచ్చాడు రవితేజ.

భోజనాల కార్యక్రమం పూర్తయ్యాకా, రవితేజ తారతో, రాధ వినాలనే, "తారా, మన మనోజ్ నాకు పి.ఏ.నే కాదు, కోడైరెక్టర్ కూడా కదా! అది నీకూ తెలుసుకదా! అంటూ అడిగాడు.

"అవును సార్! ఏఁ ఎందుకు, ఇప్పుడు ఆ ప్రస్తావన?" అంటూ అడిగింది ఆశ్చర్యపోతూ.

అతను ఇప్పుడు కో-డైరెక్టర్ పదవి నుచి ఎదిగీ రెండు సినిమాలకు పకాయెకి డైరెక్టర్ పదవిని చూపట్టాడు. ఏకదెమ్ రెండు పెద్ద సినిమాలకి అతను డైరెక్షన్ చేయబోతున్నాడు" అంటూంటే, "సార్... సార్..." అంటూ మనోజ్ కంగారుగా అరిచాడు. రవితేజ కన్నుగీటి "నోర్మూసుకో" అన్నట్లుగా సైగ చేస్తూ - "చెప్పనీయవయ్యా ఇందాకేకదా నీవు ఆరెండు సినిమాలకూ సైన్ చేసివస్తే, ముందు మన తారకే చెప్పాలని అదీ నేనే చెప్పాలని

అనుకున్నా, చెప్పా, తప్పా" అన్నాడు. రాధ తెగ ఆనందపడిపోయింది. కంగారుగా వెళ్ళి అతనికి షేక్‌హ్యాండ్ యిస్తూ "కంగ్రాట్స్" అంది. తార ఆశ్చర్యపోయి చూసింది. "దీనికేం తెలుసని అతను... అలా చేతులుచ్చుకుని లాగేస్తూ మరీ కంగ్రాట్స్ అంటోంది. అయినా దీనికేం ఆనందం, అతను డైరెక్షన్ చేస్తోంటే!" అనుకుంటూ విడ్డూరంగా చూసింది. అయినా తనూ అంది. నోటితో, "కంగ్రాట్స్ మనోజ్‌గారూ!" అంటూ. అతను ఇద్దరికీ థాంక్స్ చెప్పాడు. ఆ తర్వాత కాసేపుండీ రవితేజ, మనోజ్ బయటకి వచ్చారు. మనోజ్ అడిగాడు సందేహంగా, "సార్, తారముంధు ఎందుకు ఆబద్ధమాడారు? రేపు నిజం తెలిస్తే ఆమె ఏమనుకుంటుంది?" అంటూ "తార గురించీ కాదు నీ బాధ! రాధ గురించీ, అవునా? అందుకే, ఆమెకోసమే నేనీ విషయం చెప్పాను. ఆమె నీపట్ల ఇంప్రెస్ అవ్వాలనే చెప్పాను అన్నాను. అదీ అబద్ధమేమీ కాదు. నేను ఇప్పటి వరకూ చాలా సినిమాలే డైరెక్ట్ చేసాను. నీవూ నాతోపాటు చాలా సినిమాలకే అసిస్టెంట్‌గా పనిచేసావు. ఇంకా నా చేతిలో ఆరు పిక్చర్స్ ఉన్నాయి. అందులో నీకు రెండు రకమెండ్ చేసి నీ పేరే డైరెక్టర్‌గా రాయించా. అవి నీవు చేసుకో! నాకు తక్కిన నాలుగూ చాలు. ఆ రెండూ నీకివ్వటం వల్ల నీ రుణం నేను కొంతయినా తీర్చుకున్నావాడిని అవటమే కాకుండా, ఓ రెండు సినిమాలకు అధిపతీ డైరెక్టరునీ అంటే ఆపిల్ల నీ పట్ల చాలా ఇంప్రెస్ అవుతుంది. ఆమె కోరికా అదేకదా! అందువల్ల నీకు అతి త్వరగా దగ్గరవుతుంది. అవసరముంటే అందరినీ కాదనకునయినా నిన్ను చేరుతుంది. నిన్ను పెళ్ళాడుతుంది. నీకు దగ్గరగా ఉంటుంది. ఓ రెండు సినిమాలు తక్కువయితే నాకు వచ్చే నష్టమేమీ లేదు. ఓ రెండు హృదయాలు దగ్గరవుతాయి. చేరువవుతాయి కాదంటావా? ఇప్పుడు చెప్పు నా నిర్ణయం ఎలా ఉంది? నాతోపాటు నీవూ బాగుపడాలి. నీవూ ఓ ఇంటివాడివి అవ్వాలి" అంటూంటే మనోజ్ రవితేజకి వంగి నమస్కరించాడు. "మీలాంటి మంచిమనసు అందరికీ ఉండొద్దా సార్!" అంటూ.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 41

***జరిగిన కథ: ఇంతకు ముందు కుమార్‌కు, తనకు మధ్య జరిగిన ఘర్షణను గుర్తుచేసుకుంటాడు రవితేజ. కుమార్‌పై కక్షతీర్చుకునేందుకు మనోజ్‌కు, రాధకు పెళ్ళిజరిగేట్టు చేయాలనుకుంటాడు. రాధకు మనోజ్‌పై మరింత ఇష్టం పెరిగేందుకు, మనోజ్ రెండు సినిమాలకు డైరెక్షన్ చేస్తున్నట్టు రాధ వినేట్టుగా తారతో చెప్తాడు రవితేజ. తర్వాత మనోజ్‌తో తను చెప్పింది అబద్ధంకాదని, రెండు సినిమాలు డైరెక్టర్ అంటే రాధ నీకు దగ్గరవుతుంది, నా ఋణం కొంత తీరుతుంది అంటూ చెప్తూంటే, మనోజ్ రవితేజకు వంగి నమస్కరిస్తాడు. ఆ తర్వాత...***

షూటింగ్ పని కొనసాగుతోంది. మిగిలినవి మరో నాలుగురోజులే! ఆ రోజుమాత్రం రాధ వెళ్ళాల్సి ఉంది. ఆమెకి బాధగా ఉంది. అవకాశం ఉన్నప్పుడల్లా మనోజ్, రాధ ఏకాంతంగా కలుస్తూనే, మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఎవరికీ తెలీకుండా, తార అనుకుంది. తనను వంటరిగా వదిలీ వెళ్ళటానికి పాపం రాధ బాధపడుతోంది కాబోలు. చెల్లెలు లేని కొరత నిజంగా రాధ తనకు తీరుస్తోంది అనుకుంది మనసులో ఆనందంగా, రాధ, మనసులో మాత్రం "మనోజ్‌ని వదిలి వెళ్ళాలా? మళ్ళీ ఎప్పుడు ఎలా కలవాలి? అసలు అలాంటి అవకాశం వస్తుందా? తారనే నేను బాగా కాకా పట్టుకోవాలి." అనుకుంది. తార అంది రాధతో. "నేను మరో నాలుగు రోజుల్లో వచ్చేస్తాను. నీవు యిక్కడికి వచ్చి వెళ్ళినట్లు ఎవరికీ, నేను చెప్పనులే! భయపడకు! నీవు బాధపడుతున్నావు నా కోసమేకదా! ఏం దిగులు పడకు. ఒకే షెడ్యూల్‌లో వర్కంతా పూర్తి చేసేస్తున్నారుకదా! అదే నయంకదా నాకు. అది అయిపోగానే వచ్చేస్తాను" అంది. మనసులోనే రాధ "నా బొంద, నా ఆలోచనంతా నీకోసం అనుకుంటున్నావా ఖర్మ... నీకోసం కాదు తల్లీ నా మనోజ్ కోసం, అతనిని వదిలీ వెళ్ళలేక. అంతేకానీ, నిన్నువదిలీ వెళ్ళళేకా కాదు. అనుకుంటూ పైకి నవ్వింది చిన్నగా.

రవితేజ అన్నాడు మనోజ్‌తో. "మనోజ్, ఈ రోజు సాయంత్రం రాధ వెళ్లిపోతోంది. మనమింకా నాలుగురోజులుంటాముకదా! నీకు మళ్ళీ ఆమెని కలిసే అవకాశం ఎప్పుడు దొరుకుతుందో, అందుకనీ, వెళ్ళీ ఎక్కడయినా కాసేపు కూర్చుని మాట్లాడుకునీ రా..." అంటూ పంపించాడు. మనోజ్ ఆనందంగా వెళ్ళాడు. స్పాట్‌లోనే తార ఉంది కాబట్టీ రాధని సులువుగా తీసుకెళ్ళగలిగాడు మనోజ్. ఇద్దరూ అలా అలా వెళ్ళి ఎవరూలేని ఓ మారుమూల చెట్లకింద పొదలమాటున కూర్చున్నారు. రాధ వళ్ళో మనోజ్ తలపెట్టుకుని పడుకున్నాడు. రాధ అతని తలరాస్తోంది. జుట్టులోకి వేళఉ్ళపోనిస్తూ అంది-

"మళ్ళీ ఎప్పుడు మనం కలుద్దాం?" అంటూ

“నువ్వే చెప్పు!” అడిగాడు అతను.

“హైదరాబాద్‌కి రాగానే కలుద్దాం ఫోన్ చెయ్యి. నువ్వెక్కడికి వచ్చి కలవమంటే అక్కడికి వస్తాను” అంది రాధ.

“మన పెళ్ళికి మీ అన్నయ్య ఒప్పుకోడుగా! ఎలా?!

“ముందు ఇంట్లో చెప్పిచూస్తాను. కాదంటే పారిపోయి వచ్చేస్తాను. చేసుకుంటావా? పొమ్మంటావా?”

“అమ్మో నిన్ను పొమ్మంటానా? చచ్చినా అనను!” నాకు నువ్వు నచ్చావ్! నాకు నువ్వే కావాలి! నిన్నే ప్రేమిస్తున్నాను. నిన్నే పెళ్ళాడుతా!” జోక్‌గా సినిమా పేర్లు కలుపుతూ అన్నాడు. ఆమె కోపంగా చుర్రున చూసింది.

“సరే సరే జోక్ చెయ్యను. నిజంగానే అంటున్నా. పెద్దలు కాదన్నా మనమిద్దరం చేసేసుకుందాం పెళ్ళి. వాళ్ళందరినీ ఎదిరంచయినా సరేనా?” అడిగాడు. ఈ సారిసీరియస్‌గానే.

“ఆయితే పోదాం పద... తార రూమ్‌కువస్తే నా గురించీ వెదికీ కంగారుపడుతుంది” అంటూ లేచింది.

“అప్పుడే వెళ్ళామా?” అడిగాడు.

“అవును” అంది.

“నిన్ను వదలలేకున్నాను” బాధగా మొఖంపెడ్తూ అన్నాడు.

“నేనూ అంతే! ఏం చేద్దాం మరి! పద!” అంది నడుస్తూ.

ఇద్దరూ కొద్దిదూరందాకా చెట్టాపట్టాలేసుకుని వచ్చి విడిపోయారు. ఎవరిదోవన వారు.

* * *

రాధకోసం అందరూ రూమ్‌లో ఎదురుచూస్తున్నారు. ఇంతలో రాధ రానే వచ్చింది. అందరూ ఆమెని కోపంగా ఈర్ష్యగా చూసారు.

“ఏమిటే ఆ చోపు? ఇప్పుడేమయిందని?” అంటూ అడిగింది రాధ.

“అసలు ఇక్కడికి టూర్ వేయించింది నువ్వు. అక్కడ చూడవలసినవి చాలా ప్రదేశాలు ఉన్నాయి, ఓ వారం ఉందాం అంటూ లాక్కొచ్చింది నువ్వే. అలాంటిది తీసుకొచ్చింది కాకా, మా ఖర్మకి మమ్మల్ని వదిలేసి, నీ మానాన నువ్వు హాయిగా మా అక్క తార షూటింగ్ చూసి వస్తానంటూ ఒక్కరోజే ఉంటానంటూ వెళ్ళి, పకాయెకి ఈ ఆరురోజులూ

అక్కడే ఉండి వస్తావా? మాకా వెళ్ళిన ప్లేసు తెలీదు. పోనీ వద్దామన్నా నీకా మీ వదిన అడ్రసు ఇచ్చి పంపించిందాయె. మా అందరినీ నమ్మించి బురిడీ కొట్టించి భలేమాయచేసి మాయమయ్యావు... ఇదేమయినా నీకు న్యాయంగా ఉందా?'' అంటూ ఒకమ్మాయి దుయ్యబట్టింది రాధని.

ఇంకో అమ్మాయి రెచ్చిపోతూ ''అసలు నీవు ఇక్కడికి దేనికి వచ్చావు? ప్రదేశాలు చూడటానికా? షూటింగ్ చూడటానికా? అలా అయితే నువ్వు ఒక్కదానివే రాలేకపోయావా? మా అందరినీ ఎందుకు తీసుకొచ్చినట్లు, సాయానికా, లేక మీ ఇంట్లో వారికి నమ్మకం కుదిరంచేందుకా? అసలు మీ అన్నయ్యకి ఈ విషయం తెలిస్తే యింకేమయినా ఉందా, నిన్నూ నీతూపాటు మమ్మల్నీ కూడా చంపేయడూ! ఎందుకిలి చేసావ్? అంది. రాధ ఏమీ మాట్లానేలేదు. మరో పమ్మాయి అడిగింది అనుమానంగా. ''షూటింగ్‌కే వెళ్ళాశా, లేక యాక్టింగ్ చేసి వచ్చావా కొంపముంచీ... ఇంకేం లేదు, మీ అన్నయ్య నిన్ను రేపు ఏ తెరమీదయినా చూసాడంటే చంపిపారేస్తాడు నిర్ధాక్షణ్యంగా నిన్నూ, ఎంకరేజ్ చేసి తీసుకెళ్ళారా అంటూ మా అందరినీ కాల్చిపారేస్తాడు కూడా! మీ అన్నయ్యకి ఎందుకో అసలే సినిమావాళ్ళంటేనే గిట్టదుకదా! మీ వదినకి ఆశ నటించాలని అవకాశం కూడా వచ్చింది నటిచడానికి. అయినా వద్దన్నాడు. అయినా మీ వదినలో ఆ నటించాలనే కోరిక చచ్చి ఉంటుందా? చావదు! ఆ ఆశ తుడిపేసుకున్నట్లు నటించిందంతే! పెళ్ళికోసం! అలాగే తార విషయంలోనూ మీ అన్నయ్య రెచ్చిపోయే వినోద్‌తో విరోధం తెచ్చుకున్నాడు. అలాంటిది నీవు షూటింగ్‌లోనే ఉన్నావని తెలిస్తే ఇంకేముందీ? నీ పని కతమ్! మా పనీ కతమ్!'' అంది ఊగిపోతూ అరుస్తూ.

''ఇంతకీ అక్కడేం చూసావే?' ఒకరు

''ఎవరినయినా లవ్ చేసావా, అందులో?'' మరొకరు.

''అంతేనే అందుకే ప్లాన్ వేసుకుని ఇక్కడిదాకా వచ్చింది, మనల్నీ తీసుకువచ్చింది''

''ఇంతకీ ఎవరయివుంటారు?''

''హీరో!'' ఒకరూ

''కాదే!'' మరొకరు

''మరి?'' వేరొకరు

''నిర్మాతని లవ్ చేసుకుంటుంది. దీనికే సినిమా ఆశ ఎక్కువకదా, అతను దానిని పెట్టుకుని చాలా సినిమాలు తీస్తాడని ఆశ. సినిమాల ఆశ. సినిమా పిచ్చి దీనికీ పట్టుకుంది. ఆ 'ఆశలవలయం'లో చిక్కుకున్న వారెవరూ బయటపడలేరు. కూరుకుపోవాల్సిందే. నిండా మునిగిపోవాల్సిందే! 'ఆశలవలయం' అది! ఇరుక్కుంటే కోరుకున్నా తెగని గట్టి చిక్కంతో నేసిన వల అది'' అంటూ ఒకరు, ''సినిమా అన్నది తెరమీద చూడటం వరకే బావుంటుంది

కానీ, ఆ ప్రపంచంలోకి వెళ్ళకూడదు. అదో రంగులవల, రంగుహంగుల కల, అద్దాలమేడ, అందులోకిపోయినే, ఆ ఆశల్లో చిక్కుకున్నా జీవితం దుర్లభం అయిపోతుంది. “తెలిసి అడుసు తొక్కనేల, తిరిగి కాలు కడుగనేల అయితేనేమి పుట్టిన పేడ వాసన కాలుకడిగిన పోవునా ఏమి?” మరొకరి వ్యంగ్యం నీతుల మాటలు ఇలా అందరూ కసీ, కక్ష్యగా తలోమాట అంటూ దులిపేసారు. రాధకి తెలుసు! తను చేసింది తప్పేనని. వాళ్ళని తీసుకొచ్చింది మభ్యపెట్టి తనే. అలాంటిది మనోజ్ కోసం తను వెళ్ళిపోయి వీళ్ళని రూమ్‌లోనే పాతుకుపోయేలా చేస్తే వాళ్ళకు మరి కోపం రాదా ఏం? అందుకే అందరో కలిసి దుయ్యబట్టారు. తిట్టసాగారు, కసితీరా, అనుకుంది మనసులో. అయినా ఏ సమాధానం ఎవరికీ ఇవ్వలేదు. నిజం చెప్పలేదు. మరింత వెక్కిరిస్తారు. ఇంట్లో చెప్పేస్తారు, అనే భయంకొద్దీ. ఈ ఊరురాగానే బయటపడిరది. చివరికి వెళ్ళేరోజు వచ్చి కలుసుకుంది. అదీ టిక్కెట్లందరివీ తన దగ్గరే ఉండబట్టీ అందరూ ఆగారు అంతకాలం. అందరూ కోపంగానే తిరుగు ప్రయాణమయ్యారు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 42

***జరిగిన కథ: మనోజ్‌ని వదిలి వెళ్ళేందుకు రాధ మనసులో బాధపడుతుంది. రాధా మనోజ్‌లు ఇద్దరూ అందరినీ ఎదిరించేనా పెళ్ళిచేసుకునేందుకు నిశ్చయించుకుంటారు. రూమ్‌కు వెళ్ళిన రాధను స్నేహితురాళ్ళందరూ చివాట్లు పెడతారు. అందరూ తలోక రకంగానూ మాటలంటారు. ఎవరేమన్నా ఎవరికీ సమాధానం ఇవ్వలేదు. నిజం చెప్పలేదు. అందరూ వెక్కిరిస్తారని. చివరికి కోపంగానే తిరుగుప్రయాణమవుతారు. ఆ తర్వాత...***

షూటింగ్ వర్కు పూర్తి చేసుకుని తార యింటికి వచ్చింది. ఆమెకు చాలా ఆనందంగా అనిపించింది. ఇంటికి వచ్చేసరికి "అబ్బ... ఎన్ని రోజులయిందో ఇంటి వతావరణాన్ని చూసి" అనుకుంది. వినోద్ తారని పలకరించాడు ఎదురొచ్చి, "షూటింగ్ పూర్తయినట్లేనా?" అంటూ, ఆమె నవ్వుతూ లోపలికి వచ్చి కూర్చుంది. ఆమె ప్రాణానికి ఎంతో హాయి అనిపించింది ఇంటి వాతావరణం. రికాక్సయి కూర్చుంది. రాణి కాఫీలు తెచ్చి, వినోద్‌కీ తారకీ ఇచ్చింది. "అమ్మగారూ బాగున్నారా? యాక్టింగులు బాగా చేసారా? సినిమా ఎప్పుడు వస్తు,ది తెరమీదికి?" అంటూ అడిగితే" యాక్టింగులు ఏమిటే?" అంటూ తార నవ్వీ "ఆఁ బాగా చేసాను. అనీ నేననుకుంటున్నాను. ఇది నా తొలి సినిమాకదా! మీరంతా కూడా చూసీ చెప్తేనేకదా, నేను బాగానే చేసానా లేదా అన్నది నాకు తెలిసేది..." అంది. "అమ్మగారూ అక్కడ బాగానే ఉండిరదా? భోజనం బాగుందా అక్కడ బోర్ కొట్టిందా. ఆఁ అన్నట్లు కుమార్, గీతగార్ల పెళ్ళి జరిగిందమ్మా మీరు లేరు. పాపం వాళ్ళు చిన్నబుచ్చుకున్నారు. ఆడ మేము యాదికి వచ్చామా?" అంటూ ప్రశ్నలమీద ప్రశ్నలు వేస్తుంటే రత్తాలు. తార నవ్వుతూ, "ఇంకా ఏమయినా ప్రశ్నలు ఉన్నాయా అయిపాయాయా? ఉంటే అడిగేయ్! అన్నింటినీ కలిపి ఒకేసారి సమాధానం యిస్తాను..." అంటూ ఆగి, "అక్కడ నాకు బాగానే ఉంది. భోజనం బావుంది. మీరు గుర్తుకువచ్చినా, సార్ ఎలాగూ ఫోన్ యింటికి చేస్తూనే ఉన్నారుకదా అక్కడ ఉన్నప్పుడు అందుకే నేను చెయ్యలేదు. అలిసిపోయి పడుకునేదాన్ని... సార్, ఇక్కడికొచ్చాకా తనే నాకు ఫోన్ చేసాడుకదా రోజూ... అందుకే నేను చెయ్యలేదు ఇంక మీకు! ఎలాగూ రోజూ విషయాలు మీవికూడా నాకు తెలిసేవి..." అంది. వినోద్ "ఇక మీరెళ్ళి మీ పని చూసుకోండి. అమ్మగారు కాస్సేపు రెస్టు తీసుకుంటుంది." అంటూ లేచాడు. తారా, వినోద్, పై గదిలోకి వెళ్ళారు. స్నానంచేసి తార ఫ్రెష్ అయింది. వచ్చి మంచంమీద వాలింది.

"పడుకుంటావా కాస్సేపు?" అడిగాడు వినోద్.

“లేదు ఊరికే నడుం వాల్చా... అంతే!” అంది.

“టిఫిన్ తెమ్మననా పైకే రత్తాలుని?” అడిగాడు.

“వద్దు... భోజనం చేస్తాను త్వరగానే...” చెప్పింది.

“నేను వచ్చాకా ఎవరైనా కొత్త ఆఫర్స్ యిచ్చేవాళ్ళు వచ్చారా? నిన్ను విసిగించారా? పేపర్ ఇంటర్వ్యూలు అంటూ వేధించారా?” అడిగాడు అతను.

“లేదు. అవేం జరగలేదు కానీ, రవితేజగారివే నాలుగు సినిమాలకు సైన్ చేయించుకున్నారు. ఆయన దగ్గరకొచ్చిన ప్రొడ్యూసర్లు ఆయనతోపాటు నాచేతా హీరోయిన్‌గా బుక్‌చేయించుకుని సైన్ చేయించారు. ఆమౌంట్ రవితేజగారు తెచ్చిచ్చారు. ఇక్కడికే! నీకు చెప్పలేదు. వచ్చాక చెప్పి సర్‌ప్రైజ్ చేద్దామని. సేమ్ రేట్” అంది కళ్ళు ఇంతింతవి చేస్తూ. వినోద్ చాలా ఆనందించాడు. ఆమె చెయ్యి అందుకుని షేక్‌హ్యాండ్ ఇస్తూ, “కంగ్రాట్స్... అది సరే, మరి అన్ని పిక్చర్స్ ఒకేసారి అంటే ఎలా కాల్‌షీట్స్ సర్దుతాము. ముందు మనం అడ్వాన్స్ తీసుకున్నవి పూర్తిచెయ్యాలిగా... ఆ తర్వాతే ఉంటుందా రవితేజగారి పిక్చర్స్ షూటింగ్‌లు?...” అన్నాడు. “లేదు... వాళ్ళవే లేటుగా స్టార్టవుతున్నాయి. ఈయనవి మళ్ళీ వరసగా కంటిన్యూ డేట్స్ ఉంటున్నాయి. ఒకటయ్యాక ఒకటిగా. ఈ డేట్స్ చూసుకుని ఆ నాలుగు సినిమాలకి అడ్జెస్ట్‌మెంట్స్ డేట్స్ యిద్దాము. నేను మాటల సందర్భంలో నీవు యింటి దగ్గరే వాళ్ళందరినీ ఇక్కడే కుదిర్చినట్లుగా చెప్పాను. అందుకే సమస్య రాలేదు. కానీ, డేట్స్ ముందు ఆయన బుక్‌చేసుకున్నాడు తెలివిగా!” అంది. వినోద్ ఆలోచనలో పడ్డాడు. తర్వాత “సరే ఈయనని ముందు వరుసగా అయిపోనీ, ఆ తర్వాత వాళ్ళకు ఇద్దాం... మంచి పనిచసావ్ సైన్‌చేసీ, విషయం ఇంటిదగ్గరే నేనే కుదిర్చినట్లుగా బాగా చెవికేసావ్! ఇంకేం, చేయలేకుకదా అతను. ఒక సినిమాతో ఎనిమిది సినిమాల ఆఫర్లు వచ్చాయి. సైన్ చేసావు. చాలా జాగ్రత్తగా ఇన్నీ పూర్తచేసుకోవాలి తెలివిగా! అన్నీ హిట్ కొట్టాలిసుమా! ఒక్కో నీ సినిమా రెండొందల రోజులయినా కనీసం ఆడాలి, ఆఁ....” అన్నాడు. అతను “ఆకలేస్తోందా?” అంటూ అడిగాడు. “ఊఁ’ అంది. “అయితే పద కిందికి వెళ్ళి భోజనం చేద్దాం!” అంటూ లేచాడు.

ఆమె లేచింది. ఇద్దరూ కిందికి వచ్చారు. రత్తాలు భోజనం పడ్డించింది. ఇద్దరూ, హాయిగా కడుపునిండా భోంచేసారు. వచ్చి హాల్లో కూర్చున్నారు. అప్పుడు వచ్చాడు రవితేజ. వస్తూనే “తారా, బీకేర్‌ఫుల్... ఏమాత్రం మీ సంబంధం బయటికి రాకూడదు. ప్రెస్ వాళ్ళు వస్తూపోతూ ఉంటారు.” అంటూ బ్రీఫ్‌కేస్ వినోద్‌కి అందిస్తూ “ఈమె అడ్వాన్స్‌లు అన్నీ అవి! ఇరవై లక్షలు! ఒక్కో సినిమాకి ఐదేసి లక్షలు చొప్పున నాలుగు సినిమాలకీ కలిపి ఇరవై యిస్తున్నాను. మిగిలినవి షరా మామూలు. హ్యాపీనేనా? వరసగా చేస్తున్నాను నాలుగు.

మధ్యలో గ్యాప్ ఉండదు. తార పూర్తి బిజీ....'' అంటూ వినోద్‌ని పక్కకి తీసుకెళ్ళి ''జాగ్రత్త తారని ఏమీ రెచ్చకొట్టవద్దు... అడ్వాన్స్‌లన్నీ తిప్పి ఇప్పించేసి సినిమాలకు గుడ్‌బై చెప్పేస్తుంది.... ఆమెని అంతంతమాత్రంగానే ఉంచాలి. ఏమనకు,'' అంటో చెప్పి వచ్చి కూర్చున్నాడు. రత్తాలు కాఫీ తెచ్చి ఇచ్చింది. ''ఏమిటో, ఆ గుసగుసలు, డైరెక్టరుగారు, నీవూ...? తెలుసుకోవచ్చా?'' అంటూ అడిగింది తార. అతనేం చెప్తాడో, చెప్పాడో తనకు తెలిసినా, తెలియనట్లే ఫోజుపెడ్తూ అడిగింది తార వినోద్‌ని. వినోద్ తడుపుకోకుండా ''ఆఁ, ఏం లేదు నీకు దిష్టతీయించమన్నారు. అక్కడ చాలామంది దిష్టికొట్టారటగా! అందుకే నీకెక్కడ గ్లామర్ తగ్గిపోతుందోననీ భయంతో ముందు జాగ్రత్తగా దిష్టి తీయించమన్నారు'' అన్నాడు వినోద్. తారనవ్వి ఊరుకుంది. రవితేజ కాఫీ తాగి, తర్వాత షూటింగ్ ఓపెనింగ్ డేట్ చెప్పి వెళ్ళిపోయాడు. ''ఆయనకి కంగారు... నేనెక్కడ ఎవరి సినిమాలకి ముందుగా డేట్స్ యిచ్చేసి వెళ్ళిపోతానో, తనకి చెయ్యనో, రేటు పెంచేస్తానో అనీ భయం! అందుకే కంగారుగా డేట్ ముందుగానే ఫిక్స చేసేసాడు. ఇంకా ఈ సినిమాకి డబ్బింగ్, రీ రికార్డింగ్, తొలి క్యాసెట్ రావటం. ఆడియో రిలీజ్, యింకా ఎన్ని పనులున్నాయి. అయినా, అది మొదలు పెట్టేస్తున్నాడు. ఆ నిర్మాతదీ, నాదీ గ్రిప్ పోకూడదని!'' అంది ఆశ్చర్యపోతూ.

''సరే మనకేం బాధః ఆ బాధలూ ఆ బాధ్యతలూ అన్నీ ఆయనవే కదా అంటూ'' రా, పైకి వెళదాం'' అంటూ నడిచాడు. ఇద్దరూ పైకి వెళ్ళారు. బ్రీఫ్‌కేస్ తెరిచి ఇరవై లక్షలూ లెక్కచూసుకున్నారు. అతను అవి బీరువాలో ఉంచబోతే ఆమె అంది ''వెళ్ళి బ్యాంక్‌లో వేసిరా... ఇంట్లో అంత డబ్బు ఎందుకు? ఇంకా బ్యాంక్ టైం ఉందిగా! వెళ్ళిరా! బద్ధకించకు!'' అంది అతనూ ఓ క్షణంపాటు ఆలోచించి ఆమె సలహా పాటించాలనుకున్నాడు. ''సరే వెళ్ళవస్తాను. ఈలోగా రెస్ట్‌తీసుకో అన్నాడు. తలుపు దగ్గరగా వేసి కిందికి దిగాడు బ్రీఫ్‌తో. తార నడుంవాల్చింది. ఆమెకు తన ఆందంతోనే కదా అంత డబ్బు వచ్చింది అని, దేవుడు ఇచ్చిన అందానికి తోడు వినోద్ ప్రోత్సాహం, అతని చలవే కదా!'' అనుకుంది. నిండా ములిగాకా చలేమిటి సంపాదించి పారేయకా...'' అనుకుంది. మళ్ళీ. ఇంతలో వినోద్ వచ్చాడు. ఆమె ఆశ్చర్యపోయింది వెళ్ళలేదా అని అడిగింది. అక్కడ పని పావుగంట అంతేకదా... అంటూ మొత్తం పాస్‌బుక్‌లన్నీ చూపించాడు. తొమ్మిది బుక్స్. ఒక్కోదాంట్లో ఐదేసి లక్షలు. అన్నీ ఆమె పేరుతోనే ఉండటం చూసి ఆశ్చర్యపోయింది. నోరుతెరిచి చూస్తుండిపోయింది. ఇంకా మూడు లక్షలు సేఫ్‌సైడ్ ఇంట్లో ఉంచాను. మొత్తం నీ పేర వచ్చినవి మొదటి ఎనిమిది తర్వాత ఇరవై, ఇప్పుడు రవితేజ ఇచిన్సనవి ఇరవై మొత్తంలో తొమ్మిదిచోట్ల ఎకౌంట్స్ ఓపెన్ చేసి నీపేరే ఐదేసి లక్షలు వేసాను. మిగిలిన మూడు నీ వాడకాలకు ఇంట్లో ఉంచాను. అంటూంటే, గబాల్న వచ్చి తార అతనిని కౌగలించుకుంది. మనసులో మాత్రం ''నిన్ను నేను అనవసరంగా అపార్థం చేసుకున్నాను. నీవు ఓ డబ్బు మనిషివనీ, నన్ను క్షమించు'' అనుకుంది. కానీ అతను మాత్రం రెస్పాన్స్ ఇవ్వకుండా

ఎవరైనా నీకోసం వచ్చినా బాగుండదు! పద కిందకి వెడదాం అక్కడే కూర్చుందాం. లేదా నువ్వు పడుకో కాస్సేపు నేను కిందికి వెళ్తా” ఐ.టి. గోడవ రాకుండా డబ్బు అలా రకరకాల బ్యాంకుల్లో వేసా ముందు చెప్పాల్సింది మర్చిపోయా అంటూ అతను కదిలాడు.

*(ఇంకావుంది)*

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 43

***జరిగిన కథ: తార షూటింగ్ ముగించుకుని ఇంటికి వస్తుంది. రత్తాలు, రాణి కుశలప్రశ్నలు వేస్తారు. వినోద్‌కూడా విశేషాలు వివరంగా అడుగుతాడు. రవితేజ మరొక నాలుగు సినిమాలకు సైన్ చేయించుకున్నట్లు చెప్తుంది. రవితేజ వచ్చి నాలుగు సినిమాలకు అడ్వాన్స్‌గా ఇరవై లక్షలు ఇస్తాడు. డబ్బు ఇచ్చాక వినోద్‌కు రవితేజ మళ్ళీ జాగ్రత్తలు చెప్తాడు. వచ్చిన డబ్బంతా బ్యాంకులో వేసి వచ్చి పాస్‌బుక్స్ అన్నీ తారకు చూపిస్తాడు వినోద్. అన్నీ తన పేరులో ఉండటం చూసి ఆశ్చర్యపోతుంది తార. విన్‌ద్‌ను డబ్బుమనిషి అనుకున్నందుకు మనసులోనే క్షమాపణ కోరుకుంటుంది తార. ఆ తర్వాత....***

సాయంత్రం గీత, కుమార్ వచ్చారు. అందరూ కలిసి చాలాసేపు మాట్లాడుకున్నారు. రత్తాలు అందరికీ భోజనం సిద్ధం చేసింది. అందరూ కలిసి భోజనం చేసారు. వినోద్, తార సరదాగానే మామూలుగానే ఇదివరకటి దంపతుల్లాగానే కనపించేసరికి కుమార్ ఆనందించాడు. "హమ్మయ్యా వీళ్ళలో అవగాహన వచ్చినట్లుంది కలిసిమెలిసి పనిచేసుకుంటున్నారు. ఈ సినిమావల్ల ఎక్కడ వీళ్ళలో చీలిక వస్తుందోనని భయపడ్డా" అనుకుంటూ వాళ్ళనే చూస్తున్నాడు. వినోద్ అడిగాడు కుమార్‌ని "ఏమిటలా చూస్తున్నావ్?" అంటూ- "ఏంలేదు. మనమందరం కలిసి భోజనం చేసి ఇలా చాలారోజులయింది కదా అనీ ఆలోచిస్తున్నాను. పైగా ఇప్పుడు మాకు పెళ్ళవటంతో గీతా మనతో విందుభోజనానికి కలిసింది" అన్నాడు. తన మనసులోని అసలుమాటని చెప్పకుండా మాట మారుస్తూ, అందరూ అవునంటే అవు అనుకున్నారు. ఇంకాసేపు కూర్చొని గీతాకుమార్‌లు బయలుదేరారు. వాళ్ళు అటు వెళ్ళంగానే తార వెళ్ళి పడుకుంది. వినోద్ కూడా వచ్చి లైటార్పి పడుకున్నాడు.

* * *

"బావా..." అంటూ అరుస్తూ పెట్టేబేడాతో వచ్చిందిఊహ. ఊహని చూస్తూ వినోద్ ఆశ్చర్యపోయాడు. ఫారిన్‌లో ఉండీ వచ్చినా, చదివినా, అక్కడ ఏళ్ళ తరబడి అలవాటుపడినా ఆమె ఏమాత్రం మారకుండా అలా చురుకుగా చనువుగా చిన్నపిల్లలా అరుస్తూ రావటం నిజంగా వినోద్‌కి ఆశ్చర్యమే అనిపించింది. అలా చూస్తుండిపోయాడు. నిజంగా ఊహేనా, నామరదలేనా? నీ! ఆమె అతని దగ్గరగా వచ్చి నెత్తిమీద టప్పున కొట్టి "పోనీ, ఇది గుర్తుందా? నేను గుర్తులేకపోయినా" అంటూ మరొకటి ఇవ్వబోతుంటే, అతను కంగారుపడుతూ, ఎవరయినా చూసారా అనుకుంటూ చుట్టూ చూసాడు. అప్పటికే ఆమె

అరుపువినీ రత్తాలు, రాణి, తార రానే వచ్చారు. అంతా చూసారు. విన్నారు. వాళ్ళూ ఆశ్చర్యపోయారు ఆమె చనువుకీ, ఆ కొట్టడానికీ, అతను చూసే సారా అంతా అనుకునీ మనసులో, "రా ఇంక కొట్టకు నిన్నూ నీ మొట్టికాయల్ని ఎలా మర్చిపోగలను ఇప్పటికీ కూడా... రాక్షసివికదా! ఇంకా, మీ బుద్ధులు ఏం మారలేదన్నమాట!" అంటూ లోపలికి ఆహ్వానించాడు. ఆమె వచ్చి కూర్చుంది. ఆమె చేతిలోంచి సూట్‌కేసులు, బ్యాగ్‌లు రాణీ, రత్తాలు అందుకున్నారు. ఊహ కూర్చుని ఓసారి ఇల్లంతా కళ్ళతోనే కలయచూసింది. ఆమె అందమంతా కళ్ళలోనే ఉంటుంది. చాలా అట్రాక్టివ్ ఫేస్ ఆమెది. డ్రెస్‌లో, పోనీలో, సింపుల్ తయారీలో అందంగా కనిపిస్తుంది. ఫారిన్‌లో ఉంది, చదివింది. అందుకే సోషల్‌గా మూవ్ అవుతోంది. మంచి రంగు తేలి ఉంది. వినోద్ కూర్చుంటే వచ్చి పక్కనే కూర్చుంది. తార ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చుంది. వినోద్‌ని గడిగడీకి గట్టి చరుస్తూ "నీ భర్యా, అదే నా అక్క చాలా బావుంది. అందుకే సినీస్టార్ అయ్యింది కదూ?" అంది, గుండ్రంగా కళ్ళుతిప్పుతూ, తల ఎగరేస్తూ.

"నీకూ?" అంటూ వినోద్ ఏదో అడగబోతోంటే "నాకు అంతా తెలుసు!" అంది మళ్ళీ తారపక్కనే వచ్చికోర్చుంటూ. "నువ్వు చాలా బావున్నావు. నాకు బాగా నచ్చావు. బావ సెలక్షన్ సూపర్‌గా ఉంది. అందుకే నీకు సినీ ఆఫర్స్ వచ్చి వుంటాయి. అక్కా! ఎనీహవ్ నీకు నా తరపున కంగ్రాట్స్ చెప్తున్నా.." అంది ఆమె చొరవకి తారకి ఆశ్చర్యంగా ఉంది. రత్తాలు హార్లిక్స్ కలిపి తీసుకొచ్చింది. ఊహకి ఇచ్చింది. "నేను పాలు తాగుతానా, తాగను కమ్మని కాఫీ పట్టుకురా. ఆనందంగా ఇష్టంగా తాగుతాను" అంది. ఆ మాట అందరికీ మరింత విడ్డూరంగా అనిపించింది. సహజంగానే ఊహ చాలా కలివిడి అయిన మనిషి. ఎవరితో అయినాసరే ఇట్టే కలిసిపోతుంది. కొత్తా పాతా అనేది లేకుండా. అందులోనూ తనకున్నది ఏకైన బావ వినోద్ ఒక్కడే. తల్లిదండ్రులకి వినోద్ ఒక్కడే ఎలా కొడుకో. ఊహ తల్లిదండ్రులకీ ఊహ ఒక్కర్తే సంతానం. ఇద్దరూ కలిసి తిరుగారు. ఇద్దరూ చాలా ఏళ్ళు కలిసే పెరిగారు. ఓ ఆరేళ్ళ క్రితమే వాళ్ళు ఫారిన్ వెళ్ళారు. అక్కడ మిగతా చదువు చదువుకుంది ఊహ. ఈలోగా వినోద్ ప్రేమించడాలు, తారని పెళ్ళిచేసుకోడాలూ కూడా జరిగిపోయాయి. అవి ఊహ తల్లిదండ్రులను బాధించాయి. అందుకే వీళ్ళతో సంబంధం తెంచుకున్నారు. మాటలు మానుకున్నారు. కానీ ఈ మధ్యకాలంలో వాళ్ళు యాక్సిడెంటుకు గురై మరణించారు. ఒంటరిగా ఉండలేకా, అక్కడ ఊహ, ఇండియాకి వచ్చింది. మావయ్య ఇంటికి వచ్చి చేరింది బావలేనిదే ఆమె అక్కడ ఉండలేక వద్దన్నా వినకుండా అత్తయ్యనీ, మావయ్యనీ ఎదిరించి మరీ పెట్టేబేడాతో సహా వచ్చి వినోద్‌ని చేరింది. ఆమెకి వినోద్ బావదగ్గరే ఉండిపోవాలనేది సరదా, ఐడియా! దానికి తగ్గట్లు తారా ఆమెకి బాగా నచ్చింది. రత్తాలు కాఫీ తెచ్చింది. ఊహ తాగింది. "నీవు ఫారిన్‌లో ఉన్నా ఈ కాఫీ అలవాటు యింకా పోలేదా ఊహా?" అడిగాడు. "పోయింది. కానీ, ఇక్కడికొచ్చాకే మళ్ళీ అలవాటు చేసుకున్నా," అంది నవ్వేస్తూ. ఊహ

తారని ఆనుకుని చిన్నపిల్లలా కోర్చుంది. పంజాబీ డ్రస్సులో ఊహ అందంగా అనిపించింది తారకి!

"అత్తయ్యా, మావయ్యా అమ్మావాళ్ళు దగ్గర ఉన్నారా?" అడిగాడు వినోద్. "లేదు!" చెప్పింది. "మరి?" ఆశ్చర్యంగా అడిగాడు. ఆమె మాట్లాడలేదు. మౌనంగా తలదించుకుంది. "ఏయ్ ఊహా, నిన్నే అమ్మావాళ్ళు నీతో ఇండియాకి రాలేదా? అక్కడే ఉన్నారా? మరి నీవొక్కదానివే ఎందుకొచ్చినట్లు, ఏం పనిమీద వచ్చినట్లు, మ్యారేజ్ అయిందా నీకు కొంపదీసి మన ఇండియా వాడినే కట్టుకుని మరీ ఇక్కడికి వచ్చేసావా, అక్కడే అమ్మానాన్నలను వదిలేసి!" అంటూ అడిగాడు. "నేను అమ్మానాన్నలను ఏం వదల్లేదు! వాళ్ళే నన్ను వదిలేసారు!" అంది మళ్ళీ తలదించుకునీ, "ఎలా?" అన్నాడు. పై లోకానికి వెళ్ళిపోయారు ఇద్దరూ నన్ను ఇక్కడే వదిలేసి..." అంది. ఆ మాటలకి అందరూ షాక్ తిన్నారు. వినోద్ ఆమె తలని పైకెత్తాడు. ఆమె కంటినిండా నీరు నిండి ఉంది. "ఏడుస్తున్నావా? పిచ్చిపిల్లా? అసలేం జరిగింది, వివరంగా చెప్పు! ఈ సంగతి అమ్మానాన్నలకు తెలుసా? వాళ్ళు నాకెందుకు నచ్చలేదు? నేను మరీ అంత కానివాడినయిపోయానా వాళ్ళకి?" అంటూ కోపంగానూ బాధగానూ ఆశ్చర్యంగానూ అన్నాడు వినోద్!

నేను వచ్చాకే వాళ్ళకీ తెలిసింది. అందాకా తెలీదు. ఓ లాయర్ అంకుల్ నాకు అన్ని సెటిల్‌మెంట్స్ చేసి ఇండియాకి పంపించాడు. అక్కడ అన్నీ క్లియర్ చేసుకు వచ్చేస్తాను. వచ్చాకే చెప్పాదమనీ ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. ఎలాగూ ఎవరూ రాలేరు. నాకే డెడ్‌బాడీస్ ఇవ్వలేదు వాళ్ళు. ఎలాగో నన్ను నేను కంట్రోల్ చేసుకుని బయటపడ్డాను. వచ్చాకా అమ్మావాళ్ళకి చెప్పాను. వాళ్ళూ బాధపడ్డారు. ఓ నాల్గురోజులు గడిపి నీదగ్గరకొచ్చేసాను. వాళ్ళకు నీమీద చాలాకోపంగా ఉంది. అక్కని సినిమాల్లో చేర్పించావని, అందుకే నన్నూ నీ దగ్గరకు వెళ్ళొద్దని అన్నారు. అయినా ఎదిరించీ ఏడ్డీ వచ్చేసాను" అంటూ తనివితీరా దుఃఖం ఆపులేకా ఏడ్చింది. వినోద్‌కి కళ్ళనీళ్ళు వచ్చాయి. అత్తామామలు చనిపోయినందుకు.

పాపం ఊహ ఒంటరిదైపోయినందుకు. తార ఊహని దగ్గరగా తీసుకుంది. తనకీ కళ్ళనీళ్ళు వచ్చాయి. ఆమె ఒంటరితనానికీ బావమీద ఉన్న ఆమె గౌరవానికీ ప్రేమకీ. అసలు తనస్థానం ఆమెదే పాపం. అనుకుంది మనసులో. అందుకే ఊహంటే జాలేసింది. తలవళ్ళో పెట్టుకునీ నిమురుతూ, "ఈరోజు నుంచీ ఈ యిల్లు నీదే. నీవు ఇక్కడే ఉండిపో. ఎక్కడికీ వెళ్ళక్కర్లేదు. మనమంతా హాయిగా ఆనందంగా కలిసి ఉందాము. ఈ యింట్లో నీకేం లోటురాదు. సరేనా?" అంది ఊహతో. ఊహ గట్టిగా హత్తుకుంది ఏడుస్తూ తారని. తారని మెచ్చుకోలుగా చూశాడు వినోద్. ఆమె మంచిమనసుకు ఆనందించాడు. తర్వాత ఊహకి ఓ

గది కేటాయించింది తార. ఊహ సామాన్లు అందులో సర్దింది రాణి రత్తాలు. అందరూ కలిసి భోజనం అయిందనిపించారు. ఊహని రెస్టుతీసుకోమన్నాడు వినోద్. మళ్ళీ అక్క షూటింగులకి వెళ్ళిపోతుంది. అప్పుడు నేను రెస్టుగానే ఉంటానుగా, అందుకే అక్కడ ఉన్నంతసేపూ గోల తప్పదు. నాకు అక్క కబుర్లు నీతో అల్లరి ఇదే ఆనందంగా ఉంటుంది. ఇలా ఉంటేనే అమ్మానాన్నలని మర్చిపోగలుగుతాను అంది ఊహ.

"నీవు వచ్చిన కాసేపట్లోనే ఈ యిల్లు సందడిగా, కళకళల్లాడుతూ ఉంది నా కంటికి" అంటూ తార ఊహకి సర్దిచెప్పింది. ఊహ తారకి కిస్ ఇచ్చింది.

వినోద్ మనసులో చాలా ఆనందిస్తున్నాడు. తనవద్ద డబ్బునాన్న డబ్బుతోనే బతకలేదుగా వంటరిగా పాపం, ఇంకా నయం, ఊహకి తార అండగా నిలుస్తానంది, ఆశ్రయమిచ్చింది. అనుకుంటూ సంతోషించాడు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 44

***జరిగిన కథ: ఊహ రాకకు వినోద్ ఆశ్చర్యపోతాడు. ఆమె కొత్త లేకుండా మాట్లాడ్డం చూసి రత్తాలు, రాణి, తార అందరూ ఆశ్చర్యపోతారు. తల్లిదండ్రులను యాక్సిడెంట్‌లో కోల్పోయిన ఊహ ఇండియాకి వచ్చి, తన అత్తయ్యా మావయ్య వద్దన్నా బావ వినోద్ ఇంటికి వస్తుంది. ఊహ తల్లిదండ్రులను కోల్పోయిన విషయం విని వినోద్‌కూ కళ్ళనీళ్ళు తిరుగుతాయి. ఊహపై జాలితో తార, దగ్గరకు తీసుకుని ఇక్కడే ఉండమని, అందరూ హాయిగా కలిసి ఉందామని చెప్తుంది. ఊహకు తార అండగా నిలుస్తానన్నందుకు సంతోషిస్తాడు వినోద్. ఆ తర్వాత...***

ఉదయం కాఫీ, టిఫిన్‌లు అవగానే రత్తాలుతో తార అంది "రత్తాలు, నువ్వు అమ్మదగ్గరకు వెళ్తావా, యింక? నేను షూటింగునుంచి వచ్చేసానుకదా, ఇకపై షూటింగంతా కొత్త సినిమాలవి ఇక్కడే ఉంటాయి. అందుకనీ, నేను రాత్రికయినా ఇంటికే వచ్చేస్తాను. రాణీకి తోడుకోసం కదా నువ్వు వచ్చింది. అమ్మ నిన్ను పంపించింది కొన్నాళ్ళకోసమనీ... ఒకవేళ నేను పై ఊళ్ళు వెళ్ళాల్సివచ్చినా, రాణికి, సార్. ఊహ కూడా ఉంటారు ఇంట్లో. అందుకనీ పాపం అమ్మావాళ్ళు ఇంట్లో నీ అసరాలేక ఇబ్బంది పడతారేమో ఈరోజు వెళ్ళు అక్కడికి" అంది రత్తాలు ఏడుపుముఖం పెట్టింది. మరో నిమిషం అవకుండానే ఏడ్చేసింది కూడా! కంగారుపడుతూ తార అడిగింది! "ఏఁ, ఎందుకు ఏడుస్తున్నావు, పొమ్మన్నాననా?" అంది. రత్తాలు ఏడుస్తూ," అది కాదమ్మా, మీ తానకి నేను రావటానికీ మీ అమ్మగోరు నాన్నగోరు ఒప్పుకోలేదు. వద్దని చెప్పారు. నేనే నా కూతురువంటరిగా ఉండలేదు అది సిన్నపిల్ల, నేను ఎల్తాను అన్నాను. అయితే, ఆడికిపోయినదానివి ఇక ఈడకు ఎప్పుడూ రాకు. మామాట కాదని అది సినిమాలలో చేరింది, మాకు డ్యాన్సులు వరకే సమ్మతి, కానీ అందరితో నటించే ఆ నటనలు మాకు సమ్మతికాదు. దానిచేష్టలు వలన దాని అత్తారితో మేము తిట్లుతిన్నాము. అందుకనీ ఇంక దానికీ మాకూ ఎటువంటి సంబంధం లేదు, ఉండదు. మాకు కూతురు లేనట్లే లెక్కగా అనుకున్నాము. అటువంటి యింటికి నీవూ వెళ్తే ఒక రాకు మా యింటికి పనికి. ఇక నీ యిష్టం." అన్నారమ్మా, నేనే నా కూతిరికోసం, మీకోసం వచ్చేసాను. 'స్టేజిలెక్కి తైతెక్కలాడితే లేని తప్పు సినిమాలు చేస్తే వచ్చిందా అంటూ నాలుగూ జాడిరచేసి వచ్చేసానమ్మా. ఇంక నాకు ఆడ స్థానంలేదు. నేనూ నా కూతురూ ఈడే మీకాడ పనిచేసుకుంటూ బతికేస్తాం..." అంది ఏడుస్తూనే. ఆ మాటలు వినీ ఊహ, వినోద్, తార, రాణి కూడా ఆశ్చర్యపోయారు.

"తార అంటే అమ్మానాన్నలకి అంత గిట్టకుండా పోయిందా రత్తాలూ, అయితే మాతో యింక వాళ్ళు తెగతెంపులు చేసుకున్నట్లేనా? ఏనాటికయినా కోపం తగ్గీ వాళ్ళే వస్తారులే అనుకున్నాను. అయితే ఆ ఆశ ఇంక లేదన్నమాట." తార బాధా కళ్ళుతుడుచుకుంటూ అంది.

"పోనీలెండమ్మా మీ చుట్టూ మేమంతా లేమా?" రత్తాలు అంది.

"ఊహ చెప్పినదానిని బట్టి చూస్తూ ఇంక మా అమ్మానాన్నలూ మన గడపదొక్కేలా లేరు! ఆఖరికి, నేను కావాలనుకున్న ఊహనే పాపం, తల్లిదండ్రీపోయి బాధతో ఉందన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా పంపేసారు. ఇంక తమయింటికి రావద్దని. సినిమాలలో నటిస్తే తప్పా? ఎందుకు వీళ్ళందరికీ ఇంత కక్ష? ఇంకా నయం, కుమార్ అయినా మారాడు కాస్త..." అంటూ వినోద్ బాధపడ్డాడు. ఊహ అంది "పోనీలేబావా, మీరిద్దరూ అవేం పట్టించుకోకండి. మీ ఆశలు మీవి! మీ ఆశయాలు మీవి! ఎవరు గౌరవిస్తేనేం. ఎవరు గౌరవించకుంటేనేం? మేమంతా ఉన్నాము మీకు! అదిచాలదా? మీరు కావాలనుకున్నవారే మీవాళ్ళు! మీరు వద్దనుకున్న వాళ్ళు మీకూ ఏమీకారు." అంది. "అంతేనంటావా?" అన్నాడు వినోద్. తార ఇంకేం మాట్లడలేదు. ఈలోగా, ఇంటి ముందు కారాగటం, రవితేజ దిగి రావటం రెండూ జరిగాయి. వస్తూనే "ఏమిటీ, అందరూ చేరి డైనింగ్‌హాల్ సమావేశం పెట్టుకున్నారా?" అంటూ నవ్వుతూ అడిగాడు. "అదేంలేదు, రండి, ఇప్పుడే కాఫీ టిఫిన్‌లు ముగించాం అంతే" అంది తార. వినోద్ నవ్వుతూ సీటు చూపించాడు. రవితేజ కూర్చుంటూ ఊహని చూస్తూ "ఈ అమ్మాయి ఎవరూ? నీ ఫ్రెండా తారా?" అంటూ అడిగాడు. "కాదు, మా మరదలు..." అన్నాడు వినోద్. రవితేజ మళ్ళీ అన్నాడు. "అమ్మాయి చాలాబావుంది, స్లిమ్‌గా ఉంది! యాక్టింగ్ మీద ఇంట్రస్ట్ ఉందా?" అడిగాడు చిన్నగానవ్వి. "లేదు ఆమెకలాంటివి ఏం ఇష్టంలేదు. తారకి తప్ప ఇంకెవరికీ ఆ ఇంట్రస్టులు లేవు" అంటూ ఊహని చూసి, నీకేదో పై గదిలో పనుందన్నావుకదా వెళ్ళి చేసుకో పో," అన్నాడు. ఊహ వెళ్ళిపోయింది అర్థంచేసుకుని. తారకి షూటింగ్ షెడ్యూల్ చెప్పి రవితేజ బయల్దేరాడు. మర్నాటి నుంచి షూటింగ్ మొదలయ్యింది. నిత్యం వెళ్ళి వస్తోంది. క్షణం తీరుబడిలేకుండా కాలం గడిచిపోతూ ఆమెకి షూటింగులు పూర్తయిపోతున్నాయి. ఫుల్ బిజీగా అయిపోయింది. ఎమౌంట్‌స వచ్చి పడున్నాయి ఎప్పటికప్పుడు. అవి జాగ్రత్తగా బ్యాంక్ చేస్తున్నాడు వినోద్. తార యింట్లో ఉండే సమయం చాలా తక్కువ అయ్యింది. "ఎన్నోసార్లు చెప్పాను తారకి, మధ్య మధ్య గ్యాప్ ఉంచుకుంటూండు, లేదంటే అలిసిపోతావు! అంటూ, " అని చెప్పాడు ఊహతో బాధపడుతూ. ఆమె తోడు లేకా అతనికి ఏ ఆనందంలేని బతుకు అనిపించింది. ఈ మధ్యకాలంలో షూటింగ్ పర్పస్ మీద వేరే వేరే ఊళ్ళూ, రాష్ట్రాలూ కూడా తిరుగుతోంది. అన్నింటా రవితేజ ఉంటున్నాడు. అయినా తను వంటరివాడయ్యాడు. పనీ పాటా లేనివాడయ్యాడు. అదీ అతని బాధంతా. ఏ వ్యాపకం లేకుండా పోయింది. భార్య తెచ్చే

డబ్బులు బ్యాంకుల్లో వేయటంతప్పు. అస్తమానూ అదేమాట అనుకుంటూ బాధపడుతున్నాడు. ఈ మధ్యకాలంలో అతనిలో ఇన్ఫీరియారిటీ కూడా వచ్చినట్లుంది. తనను తానే తిట్టుకుంటూ సణుక్కుంటూ వంటరిగా బతకలేకా చాలా బోర్‌గా ఫీలవుతున్నాడు. ఊహ అది కనిపెట్టి "రా బావా, సరదాగా అటు తిరుగొద్దాం" అంటూ బలవంతంగా అటూ ఇటూ తీసుకుపోవటం ప్రారంభించింది. అలా అతనిలో కొంత మార్పు వచ్చింది. ఇద్దరి మధ్య చాలా చదువు ఏర్పడిరది. తారకన్నా ఊహ చాలా హుషారుగా చలాకీగా ఉంటుంది. మినిషిని ఇట్టే ఆకట్టుకోగలదు. ఇట్టే తనవైపుకి లాక్కోగలదు. ఆమె చలాకీతనం అలాంటిది. అంధుకే వినోద్, మారగలిగి, ఆనందంగా ఉండగలుగుతూన్నాడు. ఆరోజు బావని ఊహ బార్‌కి లాక్కెల్ళింది. అతను రానంటున్నా బలవంతంగా తనకి సరదా అంటూఆతను రానంటున్నా లాక్కెళ్ళింది. ఇద్దరూ డ్రిరక్‌చేసి ఇంటికి వచ్చి చెరో గదినీ ఆశ్రయించారు. కానీ ఇద్దరికీ నిద్దర రాలేదు. ఇద్దరూ ఒకేసారి తలుపులు తీసుకుని బయటకొచ్చారు. కానీ ఎవరితో ఎవరూ మాట్లాడుకోలేదు. వెనుతిరిగారు. కాస్సేపటికి వినోద్ ఊహగదిలోకి వచ్చాడు! లైటార్పింది ఊహ! "అంటే ఆమెకి ఇష్టమేనన్నమ్మాట" మనసులో అనుకున్నాడు వినోద్.

* * *

రాధకి పెళ్ళిచూపులు ఏర్పాటుచేశారు. రాధ తయారవకుండా కూర్చుంది. గీత వచ్చీ "రామ్మా, ముస్తాబవుదుగాని, అవతల వాళ్ళు వచ్చేవేళయింది" అంది. "వదినా, నాకీ పెళ్ళిష్టంలేదు! నేను పెళ్ళిచూపులకి కూర్చోటంకూడా దండగే!" అంది. అలా అంటే ఊరుకుంటారారా కారణం చెప్పమంటారు. అయినా పెళ్ళికొడుకు డాక్టరు. బాగా సంపాదిస్తున్నాడు కూడా! ఇంకేం తక్కువనీ నీకు అతన్ని వద్దనడానికి కారణం? పోనీ ఎవరినయినా నాలా ప్రేమించావా?" "అవును!" "ఎవరినీ?", "మనోజ్‌ని!"

"మనోజా? అతనెవరు?"

"రవితేజగారి అసిస్టెంటు..."

"అతనా! ఆ అసిస్టెంటేం సంపాదించగలడు, రవితేజ మోచేతికింద పనిచేస్తూ అతనిచ్చిన జీతం తీసుకుంటూ, అతనికి అడుగులకు మడుగులొత్తుతూ అతని వల్ల నీకేం సుఖం ఉంటుంది?"

"నాకు సినీ ప్రపంచం అంటే ఇష్టం. నటించాలని ఉండదు! కానీ, ఆ ఫీల్డులోని వ్యక్తులనే ఎవరినో ఒకరిని చేసుకోవాలనే ఆశ నాకు. అది అనుకోకుండా మనోజ్‌తో స్నేహం ప్రేమగా మారింది. పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకున్నాం!"

‘‘మరి, అణాకాణీ సంపాదనతో ఎలా బతకగలవు?’’ అతనితో నీకు పెళ్ళంటే ముఖ్యంగా మీ అన్నయ్య ఒప్పుకోడు. ఇంట్లోంచి గెంటేస్తాడేమోకూడా.. రవితేజగారు నాకు మంచి ఆఫర్ ఇచాఅ సినిమాల్లో నటించడానికి. కానీ, మీ అన్నయ్య తిట్టి ఆ ఆఫర్‌ని పోగొట్టాడు. అలాంటిది, సినిమా వారిని ఒకరిని నీవు కట్టుకుంటానంటే ఒప్పుకుంటాడా? అంది.

**(ఇంకావుంది)**

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 45

***జరిగిన కథ: షూటింగులు ఎక్కువవడంతో తార చాలా బిజీ అయిపోతుంది. ఇంట్లో ఉండే సమయం చాలా తగ్గిపోవడంతో వినోద్ వంటరితనానికి బాధపడుతుంటాడు. ఊహ వినోద్ బాధని అర్థంచేసుకుని, బయటితీసుకెళ్ళడం ప్రారంభిస్తుంది. దాంతో అతనిలో కొంత మార్పు వచ్చింది. రాధకు పెళ్ళిచూపులు ఏర్పాటుచేసిన సందర్భంలో తను మనోజ్‌ని పెళ్ళిచేసుకునే నిర్ణయం తీసుకున్నట్లు చెపుతుంది. గీత, మీ అన్నయ్యకు సినిమా వాళ్ళంటేనే ఇష్టం ఉండదు. మరి ఒకరిని నీవు కట్టుకుంటానంటే ఒప్పుకుంటాడా? అంటుంది. ఆ తర్వాత...***

"కుమార్ ఎలాగూ ఒప్పుకోడు కాబట్టి నువ్వు ఈ డాక్టర్‌నే పెళ్ళిచేసుకుని సుఖపడు... అనవసరంగా ఇంట్లో నీ వల్ల గొడవలు రానీకు. నా మాట విను!" అంది గీత. దానికి కోపంగా రాధ "నీవు, షన్నయ్యావాళ్ళే కావలనుకునీ, వచ్చిన ఛాన్సు వదులుకున్నావు. కానీ, నేను వీళ్ళని వదులుకునయినా అతన్నే  కావాలనుకుంటున్నాను. అతను సొంతంగా రెండు సినిమాలకి డైరెక్షన్ చేస్తున్నాడు ఇప్పుడు. అతని రెండు సినిమాలు ఒకేసారి షూటింగ్ జరుపుకుంటున్నాయి తెలుసా? నాకు కాబోయే భర్త ఓ డైరెక్టరే! అసిస్టెంటూ, లైట్‌బాయ్ కాదు!" అంది. గీత ఆలోచనలో పడిరది. మనసు తనకీ సినిమాపైకే పీకింది. "నేనూ ఈ పెళ్ళిగిళ్ళీకన్నా సినిమాలలో నటించాల్సింది ఆ తారలాగా! అది ఎంచక్కా "ఛమక్ ఛమక్" మంటూ మెరిసిపోతోంది సినీఫీల్డులో. ఈ పాటికీ నాకూ బొలెడన్ని ఆఫర్స్ వచ్చి ఉండేవి. ప్చ్, నాకూ చాలా ఆశగా ఉంది నటించాలని. సినిమాల్లో ఎంజాయ్‌మెంట్, ఎంటర్‌టైన్‌మెంట్, అనుభవించాలనీ ఆశగా కోరికగా ఉంది. ఇంక నాకు అది తీరని కోరికే. తీరని ఆశే మరి" అనుకుంది. రాధని చూస్తే జాలేసింది. ఏం చెయ్యాలో తోచలేదు. "సరే, ఆలోచిద్దాం! ముందయితే ఈ పెళ్ళిచూపుల తతంగం కానియ్యి. తర్వాత నచ్చలేదనో, నీ ప్రేమసంగతో చెప్పేద్దువుగాని, నేను ఓ ఐదునిమిషాలు కూడా నిన్ను పెళ్ళికొడుకు ముందు కూర్చోనీయను సరేనా? బాగా అక్కర్లేదు. మామూలుగానే తయారయిరా, చాలు... ఎలాగూ చేసుకోని పెళ్ళికొడుకేకదా! ఏదో విధంగా నీకు నేను మనోజ్‌తోనే పెళ్ళి జరిపిస్తా. భయపడకు. నా కోరిక తీరలేదు తార హాయిగా ఉంది ఆ ఫీల్డులో. కనీసం నీవయినా నా పేరు చెప్పుకునీ పోయి అక్కడ ఆనందంగా ఓ డైరెక్టరుని కట్టుకున్నానన్న తృప్తి. ఆనందం సంతోషంతో ఉండు" అంది. తర్వాత వాళ్ళు రానే వచ్చారు. కాఫీ టిఫిన్‌లు అయి, పిల్లని తీసుకెఅరమ్మన్నారు. గీత, ఊహ రాధని తీసుకువచ్చారు. ఊహ సమయానికి వచ్చింది గీతని చూడటానికి. అనుకోకుండా వచ్చి, పెళ్ళిచూపులకి హాజరయ్యింది. తార, గీతని

పరిచయంచేసింది ఊహకి. ఎప్పుడయినా తోచకుంటే వెళ్ళి గీతతో రాధతో కాస్సేపు కాలక్షేపం చేసిరా అంది. అందుకే వచ్చింది ఊహ. పెళ్ళికూతురిని తదేకంగా చూసాడు పెళ్ళికొడుకు! అందరూ నవ్వారు. "ఏం బాబూ, మా అమ్మాయి అంతగా నచ్చేసిందా, అలా కళ్ళార్పకుండా చూస్తున్నావు?" రాధ తండ్రి అడిగాడు నవ్వుతూ, అతనిని వెళాకోళం చేస్తూ.

"నీవూ మనోజ్ ప్రేమించుకున్నారుకదూ? మా మనోజ్ చేసుకుంటానన్నది నిన్నేకదూ... నీ పేరు... నీపేరు... ఆఁ, ఆఁ రాధకదూ? నువ్వు మొన్న ఓ వారంపాటు వైజాగ్‌కి షూటింగ్‌కి వచ్చావు కూడా కదూ? అప్పుడే, నీవూ మా మనోజ్ బాగా డీప్‌గా ప్రేమించుకుని, పెళ్ళికూడా చేసుకోవాలని ఓ గట్టి నిర్ణయానికి కూడా వచ్చేసారుకదూ... ఇహీ హీహీ.. నాకిదంతా తెలుసు! వాడు నా బెస్టు ఫ్రెండు. అంతా నాకు చెప్పాడు. ఇదిగో, నీ ఫోటో... ఇది నేను వాడిదగ్గరుంటే లాక్కున్నా సరదాగా ఏడిపించడానికి... అది ఇలాగే నా పర్సులోనే ఉండిపోయింది. అవునూ, నీ ప్రేమగురించి వీళ్ళకు తెలీదా? ఇలా పెళ్ళిచూపులు, నాతో పెళ్ళి ఏర్పాటుచేసారు?" అంటూ గుక్కతిప్పుకోకుండా మొత్తం అంతా కక్కేసాడు. ఆ కుర్రడాక్టరు. అందరూ విస్తుపోయారు. ఆశ్చర్యపోయారు. ఒక్కరినోరూ మెదపలేదు అతనిని వారిస్తూ. ఎందుకంటే అతను చెప్పిదంతా వాస్తవమే అన్నట్లుగా ఓ వారం ఆమె వైజాగ్‌కి వెళ్ళింది నిజమే! అతను చూపించిన ఫోటో ఈమెదే. అందుకే నిజం అందరికీ తెలిసిపోయింది. అందరూ తలదించుకున్నారు. కుమార్ మాత్రం సభ్యత మరిచీ అందరిలో ఆమెని చితకబాదాడు. "మా అందరికీ ఇంత తలవంపులు తెస్తావా? గడపదాటీ ఇంత గూడుపుఠాణీ చేసుకువస్తావా? అసలిదంతా, ఆ తారావాళ్ళవల్లే వచ్చింది" అంటూ రెచ్చిపోయాడు.

కుమార్ తారని, గీతనీ, వినోద్‌నీ కూడా దుయ్యబట్టాడు. బాగా తిట్టాడు నోటికొచ్చినట్లు. పెళ్ళివారు ఇంక లేచివెళ్ళిపోవటమే నయం అనుకున్నారేమో, వెనక్కి చూడకుండా, ఎవరికీ చెప్పకుండా కూడా వెళ్ళిపోయారు. రాధని అడ్డుకున్నందుకు గీతా తిట్లుతింది. ఊహ ఇంటికి వెళ్ళిపోయింది. కుమార్ ఆ వెనువెంటనే తార యింటికి బయలుదేరి వెళ్ళాడు. అప్పుడే తార వచ్చినట్లుంది షూటింగ్ నుంచి, ఇంకా ఫ్రెష్ అవలేదు కూడా. కుమార్ ఆవేశంగా రావటం చూసి వినోద్, తార, ఆశ్చర్యపోయారు. ఊహ ముందుగా ఇంటికి వచ్చినా ఏమీ చెప్పలేదు వాళ్ళకి ఎందుకంటే, తార బాగా అలిసిపోయి అప్పుడే వచ్చింది. అందుకే ఆమె నుంచి ఏ హింట్ రాలేదు వాళ్ళకి. ఏమీ తెలియకా వాళ్ళు మామూలుగానే కుమార్‌ను ఆహ్వానించారు. "ఏరా, అలా వున్నవేం?" అంటూ అడిగాడు వినోద్. "ఆ సినిమావాళఉ్ళ నీ కొంపలో దూరిందేకాక, నాకొంపకీ నిప్పంటించాలనీ చూస్తున్నారు. ఆ మనోజ్‌ట! వాడెవడో లొట్టపీసుగాడ్ని నా చెల్లెలు ప్రేమించిందట, పెళ్ళిచూపులకొచ్చిన పెళ్ళికొడుకు అతని క్లోజ్ ఫ్రెండేనట. అంతా చెప్పాడు" అంటూ తారనిచూస్తూ, నీవు చెడిరదికాకా దాన్నీ చెడకొట్టాలనా, నీ షూటి,గ్ స్పాట్ చెప్పీ దాన్నీ అక్కడికి రప్పించావు. పైగా వాడెవడితోనో

ఫ్రెండ్‌షిప్ చేయించావు. మీ ఇద్దరి పగా మా మీద తీరిందా? లేక, గీతనీ ఈ రొంపిలోకి లాగీ ఇంకా కక్ష తీర్చుకోవాలనుకుంటున్నారా? పోనీ, ఆపనీ చెయ్యండి. మీకు బురద అంటుకోవటమేకాదు, అందరికీ కూడా అంటించీ ఆనందించండి.. ఉన్నదాంతో ఆనందించడం చేతకాకా "ఆశల వలయం" అల్లుకునీ అందులో మీరు చిక్కుకున్నదే గాక, నా చెల్లెలులాంటి అబలలను, గీతలాంటి ఆమాయకులనూ కూడా ఆ వయలంలో చిక్కంచేయాలనా మీ పన్నాగం? అందుకేనా తార, రాధని షూటింగ్‌కి రప్పించావు?" అంటూ నాన్‌స్టాప్‌గా కుమార్ అనేస్తోంటే ఎవరినోటంటా మాటలురేలేదు.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 46

***జరిగిన కథ: రాధ పెళ్ళిచూపుల్లో మనోజ్ గురించి, పెళ్ళికొడుకు తెలిపిన వివరాలు, జరిగిన విషయాలు ఒకేలా ఉండటంతో వెనుకముందులాలోచించక రాధను కొడతాడు వినోద్. తారను. వినోద్‌ను దుయ్యబడతాడు. వారివల్లే ఇదంతా జరిగిందని, తర్వాత తార యింటికి వెళ్ళి తారను వినోద్‌ను "మీరు ఆశలవలయంలో చిక్కుకున్నదే కాక రాధ, గీత వంటి అబలలను ఉచ్చులోకి లాగాలని చూస్తారా" అందుకేనా తారా రాధను షూటింగ్‌కు రప్పించుకున్నావు?" అంటూ తారను అనేస్తుంటే ఎవ్వరికీ నోటమాట రాలేదు. ఆ తర్వాత...***

అసలు రాధా మనోజ్‌ల విషయం వారికి తెలిస్తేనేకదా! తెలియకపోయేసరికి, కుమార్ వచిస్చ నిందల వర్షం కురిపించేసరికి, వాళ్ళందరికీ నోటమాటలు కరువయ్యాయి. వినోద్ తారని చూస్తూ "నీవెందుకు రాధని అక్కడికి రమ్మన్నావు? వీడి సంగతి నీకు తెలీదా? వీడికి అక్కసు, ఈర్ష్య ఎక్కువ! ఎవరు బాగుపడినా చూడలేడు. అయినా తెలిసి తెలిసీ ఆ అమ్మాయిని ఎందుకు ఎలౌచేసావు:" అడిగాడు వినోద్ కోపంగా. తారకూడా ఆశ్చర్యపోయింది. అందరూ తనను అంటున్నారేమిటి, అసలు ఆ అమ్మాయి అక్కడికి వస్తుందనీ తనకేం తెలుసు? వచ్చాకా పొమ్మనాలా? అనుకుంది మనసులో. "గీత పంపించిందట అక్కడికి అఃడసుయిచ్చి, రాధ వచ్చింది టూర్ వంకతో, నాతోనే అంది. అసలు ఆ మనోజ్ గురించీ కూడా నాకు తెలీదు. వీళ్ళ ప్రేమ గురించీ నాకు తెలీదు. అంతకన్నా పెళ్ళిళ్ళగురించీ తెలీదు. ఇప్పుడు కుమార్ చెప్పేవరకూ నాకే విషయం తెలీనేతెలీదు. బహుశా గీతకు తెలుసేమో! అందుకే అడ్రసు ఇచ్చి నాదగ్గరకు అతనికోసం పంపించిందేమో! గీతనే కనుక్కో వెళ్ళి" అంది తార. అది విన్నాక కుమార్ శాంతించాడు. ఆరోజు రాధ వెడుతున్నప్పుడు గీత ఆపి తనచెవిలో ఏదో గుసగుసలాడటం తను చూశాడు. బహుశా తార చెప్పిందే నిజం అయి ఉండవచ్చు. ఆమెకు ఈ సినిమా ఆశలు ఉన్నాయిగా! అవి నావల్ల నెరవేరలేదు. అందుకే కసిగా రాధని ఉసిగొల్పి నా మీద కక్ష ఈ విధంగా తీర్చుకోవాలనుకుంది కాబోలు! నన్ను వద్దన్నావుగా అప్పుడు, నీ చెల్లిని చూడు ఇప్పుడు ఎకాయెకీ ఆ సినిమాలో పనిచేసే కులీనో, నాలీనో ఎవడో ఒకడిని కట్టుకుంటోంది. ఇంటికే అల్లుడిగా తెస్తోంది, అనీ దెప్పటానికే వీలుగా ఈ పనిచేసి ఉండొచ్చు. తార ద్వారా రవితేజ, రవితేజ ద్వారా ఆ మనోజ్ గీతకే తెలుసు! అందుకే ఈ పనిలో భాగం గీతకే ఉండి ఉండవచ్చు. ఇలా ఆలోచించుకునీ కుమార్ వెంటనే వచ్చినదారినే బయలుదేరాడు.

* * *

ఇంటికి వచ్చేసరికి బాగా రాత్రయింది కుమార్‌కి. మధ్యలో కారు బాగా ట్రబలిచ్చింది. బాగుచేయించుకునీ మరీ యింటికి వచ్చాడు. తల్లి ఏడుస్తోంది గుమ్మంలో కూర్చుని. తండ్రి ఓదారుస్తున్నాడు. గీతనించుని ఉంది. "ఏం జరిగిందీ ఈ పెళ్ళికొడుకు కాకపోతే మరో పెళ్ళికొడుకుని తెస్తాను. ఏం కంగారు పడొద్దు. పెళ్ళితప్పిపోయినంత మాత్రన్నే ఇలా గుమ్మంలో కూర్చుని శ్లోకాలు పెట్టేయాలా?" అన్నాడు చిర్రుబుర్రులాడుతూ తల్లిని. తండ్రి ఓ లెటర్ ఇచ్చాడు అతనికి. "ఏమిటిది?" అంటూ అందుకున్నాడు. విప్పిచూసాడు. చదివాడు. "నాకు మనోజ్‌ని తప్ప మరెవరినీ చేసుకోవటం ఇష్టంలేదు. నాకు ఎవరూ చెప్పుకోలేదు. ప్రోత్సహించలేదు. నాకు నేనే ఈ నిర్ణయానికొచ్చాను. నన్ను యింకా రెచ్చకొట్టారు కాబట్టీ, నేను ఓ యాక్టరునై చూపిస్తా! నాకు మీరు లేరు, మీకు ఈ రోజు నుంచీ ఇక నేను లేను. మీ కూతురు, మీ చెల్లాయి చచ్చిపోయిందనుకోండి. నేనూ అలాగే అనుకుంటాను" రాధ. ఉత్తరం చదివీ కసిగా కోపంగా ముక్కలు ముక్కలుగా చించి పారేసాడు కుమార్. అమాంతం ఎదురుగా గూడకి వేళ్ళాడుతున్న తన చెల్లెలి ఫోటోవంక చూసి కసిగా నేలకేసి కొట్టి, ముక్కలు ముక్కలుగా చేసాడు అక్కడితో అతని కసి పోలేదు. గీతమీదకు పడిరది అతని దృష్టి. "నీవల్లే నా చెల్లెలు ఈ గుమ్మందాటి వెళ్ళింది. ఆ మనోజ్ వల్లో పడిరది. ఆ సినిమా ఆశల్లో కూరుకుపోయింది. తన జీవితం నాశనం చేసుకుంటోంది. ఈ యింటి ఆడపడుచు నీవల్లే మాకు దూరమయ్యింది. కాబట్టీ నీవూ ఈ యింట్లోంచి వెళ్ళిపో" అంటూ మెడపట్టుకుని తోస్తూ, జుట్టుపుచ్చుకునీ లాగుతూ బయటికి గెంటేసాడు. తల్లీ, తండ్రీ అడ్డంవచ్చారు. అయినా అతని కోపం ఆగలేదు. గీత ఎదిరించింది. తనూ తిట్టింది. మాటా మాటా పెరిగింది. పెద్దలు ఇద్దరూ ఉన్నా పవరిమాటా, ఇద్దరూ వినిపించుకోలేదు. గీత అవమానంతో ఏడుస్తూ, తన సూట్‌కేస్ సర్దుకునీ బయటపడిరది ఆ చీకటిలోనే. శాంతమ్మ ఏడ్చింది. కుమార్ తలుపులు మూసేసాడు. దబేల్‌మంటూ శబ్దంచేస్తూ గీతవినేలా.

* * *

రాత్రి పదీ, పదకొండు గంటల సమయంలో గీత ఏడుస్తూ పెట్టే బేడాతో ఇంటికి వచ్చేసరికి గీత తల్లి కంగారుపడిరది. గుండె దడ దడలాడిరది ఆమెకి. "ఏమ్మా! ఏం జరిగింది? ఎందుకు ఏడుస్తూ వచ్చేసావు?" అంది కంగారుగా. గీత ఏడ్చింది. సమాధానం చెప్పలేదు. జానకమ్మ మళ్ళీ మళ్ళీ అడిగింది. "ఏం జరిగిందే?" అంటూ. అప్పుడు గీత జరిగిందంతా చెప్పింది. అంతా విని జానకమ్మ కుమార్‌మీద కోపంగా అంది "మంచీ చెడ్డా చూసుకోకుండా, తన చెల్లెలు లేచిపోయిందనీ, ప్రేమించన వాడిని వెతుక్కుంటూ పారిపోయిందనీ, దానికి నీ తప్పేం ఉందనీ ఇలా అర్ధరాత్రిపూట నిన్ను గెంటేసాడు! అయినా వాడికి బుద్దుండక్కర్లేదూ? చీకిలో వంటరిగా ఆడదానివి అనీ కూడా చూడకుండా బయటికి నెట్టేస్తాడా? కనీసం అతనికి కన్న పెద్దలకయినా ఉండద్దా బుద్ధి? పేరుకి పెద్దింటివాళ్ళేకాని ఏమాత్రం బుద్దులు లేవు ఎవరికీ. ఉంటే ఇలా చేస్తారా? ఆ పిల్ల ఏం నేరం

చేసిందనీ? తను ఓ అమ్మాయిని ప్రేమించీ పెళ్ళిచేసుకున్నట్లే, ఆ అమ్మాయి మరొకరిని ఇష్టపడిరది. పెళ్ళిచేసుకుంటానంది. అది తప్పా వాడికి? అడిగేవాళ్ళు లేకా ఆ పిచ్చివేషాలు! మంచిపనిచేసింది లేచి పోయి... నీవు కూడా ఇంక వెళ్ళకు, వాడికి బాగా బుద్ధివచ్చి, చేసినతప్పు తెలుసుకుని వచ్చి నిన్ను పిలుచుకుపోయే దాకా...'' అంది జానకమ్మ ఆవేశపడిపోతూ. గీత ఇంకా ఏడుస్తోంది. అది చూసీ జానకమ్మ ''నీవేం తప్పుచేసావనీ ఏడుస్తున్నావు? గెంటేసింది వాడు, పారిపోయింది రాధ... మధ్య నీకెందుకు ఏడుపు. గెంటేస్తే గెంటేసాడు, హాయిగా నీ ఉద్యోగం నీవు చేసుకో... వచ్చి రమ్మంటే వెళ్ళు. లేదా లేదు అంతేకానీ నీ అంతట నీవే వెళ్ళకు. లోకువయిపోతావు. ఎలాగూ వైజాగ్‌కే టూర్, పిక్‌నిక్‌గా వెళ్తోంది కాబట్టి, అడిగితే ఆ అమ్మాయికి తార షూటింగ్ జరిగే స్పాట్ అడ్రసు యిచ్చావు? అప్పటికేం నీకూ ఆ అమ్మాయి మనోజ్‌కోసమే వెళ్తోందనీ, ప్రేమించిందనీ తెలియదుగా... అదే చెప్పాల్సింది ఆ మూర్ఖుడితో... అయినా, అంత కోపిష్టివాడిని నీవు ప్రేమించావు. పెళ్ళిచేసుకుంటానన్నప్పుడే నాకు భయం వేసింం మనసులో. దీని కాపురం సవ్యంగా సాగుతుందా అనీ, అయినా నీ మాట కాదనలేకా సరే అన్నాను. ఇదిగో కొన్నాళ్ళకే ఇలా ఏడుస్తూ వచ్చేసావు యింటికి.'' అంది బాధగా గీత తల నిమురుతూ! అంతరాత్రిలోనూ గీతకి కన్నప్రేమతో వేడివేడిగా షన్నంవండి పెట్టింది. గీత త్వరగానే నిద్రపోయింది. అలసట ఏడ్చి ఏడ్చి ఉండటం, మనసు బాగోలేకపోవటం మూలంగా. కానీ, పాపం జానకమ్మకే ఓ పట్టాన నిద్రపట్టిందికాదు. కూతురి జీవితం గురించిన ఆలోచన పట్టుకుని.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 47

***జరిగిన కథ: కుమార్ నిందలవర్షం కురిపించేసరికి ఎవరికీ నోటమాటరాలేదు. వినోద్ తారను తిడతాడు. రాధను షూటింగ్ స్పాట్‌కు ఎందుకు రమ్మాన్నావ్ అని. బహుశా గీత నా అడ్రసు ఇచ్చి రాధను పంపించిందేమో అని చెప్తుంది తార. కుమార్‌కు అనుమానం వచ్చి ఇంటికి బయలుదేరతాడు. ఇంటికి చరిన కుమార్‌కు రాధ ఉత్తరం రాసి ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లు తెలుస్తుంది. గీతవల్లే ఇదంతా జరిగిందంటూ గీతను మెడపట్టి బయటకు గెంటేస్తాడు. ఏడుస్తూ పుట్టింటికి చేరిన గీతకు జానకమ్మ ధైర్యం చెప్తుంది. కానీ కూతురి జీవితం గురించి ఆలోచిస్తూంటే జానకమ్మకు నిద్రపట్టదు. ఆ తర్వాత...***

రాధ మనోజ్‌ని చేరుకుంది. ఏడ్చింది. జరిగినదంతా చెప్పింది. ఇంక ఆ యింటితో శాస్వతంగా బంధం తెంచుకుని నీకోసం, నిన్ను నమ్ముకునే వచ్చానంది. మనోజ్ అంతావినీ, "ఏం ఫర్వాలేదు, కంగారు పడకు. నీవు నాతోనే నా రూమ్‌లోనే ఉండు. మనం సమయం చూసి పెళ్ళి చేసుకుందాం... ముంధు ఈ రెండు సినిమాల డైరెక్షన్ పనీ నాకు పూర్తవనీ... ఎందుకంటే డైరెక్షన్ పని అంటే నాకు ఆర్తి భారం, బాధ్యత ఎక్కువగా ఉంటుందికదా! అందువల్ల చాలా టెన్షన్‌గా ఉంటుంది. ముందో రెండు సినిమాలు నావి రిలీజ్ చేసేసానంటే పేరుకుపేరు డబ్బుకు డబ్బు హోదాకి హోదా మరో ఇన్ని సినిమాలకి సినిమాలు ఆఫర్స్ వస్తాయి. దాంతో మనం ఓ లెవెల్‌కి వచ్చేస్తాం. ధూం ధాం అంటూ గ్రాండ్‌గానే మీ వాళ్ళందరినీ కూడా ఏడిపించేలా, పేపర్‌లో ఎనౌన్స్‌మెంట్స్ ఇచ్చి మరీ పెళ్ళిచేసుకుందాం. అందాకా, నీవు నాతో సహకరిస్తూ, నా టెన్షన్‌ని పోగొడుతూ, నాకు ఉత్సాహం కలిగించు అంతేచాలు. ఆఁ ఇంకోమాట, మన లవ్ గురించి కానీ, మన పెళ్ళి విషయం కానీ అప్పుడే ఇంకా ఎవరికీ తెలీనీయకూడదు. ఎందుకంటే అప్‌కమింగ్ డైరెక్టర్‌ని కదా, అందరికళ్ళూ నామీదే ఉంటాయి. పత్రికల్లో నా గురించి చెడ్డగా రాసేస్తూ నా కెరీర్ పాడుచేస్తారు ఈ పత్రిగా రిపోర్టర్స్. అందుకే, మనతిన్న మనం పెళ్ళి గురించి పేపర్‌లో స్టేట్‌మెంట్స్, శుభలేఖలు అచ్చువేయించుకుని పంచేదాకా ఈ పెళ్ళి, ప్రేమల విషయం కాస్త మనం రహస్యంగా ఉంచుదాం" అంటూ వివరంగా చెప్పాడు. రాధ మురిసిపోయింది. ఈ గెటప్‌లో నువ్వు చాలా బావున్నావు" అంది రాధ. మనోజ్ ఆనందించాడు ఆమె బావున్నావు అన్నందుకు.

* * *

రవితేజని తార అడిగింది మనోజ్ సంగతి అతనేం తెలియనట్లు ఎరగనట్లు ముఖంపెట్టి అంతా ఆమె చెప్పింది వినీ, "అలాగే, నాకివేం విషయాలూ తెలీవు! కుమార్ అంత బాధపడిపోతున్నాడా?" సినిమావాళ్ళంటే అతనికి ఇష్టం ఉండదు పాపం. అలాంటిది అతనింటికే ఓ సినిమా మనిషి అల్లుడవుతున్నాడా? అదీ తన ప్రియమైన చెల్లెల్ని లేపుకుపోయాడా పాపం!" అన్నాడు వ్యంగ్యంగా అక్కసుగా.

తారకి అతనేం అంటున్నాడో అర్థంకావటంలేదు. జాలిపడుతున్నాడా? వెక్కిరిస్తున్నాడా? వ్యంగ్యంగా అంటున్నాడా?" అనుకుంది. అందుకే మళ్ళీ అడిగింది. "ఏంటిసార్ అంటున్నారు? అంటూ. "సినిమా'యా'లోకం" ... అంటే, అంతే తారా... ఎప్పుడు ఏం జరగుతుందో చెప్పలేము. ఇదంటే ఓ క్రేజ్ జనాలకు! అది ఆసరా అవుతుంది ఈ జనాలకి, సినీజనాలకి! ఆమె క్రేజ్ అతనికి ఆసరా అయిందేమో! లవ్ అంటుంది ఆమె, ఎంజాయ్ అనుకోవచ్చు అతను! లేదా పెళ్ళిచేసుకోనూవచ్చు! అయితే, వాళ్ళ గురించి నాకివేం తెలియవు. మనోజ్ మనతో లేడుగా. వేరుగా అతనికి సొంతంగా సినిమాలున్నాయి. చేసుకుంటున్నాడు. అందుకనీ, అతని బిజీ అతనిదీ మన మిజీ మనది... అవునా... సరే,

అయినదానికీ, కానిదానికీ వర్రీ అవకు! గ్లామర్ తగ్గిపోతుంది. నీచేతిలో ఇప్పటికే బోలెడన్ని సినిమాలు ఉన్నాయికూడా! అసలే నీవు టెన్షన్ మనిషివి! నీమీదే నా ఆశలు, నా జీవితం అంతా ఆధారపడి ఉంది'' అంటూ ఓ నిమిషం ఆగి ''ఆఁ అన్నట్లు నేనడిగిన సంగతి ఏం చేసావు?'' అడిగాడు. ఆమె ''ఆలోచిస్తున్నాను'' అంది. ''నీ నిర్ణయం ఫేవర్‌గా ఉండాలి సుమా! లేదంటే తట్టుకోలేను అన్నాడు.

* * *

ఊహ విపరీతంగా వాంతులు చేసుకుంటోంది. వినోద్ చాలా కంగారుపడ్డాడు. తార గబుక్కున వచ్చింది. రాణీ, రత్తాలు కూడా వచ్చారు. ''ఏం జరిగింది ఊహా? అంది తార గాబరాగా! ''ఏం లేదు పైత్యం చేసినట్లయింది. తల తిరుగుతోంది. వాంతులు వస్తున్నాయి! అంతే!'' అంది.

''ఆకలేస్తోందేమో అన్నం తిందువుగాని రా...'' అంది తార. ''వద్దు, అసలే వికారంగా ఉంది. కడుపులో తెగ తిప్పుతోంది ఇంకా భోజనం కూడానా?'' అంది వచ్చి సోఫాలో వాలిపోతూ. తార వినోద్‌ని చూస్తూ, ''డాక్టర్‌కి ఫోన్ చెయ్యి వినోద్! అలా చూస్తూ నిల్చుండిపోతావేం?'' అంది కోపంగా. వినోద్ కదలలేదు. అతనికి భయంగా కంగారుగా ఉంది. ఏంచేయాలో, ఏం జరుగుతోందో అనే టెన్షన్ పట్టుకుంది. అందుకే కదలలేదు. ఊహకూడా అంది, ''ఏ డాక్టరూ వద్దు, నాకో నిమ్మకాయ బద్ధకానీ, ఆవకాయ బద్ధకానీ, ఏదయినా పుల్లటిది పెట్టండిచాలు. ఈ వాంతీ, వికారం, అదే తగ్గిపోతుంది'' అంటూ. ఆమె కోరికకు అందరూ ఆశ్చర్యపోయారు. తార వినోద్ వైపు అనుమానంగా చూసింది. అతను తలదించుకున్నాడు. రాణి, రత్తాలు అక్కడినుంచి వెళ్ళిపోయారు లోపలికి. ఇంక తారే డాక్టరుకి బలవంతంగా ఫోన్ చేసింది. వినోద్, ఊహాలు వద్దంటున్నా వినకుండా. డాక్టరు వచ్చాడు. చెకప్ చేసాడు. మూడోనెల గర్భం అని తేల్చాడు. మందులు అవీ రాసిచ్చి, జాగ్రత్తలు చెప్పి ''ఈ పిల్ల చాలా బలహీనంగా ఉంది. జాగ్రత్తగా మందులూ బత్తాయి రసాలూ, ఇస్తుండండి.'' అంటూ చెప్పి వెళ్ళిపోయాడు. వినోద్, ఊహ, తారని బిత్తరపోయి చూసారు. వాళ్ళిద్దరిముఖాల్లో నెత్తురుచుక్కలేనట్లయింది. వణికిపోయారు. ఒకరినొకరు దీనంగా చూసుకున్నారు. ఊహా వినోద్‌లు! ఊహ వచ్చి తారకాళ్ళమీద పడిపోయింది. వినోద్ చేసిన తప్పులకి దొరకిపోయినందుకు తలదించుకున్నాడు. ఇద్దరూ, తార నిర్ణయం, తార తీర్పుకోసం ఎదురు చూసారు.

చాలా భయపడిపోయారిద్దరూ కూడా! ఆమె ఏం చేస్తుంది? ఎలా స్పందిస్తుంది? ఎలా చలిస్తుంది? ఎలా అరుస్తుంది? ఎలా ఏడుస్తుంది లేదా కోపంగా ఆవేశంగా ఏదైనా విషం మింగేస్తుందా అనుకుంటూ చాలా వణికిపోతున్నారు. తలుపు పక్కనుంచి చాటుమాటుగా ఇదంతా రాణి, రత్తాలు చూస్తూనే ఉన్నారు. తార నవ్వుతూ ఊహని లేవదీస్తూ అంది. ''లే, పిచ్చిపిల్లా, ఏడవకు, భయపడకు, జరిగిందానికి అందరమూ బాధ్యులమే! మీ యిద్దరికీ నేను దగ్గరుండీ పెళ్ళిజరిపించేస్తా! ఈ బిడ్డ మన ముగ్గురికీ చెందినదే, ఏం బాధపడకు! ఏం

జరిగినా అంతా మనమంచికే!" అంది. అదరి మనసులూ అప్పుడు ఊఅటచెందాయి. వినోద్, ఊహ, అంత సులభంగా తార అంగీకరిస్తుందని అనుకోలేదు. అందుకే, ఆశ్చర్యపోయారు. తార ఏమిటీ, ఇలా మారిపోయింది. టెన్షన్‌తో ఎదురు తిరగలేదు! అని. తార దగ్గరుండీ గుళ్ళో పెళ్ళి జరిపించేసింది. వినోద్ ఆమె ఏమిచేసినా కాదనలేదు. అవుననలేదు. చూడటం, వినటం, చేయటం మాత్రమే చేస్తున్నాడు. అతనినోట మాటలు కరువయ్యాయి. అందుకే, తార చెప్పినట్లే చేస్తున్నాడు. ఊహ పరిస్థితి కూడా అంతే. తార ఓ మంచి బిడ్డింగ్ కొంది. అంతకు ముందే. రిక్సింగ్‌గా ఉండటంకోసం మాత్రమే ఆమె ఆ బిల్డింగ్‌ని ఉపయోగించుకుంటోంది ఇన్నాళ్ళూ! కానీ తాను శాశ్వతంగా ఇంక ఆ యింట్లోకి మారిపోవాలని నిర్ధారించుకుంది ఇప్పుడు. అందుకే, ఆ విషయం చెప్పింది తార. వినోద్, ఊహ, అడ్డుకున్నారు. వద్దన్నారు. వారించారు. "నీవు ఒంటరిగా అక్కడ ఉండడటమేమిటీ?" అన్నాడు వినోద్. "మన ముగ్గురం ఒక్కటే, మన ముగ్గురికీ ఈ బిడ్డ ఒకటే" అన్నావుకదా అక్కా, మరి, ఎందుకు ఒంటరిగా ఉండాలనుకుంటున్నావు?" అంది ఊహ ఏడుస్తూ.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 48

***జరిగిన కథ: మనోజ్ గురించి రవితేజను అడిగి తెలుసుకోవడానికి తార ప్రయత్నిస్తుంది. రవితేజ మాత్రం తనకేమీ తెలియదంటాడు. ఊహ వాంతులు చేసుకుంటుంటే వినోద్ కంగారుపడుతుంటాడు. తార, రాణీ, రత్తాలు కూడా ఊహ దగ్గరకు వస్తారు. ఊహ, వినోద్‌లు వద్దంటున్నప్పటికీ తార ధైర్యం చేసి డాక్టర్‌ను పిలిపిస్తుంది. ఊహను పరీక్షించిన డాక్టర్ ఆమెకు మూడవనెల గర్భమని చెప్పాడు. వారంతా ఒక్కసారిగా నిర్ఘాంతపోతారు. ఏడుస్తున్న ఊహని లేవదీసి వినోద్‌తో పెళ్ళి జరిపిస్తానని తార అభయమిచ్చి గుళ్ళో పెళ్ళి జరిపిస్తుంది. ఆ తర్వాత....***

"వొంటిరిగా కాదు, నేను జంటగానే ఉండబోతున్నాను ఆ యింట్లో. రవితేజ నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు" అంటూ అతను చెప్పిందీ, అన్నది వివరించింది. అతనికి తనమీద ఏమాత్రం ప్రేమ, అభిమానం, ఇష్టం, ప్రాణం ఉన్నాయని అతనన్నది కూడా చెప్పేసింది. "ఆందుకే నేను అతడ్ని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను. ఎలాగో ప్రజలు మా యిద్దరి గురించీ గుసగుసలతో చెవులు కొరుక్కుంటున్నారు. అందరి దృష్టిలో నేను పెళ్ళి కానిదాన్నే కదా... అతనూ అంతే. అందుకే మా పెళ్ళి ఏమంత కష్టంకాదు. ఈలోగా, దేవుడు ఇక్కడ ఈ నిర్ణయం చేసివుంచాడు. అందుకే అంతా దైవనిర్ణయంగా భావిస్తూ నేనేం కోపం తెచ్చుకోలేదు. మీరిద్దరు హాయిగా ఉంచండి. మేమిద్దరం అక్కడ

హాయిగా ఉంటాం. ఎవరితో ఎవరికి ఎన్నాళ్ళు ఎక్కడ ఎలా ముడిపడివుందో ఆ దేవుడికే తెలియాలి. అందుకే అలాగే జరుగుతోంది, జరిగింది. ఎలాగూ అందరూ రవితేజకీ నాకూ లింకు కట్టనేకట్టేసారు. ఆ పాటికి అందరి నోళ్ళు మూయించాలంటే, మేమిద్దరం ఏడుస్తూ కూర్చోవటం కంటే, ఈ సినిమాలు మానుకోవటం కంటే, పెళ్ళి చేసుకొని అందరు అనుకుంటున్నట్లుగానే అందరి నోళ్ళు మూయించటమే మేలనుకుంటున్నాం. అందుకే ఓ నిర్ణయానికి వచ్చేసాం కూడా. మీరిక్కడ హాయిగా ఉండండి. మేం ఆ యింట్లో హాయిగా ఉంటాం'' అంది తార. అనటమే కాదు, ఆ యింటికి అతి త్వరలోనే మారిపోయింది కూడా. మొదటి సినిమా రెండు వందల రోజుల పండుగ జరిగింది. ఆ రోజు చాలా అట్టహాసంగా జరిగింది. ఫంక్షన్ చాలా హడావుడిగా జరిగే సమయంలోనే రవితేజ అందరితో తమ పెళ్ళి విషయం ప్రకటించాడు. అందరూ కంగ్రాట్స్ చెప్పారు. అభినందించారు. మీ జంట బహు చక్కనైన, చూడనైన, చూడముచ్చటైనదిగా ప్రశంసలు కురిపించారు. ''మేడ్ ఫర్ ఈచ్ అదర్' అంటూ కొనియాడారు. రవితేజ, తారలు చాలా ఆనందించారు. ఫంక్షన్ ముగిసింది. ఎక్కడి వారక్కడ జారుకున్నారు.

* * *

ఆరోజు తారని, ఓ పార్టీ బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు. తార అభిమానపడిరది. బిడియపడి రానంది. అయినప్పటికీ వాళ్ళు బలవంతం చేసి మరీ తీసికెళ్ళారు. ఒక వైపు కట్టడం పూర్తియింది. బిల్డింగ్‌కు మరోవైపు నిర్మాణం కొనసాగుతోంది. ఈలోగా దీన్ని ప్రారంభోత్సవం చేసేస్తున్నారు ఆ బిల్డింగ్ యాజమాన్యం. ఫంక్షన్ పూర్తయ్యింది. ఓపెనింగ్ వర్క్ పూర్తయింది. ఆ బిల్డింగ్‌ను గుర్తించిన వివరాలు ఒకరు తారకి వివరిస్తున్నారు. ఆ పక్కన బిల్డింగ్ గూర్చి కూడా చెబుతూ - ''రండి మేడమ్... అది కూడా చూద్దాం. అత్యాధుని హంగులతో, కొత్తరకం డిజైన్‌తో నిర్మాణం జరుగుతుంది. అది ఎలా జరుగుతుందో చూద్దురుగాని'' అంటూ అక్కడికి తీసుకెళ్ళారు తారని బహుళ అంతస్తులతో నిర్మాణం చేపడుతున్న ఆ కట్టడంపైకి తారను తీసికెడుతున్నారు. తార అంతా చూస్తోందది.. అక్కడ ఉన్నవారంతా 'మేడమ్.. మేడమ్...' అంటూ అతి మర్యాదలు చేస్తుంటే తార ఉబ్బుతబ్బిబ్బయి పోయింది.

''తాము ఈరోజు ఓ పెద్ద స్టార్‌ను కాబట్టే కదా ప్రముఖ హీరోయిన్ జాబితాల్లోకి చేరింది. అందుకే వాళ్ళు తనను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆదరిస్తున్నారు. గౌరవిస్తున్నారు. ఇంతగా మర్యాదలు చేస్తున్నారు. లేకుంటే ఈ బిల్డింగ్‌లతో తనకేం పని? నేడు తనో పెద్ద పేరుగాంచిన ప్రఖ్యాత సినీ హీరోయిన్. ఫర్వాలేదు, ఓ స్టేటస్‌కి వచ్చేసింది తను...'' అని అనుకుంటూ మెట్లెక్కుతోంది. కట్టడాన్ని అటూ ఇటూ చూస్తూ పరిశీలిస్తూ వొయ్యారంగా సుతారంగా క్యాట్ అడుగులు వేస్తుంది. ఎత్తు మడమల చెప్పులు వెనక, ముందు

నేలమీదకు జాలువారుతున్న చీన కుచ్చిళ్ళపై పడంది. అంతే! తార పట్టుతప్పింది. అదుపు తప్పింది. ఆమె కాళ్ళు ఒక్కసారిగా కుప్పకూలాయి. అంతే! అమాంతం జారి అంత పత్తుమీద నుంచి నేలమట్టానికి జారిపడిపోయింది. స్పృహ తప్పింది. ఒక్కసారిగా అంతా అరుపులు, ఆర్తనాదాలు, కేరింతలు, షాక్‌లు, కేకలు, గోలగొడవలతో ఆ ప్రాంతమంతా దద్ధరిల్లింది. చుట్టూ నెత్తురు. ఆ నెత్తుటి మడుగులో ఆమె పడిపోయింది. బతికుందా లేదా, బతుకుతుందా లేదా అన్నది ఇక డాక్టర్లే తేల్చాల్సివుంది. అందరిలో ఒకటే ఉత్కంఠత. అంతా బిక్కుబిక్కుమంటూ ఒకరి ముఖం ఒకరు చూసుకుంటున్నారు. వెంటనే అంబులెన్స్‌ను తెప్పించి హాస్పిటల్‌కు తారను చేర్చారు.

కొన్ని గంటలు, కొన్ని చికిత్సలు, కొంత టెన్షన్ తర్వాత తారికి స్పృహ వచ్చింది. ‘ఆమె బ్రతికేవుంది’ అంటో అందరూ ఆనందంగా చెప్పుకోసాగారు. పెద్దగా గాయాలు కూడా తగల్లేదు. కానీ, కాళ్ళకి మాత్రం దెబ్బతగిలింది. అది చావుదెబ్బ. క్షణాల మీద ఆపరేషన్ జరిపించి కాళ్ళను తీసివేశారు ఈ వార్త ఊరూ వాడా పొక్కిపోయింది. టీవీల్లో, రేడియోల్లో, పేపర్లో మారుమోగిపోయింది. అయినా ఎవరూ ఆమెకి అయినవారూ రానేలేదు. రాణి, రత్తాలు, ఊహ, వినోద్, గీత తప్ప! ప్రజలు ఆమెను చూడటానికి హాస్పిటర్ ఆవరణంతా చుట్టుముట్టారు. కానీ డాక్టర్లూ, పోలీసులూ అనుమతి ఇవ్వలేదు ఆమెను చూడటానికి. అయినప్పటికీ ఆ ప్రజలు అక్కడి నుంచి కదలడం లేదు. పోలీసులు గెంటివేస్తున్నా అలాగే పడున్నారు. కప్పలు తెప్పలుగా జనం, అభిమానులు హాస్పిటల్ గేటు వద్ద పోగయ్యారు. ఆమెని చూస్తాం, చూడాలి. అంతవరకు ఇక్కడి నుంచి కదలం’ అంటూ ఒకటే గొడవచేస్తున్నారు. “చెప్పుకోవడానికి అయినవాళ్ళు ఎవరూ ఆమె దగ్గరలేరు. అటూ ఇటూ కలిపి నులుగురే ఉన్నారు. పెద్ద మనుషులని చెప్పుకోబడే చిన్న వయస్కులైన ఆ నలుగురితోపాటు ఆమెని ఆరాధించే, అభిమానించే ప్రజలే తండోపతండాలుగా తరలివచ్చారు. చాలా మంది ప్రముఖులూ, తారలూ, నిర్మాతలూ, డైరెక్టర్లూ, ఆర్టిస్టులూ, హీరోలు తదితరులు వచ్చి చూస్తున్నారు. జాలీగా నాలుగు మాటలు మాట్లాడి మరి వెళ్ళిపోతున్నారు. చివరికి మనోజ్, అమిత్, అచ్యుత్, రవితేజలు కూడా వచ్చారు. అందరూ సానుభూతి తెలియజేసారు. ఓదార్చారు. నచ్చచెప్పారు. వినోద్, ఊహ చాలా బాధపడుతున్నారు. ఆమెని ఆ స్థితిలో అలా చూడలేక, రవితేజ నోట మాట రావడం లేదు. అలాగే ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు. ఊహ పొట్ట బాగా ఉంబ్బింది. ఆమె ఏడుస్తూనే పొట్ట రాసుకుంటుంటే వినోద్ దగ్గరగా తీసుకుంటూ ఓదారుస్తున్నాడు. తార రవితేజని దగ్గరగా పిలిచిÊ అతని చేతిని తన చేతిలోకి తీసుకుంది. గుండెకి హత్తుకుంది. “నన్ను వదిలేతవు కదూ?” అన్నట్లుగా. మళ్ళీ ఆమెకి స్పృహ తప్పింది ఏడ్వడం వల్ల. డాక్టర్లు వచ్చి అందరిని కోపకించుకుని బయటకు పంపించేశారు.

*(ఇంకావుంది)*

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 49

***జరిగిన కథ: తార రవితేజను పెళ్ళిచేసుకోబోతున్నట్టుగా వినోద్ ఊహలతో చెప్తుంది. మొదటిసినిమా రెండువందలరోజుల ఫంక్షన్ సందర్భంగా రవితేజ ఆ విషయాన్ని అందరిముందూ చెప్పాడు. బిల్డింగ్ ఓపెనింగ్‌కు వెళ్ళిన తార అంతా పరిశీలనగా చూస్తూ, చీరకుచ్చిళ్ళు అడ్డుపడి అమాంతం నేలపై కుప్పకూలిపోతుంది. ఆమెను పరిశీలించిన డాక్టర్లు ఆమె బతికే ఉందని వెల్లడిస్తారు. వినోద్, ఊహ, రవితేజ అందరూ చూడ్డానికి వచ్చి ఓదారుస్తాడు. తార రవితేజ చేతిని చేతిలోకి తీసుకుని "నన్ను వదిలేయవుకదూ?" అని అడుగుతుంది. ఏడ్వడం వల్ల స్పృహతప్పుతుంది తారకు. డాక్టర్లు అందర్ని కోపగించుకుని బయటకు పంపిస్తారు. ఆ తరాత...***

బయట ఇంకా అభిమానుల అరుపులు.. గోలలు... అల్లర్లు చేస్తూనే ఉన్నారు. పోలీసులు అందర్నీ చెదరగొడుతున్నారు. లాఠీలతో కొడుతున్నారు. "మా అభిమాన తార - తాతగారిని మేం చూడాలి! మీరు ఆవిడ్ని చూపించనిదే మేం ఊరుకోము.! పోము! ఇలాగే గొడవచేస్తాం!" అంటూ అరుస్తూ ఒకరినొకరు తోసుకుంటూ తొక్కిసలాటలు జరుపుకుంటూ గోలచేస్తూంటే ఆఖరికి పోలీసుల బెదిరింపులను, దెబ్బలను, కూడా ఖాతరు చేయకుంటే, రవితేజ, అమిత్, అచ్చుత్, వినోద్‌లు బయటికి వచ్చి వారందరినీ చూస్తూ చేతులు ఊపారు. రవితేజ మాత్రం. "ఆగండి... ఆగండి... గోల చెయ్యకండి! మీ అభిమాన తార, తారగారికి ఏమీ కాలేదు. తలకి, కొద్దిగా గాయం అయింది. పై నుంచి కిందపడడం వల్ల మిగతా శరీర కండీషనంతా బాగానే ఉంది. ఓ రెండు మూడు రోజుల్లో బయటికి వచ్చేస్తుంది." అంటూ ఆమె అభిమానులకి నచ్చజెప్పాడు.

"మేం, నమ్మం... మేం చూస్తాం... మాకు మా తారగారిని చూపించాల్సిందే!" అంటూ మళ్ళీ అరిచారు కొందరు. "అవును... మేం చూడాల్సిందే ఆవిడను" అంటూ మరికొందరు వంతపాడారు. 'తార ప్రస్తుతం స్పృహలోలేదు. ఇంకా తెలివి రాలేదు. స్పృహ వచ్చినట్లే వచ్చి మళ్ళీ స్పృహ కోల్పోయింది. తలకి గాయం మూలంగా అలా అవుతోందట... మందులు ఇస్తున్నారు. డాక్టర్లు! బాగా కేర్ తీసుకుంటున్నారు కూడా! "ఎవరు, ఏం కంగారు పడనక్కర్లేదు, ఏం ఆందోళన చెందకండి, షి ఈజ్ పర్‌ఫెక్ట్ లీ ఆల్‌రైట్... ఓ టూ డేస్‌లో డిస్చార్జ్ అయి ఇంటికి వచ్చేస్తుంది..." అంటూ వినోద్ అరుస్తూ చెప్పాడు.

అప్పటికీ అభిమానులలో ఊరట కలగలేదు. గోల మాని అరుపులు, ఆందోళనలు విరమించలేదు! వినోద్ మాటలు వారిని శాంతింప చేసాయి.

"మీరంతా వెళ్ళండి.. ఆమెనేం డిస్టర్బ్ చెయ్యకండి. మళ్ళీ కొద్దిరోజులలోనే మీ ముందుకు ఆమె వస్తుంది." అంటూ రవితేజ హామీ ఇచ్చాడు. అది విని, జనాలు, అభిమానులు "మాకు ఆవిడ్ని చూపించరా?" అంటూ అడిగారు. "హాస్పటల్లో చేరిన ఏ పేషెంట్స్‌కయినా, ఎంతటి ఉన్నతిస్థితిలో ఉన్న వారికయినా, ప్రశాంతత, రెస్టూకావాలి! అప్పుడే వాళ్ళు త్వరగా కోలుకోగలరు. అందుకోగలరు. అందుకనీ మీరు, ఆవిడ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించండి. అంతే కానీ అభిమానులం అంటూ ఇదేం అరుపులు అల్లర్లు? "అంటూ అచ్యుత్ అన్నాడు. అది 'కరెక్టే' అనిపించింది. కాబోలు అందరికీ! ఒక్కొక్కరే వెనుతిరిగారు. అక్కడ వాతావరణం ప్రశాంతంగా అయింది. వినోద్‌కి చెప్పి, మిగతావారు, రవితేజ, మనోజ్, అచ్యుత్, అమిత్ బయలుదేరారు. వినోద్ డ్రైవర్‌నచ్చి ఊహని ఇంటివద్ద దింపిరమ్మంటూ పంపించాడు. ఊహ వెళ్ళనంటూ, అక్కని వదిలి వెళ్ళలేనంటూ మంకు పట్టుపట్టింది. "నీవు అసలే నిండు చూలాలివి... ఇక్కడుండడం కష్టపడడం, ఏడవడం, టెన్షన్ పడడం ఇదేం మంచిది కాదు!.

నా మాట వినీ ఇంటికి వెళ్ళు. రెస్టుతీసుకో, ఇక్కడ ఇప్పుడు ఎవరున్నా చెయ్యగలిగిందేంలేదు. చేసేందేంలేదు. తార ఎలాగూ స్పృహలో లేదు. స్పృహ వస్తే ఏం కావాలన్నా చూసుకోవడానికి నేనున్నాను. ప్లీజ్... నామాటకి అడ్డుచెప్పకు ఊహ, వెళ్ళు..." అంటూ బలవంతంగా తీసుకొని వచ్చి కారెక్కించాడు వినోద్. "పోనీ, ఒకసారి లోపలికెళ్ళి అక్కని చూసి వెళ్ళిపోతాను... అంది ఊహ. "ఊహా... నే చెప్పింది విను... ఆమెని అలా చూస్తూ బాధపడతావు... మళ్ళీ ఏడుపు వస్తుంది! కడుపులో ఉన్న బిడ్డకి ఏదైనా జరగొచ్చు. నీ ఆందోళనా టెన్షన్‌లవల్ల..." అంటూ బుజ్జగిస్తూ చెప్తున్నా, చిన్నపిల్లలా, ఊహ లోపలికే అడుగులు వేసింది. వెనకాలే వినోద్ కూడా వెళ్ళాడు. ఊహ తారని చూసింది. ఆమె కళ్ళు తెరవలేదు, కదలటం లేదు. అలాగే పడుకొని ఉంది. ఎంత ఆపుకున్నా ఊహకు కళ్ళల్లో నీళ్ళు సుడులు ఆగడంలేదు. జలజలా రాలాయి.

"ఎలాంటి అక్క ఎలా అయిపోయింది.... బావా, ఇంక అక్క లేచి నడవగలదంటావా? మళ్ళీ యాక్టింగ్ చెయ్యగలదంటావా?" అంటూ అతని హృదయం మీదకు వాలిపోయి బోరున ఏడ్చింది.

"ఇదిగో, ఇందుకే నిన్ను పొమ్మన్నది... ఇలా ఏడుస్తావనే! అంటూ ఆమెని సుతారంగా మందలించి, "అక్కకేం కాలేదు. బాగానే ఉంది... కాళ్ళు ఈ రోజుల్లో ఆర్టిఫీషియల్‌వి అమర్చి నడిపించడమే కాదు, నాట్యం చేయిస్తున్నారు. పరుగులు పందెంలో సహితం పరిగెత్తించేలా

కృషిచేస్తూ, మరి అమరుస్తున్నారు డాక్టర్లు. ఇలాంటి కేసులు, మనం ఎన్ని చూడటం లేదు, వింటంలేదూ...''! అని ఆగి మళ్ళీ తనే....

పాత గుండె తీసి, కొత్త గుండె అమర్చి బ్రతికించిన కేసులు మనం విన్నాం! అలాంటిది ఇదెంత! జయపూర్ లెగ్స్ బాగా పేరుగాంచాయి. అవి అమర్చి మళ్ళీ తారని మామూలు మనిషిని చేస్తారు డాక్టర్లు. అవి నటనకీ, నాట్యానికీ, నడకకీ ఎంతో సహకరిస్తూ ఒరిజినల్ లెగ్స్‌లాగానే అనిపిస్తాయి!'' అంటూ వివరిస్తూ చెప్తూ ధైర్యం చెప్పేసరికి ఊహ మనసు కాస్తా ఊరడిల్లింది. కళ్ళు తుడుచుకుంది. బయటకి నడిచింది. వస్తూ వస్తూ కేంటిన్ దగ్గర ఆగీ, ''బావా, కళ్ళుతిరుగుతున్నాయి... కాస్తా కాఫీ తాగిస్తావా?'' అంది. ''రా... వేడి వేడి కాఫీ తాగి వెళ్ళువుగానీ... ఇంటికి వెళ్ళంగానే, కడుపు ఖాళీగా ఉంచుకోకుండా భోజనం చేసి మందులు వేసుకొనీ పడుకో. నేనెప్పటికప్పుడు నీకు ఇక్కడి సమాచారం అందిస్తుంటాను... అంటూ, ఒక కాఫీ ఆర్డర్ చేసాడు వినోద్.

''నా కోసమా కాఫీ... నేను వెళ్ళాక నీవు ఇదీ తాగవనే నా వంకతో, నిన్ను తాగించాలనే, నేను కాఫీ అడిగాను బావా'' అని మనసులో అనుకొని, 'నువ్వు...? నువ్వ తాగవా? అయితే నాకు వద్దు పో...', అంటూ కాఫీ కప్పు కింద పెట్టేసింది ఊహ. మొండిది. మొండిఘటం...' అని గొణుక్కొని, ఇంకో కాఫీ ఆర్డర్ చేసాడు వినోద్. ఇద్దరూ కాఫీ తాగడం పూర్తిచేసారు. ''బావా... కాళ్ళు నెప్పిగా ఉన్నాయి.. ఓ పది నిమషాలు కూర్చుని వెళ్తాను!'' అంటూ అక్కడున్న కుర్చీమీద ఊహ కూర్చోబోతుంటే, 'ఏం వద్దు పద... నీ ట్రిక్కు నాకర్థమైంది'' అంటూ తీసుకెళ్ళి బలవంతంగా కారెక్కించి పంపించేసాడు వినోద్...

***(ఇంకావుంది)***

**వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## ఆశల వలయం - 50

***జరిగిన కథ: తార అభిమానులకు సర్దిచెప్పి పంపిస్తారు వినోద్, అచ్యుత్‌లు. తారను చూసేందుకు వచ్చిన ఊహ బోరున ఏడుస్తుంది. ఆమె ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని,, అన్నివిధాలుగాను ఆమెకు అర్థం అయ్యేట్టుగా చెప్పి, ఇంటికి వెళ్ళనంటున్న ఆమెను అతి బలవంతం మీద డ్రైవర్‌ను ఇచ్చి కారులో ఇంటికి పంపిస్తాడు వినోద్. ఆ తర్వాత...***

ఊహ కారు అటు కదలంగానే వినోద్, ఇటు లోపలికి వచ్చాడు గదివైపుగా వచ్చి అద్దం బయటినుంచే తారని చూసాడు. ఆమెలో ఏ మార్పులేదు. చలనం లేని దానిలా అలా పడుకునే ఉంది.

వినోద్ వచ్చి ఓ కుర్చీలో కారిడార్‌లోనే కూర్చున్నాడు. అతనికి లోపలికి వెళ్ళి కూర్చోవాలన్నా, తారని అలాంటి పరిస్థితిలో చూస్తూ ఎదురుకుండా కూర్చోవాలన్నా బాధనిపించింది.

అందుకే వచ్చి కారిడార్‌లోనే కూర్చుండిపోయాడు. అతని మనసు క్షోభిస్తోంది. తార పరిస్థితికి తనే కారణమా? అనీ, తనలో తానే మధనపడసాగాడు. అతనిని ఆలోచనలు తొలిచేస్తున్నాయి.

"నేనెందుకు తారని నాట్యం చెయ్యమనాలి అసలు? నేనెందుకు ఆమెను సినిమాల్లో చేర్పించాలి? నా ఆశవల్లేకదా, ఆమె నానాటికీ ఆ రొంపిలోకి దిగజారిపోయి కూరుకుపోయింది. చివరికి యిద్దరి మధ్యా దూరం పెరిగిపోయింది. విడిపోవడం కూడా జరిగింది.

నేను ఊహని చేసుకోవడంలో కూడా తొందరపడ్డానా? ఊహని చూసుకోవటంలో కాదు, నా తొందరపాటుతనం పశువులా ప్రవర్తించాను, కళ్ళు మూసుకుపోయి, అనాలోచింతంగా ఒకరోజు అదే ఆరోజు రాత్రి.

అంతే! ఇద్దరిమధ్యా చదువు ఏర్పడి, స్థిరపడిపోయాం! పాపం, ఎవరూలేని అనాధలా ఒంటరిదై నా అండా, ఆశ్రయంకోరి ఊహవస్తే నేను ఆమె జీవితాన్ని కాటేసాను. దోచేసాను. అందుకు ఫలితంగా, మంచిది కాబట్టి తార, తోటి ఆడదానికి అన్యాయం జరగకూడదని మా యిద్దరి తొందరపాటుతనానికీ తను తలవంచి పెళ్ళిచేసింది. నిజంగా తార గ్రేట్.

ఆమె జీవితాన్ని నేనే చేజేతులా నాశనం చేసాను. అసలు ఆమెకి పడిన శిక్ష నాకు పడాల్సింది. డబ్బు ఆశా కీర్తి కాంక్షా అసలు నావే! "ఇంట్లో హాయిగా కూర్చుని, నీ బిడ్డలకు

తల్లినయి ఆనందిస్తా'' అంటూ, పాపం తార ఎప్పుడూ కోరుకునేది అయినా తనేం అనేవాడు? ఇప్పటికీ తనకి బాగా గుర్తుంది. ఆరోజు!

''మనకి కావల్సినంత డబ్బు ఉంది. మీకు మంచి హోదాఉంది. సొంత ఫ్యాక్టరీ, కంపెనీ, ఇండస్ట్రీ ఉంది. అటు ఆస్తీ, ఇటు ఆస్తీ బోలెడంత ఉంది. మనకెందుకండీ ఈ సినిమాలూ, డ్రామాలూ?'' అంది తార.

''ఇల్లూ, పిల్లలూ పెళ్ళిళ్ళూ ఉద్యోగాలూ, ఆస్తులూ డబ్బులూ, హోదాలూ ంవి కామ్ థింగ్స్! ఇవి అందరికీ ఉంటాయి. కానీ టాలెంట్, ఓ ప్రొఫెషనలిజం, ఓ గొప్ప ఆర్టిస్టు, ఓ ప్రొఫెషనలిజం, ఓ గొప్ప ఆర్టిస్టు, ఓ ప్రొఫెషనల్, అనేవి ఏ కొందరికో కాని రాని బిరుదులు. అవి నీకు రావాలోయ్, నీవు ప్రొఫెషనల్గా ఎదగాలి నీ టాలెంట్కి గుర్తింపురావాలి. అవార్డులూ రివార్డులూ జాతీయ పరంగా గుర్తింపు రావాలి. అదీ నా కోరిక...'' అన్నాడు తను.

''అవంటే ఏమీ నాకు నచ్చవు!''

''అలా అంటే ఎలా నీకున్న టాలెంట్లు గాడ్పిఫ్టులు, వద్దనకూడదు! కాదనకూడదు! అలా అంటే దేవుడికి కోపం వచ్చి ఏమంటాడో తెలుసా?'' అంటూ కళ్ళు ఇంతంతవి పెద్దవిగా చేస్తూ తను అంటూంటే, అమాయకంగా ముఖం పెట్టి, తార అడిగిన తీరు, తనకి ఇంకా బాగా గర్తుంది.

''ఏమంటాడేం?'' అంటూ అడిగింది.

''నీకింత అదంపోసి, చక్కనైన శరీర సౌష్టవం ఇచ్చీ, నీకు చక్కటి కాళ్ళు, కళ, నాట్యకళా నేంనందిస్తే నన్నే కాదంటావాః నామాటే విననంటావా? నేను అసలే నాట్యప్రియుడ్ని... శంకరుడ్ని.... నానుంచే నాట్యం పుట్టింది. నా నాట్యాన్ని ఏవగించుకునే నిన్ను శపిస్తాను. నీ రెండు కాళ్ళూ విరగ్గొట్టి మూల కూర్చోపెడతాను'' అంటూ, విరుచుకుపడతాడు ఆ దేవుడు అంటూ తను అంటే-

పాపం తారా నిజంగా కంగారుపడి పోయి, కెవ్మంటూ కేకపెడుతూ గబాలున వచ్చీ తనను వాటేసుకుంది. పైగా భయంతో వణికిపోతూ -

''అమ్మో, అలాంటి శాపాలేం నాకు వద్దు బాబూ... నేను డ్యాన్స్ చేస్తాను... ఆ డ్యాన్స్ ప్రోగ్రామ్ని కుదిర్చేయ్ వినోద్.. శివుడు అసలే ముక్కోపి... నిజంగా నీవన్నట్లే చేయలడు'' అంది పాపం.

అదే సదవకాశంగా ఆ మొదటి ప్రదర్శన ఏర్పాటు, తనే కుదిర్చాడు. ఆ వచ్చిన వాళ్ళనిపిలిచి మరీ....

అలా ఆమెని అంచెలంచెలుగా తనే దిగజార్చాడా? ఇలా ఆలోచిస్తూ కళ్ళళ్లో నీరునిండి జలజలా రాలుతున్న సంగతి కూడా వినోద్ పట్టించుకోలేదు.

ఆ రోజు ఊరికే సరదాగా వేళాకోళంగా అన్నమాటలు దేవుడిపేరు పెట్టి చెప్పిన ఆబద్ధపు మాటలు నిజంగానే చేసాడు ఆ దేవుడు! నిజంగా నానోట్లో శని ఉండీ అలా పలికించాడేమో!

వినోద్ చిన్నపిల్లాడిలా ఏడుస్తూ కూర్చున్నాడు. ఎంతయినా, అతను ఇష్టపడీ, మనసుపడీ, ప్రేమించిన మనిషాయె. అందుకే ఆమెనలాంటి పరిస్థితిలో చూడటం అతనికి చాలా బాధనిపిస్తోంది.

మనసునిండా బాధా, బెంగా నిండిపోయివున్నా, ఊహకోసం ధైర్యం నటించీ, ఎన్నో మాటలు ఊహి సర్ధిచెప్పి నమ్మించీ, వొప్పించీ, పంపించేసాడేకానీ, ఇకపైన మరి తార పరిస్థితి ఏమిటీ అన్నదే అతని ఆలోచన! ఇంతలో గీత వచ్చింది.

“అన్నయ్యా...” అంటూ పిలిపించింది.

“ఎక్కడికెళ్ళావ్ ఇంతసేపూ?” అంటూ అడిగాడు వినోద్.

“మీ వాల్ళకీ, తార అమ్మావాళ్ళకీ ఫోన్లు చేసాను... దులిపేసాను ఫోన్‌లో...” అంది.

“గొప్పపని చేసావ్! నిన్నెవరు మళ్ళీ మళ్ళీ ఫోన్‌లు చెయ్యమన్నారు ఇక్కడ? వాళ్ళు అసలు మా యిద్దర్నీ, ఊహనీ వద్దనుకుంటున్నారు. వదిలేసారు. ఒక్కమాటలో చెప్పాలంటే మేం ముగ్గురం. వాళ్ళ నలుగురి దృష్టిలో చచ్చినవాళ్ళకింద లెక్క.

ఊరి జనాలంతా అభిమానం కురిపిస్తూ, ఆందోళన చెందుతూ వచ్చారే కానీ, ఏం, వాళ్ళు నలుగురూ మాత్రం టి.వీ.ల్లో పేపర్లలో తార మెసేజ్ చూడలేదా, వినలేదా, తెలీలేదా, రాకపోవటానికి?

వాళ్ళకి మేం నాశనం అవటమే కావాలి. మేం చావడమేకావాలి. మా నాశనం కోరుకునే ఆ పెద్దలు, మా నాశన వార్త వినంగానే ఆనందించి ఉంటారే కానీ, ఆందోళన చెంది ఉంటారనా నీ నమ్మకం? అంటూంటే-

“అదికాదు అన్నయ్యా... అంటూ గీత ఏదో చెప్పబోతుంటే “ఇంకేం చెప్పకమ్మా... వాళ్ళు రారు. వాళఉ్ళ మనసు కరగదు. ఎందుకంటే వాళ్ళకు వాళ్ళ పెద్దరికాలు, పట్టుదలలూ, పట్టింపులే ముఖ్యం. తార చెడినదానిలాగా ఆమెని నేను చెరిపినవాడిలాగా, ఊహ మాకు వంత పాంనదానిలాగా జమకట్టి వెలివేసారు. అలాంటి రాతిహృదయాలు,

యాక్సిడెంట్లకే కాదమ్మా మనుషులు పోయినా మారరు" అంటూ ముఖానికి చెయ్యి అడ్డంగా పెట్టుకుని ఏడుస్తూంటే అందరూ గుమిగూడి చూస్తున్నారు వింతగా...

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 51

***జరిగిన కథ: ఊహని ఇంటికి పంపించి హాస్పటల్ లోపలికి వచ్చిన వినోద్ కారిడార్‌లోనే కూర్చుండిపోతాడు. తారను ఆ పరిస్థితిలో చూసి బాధపడ్డాడు. కుర్చీలో కూర్చుని తార పరిస్థితిని కారణం తనేనేమో అనుకుంటూ ఇదివరకు తార అన్నమాటలు గుర్తుకు తెచ్చుకుంటూ ఆలోచనలో పడతాడు వినోద్. గీత వచ్చి వినోద్ తారల తల్లిదండ్రులకు ఫోన్ చేసిన సంగతి చెప్తుంది. తారు పలకరించేందుకు ఇద్దరివైపువారు రానందుకు తల్చుకుని ఏడుస్తున్న వినోద్, గీతలు చుట్టూ అందరూ గుమిగూడి చూస్తారు వింతగా. ఆ తర్వాత...***

అందరూ గుమిగూడి వింతగా చూస్తుంటే గీత కోపంగా అంది ఏం చూస్తున్నారు వెళ్ళండి... ఓ మనిషి స్వస్థతలో లేకుంటే మరో మనిషి బాధపడటం ఏడవటం, మీకు వింతగా ఉండా ఉంటుందా, చూడటానికి? వెళ్ళండవతలికి'' అంటూ కసిరింది.

వాళ్లు తిట్టుకుంటూ, వెనక్కి వెనక్కి చూసుకుంటూ వెళ్ళిపోయారు.

''విన్ద్... ఏడవకు... ఇప్పుడేం జరిగిందనీ ఈ ఏడుపు? దానికి బాగానే ఉందిలే... తగ్గిపోతుంది. లేస్తుంది. తిరుగుతుంది...'' అంటూంటే గబాలున తలెత్తి ఆమెకేసి చూసాడు వినోద్.

''అదే, అన్నయ్యా... ఈ రోజుల్లో ఆర్టిఫీషియల్ వస్తువులు ఎంతలా పనిచేయటంలేదూ ఒరిజినల్‌విగా! తారకీ, లెగ్స్ ఎలాగూ డాక్టర్లు ఏర్పటుల చేస్తారు. అప్పుడు తార లేచి తిరగదా ఏం? అదే అంటున్నా...'' అంటూ, మరో మాటకి వినోద్‌కి తావివ్వకుండా వెళ్ళి రెండు కాఫీలు పట్టుకొచ్చింది గీత.

కుమార్ వద్దంటున్నా బలవంతంగా తాగించింది. కుమార్ కాఫీ తాగటం పూర్తిచేశాడు. గీత ఒకసారి అలా తార గదివైపుకి వెళ్ళి చూసింది. ఆమె యింకా అలా అచేతనంగా పడుకునే వుంది. గీత జాలీగా బాధగా చూస్తుంటే అప్పు- అటుగా వస్తున్న ఓ డాక్టర్ ''డోంట్‌వర్రీ... పెయిన్స్ తగ్గటంకోసం, తెలియకుండా ఉంచటంకోసం మత్తు ఇంజక్షన్స్ ఇవ్వటం కంపల్సరీ కదా... అందుకనీ ఆమెకి మత్తునిద్ర వచ్చింది. మేము చూసుకుంటున్నాం. మీరేం కంగారు పడకండి! అంటూంటే-

''అది కోమాలాంటిదేం కాదుకదా డాక్టర్....'' అంటూ అడిగింది గీత. ''నాటెటాల్.. డోంట్‌వర్రీ అన్నానుగా, మీరు అలాంటివేం ఆలోచించకండి. మీరు ధైర్యంగా ఉంటూ,

అయనకీ ధైర్యం చెప్పండి. ఆమెకి పూర్తిగా నయం అవగానే ఆర్టిఫీషియల్ లెగ్స్ ఎరేంజ్ చేస్తాము. చక్కగా నడుస్తుంది. నటనా చేస్తుంది...'' అంటూ ధైర్యంచెప్పి కదిలాడు డాక్టర్.

కుమార్ తల వెనకగా ఆన్చి, కళ్ళుమూసుకుని పడుకోటం చూసీ, గీత యింకేం మాట్లాడకుండా మరోచోట బెంచీమీద కూర్చుంది.

ఎక్కడ కూర్చుంటేనేం? ఎవరికయినా వచ్చేవి, తారని గురించిన ఆలోచనలేకా! గీతా ఆలోచనలో పడిరది. అద్దంలోంచి తను కూర్చున్న చోటుకి తార కనిపిస్తూనే ఉంది.

ఆమె కాళ్ళభాగంలో ఖాళీగా దుప్పటి కప్పి ఉంది. గీతకి తనూ, తారా, చిన్నతనంలో ఆడుకున్న ఆటలు గుర్తుకువచ్చాయి. అంతేకాదు! ఆమె అన్నమాటలూ గుర్తుకువచ్చాయి.

''మనం కుంటాట ఆడుకుందామా?'' తను అడిగింది.

''కుంటాట మాత్రం నేను ఆడను!'' చెప్పింది తార.

''ఏఁ ఎందుకనీ?''

''నాకు ఆ ఆటంటే ఎందుకో భయం! ఇష్టం ఉండదు కూడా!'' చెప్పింది తార.

''అంటే, ఓడిపొతావనీ నీకు భయమా?''

''కాదే...''

''మరి....?''

''నాకు నా కాళ్ళంటే చాలా ఇష్టం! అభిమానం! అందంగా చూడు. ఎలా గోరింటాకు పెట్టుకునీ, పారాణిలా దిద్దుకునీ, గజ్జెలు పెట్టుకున్నానో... పెద్దయ్యాకా ఎంచక్కా పెళ్ళిచేసుకునీ నా కాలి వేళ్ళన్నింటికీ మట్టెలు కూడా పెట్టుకుంటాను.. నాకాళ్ళ అందం, నాకు చాలా యిష్టం!'' అంటూ తార అంటూంటే తను నవ్వింది కూడా!

''అన్ని వేళ్ళకీ ఎక్కడయినా మట్టెలు తొడుగుకుంటారా ఎవరియినా? పిచ్చిదానా నీకేం తెలీదు - రెండోవేలికి మాత్రమే కాలివేళ్ళకు మట్టెలు తొడుగుతారు...''

''సరే, అదే పనిచేస్తాలే....''

''అయితే ఇప్పుడు ఆడు... అప్పటిదాకా ఆటమానటం ఎందుకూ?''

''మరే ఆటయినా ఆడతాను కానీ, కుంటాట మాత్రం ఆడను...'' అంది తార తనతో మూడిముడుచుంటూ మరీ.

అయినదా తను వదలకా అదే ఆటని రొక్కిస్తూ అడిగేసరికి, “దేవుడు మనకి రెండుకాళ్ళు యిచ్చి, ఆనందంగా మంచిబాటలో నడవండి, తప్పుడు అడుగులు మాత్రం వెయ్యకండి, అంటూ కాళ్ళు ఇచ్చింది నడవటానికి కానీ, కుంటి బతుకులు కోరుకోమని కాదు. కుంటాట అంటే ఏమిటి? కాలు లేనట్లేగా ఒకాలు పైకి ఎత్తీ గెంతడం కదా... అలా కాలు లేనిదానిలా యాక్టింగు చేయటం నాకిష్టంలేదు... అందుకే నేను ఆ ఆట ఆడను...” అంటూ కచ్చితంగా చెప్పింది. ఆరోజేకాదు, అది ఏరోజూ, కుంటాట ఆటడానికి యిష్టపడలేదు. దానికి దాని కాళ్ళంటే అంతయిష్టం. అంత ప్రేమ పొరపాటున కాల్కకి ఏ చిన్న దెబ్బతగిలినా, రక్తం వచ్చినా, గిలగిలా కొట్టుకుపోయేది. అలాంటిది నాట్యం నేర్చుకుంది. ఒక విధంగా దానికి యిష్టం లేకపోయినా తల్లిదండ్రులకోరిక, ఆశ మేరకే నాట్యం నేర్చుకున్నా దాని కాళ్ళని అది పదిలంగా చూసుకునేది.

పాపం అలాంటిది ఈరోజు కాళ్ళు రెండూ తన ప్రమేయం లేకుండా విరిగిపోయాయే. అది మానసికంగా ఎంత కృంగిపోతోందో ఏమో!

ఇలా ఆలోచిస్తున్న గీతని నరుస్సు వచ్చి పిలిచింది. “మిమ్మల్ని ఆ పేషెంట్ రమ్మంటున్నారు. ఆమెకి స్పృహ వచ్చింది.” అంటూ, గీత, వినోద్‌ని కూడా తట్టి పిలుస్తూ “అన్నయ్యా, తారకి మెలకువ వచ్చింది... రా!” అంది.

ఇద్దరూ కలిసి లోపలికి వెళ్ళారు. తార ఆ యిద్దర్నీ చూడగానే ఏడుపు మొదలుపెట్టింది. ఆ యిద్దరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. మనసులో ఇద్దరూ ఒకేలా ఆలోచించుకుంటూ.

“నా ఈ స్థితికి నువ్వే కారణం, నీ ప్రోత్సాహంవల్లే నేను నటినయ̂ంo, కాళ్ళు విరగ్గొట్టుకున్నాను. నటినవకపోతే నేనా ఓపెనింగ్‌కే వెళ్ళేదాన్నికాను. ఇలా పడిపోయీ, ప్రమాదం కొనితెచ్చుకునే దాన్ని కాను అనా తార ఉద్దేశ్యం” అనుకున్నారు.

ఇద్దరూ గిల్టీగా ఫీలయ్యారు. తార ఏడుస్తూనే తలూపింది. ఇద్దర్నీ దగ్గరగా రమ్మన్నట్లుగా.

“ఎందుకు తారా ఏడుస్తున్నావు? నువ్విలా ఏడిస్తే మళ్ళీ స్పృహకోల్తావు! ఏడవకు.., కొంచెం ఓర్చుకో... తగిగపోతుంది” వినోద్ ఓదారుస్తూ అన్నాడు.

“డాక్టరు చెప్పాడు మరో రెండు మూడు రోజుల్లో నువ్వు ఇంటికి కూడా వెళ్ళిపోవచ్చంటూ” గీత అంది.

తార అది వినీ పేలవంగా నవ్వింది. కారే కన్నీళ్ళని వినోద్ తుడిచాడు. ఆమె నిరుత్సాహంగా, దీనంగా, బాగధగా “మనిషిగా వెళ్తానా రెండు మూడురోజుల్లో? శవంగా మారి

వెళ్తానా ఇంటికి... డాక్టరు ఏం చెప్పాడే నీతో... హుఁ. నాకు అంతా తెలుసు. ఇంక నా బ్రతుకు ఔట్..." అంటూంటే వినోద్ ఆమె పెదాలు తన చేత్తో మూసాడు. "తారా, అవేం మాటలే! కాళ్ళులేకపోతే ఇంక జీవితమే లేనట్లా? అయినా, నిన్ను నమ్ముకున్న నీవు కావాలనుకున్న రవితేజగారి సంగతి ఏం కావాలి? ఇంకా, నీవు సగం సగం చేసిన సినిమాల గతేం కావాలి?" అంటూంటే, "యింకా, నన్ను రవితేజగారు ఆదరిస్తారా?" అంటూ బోరున ఏడ్చింది తార. డాక్టరు వచ్చి చెకప్‌చేసి, ఈ యిద్దర్నీ బయటకి పంపేసి తారకి మత్తు ఇంజక్షన్‌చేసి వెళ్ళాడు. ఆమెకు నిద్రే మంచిదంటూ చెప్పి!

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

### ఆశల వలయం - 52

***జరిగిన కథ: ఏడుస్తున్న వినోద్‌ను, తార గురించి బెంగపడొద్దని ధైర్యం చెప్తూ కాఫీ తెచ్చిస్తుంది గీత. వినోద్‌కు దూరంగా బెంచీమీద కూర్చుని తారగురించిన ఆలోచనలో పడిరది గీత. అచేతనంగా పడిఉన్న తారను చూస్తే, చిన్నతనంలో తార, కుంటాట ఆడననటంతను ఆడమని బలవంత పెట్టడం గుర్తుకు వస్తుంది గీతకు. అంత చిన్నతనంలోనే తారకు తన కాళ్ళపై ఉన్న ఇష్టాన్ని వివరించిన సంగతి తలచుకొని బాధపడుతుంది. గీత. స్పృహలోకి వచ్చిన తార వినోద్‌ను, గీతను చూసి బోరున ఏడుస్తుది. ఆమెకి నిద్రే మంచిదంటూ వారిద్దరినీ బయటకు పంపి, డాక్టర్ తిరిగి మత్తు ఇంజక్షన్ ఇచ్చి వెళ్తాడు. ఆ తర్వాత...***

సాధ్యమయినంత వరకూ గీత తారతోనే ఉంటోంది హాస్పటల్లో. తారకి నొప్పులవీ తగ్గి, కొద్దికొద్దిగా కోలుకుంటోంది. ఊహకి డెలివరీ అయి మగపిల్లవాడు పుట్టాడు. సిజేరియన్ కావటం మూలంగా ఆ బాబు మంచిచెట్టలకోసం ఎక్కువగా వినోద్ అక్కడే ఉండాల్సివస్తోంది. తార దెబ్బ ఊహకి షాక్ వర్తా అయి, ఆమెకి కడుపులో బిడ్డ అడ్డతిరగటం జరిగింది అందువల్ల ప్రీ మెచ్యూర్ బేబీగా పుట్టాడు బాబు. అర్జెంటుగా ఆపరేషన్ చేసి తీసేయటం వల్ల అది ఒక కాంప్లికేటెడ్ కేసులా తయారయ్యే సరికి ఆ ఇద్దరి ఆలనా పాలనలకోసం వినోద్‌కి అక్కడే ఎక్కువసమయం ఉండాల్సి వస్తోంది. అందుకే వీలుచేసుకుని వచ్చి చూసిపోతున్నా, రవితేజ, రాణి, గీత తారకి అండగా ఉన్నారన్న ధైర్యంతోనే వినోద్ ఊహదగ్గర ఎక్కువ సమయం గడపగలుగుతున్నాడు. మద్యమధ్యలో అతనికి తార గుర్తువచ్చినప్పుడల్లా, ఆమె రెండుకాళ్ళూ లేని కుంటిదానిగా, కంటిముందు లీలగా కనిపించగానే అతని మనసు మధనపడి పోతోంది. గిలగిలా కొట్టుకుంటున్నాడు. విలవిల్లాపోతున్నాడు. గతమంతా ఒకసారి అతని కళ్ళముందు కదలాడేసరికి పిచ్చెక్కిపోతూ జుట్టు పీకేసుకుంటున్నాడు. మనోవ్యధ తగ్గటంకోసం మందు తీసుకుంటున్నాడు. ఇదీ అతని పరిస్థితి. అతని పరిస్థితిని ఊహ గమనిస్తూనే ఉంది కానీ, ఏం చేయగలదు? ఏం చెప్పగలదు? తార విషయం తననీ బాగా కృంగదీస్తోంది. సినీఫీల్డులో బాగా నిలదొక్కుకోవాలనే ఆశతోనే వినోద్‌ని తనకి ధారపోసి తాను తప్పుకుంది.ఆ రవితేజని నమ్ముకుంది ఇక ముందు లైఫ్‌కోసం! ఆశలు బయలుదేరి ఓ ఆశయం పెట్టుకుని తారా. వినోద్‌లిద్దరూ పెద్దలని కాదనుకున్నారు. వాళ్ళు లేకున్నా, రాకున్నా, వీళ్ళు రోజులు గడిపేసుకుంటున్నారు. వీరిద్దరి లవ్‌మేరేజ్‌కి, అడ్డురాని ఆ ఇరుపక్షాల పెద్దలూ కూడా వీరి ఆశలు నచ్చకా, అవితుంచేయాలనీ, వీరి ఆశయాలని కాలరాయాలనీ ప్రయత్నించీ మరీ

విఫలమై వీరిని వెలేశారు ఏకరీతిలో! చివరికి తారకి కాళ్ళు విరిగినా, ప్రాణంమీదకి వచ్చినా ఏ ఒకక్క కుటుంబం కదలిరాలేదు. అవీ పెద్దరికాలు అంటే!

ఒకవేళ తారకి జరగరానిది జరిగి పోయినా, అంతేనేమో, వారు వచ్చేవారే కారేమో! రాధా రాలేదు చూడటానికి! కుమార్ వస్తాడేమో హాస్పట్‌లకి వచ్చీ తని లాక్కెళ్ళిపోతాడేమోనని భయపడి ఉండొచ్చు! అందుకే మనోజ్ ఒక్కడినీ పంపించింది. మనోజ్ వచ్చి పదినిమిషాలుకూడా ఉండలేదు. అతనో కుమార్‌కే భయపడి ఉండవచ్చు. రాధా తన ఆశలు తీర్చుకుంది. తనలో ఆశయం సినీఫీల్డులోని వారే ఎవరో ఒకరు తనకు భర్తగా కావాలని! అది తను నెరవేర్చుకోగలిగింది. ఇలా రకరకాలుగా ఆలోచించీ తలనెప్పి తెచ్చుకుని పడుకుంది ఊహ.

గీత హాస్పటల్‌లోనే ఉంటోంది తారకు తోడుగా. డాక్టరు ఇంకో నెలరోజులు పడుతుందన్నాడు తారకి కట్టు విప్పి, రెండు కాళ్ళకీ, ఆర్టిఫీషియల్ కాళ్ళు జయపూర్ నుంచి తెప్పించడానికి! డాక్టరు నెల అంటే మరోనెల మనం వేసుకోవచ్చు అనుకున్నాడు రవితేజ! రవితేజ తప్పనిసరిగా రోజూవస్తూ, అక్కడే వుంటున్నాడు. తార ఆనందించింది. అతను కట్టుకోకముందే తనని అంత ప్రేమగా, జాగ్రత్తగా చూస్తున్నందుకు. అదేమాట అతనితో అంది కూడా! అతను నవ్వీ తలరాసాడు. "ఇది నా డ్యూటీ! నా బాధ్యత!" అన్నాడు. ఆమె మరీ ఆనందించింది. గీతా సంతోషించింది అతని సిన్సియారిటీకి. అతను అడిగాడు తారని సందేహిస్తూనే! "తారా... ప్రస్తుతం నీవు యాక్టింగుకి పనికిరావు... మరి మన సినిమాలు అలా ఆగిపోవటం మనకే దెబ్బకదా! డబ్బు లక్షల్లో కోట్లలో నష్టంకదా, ఆ నిర్మాత అంతా తిరగిచ్చేయమంటే... అందుకనీ నీ ప్లేసులో ఆ సినిమాలకి మరెవరినయినా సజెస్ట్ చేస్తే హీరోయిన్‌గా బావుంటుందేమో?" అన్నాడు. తార, ముందుగా కొంచెం బాధపడినా, ఆ తర్వాత ఆలోచనలో పడిరది. "అదీ నిజమే కదా! ప్రస్తుతం తన నటించటానికి పనికిరాదు. రెండు కాళ్ళూ మోకాళ్లవరకూ విరిగాయి. ఆర్టిఫీషియల్ కాళ్ళు పెట్టుకున్నా ను నడవగలదో లేదో అలాంటిది ఆ బుక్ అయిన సినిమాల గతి ఏమిటి? తనవల్ల అందరూ అలా ఆగిపోవాల్సిందేనా?" అనుకుంది. మనసులోనే దీర్ఘంగా ఆలోచించుకొంది.

"మనం పెళ్ళిచేసుకుంటామా? ముందది చెప్పండి?' అడిగింది. "నీకు నయం అవగానే చేసుకుందాం... ఎట్టిపరిస్థితిలోనూ పెళ్ళి ఆగేసమస్యలేదు! అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ నీవు నా దానివే! నా అదృష్టరేఖవే! చెప్పు ఇప్పుడు ఈ మంచంమీద ఉండగానే తాళికట్టేయనా పేషెంట్‌ని అనీ కూడా చూసుకోకుండా! ఆఁ చెప్పు, కట్టేస్తా, నాభార్యవైపోదువుగాని" అన్నాడు. ఆమె నుదిటిపై ముద్దుపెట్టుకుంటూ. తారకి ఆనందభాష్పాలు రాలాయి. చాలు నాకీ మాట చాలు. వేయి ఏనుగుల బలం సమకూరినట్లే! అయితే, ఓ ఉపాయం మీరే చెప్పిండి. ఏం చేయాలనుకుంటున్నదీ" అంది ఆనందంగా

అతన్ని చూస్తూ. అతను ఆలోచిస్తున్నాడు. గీత అతని విశాలహృదయానికి చాలా ఆనందించింది. తారపట్ల అతని ప్రేమకు పొందిపోయింది. "పోనీలే, తారమోసపోలేదు" అనుకుంది. ఇంతలో రవితేజ అన్నాడు. "నీకు అభ్యంతరం లేకపోతే మన గీతనే హీరోయిన్‌గా చేద్దాం. ఆమె నీకు మొదటి నుంచీ మంచి ఫ్రెండుగా, వెల్‌విషర్‌గా ఉంటోంది. అసలు ఆమెవల్లేకదా నీకి సినిమాలపై ఆశ, ఇష్టం, అవగాహన, వచ్చింది. అందుకనీ నీ తరపున ఆమె నటిస్తే బావుంటుందేమో, నీవూ రుణం తీర్చుకున్నదానివవుతావు. చూడు, పాపం ఆమెతప్ప నీకు ఈ హాస్పటల్‌లో ఎవరూ దిక్కుగా తోడుగా ఉండటంలేదు. ఆఖరికి ఆ వినోద్ ఊహలు కూడా ఎంజాయ్‌చేస్తూ ఆ బాబుతో ఆడుకుంటూ ఇంట్లోనే ఉంటున్నారు. నీకేమయినా సాయం, సహాయం, చేస్తున్నారా చెప్పు? అసలు రెగ్యులర్‌గా వస్తున్నారా చెప్పు? పాపం ఈ గీత ఒక్కర్తే లాసాఫ్ పే అయినా భరిస్తూ, డ్యూటీకి సెలవుపెట్టి, ఇక్కడే నీ దగ్గరే నమ్మకస్తురాలిలా ఉంటోంది. ఆ అమ్మాయిని చూస్తే నాకే జాలేస్తోంది. నీకోసం పాపం ఉద్యోగానికి కూడా సెలవుపెట్టుకుంది. అంటూంటే గీత ఆశ్చర్యంగా చూసింది. ఆనందపడలేదు, కారణం, తార ఏమంటుదో వినాలిగా! దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వద్దూ? అనుకుంది. తార అంది అప్పుడు "మీరు చెప్పింది అక్షరాల నిజం... అందరూ నన్ను వదిలేసినా మీరూ, మీతోపాటు ఈ గీతే నన్ను పట్టుకుని వున్నారు ఇంకా. ఆమె రుణం ఈ విధంగా కొంతయినా తీరుతుంది. తల్లిచేయవలసిన చాకిరీ ఆమెచేస్తోంది నాకు ఇన్నాళ్ళుగా. ఓ మంచి స్నేహితురాలు, శ్రేయోభిలాషి. మీరన్నట్లుగా ఆమెకి ఛాన్స్ యిచ్చి ఆమె ఆశ తీర్చండి. దానికీ చిరకాలపు కోరిక సినీయాక్టర్ అవ్వాలనీ, మీరిచ్చినా ఆనాడు కుమార్ వద్దని చెడకొట్టాడు. ఈరోజు అతనికి అడిగే హక్కులేదు. ఆ హక్కూ ఈమెని మెడపట్టుకుని, జుట్టుపుచ్చుకుని బయటికి గెంటినప్పుడే పోగొట్టుకున్నాడు. జానకమ్మగారు గీత కోరిక ఎప్పడూ కాదనరు. నేనెలాగూ మీతో పెళ్ళిచేసుకుని సెటిలైపోతాను యింక! నాకు సినిమా చేసే వీలు ఉండదు. నా బతుకు ఎలాగూ రెక్కలు విరిచిన పక్షిలా తయారయ్యింది. ఉన్న నా ఆశ అల్లా మీతో వివాహం అంతే! దీనంగా ముఖంపెట్టి బాధగా అంది.

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 53

***జరిగిన కథ: ఊహకి మగపిల్లవాడు పుట్టాడు. ప్రీ మెచ్యూర్‌బేబీ మూలంగా ఆ ఇద్దరి ఆలనాపాలనలకోసం వినోద్ అక్కడే ఎక్కువ సమయం గడుపుతుంటాడు. మధ్యమధ్యలో తారను తలచుకుని కుమిలిపోతున్నాడు. తారకు తోడుగా గీత***

***హాస్పటల్‌లో ఉంటోంది. రవితేజ ఈ పరిస్థితిలో తారస్థానంలో హీరోయిన్‌గా మరెవరినైనా సజెస్ట్ చెయ్యమంటాడు. తార రవితేజను పెళ్ళివిషయం అడుగుతుంది. తప్పకుండా చేసుకుంటానని మాటిస్తాడు రవితేజ. తారకు బదులుగా గీతను హీరోయిన్‌ చేద్దామనుకుంటాడు. తారకు ఎలాగూ ఇంక వీలుకాదు కాబట్టి గీతను హీరోయిన్‌గా చెయ్యమంటుంది. మనసులో బాధపడుతూనే, ఆ తర్వాత...***

గీతలో అప్పుడు ఆనందం వచ్చింది. అయినా, ముందుగా రవితేజనే అడగనిచ్చింది. "ఏమ్మా చేస్తావా గీతా... మరో హీరోయిన్‌ని వెదుక్కోటం ఎందుకూ?" అన్నాడు రవితేజ. ఆమె సరే అన్నట్లుగా తల ఊపింది. "అమ్మ నా మాట కాదనదు." అంది పైగా. "భరోసా చాలు నాకు! అయితే ఇమ్మీడియట్‌గా షూటింగ్ ఏర్పాట్లూ. ఫరదర్ ఏర్పాట్లూ చకాచకా చేసేసుకుంటాను. సరేనా? రేపు నీకు స్టిల్స్ తీయిస్తాను. రెడీగా ఉండు!" అన్నాడు. గీత ఆనందం, పైకి కనిపించనీయకుండా చాలా జాగ్రత్తపడిరది. ఎందుకంటే కాళ్ళు విరిగీ మూలపడ్డ తార, తన అవకాశాలు ఆయన నాకు ఇవ్వటం చూసీ బాధపడొచ్చు. చెడగొట్టొచ్చు! ఎలాగూ కుమార్ అడ్డుతీరిపోయింది. తను ఓ ఫ్రీ బర్డ్ ఇప్పుడు అనుకుంది మనసులో. అందుకే ఆనందంగా ఈలవేస్తూ గోలచెయ్యాలని ఉన్నా అణచుకుంది. రాత్రి అవటంతోనే ఇంటికి బయలుదేరింది తారకి చెప్పి.

* * *

తల్లిదండ్రీ పట్టుదలవల్ల కుమార్ గీత యింటికి వాచ్చాడు. గీతని యింటికి తనతో నచ్చచెప్పి, సారీ చెప్పి తీసుకువెళ్ళాలని! కుమార్ తనకోసం రావటం చూసీ గీత ముఖం తిప్పుకుంది. మూతీ మూడువంకర్లు తిప్పుకుంది. అతను సారీ చెప్పీ, తనతో రమ్మనమనీ, క్షమించమనీ, ఇంకెప్పుడూ అలా ప్రవర్తంచననీ, వాగ్దానం చేస్తూ మరీ బ్రతిమిలాడాడు. తల్లీ నచ్చచెప్పబోయింది కుమార్‌కి. కానీ గీత తిరగపడిరది. తన నిర్ణయం చెప్పింది. ఇంత అతనికీ తనకీ ఎటువంటి సంబంధం ఉండదని లేదనీ చెప్పింది. ఈసారి అతని మూలంగా తనకొచ్చిన సదవకాశం ఎట్టిపరిస్థితిల్లోనూ పోగొట్టుకోనంది. అతని చెల్లెలే అతని మాట విననప్పుడు తను మాత్రం అతని మాట ఎందుకు వినాలి. అతనికోసం తన 'ఆశలు, ఆశయాలు' ఎందుకు చంపుకోవాలి అంది. కలిసి వచ్చిన కాళ్ళముందుకు వచ్చిన ఈ అదృష్టం చచ్చినా తను కాళ్ళరాసుకోనని ఘంటాపథంగా చెప్పేసింది. ఆఖరికి గెటౌట్ అనీ కూడా అనేసింది. తన కచ్చ మనసారా తీర్చుకుంది. అతన్ని మాటకు మాట అనేసి తృప్తిగా అప్పుడు అరగిన్నెడు నీళ్ళుతాగింది. తల్లికి తెలుసు ఇంక, ఆమె ఎవరుచెప్పినా వినదని! ఓసారి ఓ నిర్ణయానికి వచ్చిందంటే అసలే వినదని! అందులో ఆమెకి అదో మంచి అవకాశం వచ్చింది. ఆమే ఆశ తీరబోతోంది. ఆశయం నెరవేరబోతోంది. గట్టిగా మాట్లాడీ కాదని వారిస్తే చివరికి తననీ తల్లి అనయినా చూడకుండా వెళ్ళిపోతుందనే, తను ఎవరూలేని

వంటరివాడైపోతుందనే జానకమ్మ బాగా ఆలోచించే నోరు మెదపలేదు. "దానిష్టం నాయనా, దానికి ఏదిష్టమో, నాకూ అదే యిష్టం" అంది ఆఖరికి! కూతురి మెప్పు పొందాలనీ! కుమార్, జీవితంలో నాతో కలిసుండే ఆశ పెట్టుకోకు. డైవోర్స్ నోటీసు పంపిస్తా సంతకం పెట్టు" అంటూ వెళ్ళిపోయాడు. గీత జానకమ్మకి షేక్‌హ్యాండ్ యిస్తూ హత్తుకుంటూ, ముద్దుపెట్టుకుంది. "కూతురి మనసు అర్థంచేసుకున్న తల్లివి నీవొక్కద్దానివేనమ్మా!" అంటూ, జానకమ్మా ఆనందించింది కూతురి ప్రవర్తన చూసి.

* * *

తార హాస్పటల్ నుంచి తన కొత్త బిల్డింగ్‌కి వచ్చింది. వీల్‌చైర్లో కూర్చుంటోంది. రోజా! రాణి సహకారంగా ఉంటోంది. పెళ్ళి ఆశతోనే ఆమె బతకగలుగుతోంది. రవితేజ, గీత, షూటింగ్‌లో బిజీగా ఉంటున్నారు. అస్తమానూ వచ్చి కలవలేకపోతున్నారు. గీత రవితేజతో బాగా పనిచేస్తోంది. చెకచెకా షూటింగ్ పనులు అవుతున్నాయి. ఇంటికి రాలేకపోతున్నా, గీతా, రవితేజలు సెల్‌లో వీలున్నప్పుడల్లా తారతో మాట్లాడుతూనే ఉన్నారు. ఆమె బాధపడినా ఓదారుస్తూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు అన్ని విషయాలు తారకి చెప్తూనే ఉన్నారు. ఆమె బాధపడకూడదని. ఒకరోజు మేగజైన్స్ తిరగేస్తుంటే తారకి కనిపించకూడని మాటలు కనిపించాయి. "రవితేజ గీత అనే కొత్త అమ్మాయిని పెళ్ళిచేసుకోతున్నారట, ఇద్దరూ చాలా చనువుగా ఉంటూ, ప్రవర్తిస్తూ, తిరుగుతూంటే అనుమానం వచ్చి విలేఖరులు ప్రశ్నించగా అప్పుడు తేల్చి చెప్పారట" ఏం మేమిద్దరం త్వరలో పెళ్ళిచేసుకోబోతున్నప్పుడు కలిసి చదువుగా ఉండటం తప్పా?" అంటూ, మరి తారగతో! హతోస్మి!!" అంటూ రాసి ఉంది. తార అది చదివి జీర్ణించుకోలేకపోయింది. ఎన్ని పుస్తకాలు తిరగేసినా అదే న్యూస్‌ను కొంచెం కొంచెం మార్చి మార్చి రాసి ఉంది. మేటర్ ఎలా ఉన్నా ఏది అయినా విషయం మాత్రం ఇద్దరికీ పెళ్ళి అనేదే ఉంటోంది. తార ఏడ్చింది. ఆ వార్త ఆమె తట్టుకోలేకపోయింది. సరిగ్గా అదేరోజు సాయంత్రం గీతా రవితేజలు వచ్చారు కలిసికట్టుగా! తారకళ్ళు వాళ్ళని చూడగానే నిప్పులు కక్కాయి. దుఃఖం ఆపుకోలేక పోయింది. మేగజైన్స్ వాళ్ళిద్దరి ముఖాలకీ తగిలేలా విసిరికొడ్తూ "చూడండి, ఇందులో న్యూస్. మీ యిద్దరికీ పెళ్ళి" అని రాసారు" అంది. గీత అవాక్కయి పోయింది. ఏం మాట్లాడలేదు. అది కేవలం తమమీద జనాలూ పత్రికలూ కురిపించిన గ్యాసిప్స్ అని చెప్పాలనుకుంది. కానీ రవితేజ అడ్డుకునీ తారని కోపంగా చూస్తూ "ఏమిటీ, నేనేమయినా నిన్ను కట్టుకున్న మొగుడుననుకున్నావా, కొడుతున్నావు? ఏమిటి నీ బాధ? నిన్ను కట్టుకోవాలనా? ఆఁ...

రెండు కాళ్లూ లేని కుంటిదానివి అందం పోయిన అనాకారివి. నిన్ను నేనెలా చేసుకుంటాననుకున్నావ్? ఆఁ.. కట్టుకున్న నీ మొగుడే నిన్ను వదిలేసి, వేరేదాన్ని కట్టుకునీ, కొడుకునీ కూడా కనీ, హాయిగా ఉన్నాడు. అలాంటిది, ఏమీకాని నేను నిన్ను ఈ

కుంటిమొఖాన్ని కట్టుకోవాలా? నీకు బుద్ధుండే అడుగుతున్నావా? అసలు సెన్సేమయినా ఉందా నీకు? కట్టుకునీ నిన్ను ఏం చేసుకోవాలి? కనీసం సంసారసుఖానికయినా పనికివస్తావా? అదీ లేదు కదా! అయినా, నేనో పెద్ద డైరెక్టరుని. నిన్ను కట్టుకునీ ఓ మూల కూర్చుని ఏడవాల్సిన పని నాకేముంది చెప్పు? గీత సినీయాక్టర్ అవ్వాలంటే, ఆరోజు అలా నీమీద ప్రేమకురిపించక తప్పలేదు. ఆమెకు నామీద మంచి ఇంప్రెషన్ రావటంకోసమే ఇష్టం లేకున్నా అలా ప్రేమగా, దగ్గరకు తీసుకున్నట్లు, పెళ్ళిచేసుకుంటానన్నట్లు, ముఖ్యంగా ఆమెకోసమే ఆ నాటకమాడాను... అంతేకానీ, నీకోసం కాదు తల్లీ... అసలు ఆ హాస్పటల్ చుట్టూ చెక్కర్లు కొట్టింది కూడా గీతకోసమే! గీతని ట్రాప్‌లోకి లాగాలంటే నేను రోజూరాకా తప్పలేదు. నాకు ఓ హీరోయిన్ అర్జంటుగా అవసరం ఉంది. అదే గీత అయితే కుమార్‌మీద నా కచ్చా తీరుతుంది. అందుకే గీతని పట్టాను..

***(ఇంకావుంది)***

## వార్త , పుట : 12, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## ఆశల వలయం - 54

***జరిగిన కథ: గీత హీరోయిన్‌గా చేసేందుకు సరేనంది. ఆనందం పైకి కనిపించనీయకుండా జాగ్రత్త పడిరది. తల్లిదండ్రుల పట్టుదలతో కుమార్ గీతను తీసుకువెళ్ళేందుకు వస్తాడు. కలిసివచ్చిన అదృష్టాన్ని కాదనుకుని ఇంక రానని కరాఖండీగా చెప్పేసింది గీత కుమార్‌తో. తార హాస్పటల్ నుంచి తన కొత్త యింటికి వచ్చింది. వీల్‌చైర్‌లో కూర్చుని మ్యాగజైన్స్ తిరగేస్తుంటే తార రవితేజలకు పెళ్ళి అన్న విషయం రాసి కనిపిస్తుంది. గీతా రవితేజలు ఇంటికి రాగేన ఆ పుస్తకాలు వారి ముఖాన్న కొట్టింది. గీతకోసమే ఈ పెళ్ళినాటకం ఆడాను అంటూ చెపుతాడు రవితేజ. ఆ తర్వాత...***

పరిచయాలనయిన ప్రతివారినీ పెళ్ళిళఉ్ళ చేసేసుకుంటూంటే మాకు ఈ ఫీల్డులో వందలమంది భార్యలు, భర్తలు అవుతారు. ఓ సిమినా వరకూ ఓ కుటుంబంగా మెలుగుతాం. అది తప్పదు. ఆ తర్వాత ఎవరికి ఎవరూ సొంతం కాదు. ఇది ఫుల్ కమర్షియల్ ఫీల్డ్. ఇక్కడ నిజంగా ప్రేమలూ, దోమలూ ఉండవు. అవకాశం, అవసరం, ఈ కమర్షిల్ లైఫ్‌కి చాలా ముఖ్యం. ''ఆంటూ ఆగి'' ఎంత వెర్రిదానివి కాకుంటే కట్టుకున్నవాడిని వదులుకునీ నాకోసం ప్రాకులాడి వచ్చావు? ఇప్పుడు ఇద్దరూ పోయాంకదా నీ చేతినుండి!'' అన్నాడు.

తార మాగా ఏడుస్తోంది. గీత ఏదీ ఎటూ మాట్లాడలేదు. అతను అన్నదాంట్లోనూ చాలా నిజం ఉందనే ఆమెకీ అనిపించింది. తార ముందు ఆశపడినా, కాళ్ళు విరిగిన తరువాత అయినా బుద్ధితెచ్చుకుని ఈ పెళ్ళి ఆలోచనా ఆశా వదులుకోవాల్సింది. అనవసరంగా బయట పడీ భంగపడిరది! అనుకుంది మనసులో. రవితేజ గీతని తీసుకుని బయలుదేరాడు. దారిలో అన్నాడు. ''నేను అన్నది కరెక్టే కదా? ముందు పరిస్థితి వేరు! ఇప్పటి ఆమె పరిస్థితి వేరు. అలాంటప్పుడయినా బుద్ధి తెచ్చుకోవద్దూ? నా జీవితంలోకి ఎలా వద్దామనకుంటోంది ఆ కుంటి కాళ్ళతో! నేను పేమ్ ఫీలవనా అందరిలో ఆమెని కట్టుకునీ! జీవితాంతం ఆమె వలన కష్టం అవమానం పడనా? భర్తే ఆమెని వదిలేసాడు కదా! పబ్లిక్ ఫిగర్‌ని నేను. ఓ పెద్ద పేరున్న డైరెక్టర్‌ని. ఎలా నేను ఆమెని ఇప్పుడున్న పరిస్థితిలో చేసుకుంటాననుకుంది? నీ మీద కుళ్ళిపోయి, నీకు ఈ సినిమా ఆఫర్ రానివ్వకుండా చేస్తుందేమోనని భయంతోనే నేను నీకోసం అమెచుట్టూ తిరిగీ అలా నాటకం ఆడాను. నేను నీ కోసమే ఎంతో కష్టపడ్డాను.'' అన్నాడు గీతతో. ఆ మాటలు, మార్పూ, ఆనంధం, సంతోషం, తృప్తి కలిగించాయి. అతనికి దగ్గరగా ఆమె జరిగికూర్చుంది. ఆమెలో బోలెడన్ని ఆశలు తలెత్తాయి.

* * *

రాధ వచ్చింది తార యింటికి. తార ఆమెని చూసీ ఆశ్చర్యపోయింది. తనను ఆమె చూడటానికి వచ్చిందని చాలా ఆనందపడిరది. “ఎలా ఉంది నీ జీవితం? మనోజ్‌తో లైఫ్ ఆనందంగా ఉంటోందా? ఏమైనా గడ్‌న్యూసా?” అంది బొజ్జ రాస్తూ ఆంతే! రాధ బోరున ఏడ్చేసింది. రాధ తనని చూసీ తన పరిస్థితిని చూసి ఏడుస్తోందో, ఏమో అనుకుంది తార. “నా జీవతం గురించి ఏం బాధపడకు! ఇంక ఇంతే నా బ్రతుకు! కట్టుకున్నవాడు కాలరాసాడు. ఉంచుకున్నవాడు ఊడిపోయాడు. కుంటిదానిలా ఆ దేవుడు మిగిల్చాడు. నీ సంగతి చెప్పు, నా సంగతికేం కానీ” అంద బాధగా.

“అక్కా...” అంటూ ఏడ్చింది రాధ.

తార అనుమానంగా అడిగింది. “ఏం జరిగింది రాధా?” అంటూ

“మనోజ్ నన్ను గెంటేసాడు... ” ఏడుస్తూ చెప్పింది.

“పెళ్ళిచేసుకున్నాడా?” అనుమానంగానే అంది.

“లేదు...” చెప్పింది.

“మరి?” వింతగా చూస్తూ అంది.

“తల్లిని చేసాడు... అంతే...”

“అదేమిటే?”

“అది అంతేనట... పెళ్ళిగిళ్ళి జాన్తానయి, అన్నాడు. పెళ్ళిచేసుకోమని అడిగితే దానికి అనరాని మాటలు అనీ గెంటేసాడు ఇంట్లోంచి. ముందు ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను. కానీ నిన్నొకసారి చూసీ మరీ చచ్చిపోదామని ఇలా వచ్చాను.” అంది వెక్కి వెక్కి ఏడస్తూ. తారకి అంతా విన్నాకా ఏం చేయాలో తోచలేదు. రాధని తనతోనే ఉండిపొమ్మని అంది. “నీవూ నేనూ ఒకే కోవకు చెందినవాళ్ళం. ఒకే రకంగా “ఆశలవలయం” లో చిక్కుకుని ఓడిపోయి ఆ వలనుంచీ ఇవతలకు రాలేని అభాగ్యులం అయ్యాం. అందుకనీ నాకు నీవు నీకు నేనూగా బ్రతుకుదాం అంది తనూ ఏడుస్తూ

* * *

గీత సినిమా రిలీజయింది. అట్టర్‌ఫ్లాప్ అయింది ఆ సినిమా! మొదటిరోజే జనంరాకా మూడోరోజుకు సినిమా ఎత్తేసారు. దాంతో ఆమెకి ఇంకేం ఆఫర్స్ రాలేదు. రవితేజ యిచ్చిన మరో రెండు మూడిరటిలో కూడా ఆమెని భయంవేసి తీసేసాడు. మరో హీరోయిన్‌నీ చూసుకున్నాడు. మళ్ళీ అతని దారి అతనిది ఆమె దారి గోదారి! ఉద్యోగం రిజైన్ చేసింది. భర్త డైవర్స్ ఇచ్చాడు. సినిమాల ఆఫర్స్ లేవు. ఫెయిలయిన హీరోయిన్‌గా బయటా

తిరగలేక పోతోంది. ఇదీ గీత పరిస్థితి. ఈమె ఆశ అంతగా దిగజారిపోయింది. ఇక జీవితంలో తార ముఖం చూడలేని పరిస్థితి అయింది ఆమెకి.

ఆ రోజు సడెన్‌గా ఐ.టి. వాళ్ళు తార యింటిమీదకు రైడ్ చేసారు. ఆమె కదలలేదు. మెదలలేదు. అయినా, వాళ్ళంతా వెతుక్కునీ చాలా పాస్‌బుక్కులే కలెక్ట్ చేసుకునీ సొమ్మంతా స్వాధీనం చేసుకున్నారు. టాక్సు కట్టనందుకు పరిహారంగా. కుర్చీలో కూర్చున్న తారకి గుండె ఆగిపోయింది. అది ఎవరూ గమనించలేదు. అందరూ వెళ్ళిపోయాక రాణి వచ్చి ''అమ్మా'' అంటూ కదిపింది. అంతే! ఆమె కుర్చీలోంచి నేలరాలిపోయింది! సాయం సంధ్య అది! చుక్కలు రాలే సమయం అది! ఆ చుక్కలతో పాటు ఈ చుక్కా రాలిపోయింది. నేలమీదకి, ''ఆశలవయం''లో చిక్కుకున్న తార అడియాశలపాలై ఆఖరికి అనాధగా నేలకు ఒరిగింది. ఎందరో తారలు, అందులో ఎందరివో ఇలాంటి జీవితాలే ఉండి ఉండవచ్చు! అయినా ఆశలు చావవు. ఆశయాలు మానవు. మళ్ళీ మళ్ళీ ప్రయత్నాలు మరి కొందరివి, విషాద ఛాయలు ఇంకొందరివి. ఆశ ఉండొచ్చు! అది కొంతవరకే ఉంటే, మేలు జరుగుతుంది ఎవరికయినా! అది ఆశ దురాశగా, అత్యాశగా, మారితే కనుక చివరికి కన్నీరే మిగులుతుంది మరి. హద్దు మీరని ఆశ. ఆనందాని హేతువయితే హద్దుమీరిన దురాశ దుఃఖానికి చేరువవుతుంది. 'ఆశయం' ఎవరికైనా ఉండాలి ఉండవచ్చు! కానీ అది ఆశగా అత్యాశగా మాత్రం మారకూడదు. ఈ తార జీవితమేకాక, ఇందున్న ఎందరో జీవితాలు దురాశలకు లోనై 'ఆశలవలయం'లో చిక్కుకుని కన్నీళ్ళకు కష్టాలకు లోనయ్యారు. ఇలా ఎవరిబ్రతుకులూ కాకూడదు. కథలోని అన్ని కల్పితపు పాత్రలకష్టాలను చదివి నిజజీవితంలో వాటిని దరిదాపుకు రానీయకండి.

***(అయిపోయింది)***